7757



 నవంబరు 14 మొదలు 

విజ్ఞాన వినోదాలను
ఉత్తమ స్థాయిలో
అందించు



శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీ వారి

పేదరైతు

దర్శకత్వం.. కె.బి.నాగభూషణం
అసోసియేట్.. ఇంటూరి

అంజలీదేవి
కన్నాంబ
రేలంగి



చమ్రియా రిలీజ్

భారతి

[సచిత్ర మాసపత్రిక]

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్



ఆంధ్రపత్రికా ముద్రాలయము
మదరాసు.

సంపుటము 29 నవంబరు, 1952 సంచిక 11

విడిప్రతి వెల ఒకరూపాయి.

D.P.R.



విషయానుక్రమణిక

నవంబరు - 1952

త్రివర్ణ చిత్రము : "సాధన"—హెచ్. రామగోపాల్‌గారు.

ఆర్ష రసాయనశాల

ముక్త్యాల, కృష్ణా

స్థాపితము 1925.

ప్రశస్తాయుర్వేదౌషధములకు నిలయము. ఏ మందు కావలసినను మాకు వ్రాయుడు. నమ్మకమైనవి లభింపగలవు

ఆయుర్వేదభూషణ

వేటూరి శంకరశాస్త్రి,

ఎ. ఎం. ఏ. సి.

Consulting Physician

ప్రాణసుధ



క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును, కండపుష్టి నిచ్చును.

మెదడుతో పని చేయువారికి ఆత్మమిత్రము.

పక్షపాతమునకు అమోఘమయిన ఔషధము.

క్షీరబల (101 సార్లు ఆవర్తితము)

అయవీరము

వాడిచూడుడు, తృప్తిచెందుడు.



మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు

నెం. 107-108, బ్రాడ్వే, మదరాసు.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహ మచ్చలు, సెగ. నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము.

జి. వి. రెడ్డి అండ్ కో

(రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము"

గోపాలపురం, తూ. గో. జిల్లా

మదనకామేశ్వర లేహ్యం

ఇది రక్తశుద్ధిని చేయు విలువ గల వస్తువులచే తయారు చేయబడినది. మేహములు, నిర్కాక నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగు వాటిని ఖండించి, మంచి బలమును వీర్యపటుత్వమును కలిగించుటలో అద్భుతమయినది. అనేక సర్టిఫికెట్లు గలవు. 2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 2/-

పోస్టేజి ప్రత్యేకము

పి. సి. ఏ. అండ్ కంపెని

ఆయుర్వేద సమాజం

పెరిదేపి, (నెల్లూరు జిల్లా)



"సాధన"

—శ్రీ హెచ్. రామగోపాల్.



నందన
కార్తికము

భారతి

సంపుటము 29
సంచిక 11

విన్నపము



శ్రీ వావిలాల సోమయాజులు

[జన్మ గ్రామమును వీడి, వివిధ రాజాస్థానముల దర్శించి, తుదకు మరల జన్మగ్రామమునకు వచ్చి, యట వేంచేసియున్న కాళహస్తీశ్వరునితో నొక యేకాంతసమయమున మహాకవి ధూర్జటి యీరీతి విన్నవించు కొనినాడు.]

కన్నుల మూడిటి నార్పుచు
నెన్నడు నన్నెఱుగనట్టు లేల నటింపన్?
కన్నీ రొలుకకు తండ్రీ!
కన్నప్పనుగాను నేను కన్నుల నొసఁగన్.

చనినాడన్ విజిగీషతోడ కవితా సామ్రాజ్యము న్గోరి, నా
ఘన నిష్ఠా జపహోమ సత్క్రియలకున్ గల్పించితిన్ స్వస్తి; మా
యని కాలుష్యము క్లేశమున్ మిగిలె— రాజాస్థాన మర్యాద లీ
వనినట్లే జరిగెన్ - సభన్ గలుగవయ్యా యర్హ సత్కారముల్!

ఏనాడైన భువిన్ అసూయ కలుషం బీర్ష్యా వ్యథాఽశాంతియే
కానన్ రావు సమత్వ మభ్యుదయ మగ్రామ్యంబు సౌఖ్యంబు దే
వా ! నాకేశగురూత్తముండు కవిరై యాస్థానముల్ చేరినన్
నే నమ్మన్ గనకాభిషేక మగు చేసినన్ శిరం బిచ్చెదన్

'పటు గంగాలహరీ పరీత శమశుంభత్ప్రౌఢ తాంచత్కళా
ఘటనున్' నన్గని కృష్ణరాయ ధరణీకాంతుండు సామాన్య వా
క్పటిమన్ గర్వితుగా దలంచి మది సంభావింప కన్ గావ్య ది
క్కటి గండస్థల గంధవాహ మధు వాఘ్రాణింపగా నేర్చనే

అలఘు ప్రౌఢిని గ్రీడమై బహురణోద్యోగంబులన్ నిల్పు రా
ట్కుల గంధేభుడు, కృష్ణరాయ ధరణీగోపాలు డైరావతి
గళ ఘంటారవ పాటవోజ్జ్వల లసత్కావ్యంబు కల్పించెనే,
యల పెద్దన్నకు రాజుకున్ మధుర సఖ్యం బన్న నిద్దానినే!

అంకిలి లేక గైకొనిన యా శఠగోప యతీంద్రదత్త చ
క్రాంకిత దేహమున్, మధుర కైటభవైరి పదాబ్జసేవ, ప్రే
మాంకిత సర్తకీగణ రహఃప్రణయార్ద్రి హృదంతరంబులే
కంకురితంబు కాదు మనుజాధిప సత్కృప యెంత వానికిన్

అళికనేత్రాగ్ని హాసానంత రోచిస్సు
భరమైన పద్మాక్షు పదము వట్ట,
నందీశ హుంకార నాద నిర్భిన్నోర్వి
గనలేక మధువేణు నినదు జేర,
దహనోగ్ర శితికంఠ దవదాహ వర్చస్సు
భయపెట్ట వనమాలి పజ్జనిలువ
హారఫణి నిశ్వాస మారుతౌద్ధత్యమ్ము
లడలింప కౌస్తుభహారు గొల్వ
బెద్ది రాజయ్యె నంతటి పెద్దవాడు
ముక్కు తిమ్మన్న సంస్తుతి కెక్కినాడు;
అబ్బనది రామలింగన్న కంత చొఱవ,
అయ్యె కవిపితామహుడు పెద్దన్న మొన్న

ఉన్నది నాశరీర మట ; నున్నది నిత్యము నామనంబు నం
పన్నవ తావకీన పదపంకజ పుష్పరసప్రలోభ గ

కోర్వెన్నయ బంభరాకృతి నహో నిశలిచ్చట గాళహస్తి—నే
నెన్నట కాదు సర్వము శుభేశ! యెఱుంగవె, కావ సాక్షివిన్

ఏ శివలింక నీభువిని నెన్ని భవంబులు గల్గు నన్నిటన్—
ఓశివ! కొల్పనేరను శుభోజ్వల తావకభూతి పూత వే
షాశితికంఠ సుందర హసన్నవమూర్తినిఁదక్క నన్య మీ
యాశయ మెక్కడే బ్రతుకునందలి మాధురికిన్ ప్రబోధమా

నాకీ స్వర్ణముఖ మహాజలములన్ నాకౌకదివ్యాపగా
రాకాచంద్ర విశుద్ధ సద్గుణము, స్వర్గచ్ఛాయలుం దోచు నిం
దే కాలమ్మును దీర్ఘమాడుటలు స్వామీ! యే పురాజన్మలో
నో కావించిన పూజకాక యెటు లన్యం బౌను విశ్వేశ్వరా!

నీపాదాంబుజ సేచన క్రియను దండ్రీ! కల్గు నానంద మే
భూపాలుండు కిరీట కోటితట ప్రోద్య ద్దివ్య మాణిక్య కాం
తిన్ పాదాబ్జము లెట్టివాఱ నతి నుద్దీపింపగా జేయు నీ
శా! పాలింపవె నన్ను కింకరుని వాత్సల్యంబుతో నిత్యమున్

గణికా కాముకు డన్న యెక్క ప్రథ లోకంబెల్ల వ్యాపించె నే
యణుమాత్రంబును లేదు సత్య మట నీశా! యల్లినా డెవ్వడో
ప్రణయాందోళన నిత్యజీవన కథాలాపుండు, కల్పించె దీ
అని దుష్కీర్తిని—సంతసంబగఁను గల్గన్ భుక్తి యవ్వానికిన్

రాజద్వారములందు దర్శన సముల్లాసంబునన్ నిల్చుటన్
నా జన్మంబిటు వ్యర్థమైనయది—విన్నాణంబు కోల్పోయి పం
కేజశ్రీ పరిణద్ధ మత్కవిత విక్రీడింపగా మాని—నీ
రాజన్యత్వము నమ్మి చేరితిమి శర్వా! రాజ రాజేశ్వరా!!

తనువున్ నిత్యముగా నొసర్చు మిలపై దాసుండనై కొల్తు ని
న్ననవచ్ఛిన్నత కాళహస్తి నటుకాదా జన్మమే లేని నీ
గణమం దొక్కనిగా గ్రహింపగదె—యాకైలాస సంధ్యానట
ద్గణమం దొక్కడనై రచించెదను గాదా నృత్యగీతమ్ములన్

నాకొక జన్మమున్న భువినన్ జనియింపగ నిమ్ము స్వామి నీ
వాకిట బిల్వవృక్షమటు వత్సలతన్, దినమున్ దినమ్ము ప
త్రాకృతితో త్వదీయ పదపల్లకవీధి నలంకరింతు ఛా
యాకమనీయరూపమున పాదము గూర్చెద నేత్రపంక్తికిన్

శిరమున నున్న గంగ శశిశేఖర ! నా రసనాంచలంబునన్
దిరముగ నిల్పుమయ్య ! మధుదిగ్ధ సువర్ణ మహాత్వ వాణి నీ
కరుణ కథానకమ్ముల యుగమ్ములు తెల్గుధరిత్రి పాడగా
చరణము లాన జెప్పెద ప్రశస్తికి బాత్రునిగా నొనర్పవే !

'వాగర్థంబులు శ్రోతృవక్తలు జగద్వంద్యుండ వద్వైత వి
ద్యాగోష్ఠిన్' వివరింప నీవె కద; చిత్తావాసమున్ జేరి మ
త్ప్రాగల్భ్యంబు సమస్తమున్ మెఱయు శ్శుంభత్ప్రౌఢి బల్కింపవే
నీ గాథన్ గిరిశా ! ప్రజాపతి పురంధ్రీ కంఠహారంబుగన్

తెల తెల వారెడి తూరుపు,
తెలిగన్నుల విచ్చి దేవ దీవన లిమ్మా!
తలపున నేయెడ నాపై
వలపే జనియింపనిమ్ము వరద, దయాబ్ధీ !!
'శ్రీకంఠ కంఠభూషిత
కాకోదర వర వరాక ఖండిత మద వ్యా
ఘ్రాకోలాహల దూర చి
దాకృతి, జితకాల, కాళహస్తీశ, శివా!'



కృష్ణదేవరాయలు

కంబావి-అహమదునగరము (క్రీ. శ. ౧౫౧౬-౧౭)



శ్రీ నేలటూరి వెంకటరమణయ్య

ఇస్మాయీలు ఆదిలుఖానునికి బ్రాహ్మై యతని పేర రాజకార్యధురంధరుల నడుపుచు కమాలుఖానుఁడు విజాపుర రాజ్యభార ధురంధరుఁడై యున్నప్పుడు, క్రీ. శ. ౧౫౧౯-వ సంవత్సరమున, కృష్ణరాయలు రాయచూరు దుర్గమును స్వాధీనపఱచుకొనెనని పూర్వప్రకరణమున దెల్పియున్నది. ఈ దుర్గమిట్లు రాయలకు హస్తగతమగుటయు దక్షిణమున కృష్ణా తుంగభద్రల నడిమి యంతర్వేది తనచేతినుండి జారిపోవుటయు నాదిల్ఖానునికి హృదయశల్యములై యతని బాధింపఁజొచ్చినవి. కావున నతఁడా దుర్గమును దత్సంబంధి రాష్ట్రమును నెట్లయిన మరల స్వాధీనపఱచుకొన నిశ్చయించి, కమాలుఖానుని పారుపత్యమును దొలఁగద్రోసి స్వయముగ రాజ్యమును బరిపాలింపఁగడఁగిన పిమ్మట దండయాత్ర వెడలి రాయచూరును సాధించినట్లున్నది. కాని ఇస్మాయీలు ఆదిల్ఖాను ఇట్లు దండయాత్ర వెడలెనని గాని రాయచూరుదుర్గమును మరల కైవసము గావించుకొనెనని గాని తెల్పెడి ఆధార మెద్దియు లేదు. ఇది వ్యక్తచరిత్రాంశములందు నిగూఢమైయున్న విషయము. క్రీ.శ. ౧౫౧౨ వ కృష్ణరాయ లీదుర్గమును జయించి కైవశము గావించుకొనెఁగదా; 1520 నందు ఆదిలుఖానుపై నతఁడు దాడి వెట్టినప్పుడది యతని యాధీనమందుండినది.1 ఇందువలన క్రీ. శ. ౧౫౧౨, ౧౫౨౦ ల మధ్య నెప్పుడో యొకప్పుడు ఇస్మాయీలు ఆదిలుఖానుఁడు రాయ సామ్రాజ్యముపై దండెత్తివచ్చి రాయచూరుదుర్గమును మరల జయించి స్వాధీనము [illegible] కొనెనని మన మూహింపవచ్చును. ఈమధ్య కాలమున కృష్ణరాయలు కళింగ కొటూరు విజయయాత్రలయందు నిమగ్నుఁడై యుండెను; అది యాదిలుఖానుని కడక నెఱవేర్చుకొనుట కనుకూలమైన సమయమే. రాయరాణువ యంతయు కళింగాది యుద్ధయాత్రలయందు పనివడి యుండుటవలన, కడిదుర్గములను సంరక్షించుటకు దగిన బలములం దధివసితములైయున్నను, ప్రబలుఁడగు శత్రువెత్తి వచ్చిన నతని మార్కొని పాఱద్రోల జాలిన దశము లందుబడి దూరమున లేవు. ఈ సంగతిని స్మరించి యాదిలుఖాను రాయసామ్రాజ్యముపై దెత్తివచ్చి రాయచూరు మున్నగు నంతర్వేదిదుర్గములను వశపఱచుకొని యుండవచ్చును.

అతఁ డెత్తివచ్చిన సమయ మిదియని నిర్ధారించి చెప్పుటకు వలనుపడదు; కాని ఊహించుటకు కొంత యవకాశము గలదు. ఆముక్తమాల్యదయాశ్వాసాంతములలో మొదటినాల్గింటియందును ఉదయగిరి కొండవీడు కొండపల్లి సింహాచల విజయములను దరువాతి రెంటియందును కంబావి తైజామున "ఆయావనావనిదవు'

1. ఫెరిస్తాచరిత్రయందు (*Briggs Ferishta III, W 48 f*) రాయచూరుదుర్గము హిజిరీ ౯౨౬ అనగా క్రీ. శ. ౧౫౧౯-౨౦ వఱకును రాయలస్వాధీనమందియుండెననియు, నప్పుడిస్మాయీ లాదిలుఖాను దానిని వశపఱచుకొనుటకు దండెత్తిరాగా రాయలాతని నోడించి తఱుముకొట్టెననియు జెప్పియున్నది. కాని ఇది వాస్తవము గాదు. ఏలనఁగా, సమకాలికుఁడును ప్రాయశః ప్రత్యక్షద్రష్టయు నగు న్యూనిజు రాయల దండయాత్రాసమయమునందు రాయచూరు ఆదిలుఖానుని యధీనమున నుండెనని వ్రాసియున్నాఁడు. (*Nuniz, F. E. W. 334 f*). ఫెరిస్తా యర్వాచీనుఁడు; అతని వ్రాతకంటె సమకాలికుఁడును రాయలవెంట దండయాత్రను జూచుటకు బోయియుండిన న్యూనిజువాక్యములు విశ్వాసపాత్రములు గదా. కావున, సూయలు మున్నగు నాధునిక విజయనగర చరిత్రకారుల మార్గము ననుసరించి న్యూనిజ్ వివరించిన వృత్తాంతమె సత్యాత్మకమైనదని విశ్వసించుచున్నాను.

లపైని విజయములును కడపటిదానియందు కటకవిజయ మునుభయసగ పేర్కొనబడియున్నవి. దీనినిబట్టిచూడఁగా గృష్ణరాయలు క్రీ. శ. ౧౫౧౬-౧౭ వ సంవత్సర మున సింహాచలమున విజయ స్తంభమును నిల్పినపిమ్మటను గటకదహనమునకు బూర్వమును మహమ్మదీయులతో గెంబావికడను నైజామన యాశనాశని ధవుని మణి గృహోళిచెంతను యుద్ధముజేసినట్లు తెలియుచున్నది. ఆశ్వాసాంతో క్తవిజయము లవి చేకూడిన కాలక్రమము ననుసరించి పేర్కొనబడియుండిన, కెంబావి యవ నులతోడను నైజామనయాశనాశనిధవునితోడను గృష్ణ రాయలు యుద్ధము జేసినది క్రీ. శ. ౧౫౧౬ నకు దరువాతను ౧౫౧౭ ముందునై యుండవలయును; అనగా నీ యుద్ధములు రెండును ౧౫౧౭-వ సంవత్స రమున జరిగినని స్థూలముగ జెప్పవచ్చును.

ఈ సందర్భమున రాయలు మహమ్మదీతో జేసిన యుద్ధము రాయవాచకమునందును బ్రస్తాపింపఁబడియు న్నది. కాని యందు కెంబావి మాట లేదు; నైజామన యాశనాశనిధవుని రాజధానియగు నహమదునగర మును రాయలు నాశనము గావించినట్లు వచించి యున్నది; మఱియు నది క్రీ. శ. ౧౫౧౪-వ సంవత్సర మున నాగార్జునకొండను సాధించిన పిమ్మటను ౧౫౧౬-౧౭ వ పాట్నూరు సింహాచలముకడ జయ స్తంభమును ప్రతిష్ఠించుటకు ముందును నడచినట్లు చెప్పియున్నది. కృష్ణరాయ విజయమునందుగూడ అహమదునగరమున రాయలు దురకలను జయించి నట్లు కలదు. యుద్ధకాలనిర్ణయవిషయమై పై గ్రంథ ముల సాక్ష్యమించుక భిన్నముగ గన్పడుచున్నను, కళింగ జైత్రయాత్రమధ్య రాయ లేక పర్యాయము మహమ్మదీయులపై జయప్రదముగ దాడినడచెనని యవియేకగ్రీవముగ బల్కుచున్నవి.

ఇట్లు రాయలచేబరాజితులైన తురక లెవ్వరో కనుగొందము. ఈ యుద్ధమునుండి మరలివచ్చినపిమ్మట గజపతి రాజ్యముపై మరల గూచిసేయ నుంకించు చున్న రాయలనువారించు తిమ్మరసయ్యవాక్యముల వలన వా రెవ్వరైనదియు దెలియవచ్చుచున్నది.

'అప్పాజీ రాయలవారితో మూడు తెగల తుర కలరాజ్యమంత్తా కంపోలంకేశీ వారి దుర్గాలున్ను స్థలాలున్ను కట్టుకొని అహముదానగరం ఆమిద్యాలు విత్తించి గజపతి వారి గిరిదుర్గాలం స్థలదుర్గాలం యివి అన్నియు ఆక్రమించినట్టాయును. ముంద్దర కదలి పొయ్యేది కార్యంకాదు.'2

ఇంతకంటె స్పష్టతరముగ గృష్ణరాయవిజయము నందు,3—

'ఇతరులు శక్తులే తలప నేదుల
 షాహు నిజాము షాహులన్
గుతపనమల్కనున్ గెలిచి
 గొబ్బున సర్వగిరీంద్ర దుర్గముల్
జతురత నైకొనన్ ధర
 నసాధ్యము నీకిఁక గల్గదైన నం
చిత యశ రొక్క విన్నపము
 జేసెద వేదురఁ జిత్తగింపుమా,'

ఇందువలన కృష్ణరాయలు కెంబావి యహమదునగర ములకడ నోడించిన తురకలు ఆదిలుఖాన నిజాముల్ ముల్కు కుత్బుల్ ముల్కులను, విజాపురాహమదనగర గోల్కొండనేలు ప్రభువులని తెలియవచ్చుచున్నది.

ఇఁక రాయలు కళింగ జైత్రయాత్రను నడుమ నాప పై బేర్కొన్న తురకరాజులపై నేల దండెత్తిపోయెనో తెలిసికొనవలసి యున్నది. విచారింపఁగా దీనికి ముఖ్య కారణము రాయసామ్రాజ్యముపై దురకరాజులందఱు నేకముగనో, ప్రత్యేక ప్రత్యేకముగనో నడపిన దండయాత్రలని తోచుచున్నది. క్రీ. శ. ౧౫౧౬ ప్రాంతమున కుల్లీకుతుబ్బుల్ ముల్కు విజయనగర గడి ప్రదేశమందలి దేవరకొండ పానుగలు గన్పుర కోవిల కొండలను నాలుగుదుర్గములను రాయల సైన్యముల నోడించి కైకొన్నట్లు ఇంతకుముందరి ప్రకరణమున విదితము సేయబడి యున్నది. ఇస్మాయిలా దిల్ ఖాను రాయచూరునుగూడ అప్పుడె స్వాధీనపఱచు కొని యుండవలయునని ముందె యూహించితిమి. అహమదునగర నిజాముల్ ముల్కు వీరికి దోడు నడచి యుండవలయును. ఇట్టి సంఘటన నూతనమైనది కాదు. తత్పూర్వము పలుమార్లు నడచినదే. ఈ మూడిండ్ల తురకరాజులును రెండు ఉద్దేశములతో నీ యుద్ధకార్యమును దలపెట్టి

2. రాయవాచకము (కాకినాడ, 1933) పుటలు 93-94.

3. కృష్ణరా. విజ. 3: 66

ట్లున్నది. గజపతికి దోడ్పాటుగలయునను ఇచ్చ రొకటి : గజపతివారికిని గురకరాజులకును రాజకీయమైన మైత్రి గలదు. ఇప్పటివలె నప్పుడును రాజు లొండొరుల సంస్థానములలో దమ ప్రతినిధులను నిలుపువారు; ఈ ప్రతినిధులు తాత్కాలికముగ నేదైన యొక కార్యార్థము వచ్చి పోవు రాయబారులును దూతలును గారు. స్థిరముగ నొకరాజు పక్షమున మరియొకరాజు నాస్థానమున నుండు నియోగులు. అప్పటి రాజకీయ పరిభాషయందు వీరికి స్థానాపతులని పేరు. ఈ స్థానాపతు లిప్పటి రాయబారులవలె నన్యరాజ్యములందు దమ రాజ్యమునకు సంబంధించిన గూఢవిషయములను జెప్ప నీయక జూచుటయే కాక అన్యరాజ్యముల మర్మములను గనుగొనుటకొఱకు నిరంతరము మాఱువేసముల సంచరించుచుండు వేగరులకు ప్రాపైయుండిరి. తఱచుగ పెక్కురాజ్యముల స్థానాపతులు సమావేశమై తమరాజ్యముల కన్నిటికిని సామాన్యములయిన రాజకీయసమస్యలను జర్చించి వానిని దీర్మానముసేయు మార్గముల నన్వేషించువారు. కృష్ణదేవరాయలు మహమ్మదీయరాజ్యములపై దండు వెడలబోవుచున్నా డనువార్త ప్రచురమయినంతలోనె ఇట్టి స్థానపతుల సమావేశ మొక్కటి విజాపురమున గూడెను.

'వాదిమహాలు ముందుగా నుందర దివాణంలో ముందర ఆసూవజీగ్లు దొండోపండితులు మొదలయిన వారు నియోగులువారివద్ద కుతపనమల్క వారి పేష్బులు ముకుందపండితులు మొదలయినవారు కూర్చుండి ఆలోచన చేసినది:—కర్నాటకం సింహాసనానకు నషవంగా కృష్ణరాయలవారిని అధిష్ఠాన కర్తలను జేసిన దారభ్యం తురకలమీద కార్యం శాయ ఆలోచనజేశి అందుకై యత్నములు శేస్తావున్నారు. అన్ని వివరాలకు విజయనగరమునుండి కాకితములు వ్రాశివచ్చెను. ...మంత్రాలోచనగా వార్తలాడినవి: కర్నాటకం వారు సరదు బలమించినస్తే గజపతివారికిన్ని మనకున్ను మున్నెరికం గాకుంపగా వుండును. అరీతు గాకుండ అందునకైన యత్నంగని సరదు దుర్గాలను రస్తుసామగ్రీలు వేయించి బలవంతంగా యేనుగలు గుఱ్ఱాలు కాల్బలములు వుంచవలెను. అని ఆలోచన జేసినవారై యేదుల శాహువారితోను...నిజాంశాహు వారున్ను కుతుపనమలకవారున్ను విజయనగరాని నుండి కాకితములు వ్రాశివచ్చినది విని ఆలోచన పరులై యిక్కడికి కాకితగులు అంపి తమతమ సరదు స్థలములు పదిలపరచుకొని గూడి హెచ్చరికలతో నున్నారు...

'గజపతివారు.........పరస్థలపు నియోగ్యపలతోనున్ను సంభాషణ శేయిగా నిజాంశాహు వారి నీలాద్రిపంతులువారున్ను యేదుల శాహు కుతపనమలక వారి స్థానాపతులున్ను......... కర్ణాటకాధీశ్వరులు కార్యముఖానకు వచ్చేవారై చతురంగబలమున్ను జతచేసుక వైలు వెరసి సరుములకువచ్చి కనుపించుకొనేవారై యున్నారు. యీవరకు ఉత్తరం దక్షిణం గొరలకార్యాలకు హాని వృద్ధులకు సహాయసంపత్తి నడుపుతురు. ప్రబలమైన కార్యాలయితే అందరున్ను ఏకగ్రీవమై ఉత్తరం అఘపురం వారి కార్యాలకున్ను నిర్వహింతురుగా. ఇప్పుడు అంతేశి కార్యాలు యేమి వున్నది? సరుసున వుండేవారు గనుక—యితరం గాదుకదా. యేదుల శాహువారున్ను నిజాంశాహున్ను, కుతుపనమలక వారున్ను సరుదులు స్థోమసిద్ధిగా యోచనశాయగా పనిలేదు. అందుకు మించిన కార్యాలయితే అహముదు నగరపర్యంతం వత్తురు—అని ఘనంగా వ్రాశి అంపినారు.'[4]

రాయవాచకమునందు పై వివరింపబడిన స్థానాపతుల వృత్తాంతము విశ్వాసపాత్రమేని—కాదనుటకు గారణము గానరాదు—దక్కను మహమ్మదీయ ప్రభువులకును గజపతివారికిని రాజకీయములందు మైత్రి కలదనియు, నుత్తరమున అఘుపురము (ఆగ్రా) వారితోను దక్షిణమున కర్నాటకంవారితోను యుద్ధము సాగినప్పుడు వారంద రేకీభవించి శత్రువును వారొక్కనివారనియు దెల్లమగుచున్నది. క్రీ. శ. ౧౫౦౯-౧౦ యందు కృష్ణరాయలు మహమ్మదీయ రాజ్యములపై దండు వెడలబోవుచున్నా డను వదంతి పుట్టినప్పటినుండియు నట్టి వారంద రేకమై ప్రతిఘటించుటకు ఒండొరులతో సంప్రతింపులు సాగింపుచు, బూర్వమర్యాదప్రకారము గజపతినిగూడ తమ కార్యానిగనుంచుకొనియు దమతో నేకీభవించుట మేల నియయు వతనికి దెలియబరచిరి. గజపతులునున్ను కర్ణాట

4. రాయవాచకం (కాశినాథ. 1985), పుటలు 46,47,49,78.

చక్రవర్తులకును శత్రుత్వము తరతరములుగ జరిగి వచ్చుచుండెను; కర్ణాటక చక్రవర్తులతో యుద్ధము సంభవించినపుడు దురకలసహాయమును బొందుట కపిలేశ్వరుని కాలమునుండియు నాచరణయందుండిన పాత మర్యాదయే కాని క్రొత్తది కాదు. కావున గజపతి ప్రతాపరుద్రుడు కృష్ణరాయల ప్రతిఘటించుట కొఱకు దక్కను మహమ్మదీయ ప్రభువులతో నేకీభవించెనని నిస్సంశయముగ నంగీకరింపవచ్చును.

ఇట్లు ముస్లిములకు గలిగి కర్ణాటకులను గడిదాటి రానీయకను వెనుక క్రోయుటకొఱకు మహమ్మదీయ ప్రభువులును గజపతివారును జేసిన ప్రయత్నములన్నియు కృష్ణరాయల రణకౌశల్యమువలన వితథములైపోయెను. ప్రారంభమునందె మహమ్మదీయుల కశనిసంకాశమైన దెబ్బతగిలెను. క్రీ.శ.౧౫౧౧-౧౨ ప్రాంతమున కృష్ణరాయలు కృష్ణాతీరమున మూడింట్ల తురకరాజులదళములను విఱుగఁగొట్టి చెల్లాచెదరు గావించుటయే కాక కృష్ణకుదక్షిణమందుండిన వారిదుర్గములను రాష్ట్రమును నాక్రమించుకొనెను. తరువాత గజపతి సామ్రాజ్యముపై నెత్తిపోయి యుదయగిరి కొండవీడు కొండపల్లి మున్నగు తీరాంధ్ర సుప్రసిద్ధ దుర్గములను తత్సంబంధిరాష్ట్రములను జయించి స్వాధీనము జేసికొని తెలింగాణము ప్రవేశించి యచటి కోటలను సీమలను నాక్రమించి, కళింగమధ్యమందలి సింహాచలము చెంతకు బోయి విడిసెను. అప్పటి తిమ్మరసయ్యవలె దక్కను మహమ్మదీయ ప్రభువులును కృష్ణరాయలు గజపతిరాజ్యములోనికి చాలదూరము చొచ్చుకొని పోయెనని తలచిరి. రాయరాణువభాటి కొంగజాలక పాఱుగజపతికివోడ్పడుటకు అదియే యదననియెంచిరి. అప్పుడు తాము విజయనగరసామ్రాజ్యముపై నెత్తిపోయి తాకిన దను దండయాత్ర నడ్డగించుటకొఱకు కృష్ణరాయలు కళింగమున యుద్ధము సల్పుచుండిన సైన్యమునంతటిని గాకపోయినను జాలభాగమును మరల్చుకొని రావలసివచ్చుననియు నందుమూలమున గజపతిమీది రాయసైన్యముల యొత్తిడి తగ్గిపోవుననియు దలచి ఫౌజుల ముస్తీదు చేసికొని బయలు వెడలిరి. కేవలము గజపతికి సాయముసేయు నపేక్ష యొక్కటియే వారి నీ దండయాత్రకు బురికొల్ప లేదు. ౧౫౧౧-౧౨వ సంవత్సరమున రాయలచే దమకు గల్గిన పరాభవమునకు ప్రతీకారముసేయు దలంపును నప్పుడితను దముచేతినుండి నాచికొన్న దుర్గములను రాష్ట్రమును మరల సంపాదింపవలయునను గోరికయు వారిని ద్వరపెట్టెను.

ఈ దండయాత్ర నెదుర్కొనుటకై కృష్ణరాయలు కళింగ దైత్రయాత్రను మధ్యయందాపి దక్కను తురకరాజులపై నడచిరి. ఈ యుద్ధమున నడచిన ముఖ్యాంశములను రెంటినిమాత్రము రాయలు తెల్కొనియున్నారు. (1) కెంబావి కయ్యము:— కెంబావి ప్రాచీన బహమనీ రాజధానియగు గుల్బర్గకు నైరృతి దిగ్భాగమున నేబదిమైళ్ళదూరమునను, ఆదిలుశాహుల రాజధాని యగు బిజాపురమునకు దూర్పున నించుమించుగ నంతియదూరమున నున్న గ్రామము. ఇదియు అహమదానగరరాజ్యముల పరిహద్దులు సమీపమందే యుండినవి. ఇచట నొక బలిష్ఠమైన కోట యుండెను. అది యిప్పు డీశ్వరి యేలుబడిక్రింద నుండెనో చెప్పుటకు వీలులేదు. మహమ్మదీయ రాజ్యములోని కంతదూరము కృష్ణరాయలు చొచ్చుకొనిపోవుటను సాహి తత్పూర్వము మహమ్మదీయ ప్రభువులనోడించి వారిని నన్నింటి తఱుముచుపోయి నట్లున్నది. ఆముక్తమాల్యదలోని వర్ణనను బట్టి మాచగా కెంబావి యుద్ధము భయంకరమై యవనసైన్యనాశన కారణమైనట్లు తోచెడిని. (2) నైజామునయావనావని పుని మణిప్రాసాద నిర్మూలనము.— రాయవాచకము నందును కృష్ణరాయవిజయమునను రాయలు అహమదునగరముపై నడచి యచట తురకల నోడించి యాపట్టణమును నేలమట్టము గావించినట్లు చెప్పియున్నది రాయవాచకమున జరిగిన యుద్ధాంశములు వర్ణనాడంబరము లేక సంగ్రహముగ నిట్లు వివరింపబడినవి:—

'అహమదానగరమునకు వచ్చగా కొనమూకల వాడు వలిపాళ్యాలు చొరబడి చెరపోరాపట్టి చాలా కంపోలం శేయంగా కోటలోని సర్దారులు వారు వెళ్ళి వచ్చి యెదుట నిలిచి జగడమియ్యంగా మూడుం ముక్కాలు ఘడియలలోగా రెండు వేలుం న్నూరున్ న్నూరుసర్దారులున్ను అన్నియు గౌతులున్ను చావ కట్టుగా మృతిపొందిరి. గనక యీ సమాచారం కోటలోవున్న మొదటిదొరలఇకవాడు విని ఇతను ముదం కోటలో నిలిచియున్నట్టయితే చేతబట్టుగా పట్టుక పోదురు. అందునుంచ్చి చాలా [illegible]

యొంచ్చి యేమిబోయినాబోని అని కోటనువిడిచి పారి పోఇరి. గనక రాయలవారు ఆకోట యిడియ గొట్టించి ఆపట్నం యెంత్తమేరో అంతమేరానున్న వెలిపాళ్యాలుంన్ను దున్నించి ఆమిదాలు జొన్నలు విత్తించాను.5 కుమారధూర్జటి పై సంగతులనే ప్రబంధ ఫక్కీని ఇట్లు వర్ణించినాడు:—

'దర్పంబున నహమదానగరంబుపయి గరంబు దురంబుసేయుందలంచి యప్ప్వరంబు నలుదెసలం జుట్టు ముట్టినంజె ట్టిదరియు బెదరియుం జెదరియుం దజ్జాన పదవర్గంబు పలుదెసలం బాఱిపోయిన రాగంబున నచ్చటి యవనబలంబు గాసంగదలంబువన్ గోటవెడలి వచ్చిం దలపడినం బోరు ఘోరంబై కౌరవ పాండవ రణంబునుంబోలి గాంగేయ కుంభజాత దుశ్శాసన నీరలక్ష్మణ కర్ణ శల్యహానిగా కారణంబై ... మెఱయు నయ్యుద్ధనిడిని నోహటించి చలించి పలాయమానులగు పారసీకుల నసేకుల గాందిశీకులని యెంచి బ్రదుకు గురుగాక యని యుపేక్షించి తదీయస్థలంబున నయ స్వాజం జెత్తించి' అని.6

పై నుదాహరింపబడిన రెండు వర్ణనలయందును గొంతభేద మగపడుచున్నది. రాయవాచకమునందు కృష్ణరాయ లహమదునగరపుగోట నిడియగొట్టించెనని యున్నది. కృష్ణరాయవిజయమునందా ప్రస్తాపము గానరాదు. కుమారధూర్జటి యీయంశము నెందుకు పేర్కొనలేదో కాని కోటను ఇడియగొట్టినదిమాత్రము వాస్తవము. కృష్ణరాయల సాక్ష్యమే రాయవాచక వర్ణన యథార్థమని రుజువు సేయుచున్నది. ఆముక్త మాల్యదవష్ఠాశ్వాసాంతమున,

'ఇది సైజామన యావనావనిధ
వాహినాథ్రచుంబి స్ఫుర
ద్విదితాఖిలమణిగృహాళిదళనో
ద్వేలోగ్రహస్తి వ్రజో
ద్యదనీకాగ్రగ కృష్ణరాయ,'

అని చెప్పుకొనియున్నాడు. ఈ మణిగృహాళి యహమదనగరపు గోటలో నుండినవి. వీని పరిసరముల యందే యహమదునగరము నిర్మింపఁబడెను. ఈ మందిర పట్టణ నిర్మాణములనుగూర్చి ఫెరిస్తా యిట్లు వ్రాసియున్నాఁడు. బహమనీసుల్తాను సైన్యముతో నహమదునిజాముల్ముల్కుకు జరిగిన యుద్ధమునందు నిజాముల్ముల్కునకు జయము గలిగెను. ఈ రణక్షేత్రమున క్రీ. శ. ౧౪౯౦ సం||న అహమదు నిజాముల్ముల్కొక చక్కని ప్రాసాదమును నిర్మించి దానిచుట్టును కనులపండువు సేయు నుపవనమును వేయుటచే నా విజయమున కుపవన విజయమని పేరు వచ్చినది; అతని తరువాతివారా తోటను మరింత మనోజ్ఞము గావించిరి. మఱియు దానిచుట్టును కోట కొత్తళము లెత్తించి దానికి నిజాము ఉపవనమని నామకరణము గావించిరి. ౧౪౯౪ సం||న దనరాజ్యమున కొక రాజధానిని నిర్మింప నిశ్చయించుకొనెను. ఈ యుద్దేశముతో నతఁడు నిజాము ఉపవన పరిసరముల సేనానదీతటమునను నహమదునగరమను నూతన పట్టణమునకు బునాది వేసెను. తరువాత క్రీ. శ. ౧౫౦౦ ప్రాంతమున దౌలతాబాదు ముట్టడినుండి మరలివచ్చినవెంట నిజాము ఉపవనము చుట్టు కోటనుగట్టి యం దెఱ్ఱ తాతితో నొక మందిరమును గట్టించెను.'7 ఈ నిజాము ఉపవనములోని ప్రాసాదములె కృష్ణరాయ లిడియ డియగొట్టిన గృహాళి. అవి యహమదునగరపుగోట లోనివగుటచే గోట నిడియగొట్టక వానినిడియ గొట్టుట సాధ్యమైన కార్యము గాదు; కావున రాయవాచకమున జెప్పినట్లు కృష్ణరాయ లహమదు నగరపు గోట నిడియగొట్టుట నిక్కువము. కాని యీ విజయములవలన కృష్ణరాయలు విశేషము లాభమును బొందినట్లగపడదు. రాయవాచకమున మూడు తెగల తురకలరాజ్యమంత్రా కంపోలంజేసి వారి దుర్గములను స్థలములను గట్టుకొన్నట్లు వ్రాసి యున్నది. తురకల రాజ్యములను గంపోలము జేసినమాట వాస్తవమే; కాని యీ యుద్ధానంతరము దురకల రాజ్యమందలి దుర్గములును స్థలములును వారి యధీనమందే యుండుటచే కృష్ణరాయలు వానిని గట్టుకొనెననుట యతిశయోక్తి. ఇంతియకాదు రాయచూరు మున్నగు నంతర్వేదిదుర్గము లింకను ఆదిలుఖానుని యాధీనమునందె యుండినవి. కోవెలకొండ మున్నగునవి కుతుబ్షుల్ముల్కు క్రిందనె యుండినవి. తురకలను పరాభూతులను గావించియు గృష్ణరాయ లీ దుర్గ

5 రాయవాచకం (కాకినాడ. 1933 పుట 93.)

6. కృష్ణరా. విజ 3: 65.

7. *Briggs - Ferishta III pp -197, 200-01204.*

గ్రహణమున కేల పూనుకొనలేదు? అను ప్రశ్న యొకటి సమాధానమును గోరుచున్నది. ఏల పూనుకొనలేదో కనుగొనుటకు దగిన సాధనములు లేవు, కాని యూహ సేయవచ్చును.

రామాయణములో బిడుకల వేట్లాట యన్నట్లు కళింగ చైత్రయాత్రమధ్యమం దావిర్భవించిన దీ కెంబావి యహమదునగరముల యుద్ధప్రసక్తి. తత్కారణమున నడచుచుండిన కళింగ దండయాత్ర నాపి మహమ్మదీయ ప్రభువులతో కృష్ణరాయలు గయ్యమునకు రావలసి వచ్చెను. వారిని పరిభవించి తఱుమఁగొట్టిన పిమ్మట వా రాక్రమించుకొని యుండిన దుర్గములను గైకొనుట వ్యవధి లేకపోవుటచే వానిని దరువాత జయింపవచ్చునని తలఁచి కళింగమునకు మరలిపోయి యుండును. బహిరంగస్థలయుద్ధముకంటె కోటల ముట్టడించి సాధించుటకు దీర్ఘకాలము పట్టును. రాయలు మహమ్మదీయు లాక్రమించుకొని యుండిన గడికోటలను సాధించుటకు గడగిన, గజపతిపైని దండయాత్రను దదేకనిష్ఠతో సాగించుటకు వీలుండదు అవకాశము గలిగిన నతఁడు రెక్కొని క్రొత్తగ దళములను గూర్చుకొని ప్రబలుఁడై తారొక్కవచ్చును. కావున గజపతి కట్టి యవకాశము నీయక నతని సంపూర్ణముగ నోడించి సంధికొడఁబఱచి యావల మహమ్మదీయుల పని బట్టింప వచ్చునని నిశ్చయించి సింహాద్రికి దరలిపోయి యుండును.

రాయచూరు

(క్రీ. శ. 1520)

కళింగ దండయాత్ర జయప్రదముగ ముగిసినది; కూతునిచ్చి రాయల కుద్వాహమొనర్చి గజపతి రాయలతో సంధిచేసికొనెను; అనతుఁడైయుండిన కొటూరు ప్రభువు నిహతుఁడాయెను; అతని ధనసంచయము రాయ భండారమును జేరెను; రాష్ట్రము రాయ సామ్రాజ్యమున గలసిపోయెను. ఇఁక తురక లాక్రమించుకొని యుండినదుర్గములను జయించి కైకొనుటకు బ్రయత్న పడవలసియుండెను. అందు ముఖ్యమైనది కృష్ణా తుంగభద్రల యంతర్వేదియందలి రాయచూరు. మొట్టమొదట నాదుర్గమును సాధించి యంతర్వేది నంతటిని తన యధికారము క్రిందికి దెచ్చుకొని దక్కన చిల్లరకోటల నటుపిమ్మట సులభముగ స్వాధీనపఱచుకొనవచ్చు నని నిశ్చయించి యా కార్యమును నెఱవేర్చుటకు దగిన ప్రయత్నములు సేయగడగెను.

రాయచూరుదండయాత్ర ప్రకటనసందర్భము నూనిజొక కథను చెప్పుచున్నాడు:—

<u>సయ్యదు మర్కారు కథ:</u> ఒకనాడు కృష్ణదేవరాయలు సాళువతిమ్మయతో సాళువ నరసింగరాయల మరణపత్రమందలి యాదేశముచొప్పున నందు చేర్కొనియుండిన దుర్గములలో నొక్కటియైన రాయచూరును ఆదిలుఖానుని జయించి స్వాధీనము జేసికొనుటకు నిశ్చయించితిననియు, నంతకు ముందు నలువదేండ్లనుండియు నాటివఱకును వర్ధిల్లుచు వచ్చిన దను రెండు రాజ్యములయొక్క మైత్రిని భంగపఱచుటకు వెరవెఱుఁగకున్నాఁడననియు జెప్పెను. అందుకు సాళువ తిమ్మయ ఇట్లు జవాబు చెప్పెను. రెండు రాజ్యములకును మైత్రి కొన్ని నిబంధల ననుసరించి నడవవలసి యున్నది:—ఇరుపక్షములవారియందెవ్వరి రాజ్యమునుండి యేనిఁగు జమీందారులు, ఋణగ్రస్తులు ద్రోహి దళపతులు మున్నగువారు పాఱిపోయి రెండవవారి యంతఁ జేరిన, నట్టివారిని దమకు బట్టియావలయునని మొదటివారు కోరినయెడల రెండవవారు వారి నప్పగింప వలయును. ఏలినవారి క్రింది భూస్వాములును, అప్పుపడి ధనమునీయ వలసిన ఋణగ్రస్తు లనేకులు ఆదిలుఖానుని రాజ్యమున డాగియున్నారు. కావున ఆ నెపము నెత్తి దండు వెడలవచ్చునని యతఁడుపాయము జెప్పెను; కాని ఇతరమంత్రు లందు కొప్పుకొనలేదు.

కృష్ణరాయల కొలువున సయ్యదుమర్కారను మహమ్మదీయుఁ డొకఁడుండెను. వానిచే నలువది వేల పర్దావుల పైకమిచ్చి గుఱ్ఱములను గొనుటకు గోవా పట్టణమున కంపియుండెను; గోవాకు రెండు లీగుల దూరమున పోండాయనుస్థలము గలదు అది మహమ్మదీయులకునికి పట్టు. మర్కారాస్థలమును జేరి యచటినుండి యాదిలుఖానుని రాజ్యములోని కాధనమునంతటిని వెంటగొనిపరారి చిత్తగించెను. పోండాయందాతఁడుండఁగ నాదిలుఖానాతని పేర నొక యుత్తరము వ్రాసిపంపెననియు, దత్కారణమున నాతఁడాదిలుఖానుని రాజ్యమునకు బాఱిపోయెననియు గొంధఱు

చెప్పుదురు. సయ్యిదుమర్కారు పలాయనము రాయల కెఱుకపడినంతటనె, యతడు పెక్కు సంవత్సరములుగ రెండురాజ్యములకును వర్ధిల్లుచున్న మైత్రి యాద్రోహి కారణముగ విఘాతముసేయుట యుక్తముగాదనియు, వానినిబట్టి తనకడ కంపవలసినదనియు గోరుచు నొక కమ్మనాదిలుఖానుని పేర వ్రాయించి పంపెను. ఆకమ్మ యందగనె యాదిల్ఖానుఁడు ఖాజీలను మంత్రులను రప్పించి వారి కాలేఖార్థము జదివి వినిపించి వారిని సలహా యడిగెను. మర్కారు సయ్యిదు, అనగా మహమ్మదుప్రవక్తవంశసంజనితుఁడగుటచేతను, ముల్లాశాస్త్ర విశారదుడునగుటచేతను నాతని రాయలకుబట్టి యీరాదనిరి. అంతట నాదిల్ఖా నొకయుక్తి నవలంబించెను; మర్కారుకు దాబులును రేవుపట్టణమును జాగీరొసగి యతనినచటి కంపి, యతడు దన యాస్థానమునలేడనియు, నతనిసంగతి తనకేమియుఁ దెలియదనియు బదులు వ్రాసియంపెను. దాబులునుండి యా సయ్యి దెచ్చటికో పాఱిపోయెను.

ఈ విషయ మెఱుకపడగనె రాయలు దక్షిణమె దాబులుపై దండువెడలిపోయి చూడ దీర్చుకొన నిశ్చయించెను. మంత్రు లల్పధనమునకై సయ్యిదుపై యుద్ధమునకు వెడలుట పాటిగాదని వారించిరి. కాని రాయల దృఢసంకల్పమును గుర్తెఱిఁగి, 'దేవా! దాబులుమార్గమున పోవలదు; ఇప్పు డాదిలుఖానుని యధీనమున నుండు రాయచూరుపై దండువెట్టుఁడు; అది పూర్వము మనరాజ్యమునకు జెల్లుచుండిన'దని విన్నవించిరి. మంచిదని వారి సలహా నంగీకరించి, సయ్యిదుమర్కారు వృత్తాంతమును దెల్పుచు మద్రె మలోక్కెద, మెల్లెనో, దస్తూర్, విరివో అనువారలకు ఉత్తరములు వ్రాయించెను 8

క్రీ. శ. ౧౬౧౦ ప్రాంతమున దా ఏషియా యను చరిత్ర గ్రంథమున ప్రథమదశకమును బ్రకటించిన బ్యారాసు ఈకథను గించి ద్వతీ ర్యాసముతో నిట్లు చెప్పుచున్నాడు:—

'ఆదిలుఖానుని తంత్రము చేసి బోను కెక్కింపవచ్చునని యెఱిగి కృష్ణరాయలు పెక్కేండ్లుగ దన కొలువునందుండిన సయ్యిదు మెర్కారను మహమ్మదీయుని బిల్పించి, నలువదివేల పర్దావుల నెత్తికొని గోవాకుబోయి యచట పారశీక దేశమునుండివచ్చు గుఱ్ఱములను గొనుమని యాజ్ఞాపించెను. మన కప్తానునకు గూడ నాయర్థమును సాధించు నుద్దేశముతో, నాయంశ మెల్లరకు దెలిసియుండుట మేలని యెంచి జాబుఁను వ్రాసెను. సయ్యిదుమర్కారు తనవశమున నున్న ధ మీది వ్యామోహముచేతనో, యాదిల్ఖానంపిన యుత్తరములకులోగియో, గోవాకు మూడులీగుల దూరమునందుండుపోండ యను తాణాదారియొద్దకు వచ్చి చేరినపిమ్మట ఆదిలుఖానుని రాజ్యమునకు బాఱిపోయెను. అతడు తన చెంతకురాగనే యాదిల్ఖాను, అతడు ప్రవక్తమహమ్మదుయొక్క మహోన్నత కుటుంబమునకు జెందినవాడగుటచే నతనికి దావులు రాణాదారి యను జాగీరుగ నొసగి యచటి కంపెను..., కాని తరువాత కొన్ని దినములలోనే యత డచట గానరాక మాయమై పోయెను. అతని చెంత నున్న నలువదివేల పర్దావులను హరించినపిమ్మట ఆదిల్ఖా నాతని జంపించెనని చెప్పుదురు.9

ఇట్లు కృష్ణరాయలకు సమకాలికులును నించుక తరువాతివారునైన పోర్చుగీసు చరిత్రకారులును జెప్పు సయ్యిదు మర్కారుకథయందు సత్యముండక పోదు; కాని వారి యాదార్థమును సంశయగ్రస్తముసేయు నట్టియంశములు వారి కథయందు లేకపోలేదు. ఇందు ముఖ్యమైనది విద్యానగర విజాపురరాజ్యముల మైత్రి. క్రీ. శ. ౧౫౨౦-వ సం॥న కృష్ణరాయలు రాయచూరుపై దండు వెడలుటకు పూర్వము నలువది సంవత్సరము లనగా ౧౪౮౦ నుండియు పైరాజ్యముల రెంటిమధ్య మైత్రి వర్థిలుచుండినట్లు న్యూనిజు చెప్పియున్నాడు. ఇది యబద్ధమని నొక్కివక్కాణించి చెప్పనవసరము లేదు. విజాపురరాజ్యము స్థాపింపబడినది క్రీ. శ. ౧౪౮౯-వ సం॥ నందని మహమ్మదీయ చరిత్రలవల్ల దెలియుచున్నది. అదిమొదలు రాయచూరు యుద్ధపర్యంతము గడచినయేండ్లు ముప్పదియొక్కటి. ఈ ముప్పదియొక యేండ్లకాలములోపల విద్యానగర విజాపురములకు పెక్కుమార్లు యుద్ధము నడచినట్లు మహమ్మదీయ చరిత్రలవల్లను, హిందూవాఙ్మయమువల్లను, విజయనగరచక్రవర్తుల శాసనములవల్లను దెలియ

8. *Nuniz F.E. pp 323-25.*

9. *Ibid W. 325, W. 2.*

వచ్చుచున్నది. కావున ఈపట్టున న్యూనిజుమాట సత్యాత్మకము గాదని వేఱుగ జెప్పవలయునా? దీని వలెనే మర్కారు కథయు నసత్యమైయుండరాదా యను సంశయము గలుగవచ్చును. వీటిరెంటికిని గల తారతమ్యమును గ్రహించితిమేని యట్టి యనుమానమున కవకాశ ముండదు. విద్యానగర విజాపురముల మైత్రి న్యూని జన్యుల నుండి కర్ణాకర్ణిగ విన్న గత చరిత్రాంశము. సయ్యదు మర్కారుకథ ప్రాయశః అతడు విజయనగరముననో, గోవాయందో, లేక తత్సమీపస్థమగు మఱియొక తావుననో నివసించుచుండినప్పుడు జరిగినది. ప్రత్యక్షముగ కంటితో జూచినది కాక పోయినను నట్లు చూచినవారివల్ల నెఱిగినది. స్వానుభవముక్రిందికి వచ్చును; కావున నది యసత్యమని యెంచుటకు నవకాశము లేదు.

ఇక కృష్ణరాయలు సయ్యదు మర్కారు వృత్తాంతమును దెలియజేయుచు లేఖలు వ్రాసినవారెవ్వరో, వారి కట్లు ఏల వ్రాయవలసివచ్చెనో విచారింపవలసి యున్నది వీరిలో 'మాద్రమలుకో' యను దానియందలి 'మాద్ర' యను పేరు 'ఇమా' దని యు నతడు బీదారు సుల్తాననియు, 'విరిదో' బీదరు సుల్తానగు బరీదనియు, దెమెల్లీనో దెస్తూరుల యూనవాలు చక్కగ దెలియరాదనియు నొకవేళ నది 'జెమెల్లుకో' యనగా నిజాముల్ ముల్కనుదానికి వ్రాయసకాని పొరపాటు కావచ్చుననియు, దెస్తూరనునది న్యూనిజు గ్రంథమున మఱికొన్ని యెడల పినూయీ, లేక గెస్కారను దాని రూపాంతరమనియు నది గోల్కొండసుల్తానగు కుల్లీకుతుబ్షాయనియు సూయెలు గారు వ్రాసియున్నారు.10 కాని సూయెలుగారి వ్యక్తినిర్ణయమును పూర్తిగ నంగీకరించుటకు వీలు గాదు. 'మాద్ర' యను నామమును ఇమాదుతో సరిపెట్టుటకంటె 'ముదార్' యొక్క యపభ్రంశ రూపమని యూహించుట యుక్తమని తోచుచున్నది. 'మాద్రమలుకో,' ముదారుల్ ముల్క కావచ్చును. అట్లయిన నతని నిర్ణయించుటకు దగు సాధనము లింకను లభ్యపడలేదు 'విరిదో' బీదరు సుల్తానగు బరీదనుటకు సంశయములేదు. 'దమెల్లీనో' సూయెలుగారూహించినట్లు జెమెల్లుకో కావచ్చును. అది నేని యతడహమదునగర ప్రభువగు నిజాముల్ ముల్కనుట సరియే.11 దెస్తూరు కుతుబ్ల్ ముల్కని సూయెలు చేసిన వ్యక్తినిర్ణయము సరియైనది కాదు. ఇది దస్తూరి మమాలిక్, దస్తూర్ దీనా రనువారిలో నొక్కరి పేరై యుండవలయును. వీరిరువురికి పితృపుత్రబాంధవ్యము గలదు. ఇరువురును కృష్ణరాయలకాలమున గుల్బర్గ నేలిరి. ఈ మహమ్మదీయ ప్రభువులందఱును బహమనీ సంస్థానము నాశ్రయించియుండెడి సామంతులు. క్రీ. శ. ౧౩౪౭ మొదలు ౧౫౧౮ వఱకును బహమనీరాజ్యమును బాలించిన రెండవ మహమ్మదుశాహు కేవలము సత్వహీనుడగుటచే సామంతులపై దన యధికారమును జెల్లించుకొనజాలకపోయెను. కావున వారు తా మేలుచుండిన సీమలయందు స్వతంత్రులుగ వర్తిలుటయేకాక, చుట్టుప్రక్కలనున్న తోడి సామంతులను గొట్టి వారి సీమలను జయించి నూతన రాజ్య నిర్మాణమునకు గడగిరి. తత్కారణమున వారికి పరస్పరము వైరము గలిగి యుద్ధము సామాన్యమాయెను. వీరికి సయ్యదుమర్కారు కథను దెల్పుచు కృష్ణరాయలు త్తరము లేల వ్రాయించె ననునది ప్రస్తుతము విచారణీయాంశము. న్యూని జీ విషయమును జక్కగ వివరించి యున్నాడు:—'కృష్ణరాయలు మంచి నయశాలి. వారికి లేఖలంపినది వారిని ధనకు సుముఖులను

10. *F. E. p 325, N. 3*

11. 'జెమెల్లుకో' యనునది నిజాముల్ ముల్కన కాభాసరూపమని యీ మాటలకు గల పోలికయే విదితము సేయుచున్నవి. ఇంతేకాక జెమెల్లుకో సోదరి సాదిలుఖానుడు పెండ్లాడినట్లు న్యూనిజు వక్కాణించి యున్నాడు. (*F. E. W. 326*); దీనిని రుజువుసేయు సాక్ష్యము లభ్యపడలేదు; కాని ఫెరిస్తా గ్రంథమునందు క్రీ. శ. ౧౫౦౮ మొదలు ౧౫౫౩ వఱకు రాజ్యముచేసిన మొదటి బుర్హాన్ నిజాం శాహు ఇస్మాయీలు ఆదిల్ ఖానుని తోబుట్టువగు మరియం బేగమునుద్వాహముజేసికొన్నట్లు వ్రాసియున్నాడు. మఱియు నీ వివాహము జరిగినది క్రీ. శ. ౧౫౪౩-వ సంవత్సరమునననియు దెల్పియున్నాడు. (*Briggs-Ferishta III pp 51-2*) దక్కను మహమ్మదీయ ప్రభువుల కుటుంబములలో గుంపెమార్పు పెండ్లిండ్లు పెక్కు జరిగినట్లు చరిత్రగ్రంథములవల్ల దెలియవచ్చుచున్నవి. కావున న్యూనిజు చెప్పినట్లు ఆదిల్ఖానుడు జెమెల్లుకో (నిజాముల్ ముల్క)ని తోబుట్టువును బెండ్లియాడి యుండిననుండవచ్చును.

జేసికొనుటగాలేక. వారి దళముల సహాయ మాతని కావశ్యము గాకపోయినను, సౌహార్ద మభిలషింపవలసి యుండెను. వారందఱు ఆదిల్ఖానునితో నేకమైన రాయ లాతని నారీతి జయించి యుండజాలడు. ఆదిల్ఖానుఁడు దమకంటె బలాధికుడగుటచే నతనియెడ వారు ద్వేషము వహించిరి. తురకలలో విశ్వాస మల్పము; కుక్కలవలె నొకరిపై నొకరుబడి పెలుకులాడుదురు; ఒండొరుల నాశమును జూడ నపేక్షింతురు.' 12కృష్ణ రాయలు దఱచినట్లైపై పేర్కొనిన తురకదొర లెవ్వ రును ఆదిలుఖానునకు దోడ్పడరైరి. కాని నిజాముల్ ముల్కుమాత్ర మాతఁడు నిజసోదరీ భర్త యగుటచే గొంత దండింపక తప్పినదికాదు.13

<u>దళనాయకులు, దళసంఖ్య:</u>—రాయలవెంట రాయచూరుపై నడచిన ముఖ్యదళనాయకుల నామ ములను, వారిసాయకత్వముక్రింద నుండిన గజతురగ పదాతిసంఖ్యను నూనిజు వివరించియున్నాడు:—

(1) కామా నాయకుఁడు. ఇతఁడు రాయల కొలువునందుండిన మహమ్మదీయ సైనికుల కధిపతి. విలుకాండ్రేమి, ఖేటకధారులేమి, గడలవారేమి, తుపాకిబంట్లేమి—ముప్పది వేల కాల్బలమును, వేయి గుఱ్ఱములును, నాలుగజములును, నతని యాధిపత్యము క్రింద నడచినవి. (2) త్రియంబకరావు, ముప్పది వేలు కాల్బము, రెండు వేల గుఱ్ఱములు, ఇరువది యేనుగలతో డను; (3) తిమ్మప్పనాయకుఁడు, అఱువది వేల కాల్బ లము, మూడు వేల గుఱ్ఱములు ముప్పదియేనుగలతోడను; (4) ఆదప్పనాయకుఁడు లక్షకాల్బలము, ఐదు వేల గుఱ్ఱములు,యేబదియేనుగులతోడను; (5) కొండమరసు లక్ష యిరువది వేల కాల్బలము, ఆఱు వేల గుఱ్ఱములు, అఱువది యేనుగులతోడను; (6) కొమర ఎనుబది వేల కాల్బలము, రెండు వేల యేనూఱు గుఱ్ఱములు, నలువది యేనుగులతోడను; (7) విజయనగరపాలకు డగు సాళువగోవిందరాజును అతనిదళవాయియు ముప్పది14 వేల కాల్బలము వేయిగుఱ్ఱములు బది యేనుగుల తోడను; (8) రాయల యనుగు కొజ్జాలు మువ్వురు నలువది వేల కాల్బలము వేయిగుఱ్ఱములు పదునైదేను గులతోడను; (9) రాయల యడపము 15 పదునైదు వేల కాల్బము, రెండు వందల గుఱ్ఱములతోడను;16 (10) కొమారవీరయ యెనిమిది వేల కాల్బలము, నాలుగు వందల గుఱ్ఱములు, నిరువది యేనుగులతోడను, యుద్ధము నకు నడచిరి. (11) బంకాపురాధిపతి దళములును బహుసంఖ్యాకులైన దోమరు పురప్రజలును మఱియొక మార్గమున బోయిరి.17 కీరుగాక మఱికొంద ఱీయుద్ధ మున బాల్గొనినవారు శాసనములందు పేర్కొనబడి యున్నారు. మాధవవర్మ వంశజాడు కంఠమరాజు

12. *F. E. W. 326.*

13. *Nuuiz, F. E. W. 326*

14. నూనిజ్ జీతని పేరును ఒగెంద్రహో. (*Ogemdraho*) అని వ్రాసియున్నాడు; కాని పయసు ఇతని పేరు గందరాజోయనియు నితడు సాళువ తిమ్మయ సోదరుడనియు జెప్పియున్నాడు (*F. E. W. 284*). సాళువ తిమ్మయసోదరుని సరి యైన నామధేయము సాళువ గోవిందరాజని శాసన ములవల్ల తెలియుచున్నది.

15. నూనిజ జతని పేరు చెప్పలేదు. సూయెలిట్లు వ్రాసి యున్నాడు. 'రాయరాజ్యము విచ్ఛిన్నమైన పిదప, మధురయందు స్వతంత్రులై పాలించిన యచటి మహా సామంత ప్రభువులు రాయల యడపము వాని వంశజులని బర్రాడాసు చెప్పియున్నాడు.' (*F. E. W. 227, N 3*) ఇందువలన మధురనాయకుల పూర్వికుఁడే ఇచట పేర్కొనబడిన యడపమని సూయె లభిప్రాయపడిన ట్లున్నది. అడపము డెబ్బదిరెండు నియోగములలో నొక్కటి. ఈ పద మునం దేకకాలమున పెక్కండ్రు నియుక్తులై యుండ వచ్చును. మఱియు బర్రాడా సేరాయలకడ మధురనాయక రాజుల మూలపురుష డడపగాడై యుండెనో చెప్పలేదు. మధురనాయకరాజ వంశ స్థాపకుఁడైన విశ్వనాథ నాయకుఁడు కృష్ణ రాయల కడపటిరాజ్యవర్షములందు బళ్లారి మండ లములోని పాలకల్లుగ్రామము నమరముగ ననుభ వించుచుండెను. ఇతఁడు అడపము చిననాగినాయని కొడుకు (*Fwrther Sowrces I. W. 175*). ఇందు వల్ల చిననాగినాయడు గృష్ణరాయల యడపగాండ్ర లలో నొక్కడని నిశ్చయమగుచున్నను, నతడె నూనిజ జట పేర్కొన్న యడపగాడని చెప్పుటకు వీలు లేదు.

16. ఇతని కేనుగులు లేవు.


17. *Nuniz F. E. pp 326-27.*

సింగరాజొక్కడు.18 ఆపత్సహాయాభిధానుడు చోళమండల బ్రాహ్మణుడు మఱియొక్కడు.19 దీనివల్ల రాయలదళనాయకులును సామంతులుమాత్రమె కాక సామ్రాజ్యమునందు పేరెన్నికకెక్కిన యోధులనేకులీ దండయాత్రయందు పాల్గొనినట్లున్నది. మఱియు పోర్చుగీసులు పెక్కండ్రు ఉభయపార్శ్వములవారికిని తోడ్పడిరి. వీరియందు క్రిస్తావాన్ డి ఫిగ్రెడో యను నశ్వవ్యాపారి ప్రముఖుడు. ఇతనిక్రింద తుపాకులవారిరువదిమంది రాయలతోగూడ దండయాత్రకు నడచిరి. ఫిగ్రెడో రాయచూరు దుర్గమును సాధించునప్పుడు రాయలకమూల్యమైన సేవ యొనర్చెను. ఇట్లు రాయచూరుపై నడచిన రాయసైన్యమునందు ఏడులక్షల ముప్పదివేల పదాతులును, ముప్పదిరెండువేల యాఱువందల గుఱ్ఱములును, ఐదువందల యేబదియొక్క [illegible]ములు నుండెనని న్యూనిజు లెక్కనుబట్టి తేలుచున్నది. దండయాత్ర నడచునప్పుడు వలసిన వస్తుసామగ్రులను ఇతరపదార్థములను సరఫరా సేయు వర్తకులును, సేవచేయు రజక క్షురకాది పరిచారకులును, విలాసినీబృందమును లెక్కకు మిక్కుటమై యుండెనట. ఇట్టి ప్రచండసైన్యముతో కూచిచేసిపోయి కృష్ణరాయలు రాయచూరుదుర్గము చుట్టును ముట్టడి దిగెను.

---

18. *S, I. I. IV. 789.*

19. **ARE.** *47 of* 1906. తిరుక్కడవూరు అమృతఘటేశ్వరాలయమును ఆపత్సహాయుడను బ్రాహ్మణుడు కృష్ణరాయల కాలమున విషయ (వృష) సంవత్సరమున ననగా శకాబ్దము ౧౪౪౪ (క్రీ. శ ౧౫౨౧-౨౨) న బాగుచేయించెను. అతడు ఇరామ్చూరు విజయా నగరములకడ నిజపరాక్రమ ప్రదర్శనమువలన కృష్ణరాయలను మెప్పించితి నని చెప్పుకొని యున్నాడు.





నవల:

శాఫో



ఆల్ఫాంజ్ డాడె (ట్)

5

వాళ్ళ గదిలో జేమ్స్ టిస్సాట్ గీసిన సాన్నీ రూపచిత్రం ఒకటి, దక్కనిదుంది. ఆమె పూర్వ వైభవ చిహ్నాలలో మిగిలిన శిథిలావశేషం అదొక్కటే. ఆ బొమ్మ ప్రక్కనే పల్లెటిప్రకృతి దృశ్యఛాయా చిత్రం ఒకటి వేలాడుతూంది. ఎవరో పల్లెటి ఫోటోగ్రాఫర్, ఎంతో పట్టున ప్రథమ ప్రయత్నంగా తీసిన సాదా చిత్రంలాగుంది.

కొండచట్టు ప్రకృతి. కొండ దిగువభాగం రాళ్ళు పేర్చి గోడకట్టినట్టు దిమ్మకట్టుగా ఉంది. ద్రాక్షతీగలు కొండప్రక్క అంతా ఒత్తుగా ఆవరించుకొంటూ కొండపైకి ఎగబాకుతున్నాయి. ఆపైన తమాల వృక్షాలబారులు, వాటి వెనుక ఒక చిన్ని తాళవృక్షాలతోపు. అక్కడే ఎండలో ఆకులు మిలమిలలాడించుకొంటూ ఉన్న కదంబ వృక్షాలు. ఆ వృక్షాల నొరుసుకొంటూ, ఉత్తరపుగాలుల తాకిడికి వాట్లను రక్షగాకైకొంటూన్న ఒక పెద్ద భవనము. భవనంగోడలు తెల్లగా సున్నపుపూతలో ఉన్నాయి. ఆ యిల్లు సగం కోటదివాణంలాగా, సగం రైతు గృహాంగణంలాగా ఉంది. ఇంటిముందు వరండా, ఎత్తైన మెట్లవరుస, మకరతోరణాలంకృతమై దారు చెక్కడాలతో అలరారుతోన్న సింహద్వారం తలుపులు, అటుయిటూ వేగుర్రంగు గోడలు అంతా పల్లెటూర్ధి దివాణంలాగా ఉంది. ప్రముఖంగా గొడ్లశాలలు, [illegible] కనబడుతున్నాయి. భవనం చుట్టూ సెమిళ్ళకోసం కట్టిన దిమ్మలలా ఉన్న, శిథిలమైనకోట బురుజులూ, నిర్మలాకాశంలో, వాతావరణాన్నంతా ఆకట్టుకొంటున్నట్టు కనబడుతూ ధ్వజాకారంలో ఉన్న కోట గాలిగోపురమూ, వరుసతీరిన ఇళ్ళకప్పులూ, బొమ్మలో కనబడుతున్నాయి.

ఆ కోటలోనే అనాదికాలంనుంచీ, గాసిన్ డి ఆర్మండీల కుటుంబం నివసిస్తూ వచ్చింది. ఆ భవనాన్నీ, జమీనీ, కాసిలెక్ అనేవారు. కాసిలెట్ జమీ ద్రాక్షతోటలకు ప్రసిద్ధి. ఆ తోటలు, దొడ్లూ, పొలాలూ, ఆ జమీ అంతా, ఒక తరంనుంచి మరొక తరానికి సంక్రమిస్తూ అవిభక్తంగానే నిలుస్తూ వచ్చింది. ప్రతి తరమూ, పిల్లలంతా ఉమ్మడిగా ఆ ఆస్తినంతా అనుభవిస్తూవచ్చారు. ప్రతి తరంలోనూ పెద్ద కొడుకు, రాచరికపు కొలువులో, విదేశోద్యోగిగా పోవటం ఆ యింట ఆనువాయితీగా వస్తూంది. జమీ నిర్వహణభారం అంతా ప్రతి తరంలోనూ పూర్తిగా చిన్న కొడుకుమీద పడేది.

ఈ ఆనువాయితీలను, కులసాంప్రదాయలను, ఒక్కొక్కప్పుడు ప్రకృతి సహించలేనట్లు ప్రవర్తిస్తుంది. జమీన్‌దారీ నిర్వహణకు ప్రపంచంలో అనర్హుడంటూ ఎవరైనా ఉంటే—ఒక్క జమీన్‌దారీకే కాదు, అసలు ఏ పని నిర్వహించటానికైనా అసమర్థుడెవడైనా ఉన్నాడంటే, సీజేర్ గాసిన్ అనే చెప్పాలి. ఇంటికి పెద్దవాడైన అన్న, కాన్సులర్

ఉద్యోగిగా విదేశాల కేగటంతో జమీనిర్వహణ భారమంతా ఇరవైనాల్గోఏట అతనిమీద పడ్డది.

రంగేలీ పురుషుడు, స్త్రీలంపటుడు, జూదరి, పలైటి దిక్కున ద్యూతగృహాలన్నిటా ప్రసిద్ధుడు, సిజేర్, ఆగమ్మకాకిగా, ఎందుకూ పనికిరానివాడుగా ప్రసిద్ధికివచ్చాడు. అతని చిన్ననాడే ఊరంతా "షోకేలా" అని అతనికి పేరెట్టేశారు. ఎంతటి శిష్టాచార, సత్సాంప్రదాయిక కుటుంబాలలోనూ కూడా, ప్రకృతి, కొన్నికొన్ని తరాల కొకొక్కణ్ణి అల్లాటివాణ్ణి సృష్టించి, ఆ రూపేణా, అక్కడ పేరుకొన్న కశ్మలాన్ని బైటికి కొట్టేసి, ఆ రక్త సాంప్రదాయాన్ని సంరక్షిస్తూవస్తుంది.

స్వేచ్ఛగా, నిర్లక్ష్యంగా, ఊరి క్లబ్బులలో పేకాటలలో ఉన్న డబ్బంతా ఊదనూడుస్తూ, ఉచితానుచిత జ్ఞానంలేకుండా డబ్బు విరజిమ్ముకుంటూ గుబారాచేస్తూ, సిజేర్ తిరగటం మొదలెట్టాక కొద్దినాళ్లలోనే, ద్రాక్షతోటలన్నీ తణఖాలలోకివచ్చేసి, ద్రాక్షపానీయ భండాగారమంతా వట్టిపోయి, ఏయేటి పంట ఆ యేటికి పంటకుముందే జట్టీకి అమ్మకం అయిపోతూవచ్చి, సిజేర్ వీధిని బడవలసిన స్థితి వచ్చింది. సిజేర్ అన్న, షాంఘైలో కౌన్సల్‌గా ఉంటూండేవాడు. సిజేర్, అన్న సంతకం ఫోర్జరీ చేసి, అక్కడి కౌన్సులేట్ మీద నూరు హుండీలు పుట్టించాడు. అవి చెల్లుబాటు కొచ్చేనాటికి ఎక్కడో డబ్బుపుట్టించి చెల్లించుకోగలననే నిజంగా నమ్మాడు. కాని అవి అన్నగారిదగ్గిరకు షాంఘై చేరేటప్పటికి, వాటితోపాటు తమ్ముడి ఉత్తరం, తన ఫోర్జరీ, తమ దివాళాస్థితి విన్నవించుకొంటూ వచ్చింది. కౌన్సల్ కప్పుడప్పుడే ఉద్యోగంలో పురోభివృద్ధి సూచనలు కనబడుతున్నాయి. కాని ఈ ఉత్తరం, తమ్ముడి ఫోర్జరీ హుండీలు, ఒకేసారి కౌన్సులేట్ కివచ్చేటప్పటికి, తమ్ముని అసమర్థత తత్తరపాటు కల్గించింది. కిమ్మనకుండా ఆ హుండీలు చెల్లించి, ఉద్యోగం విరమించుకొని దివాణానికి తరలి వచ్చాడు. అక్కడే ద్రాక్షతోటలు, పొలమూ పుట్రా చూసుకొంటూ స్థిరపడిపోయాడు.

ఈ అన్న నికార్సైన గానీనా. కులసాంప్రదాయం, శిష్టాచారం ఇవి వీసమెత్తుకూడా తొలగకూడదనే ఛాందసుడు. పైకి ఎంత శాంతుడో, లోపల అంతటి ప్రచండుడు. చల్లారిపోయికూడా, మళ్ళీ ఏ నిమిషం బ్రద్దలవుతుందో అనిపించే అగ్నిపర్వతంలాగా, భీభత్సంస్ఫురింపచేస్తాడు. శ్రమజీవి. ఒడలువాచుకోకుండా నిత్యం కష్టిస్తాడు. వ్యవసాయంలోకూడా మంచి అభిరుచి ఉంది. అతని పుణ్యమా అని మళ్ళీ దివాణం తేరుకొంది. రోన్‌నది తీరందాకా వాళ్ళపొలాలు, తోటలు విస్తరించాయి. కష్టాలలాగే సుఖాలుకూడా పరంపరలుగా వస్తాయి. ఆ సమయంలో ఆ కదంబవనంలో, యింటికి శ్రేష్ఠ కుమారుడుగా రేనె జన్మించాడు.

ఆ రోజుల్లో 'షోకేలా', పశ్చాత్తాప భారంతో కృంగిపోతూ, ఇంటిచుట్టూ తోటలలోనూ దొడ్లలోనూ కాలుగాలిన పిల్లిలా తిరుగుతూండేవాడు. ఆ అన్న మొగం కన్నెత్తి, చూడటానికే అతనికి ధైర్యం చాలేదికాదు. అన్న వదనంలోని తిరస్కారముద్ర నిత్యం అతన్ని కుమిలించివేసేది. ఇంటిలో ఊపిరాడనట్లయి, పొలాలకో నదిగట్టుకో పోయి, కాస్త గాలిపీల్చుకొంగలిగేవాడు. ఏ చేపలు పట్టటమో, పత్తిలు పట్టటమో, అడవిలో దువ్వలు ఏరి చేతిబెత్తాలుగా చెక్కటమో, ఏదో పనిగానిపని కల్పించుకొని, ఆరుబయళ్ళలోనే ఏ వబియ్యామో చేపలో కాల్చుకు ఫలహారంచేస్తూ, మనోవ్యధను క్షయింపచేసుకొంటూ కాలం వెళ్ళబుచ్చుకోమాచేవాడు. రాత్రి అన్నతోపాటు పంక్తికి భోజనానికివచ్చేటప్పటికి నోరుమెదపకుండా కూర్చుని అన్నవంకకు కన్నెత్తకుండా భోజనం ముగించుకుపోయేవాడు. వదినగారు మాత్రం, ఈ అమాయికపు మరిది స్థితిని చూసి జాలిపడ్తూ మగనికి తెలియకుండా చిల్లరఖర్చులకు అతనికి డబ్బిస్తూండేది. మగనికి తెలిస్తే మాట దక్కదని ఆమెకు తెలుసు. "షోకేలా" విషయంలో ఆ అన్నగారు అరవీసమైనా జాలితలచడు. అదైనా మునుపుచేసిన తప్పులకని కాదు. ముందుముందు వంశానికి అప్రతిష్ఠగా ఏం అభాండ్రపు పనులుచేస్తాడోనని. ఆ అన్న భయపడ్డట్టే, కుటుంబప్రతిష్ఠ మంటగలుపుతూ, సిజేర్ మళ్ళీ అపభ్రంశపు పని చేయనే చేశాడు.

దివాణంలో పట్టుపనులూ అవీ చూసేందుకు, ఒక దక్కని పడుచు, వారానికి మూడుమాట్లు, కోటలోకి వచ్చేది. వచ్చినప్పుడు రోజంతా పనిలుండేది.

ఆపిల్ల పేరు దివోనీ. అబ్రూ అనే పల్లెవాని కూతురు. రోన్ నదీతీరాన్నే వాళ్ళ గుడిసె ఉండేది. ఆ పిల్ల నిజంగా నీటి తామరపూవులాగే, లలితంగా సన్నగా పొడుగ్గా ఉండేది. చిన్న తలకు బిగుతుగా కట్టిన రుమాలు టోపీ రిబ్బన్లు వెనక్కు వేలాడుతూ మెడ వంపుల అందాల్ని నేత్రపర్వ మొనర్చేవి. మొగమూ మెడాకూడా కొద్దిగా సూర్యాతపానికి కాగిన రంగులో ఉండేవి. భుజాలూ చేతులూ, నునుమంచు పూతమెత్తదనంతో అతిలలితంగా కనపడేవి. ఆ కోట శిథిల పరిసరాల్లో ఆమెను చూస్తే, పూర్వం ఆ రాజమందిరాలు వైభవాలతో వెలుగుతూన్న రోజుల్లో, శృంగార రసాధిదేవతలై, వీర సుందర శిఖామణుల కారాధ్యదేవతలై వెలసిన ఈ ఇంటి రాచపడుచులలో ఒకర్తె, ఇల్లా ఈనాడు అవతరించిందా అన్నట్లు స్ఫురించేది.

సీజేర్ ఆమెను చూసి మోహించాడు. ఆ వలపులో ఆ చారిత్రకభావనాప్రసక్తి ప్రమేయాలు లేవు. అట్లాంటి ఆదర్శాలన్నీ నిరక్షరుడైన ఆ అమాయకుడికి అనూహిత విషయాలు. కాని పొట్టివాళ్ళు కొందరికి వలెనే పొట్టి సిజేర్‌కుకూడా, పొడుగాటి స్త్రీలంటే ఆకర్షణ ఎక్కువ. దివోనీని చూచిన మొదటి నాటినుంచే ఆ మోహపుటురులలో చిక్కుపోయాడు.

పల్లెటి శృంగారఘట్టాలు నడపటంలో ప్రవీణత కొంత షోకేలాకు లేకపోలేదు. పల్లెటి వసంతోత్సవాలలో ఏ నృత్యంపేరటో దరిచేరటం, ఏదో ఒక చిన్న కానుక సమర్పించటం, పొలాలలో మొదటిసారి ఒంటరిగా ఆ వలపుకత్తె తటస్థమయినప్పుడు, రాక్షసగాంధర్వవిధానాలలో ఆలోచనకు ఊపిరిసలపనీయకుండా ఆ స్త్రీని కైవసమొనర్చుకొని, అవటి ప్రకృతి ఘుమాయింపులో ఆ స్త్రీని మైమరపించటం—ఈ కలాపం అంతా షోకేలాకు పరిచితమే. కాని దివోనీ అతనితో నృత్యమే చేయలేదు. అత నిచ్చిన కానుక నతని యింటికే సమర్పించింది. ఇక నదిఒడ్డున చెట్లతోపులో అత నామెను ఆలంబించవచ్చినప్పుడు, ఆశక్తిస్వరూపిణి విసిరిన విసురుతో పది అడుగులదూరాన వెల్లికిలా పడిపోయాడు. అప్పట్నించీ ఆమె అతన్ని దూరస్థంగానే ఉంచసాగింది. మితిమీరి వస్తుందన్నప్పుడు తన ఒడ్డాణంలోని కత్తెర చూపించేది. ఆ వలపుతో అతని కంతకంతకు మరీ పిచ్చెత్తిపోసాగింది. ఆపిల్లను పెళ్ళిచేసుకొంటా నన్నాడు. పోయి వదినగారికి తన గోడంతా విన్నవించుకొని ఆ పిల్లనిచ్చి పెళ్ళి చేయమని బ్రతిమాలాడు.

గాసిన్‌సతి, దివోని అబ్రూను, చిననాటి నుంచీ ఎరుగును. చాలా జాగ్రత్తగల పిల్ల అనీ, సచ్ఛీల అనీ, చాలా మంచిదనీ ఆ పిల్లమీద ఆమెకు మంచి అభిప్రాయముంది. అందుచేత పెళ్ళైతే ఈ పిల్ల అయినా "షోకేలా"ను సన్మార్గంలో పెట్టి తరింపచేయగలదేమోనని ఆమె ఆశపడింది. కాని, కూలి పిల్లను తన వంశీకుడు పెళ్ళిచేసుకోటం కాన్సల్‌కు గౌరవహీనంగా స్ఫురించింది. "సీజేర్ ఈ పని చేస్తే ఇక మళ్ళీ వాడిమొహం చూడను" అన్నాడు. ఆమాట నిలబెట్టుకొన్నాడు.

పెళ్ళిచేసుకోగానే, సీజేర్ దివాణంవిడిచి అత్తవారింటికి మకాం మార్చి, అన్న నెలనెలా ఇచ్చే స్వల్పభరణంతో జీవితంగడపసాగాడు. దివోనీతండ్రిది రోన్‌నది ప్రక్కనే చేపలవాళ్ళ గుడిసెల మధ్య ఒక చిన్నగుడిసె. నెలనెలా సిజేర్‌కు అన్నగారిచ్చేభత్యం అందచేయటానికి వదినగారు అక్కడికి వెళ్తూ ఉండేది. తల్లితోపాటు జీన్‌కూడా అక్కడికి వస్తూండేవాడు. మధ్యన ఒంటినిట్రాడుఆధారంగా గుండ్రంగా ఆకులతో కట్టినగుడిసె. ఏ మాత్రం గాలి వేసినా గుడిసెఅంతా కదలాడిపోతుండేది. లోపల కూర్చుని గుమ్మంలోనుంచి చూస్తూంటే, రేవుఒడ్డున ఎండబెట్టిన చేపలవలల్లో ముత్యపుచిప్పల్లా ఎండు చేపపొలుసులు మిలమిలా మెరుస్తూండేవి. ఒడ్డున కొయ్యపాతి కట్టిన పెద్ద పడవ లొకటి రెండు అలలతో లేస్తూపడుతూ, అవి బిగలాగినప్పుడల్లా ఆతాళ్ళు కిర్రు కిర్రుమంటూండేవి. నది సువిశాలంగా ప్రవహిస్తూ తళతళలాడ్తూ, చల్లనిగాలి వీచినప్పుడల్లా, నదిమధ్యనున్న ఆకుపచ్చని లంక చేలతోపాటు, నది తీరాలుకూడా ఒక్క అలగా అటునించి ఇటు కదుల్తూ బహు రమ్యంగా కనబడుతూండేవి. ఆ చిన్ననాటే అక్కడ ఆ పరిసరాలను చూస్తూంటే, సముద్రయానాలుచేసి దూరదేశాలన్నీ తిరిగి రావాలన్న కాంక్ష జేన్‌లో ప్రబలం కాసాగింది.

సిజేర్, బాబాయి ఈ ప్రవాసజీవితం, రెండు మూళ్ళేళ్ళు గడిచింది. ఇక ఎప్పటికీకూడా అంత

మరకపోయేదేమో! కాని దివాణం కుటుంబపరిస్థితుల వల్ల మళ్ళీ అతను యింటికి రావటం జరిగింది. జీన్ తల్లి కవలపిల్లలను కన్నది. మార్తీ, మేరీ. ఈ కాన్పుతో తల్లి జబ్బుపడ్డది. మరదీ, తోడికోడలు ఆమెను వచ్చి చూడ్డానికి అనుమతి సంపాదించుకోగల్గారు. అంతటితో అన్నదమ్ము లిద్దరిమధ్యా, నిర్హేతుకంగానే, స్వతస్సిద్ధంగా ఉండే రక్తస్పర్శబలిమి వలన, మళ్ళీ సామరస్యం కుదిరింది. అప్పటినుంచీ కుటుంబం అంతా "కాసిలెట్" లోనే నివసించసాగింది.

పాపం ఆ తల్లికి ఆ రోగం కుదరలేదు. పాండువ్యాధిగా మారి పురాణవ్యాధై, కీళ్ళవాతంతో ఆమె మంచంపట్టే ఉండవలసివచ్చింది. ఇక ఇంటి పెత్తనమంతా విధాయకంగా దివోనీమీద పడింది. ఇంటిపనులన్నీ చూసుకోటం, పిల్లలకు తిళ్ళుతిప్పలూ చూడటం, పాలేళ్ళను కూలీలను కనిపెట్టుకొని రావటం ఈ బాధ్యతలన్నీ దివోనీమీద పడ్డాయి. జీన్ ప్రక్కనే ఆవిగ్నన్‌లో బడిలో చేరాడు. వారానికి రెండుసార్లు వెళ్ళి, అతని మంచీ చెడ్డా కష్టం, సుఖం విచారించి, అతని సౌఖ్యాలు సరిచూడటమంతా దివోనీయే చేసేది. ఇన్నిటితోపాటు నిత్యం జబ్బుతో ఉన్న తోడికోడలు అవసరాలన్నీ కనిపెట్టి సపర్యలు చేస్తూండేది.

దివోనీ, వస్తుతః మనోబలమూ, పెత్తందారీతనానికి కావలసిన చాకచక్యమూ, కలమనిషవటంచేత, చదువు సంధ్యలు లేని లోటును సహజంగా ఉన్న తెలివితేటలతో పూరించుకొంది. పోకేలా ఆమె శిక్షణలో కాస్త బుద్ధి కుదిరి త్రోవనుపడ్డాడు. అతని దగ్గిరకూడా చదువుల సారాలు కొంత అటూఇటూగా దివోనీ నేర్చుకొంది.

ఇంటిఖర్చు, కగామతు విషయాలన్నీ బావగారు ఆమెకే వదలిపెట్టాడు. నానాటికి ఖర్చులు పెరుగుతూ, ఆదాయం తగ్గి కుటుంబనిర్వహణం భారమౌతూ వచ్చింది. ద్రాక్షకు వేరుపురుగుపట్టి ప్రతియేడూ పంటలో నష్టం రాసాగింది. ఆసీమ తోటలన్నిటా ఆపురుగు పాకింది. కంచెకట్టినతోటలు కొద్దీ మాత్రం, పురుగుబాధ అంతలేకుండా కొంతకొంతబాగున్నాయి. కొన్సల్‌కు పొద్దస్తమానం, ద్రాక్షలకుపురుగు పట్టకుండా కాపాడటం ఎలా, అన్నదే వ్యాసంగము. ఆ పరిశోధనలలో నిత్యం నిమగ్నుడై ఉండేవాడు.

దివోనీ అబ్రూ, ఏ వేషంతో ఆ యింటికి ముందు వచ్చిందో, ఆ తలరుమాలు, మొలను తాళం చెవులరింగూ, కత్తెర, ఆ వేషాని కనుకూలంగానే ఆ యింట స్థిరపడిపోయింది. ఇంటికి పెద్ద పనికత్తెగానే, ఇంటిపెత్తనదారుగా, తోడుకోడలికి చెలికత్తెగా ఉంటూ, ఇంటి విషయం సర్వస్వమూ చూచుకొంటూ, జబ్బుగా ఉన్న యిల్లాలుకు ఏ లోపమూ - మందులో మాకులో పథ్యంలో - ధనాభావంవల్ల జరగకుండా కనిపెడ్తూ, పిల్లలకు తల్లి సంరక్షణలేదన్న లోపం కనబడనీయకుండా, సర్వమూ సమకూర్చిపెడుతూ, జీన్ చదువు ఏమాత్రం వెనుకబడకుండా హైస్కూలు చదువులోనూ, తరువాత ఎయిక్స్‌లో లా చదివేటప్పుడూ, తర్వాత పారిస్‌లో కాన్సులేట్ డిగ్రీ చదువు రోజుల్లోనూ, కావలసిన డబ్బు సకాలానికి అందజేస్తూ, ఇంటికి పెద్దదిక్కుగా సమర్థంగా వ్యవహరించేది.

ఇంత క్రమబద్ధంగా, ఇంత జాగ్రత్తతో, ఏ మంత్రబలంతో ఆమె నిర్వహించుకు రాగలుగుతున్నదో, ఇతరు లెవ్వరికి తెలియదుసరిగదా, ఆమెకు కూడా సరిగ్గా తెలియనే తెలియదు. కాని జీన్‌కు 'కాసిలెట్' విషయం జ్ఞప్తికివచ్చినప్పుడల్లా, వెలిసిపోయిన ఆ ఫొటోగ్రాఫ్ చూచినప్పుడల్లా, మొట్టమొదట మనసులో ఆ దేరూపం, మొట్టమొదట నాలుకకు తగిలేపేరు-దివోనీ. ఆ విశాలహృదయ, ఆ అమాయక పల్లెపడుచు, కేవలం తన మనోదార్ఢ్యంచేతనే ఆ యింటిని నిలబెడుతూ, అతని మనోనేత్రంలో ఇల్లంతా ఆమెయేయై ఆవరించుకొని ఎక్కడబడితే అక్కడ కనబడుతూవుంది.

కాని యీ మధ్య కొన్నాళ్ళనుంచీ, తన ప్రియురాలు ఎల్లాంటిదో తెలిసినప్పటినుంచీ, ఆ ప్రియురాలి సమక్షంలో, ఆ పవిత్రనామంగాని, తన తల్లి, చెల్లెళ్లు, యింటి విషయం ఏదిగాని, పెదవిదాటనీయకుండా గడుపుతూ వచ్చాడు. తాఫో మంచానికి దగ్గరగా ఆ ఇంటి ఫోటో ఉండటంకూడా, చాలా అస్తవ్యస్తంగా కనబడి, దానివంక చూడటానికే అతనికి సిగ్గుగా ఉండేది.

* * *

ఒకనాడు సాయంత్రం అతను ఇంటికివచ్చేటప్పటికి, బల్లమీద ముగ్గురికి భోజనం అమర్చిఉంచ

టం చూసి ఆశ్చర్యపోయాడు. వెంట వేతను గుర్తు పట్టలేని ఒక పొట్టి మనిషి, ఫాన్నితో పేకాడుతూ కూర్చోటం చూసేటప్పటికి ఆ ఆశ్చర్యం ఇనుమడించింది. ఇంతలో ఆ పొట్టి మనిషి ఇటుతిరిగి, చింబోతు కళ్ళూ, పెద్ద మొద్దుముక్కూ, బట్టతలా, పిల్లి గడ్డమూ, చీకూచింతా లేని ముఖారవిందమూ కనబరుచుకొన్నాడు. సీజేర్ బాబాయి! గాసిన్ ఆశ్చర్యార్థక శబ్దానికిటుతిరిగి, చేతిలో పేకముక్కలు అల్లాగే పట్టుకొని జవాబు చెప్తున్నాడు.

"భలే కాలక్షేపం, చూశావురా! నేనూ కోడలుపిల్లా తములపాకుల ఆట ఆడుకొంటున్నాం."

కోడలు పిల్ల !

తన ఈ సంబంధం నరమానవుడికి తెలియకుండా జీన్ ఇంతా జాగ్రత్తపడ్డాక, తీరా ఇది! బాబాయి ఆమెతో చూపిస్తున్న ఈ అతిపరిచయం, తర్వాత ఆమె వడ్డన కటూఇటూ తిరుగుతున్నంతసేపూ ఆమె నభినందిస్తూ మెల్లిగా తనతో చెప్తూన్న మాటలూ, అన్నీ, జీన్‌ను విభ్రాంతుణ్ణిచేశాయి. "భలేపిల్లను చిక్కించుకొన్నావురా అబ్బాయి! అదృష్టవంతుడవు! ఏం కళ్ళు! ఆ చతులో! ఓ భలే చక్కటి చుక్కరా."

భోజనానికి కూర్చుని, ఏం అరమరలు లేకుండా పోకేలా, తమ కాసిలేట్ వ్యవహారాలూ, తను ఇక్కడికొచ్చినపనీ చెప్పటంతో జీన్‌కు పరిస్థితి మరింత అధ్వాన్నమూతూ కనబడింది.

సిజేర్ పారిస్ రావటానికి, పాత బాకీ వసూలు ఒకటి మిషగా దొరికింది. మునుపెప్పుడో సిజేర్ కార్బివేసి అనే స్నేహితుడికి 8000 ఫ్రాంకులు అప్పు ఇచ్చాడు. ఆ డబ్బు తిరిగీ కళ్ళచూస్తానని అత నేనాడూ అనుకోలేదు. కార్బివేసి చనిపోయాడని సీజేర్ కియ్యవలసిన 8000 ఫ్రాంకులూ వెంటనే ఇయ్యగలవార మనీ ఒకలాయరు ఉత్తరం వచ్చింది. అసలు అంతకన్న ముఖ్యకారణం ఉంది. డబ్బుకేముచ్చే, డబ్బు పోస్టులోనే పంపేవారు. "అసలు సంగతి ఏమిటంటే, మీ అమ్మవంట్లో ఏం బాగుల్లేదురా అబ్బాయి. కొన్నాళ్ళబట్టి రోజు రోజూ మరీ చిక్కిపోతోంది. సత్తువ తగ్గిపోవటమే కాకుండా మధ్యమధ్య మతి చెదరటంకూడా జరుగుతూంది. అన్నీ మర్చిపోతుంది. పిల్లలపేర్లుకూడా మర్చిపోతుంది. మొన్న ఈ మధ్య మీ నాన్న తన గదిలోంచి బయటికివస్తే దివోనీని "ఎవరు ఈ దయార్ద్ర హృదయుడు? పాపం నన్ను చూడటానికి చాలా మాట్లు వస్తున్నాడు?" అని అడిగింది. ఆ మతిభ్రమణం ఎవళ్ళూ కనిపెట్టనేలేదు. దివోనీ ఒక్కతే కనిపెట్టింది. నన్ను రహస్యంగా పిలిచి సంగతి చెప్పి డాక్టర్ బూచరూ దగ్గిరకు వెళ్ళి, మీ అమ్మ వైద్యం విషయం అడిగిరమ్మంది. మునుపు ఆ విడకు జబ్బుచేస్తే ఆయనే వైద్యం చేశాడు."

"మీ కుటుంబంలో మునుపెప్పుడన్నా ఎవళ్ళకన్నా పిచ్చియెత్తటం ఉందా" అంటూ ఫాన్ని మహానిదానంగా, హుందాగా, తన లాగూర్నెరీ భంగిమంలో అడిగింది.

"ఎప్పుడూ లేదు" అని, చిలిపినవ్వు మొగం అంతా చిందించుకొంటూ, తనుమాత్రం చిన్నప్పుడు కొన్ని పిచ్చపిచ్చ చేష్టలు చేసినట్టు చెప్పాడు. "అయితే, ఆ పిచ్చి ఆడవాళ్ళకు నచ్చేదేలే. అందుకని మన్ని ఇంట్లో పెట్టి గొళ్ళెం వేయాల్సిన అవసరం కలుగలేదు."

ఆ ఇద్దరివంకా చూస్తూంటే జీన్‌కు కడుపులో చెయ్యిపెట్టి దేవేస్తున్నట్లుంది. తల్లి విషయమైన దిగులొక్కటే కాదు. ఆ మాతృదేవినిగూర్చి, ఆ పండు వయసులో ఆమెకు కల్గిన ఈ క్లిష్ట పరిస్థితులగూర్చి, ఈ ఆడది, బల్లమీద మోచేతు లాన్చుకొని, చేతుల్లో సిగరెట్టు తిప్పుకొంటూ, అన్నీ తెలిసిన ఆరిందాలాగా, ఎచ్చరికం లేకుండా, అయినమాట, కానిమాట అన్న విచక్షణలేకుండా, సంపూర్ణభాషా స్వాతంత్ర్యంతో మాట్లాడుతూండటం, ఆ దుర్వార్త శ్రవణం కన్నా మరింత భరింపరాని బాధగా తయారయింది. ఇక అవతల వ్యక్తి, ఉచితానుచిత జ్ఞానం లేకుండా విసపోసిన పిట్టలాగా, తన సహజధోరణిలో వాగుతూ తమ యింటి గుట్టుమట్టులన్నీ ఏమాత్రం సంకోచం లేకుండా బైటపెడ్తున్నాడు.

ఆ! ద్రాక్షతోటలా! ద్రాక్షతోటలు దగ్ధపటలమయ్యాయి. కంచెలున్నవికూడా ఆగటం లేదు. సగంపైగా అప్పుడే పురుగు తినేశాయి. తక్కిన సగం, ఏదో బ్రహ్మాండంమీద కాపాడుకు రావటం అవుతూంది. గుత్తిగుత్తికీ, పండుపండుకూ

రోగిష్ఠిపిల్లాడికి మందులుపోసినట్లు, మందువేస్తూ చికిత్సచేస్తూ కాపాడుకొంటూవస్తూంటే ఆ మాత్రం నిలవడం గగనమైపోతూంది. వాట్లకుపోసేమందులకు బోలెడు ఖర్చువుతూంది. అసలు అన్నిటికన్నా వచ్చిన చావు, అన్నకౌన్సల్, కొత్త ద్రాక్షమొక్కలే వేసితీరాలని మొండిపట్టుపట్టి కూర్చున్నాడు. కొత్తవి పాతినా వాటికీ వంటనే పురుగుపట్టూంది. అంత కన్న సుక్షేత్రమైన ఆతోటభూముల్లల్లా పాడు చేయకుండా, ఏ ఇతర ఫలవృక్షాలు నాటినా బాగుండేది. ఇప్పుడా నేలంతా ఎండుకుళ్లు ద్రాక్షతీగల చెత్తతో కీకరబాకరగా తయారయి ఎందుకూ పనికిరాకుండా పాడయిపోతోంది.

తను, సిజేర్ మాత్రం, అదృష్టవశాత్తూ, రోన్ నది ఒడ్డునే ఉన్న తన కొద్దిపాటి భూమిలోనూ, ద్రాక్షపంటే, కొత్తగా తను కనిపెట్టిన ఏటిగుంపు పద్ధతి ఉపయోగించి లాభంగా పండించాడు. ఆ పద్ధతి ధలే కొత్తపద్ధతి. అయితే ఏటిపల్లపు భూమికి 'లాయికే' గాని ఎగువ భూములకు ఉపయోగించదు. ఇప్పటికే ఒకపంట బాగాపండింది. సారాయంలో ఘాటుకూడా కొంచెం తక్కువనుకో; కౌన్సల్ వెక్కిరింతగా ఆ సారాయాన్ని, "గుంటనీటి" సారాయి అంటాడు. అయితే పోకేలా మాత్రం వెంకి ఘటంకాదూ! ఈ ఎనిమిదివేలూ పెట్టి లంకపొలం కొంటాడు.

"రోన్‌నదిలో గట్టుకిదగ్గర లేదురా, అబ్రూ దగ్గిర, మొదటిలంక, అదిరా అబ్బాయ్, అది కొంటాను. కాని ఒరేయ్ రహస్యం. ఇది మనలో మనమాట. కాసిలెట్‌లో ఎవళ్ళకీ దీని వాసనైనా తగులకూడదు సుమా."

"దివోనీకికూడానా, మామయ్యా!" అని ఫాన్నీ చిరునవ్వుతో అడిగింది. పెళ్ళాంపేరు వినేటప్పటికి పోకేలాకళ్ళు చెమ్మగిల్లాయి.

"ఆ! దివోనీ! దివోనీకి చెప్పకుండా ఎప్పుడూ ఏపనీ చెయ్యనుగా. అసలు ఆవిడకూడా ఇది మంచిదనే నమ్మకం ఉంది. తన సిజేర్-కాసిలెట్ సౌభాగ్యాన్నంతా నాశనంచేసిన తన సిజేర్-మళ్ళీ వాట్లను బాగుచేయటానికి తలపెట్టున్నాడంటే దివోనీ ఎంతన్నా పొంగిపోతుంది."

జీన్ అదిరిపడ్డాడు. ఇప్పుడాసంగతంతా బట్ట బయలు చేస్తాడేము! ఫోర్టరీవ్యవహారం దేఖీలూ, ఆ దౌర్భాగ్య చరిత్రంతా బైట పెడ్తాడా!

కాని సిజేర్ ఆ గొడవలో లేడు. దివోనీ ఆలోచనలలోనే నిమగ్నుడైపోయి ఉన్నాడు. దివోనీ ఎల్లాంటిదో, తన కెంత సౌఖ్యం చేకూరుస్తుందో, అది అంతా ఏకరువు పెడుతున్నాడు. అదీకాక ఆమె ఎంత అందమైన మనిషి! అద్భుతమైన రూపురేఖల సమ్మోహనాంగి!

"ఇదిగో చూడు, కోడలా! నువ్వు ఆడదానివి కదా, అందం విషయం ఆడదానికంటికే తెలియాలి. నువ్వేచూడు.." అంటూ పర్సులోనుంచి నిత్యం తనదగ్గిరుంచుకొనే ఒక చిన్న ఫొటో తీసి ఫాన్నీ ముందరపెట్టాడు.

తన పినతల్లిగురించి జీన్ ఎప్పుడు మాట్లాడినా మాతృభావంతో మాట్లాడటంవల్లా, ఆమె ఉత్తరాలలో సలహాలలో మాతృవాత్సల్యం చిందుతూ, ఆ దస్తూరీ వంకరటింకర పెద్ద అక్షరాలలో ఉండటంవల్లా, కాస్త వయస్సుమళ్లిన పల్లెటిగృహిణిగా, ఫాన్నీ ఆమెను మనసులో చిత్రించుకొనిఉంది. అంగుచేత, సన్నగా పొడుగ్గా, నాగరికపు దేహసౌష్టవంతో, అందమైన తలకుమాలు కట్టులోనుంచి సుకుమారమైన వదనం కనబర్చుకొంటూ, ముప్పదైదేళ్ళ నడివయస్సులో ఉన్న ఈ ఛాయాచిత్రరూపాన్ని చూసేటప్పటికి, ఫాన్నీ సన్నగా అదిరిపడింది.

"ఔను. నిజంగా, చాలా బాగుంది", అంది. పెదవులు ఒగిపడిపోయి, కంఠంలోంచి మాట కొత్తగా వస్తోంది.

"ఏం! నిజంగా సమ్మోహనాంగికదూ!" అంటున్నాడు సిజేర్ బాబాయి, ఆ పదం అతనికి మరీ ఇష్టమైనట్లు.

అక్కడనుంచి ముందు వరాండాలోకి కదిలారు. పగలంతా ఎండ మాడ్చిందేమో— వరాండాపైన జింకురేకులు ఇంకా ముట్టుకుంటే కాలుతూనే ఉన్నాయి—ఎక్కడినుంచో చెదురుగావచ్చిన ఒక చిన్న మేఘం, అప్పుడే కొద్దిగా జల్లుకొట్టటంతో గాలి చల్లబడి, కాస్త హాయిగా ఉంది. వానచినుకులు జింకురేకులమీదా, జేవ్

మెంటుమీదా, చిటపట చిందులు త్రొక్కుతూ ఆనంద నృత్యాలు చేస్తున్నాయి. ఈ హాలాదంబుద సేచనంతో పారిస్ మందహాస మొనరుస్తున్నట్లుంది. రోడ్లమీది జనసమ్మర్దం, బళ్ళసందడి, ఆ కోలాహల మంతా పైకెగసి ఆ పల్లీయుళ్ళ తల కెక్కి, ముక్కగంట లాగా డోల్లగా ఉన్న ఆ కాలిజా గాలో సుళ్లు తిరుగుతూ, దాదాపు ముప్పైఏళ్ళక్రితం యౌవన దశలో మూడునెలలపాటు, తన స్నేహితుడైన కార్బి జెస్‌తో పారిస్‌లో అతను గడిపిన దినాలస్మృతులను రేకెత్తిస్తూంది.

అరే, పిల్లలూ, ఏం జల్సాగా వెళ్లాయిఆరోజులు! ఏం మోతఎత్తిపోయేవి! ఒకనాడురాత్రి మారువేషాల ఉత్సవానికి తామంతా కలిసి ప్రేడో వెళ్లినప్పుడు—కార్బ్రజేసి గుర్రైనపరాయి వేశాడు. తలమీద తురాయి టోపీ పెట్టాడు. అతని ప్రియురాలు మోర్నా పాటలపిల్ల వేషం వేసింది. ఆ వేషమే ఆమెను పైకి తీసుకొచ్చింది ఆతర్వాత. కేఫీ నాట్యమేళాలలో, మంచి పాటకత్తెగా పేరు తెచ్చుకొంది. ఇక లను, సీజేర్ చేరదీసిన పిల్లకు 'పెయ్యనాకుడు' అని పేరుండేది—ఈ ంగతులన్నీ చెబ్తూ నిమిషనిమిషానిః ఉత్సాహం అతిశయిస్తూ, ఆ చెవినుంచి ఈ చెవిదాకా నోరు తెరుచుకొని కలకల నవ్వుతూ, నాట్యపురాగాలు, కూనిరాగంతీస్తూ తాళంవేస్తూ, కోడలి నడుంచుట్టూ చెయ్యివేసి గిరగిరా తిప్పుతూ, ఆ నాట్యాలన్నీ మళ్ళీ ప్రత్యక్షపురాణం చూపిస్తున్నాడు. చివరికి అర్ధరాత్రి అయ్యాక లను దిగిన హోటల్ "కుజా"కు—పారిస్‌లో అతనికి తెలిసింది ఒక్క హోటలే—బయలుదేరాడు. మెట్లు దిగుతూ, పెద్ద గొంతుకతో పాటలు పాడ్తూ, చీకట్లో దోవ చూపెంచటానికి దీపం తెచ్చిన కోడలుపిల్ల కేసి ముద్దులు విసురుతూ జీన్‌ను కేకేశాడు.

"అరే అబ్బాయి—తెలుసుగా! ఈపిల్లదాన్ని ఒకకంట కనిపెట్టి ఉంచరోయ్!"

అతను దిగి వెళ్లిపోగానే, ఫానీ వెంటనే దుస్తులు మార్చుకొనేందుకు తన గదిలోకి పోయింది. ఆమె నొసట ఇందాకపడ్డముడి ఇంకా అల్లానేఉంది. ఆ ఆలోచనలే ఇంకా తలలో రేగుతున్నాయి. గది తలుపు తెరిచేఉంది. గదిలోంచి ఇవతల హాలులో పడకకు సిద్ధమౌతున్న జీన్‌తో, అతిమామూలు ధోరణిలో మాట సాగిస్తూంది.

"అన్నట్టు నిజంగా చాలా అందంగానేవుండే, మీపిన్ని. ఎప్పుడూ ఆవిడనుగురించే మాట్లాడేవాడి తండ్రి. ఇప్పుడునాకు తెలుస్తూంది,ఆశ్చర్యమేం లేదని! మొగుడి చాటురంకు మప్పావ్ ఆవిడకు—అందులో ఆ 'షోకేలా' రూపం— వారిని మోసగించిందంటే—అనుమానం ఏం లేదు."

జీన్ కొక్కసారి ఒళ్ళు మండుకొచ్చినట్టయి కోపంతో విరుచుకు పడ్డాడు. దివోనీ—తనకు తల్లికి మారుతల్లి అయిన దివోనీ! చిన్నపిల్లాడప్పటినుంచి, తనకు నీళ్ళుపోసి, అన్నంపెట్టి పెంచిన దివోనీ! తనకు జబ్బుచేస్తే రెప్పలా కాపాడి రక్షించింది. ఇంత నీచాతినీచమైన కోర్కె ఏనాడూ అతనిలో కలగలేదే!

"ఓరి, పోవోయ్ చెప్పావ్!"-తలకట్టులో జడపిన్నులుతీస్తూ నోటినిండా పెట్టుకొని పళ్ళు బిగించుకొని గట్టిగా మాట్లాడుతూంది. "నాకా చెప్తావ్, ఈ కబుర్లన్నీ! ఆ కథూ, ఆ పత్తిపుల్లాయ్ చెప్పినట్లు ఆ సమ్మోహన విగ్రహం—నన్ను నమ్మిస్తావ్ గా—వాడి దివోనీ, నీలాటి అందమైన పాలబుగ్గల పడుచుకుర్రాడు దొరికి, ఒక్కయింట్లో ఇద్దరూ నిత్యం తిరుగుతూంటే, నీతిగీతి అంటూ మడిగట్టుకు కూర్చుంటుందేం! నేనొక్కటి చెప్తాను విను, రోన్‌నది పల్లెటిప్రక్కనుండనీ, ప్రపంచంలో మరెక్కడైనా ఉండనీ, ఆడవాళ్ళమంతా ఒకటే అనుకో!"

ఆ మాటలు పూర్తి నమ్మకంతో అంటూంది. తన స్త్రీజాతి అంతా హృదయంలో స్వైరిణులే అనీ, మొట్టమొదటి కోర్కె మొలకెత్తటంలోనే లొంగిపోతారనీ, మనసారా విశ్వసిస్తూంది. అతను కాదనివాదిస్తున్నాడు. కాని అదేసమయంలో స్మృతిపథమంతా గాలించుకొంటున్నాడు. ఏ అమాయికంగా పెట్టుకొన్న ముద్దులోగాని, స్పర్శలోగాని ఎక్కడైనా, ఈ అపార్థ అపాయం కలిగించే ఆస్కారముందేమోనని! ఎక్కడా స్మృతితగలలేదు. కాని తన మాతృభావ స్వచ్ఛందత్వం చెన్నుతరిగి, సుగ్ధ స్వచ్ఛఫలకాకృతిపై గోటిగీత పడి పాడైనట్లయిపోయింది.

"ఇల్లా చూడు! ఇదిగో మీఊళ్ళోవాళ్ళు పెట్టుకొనేమాదిరి టోపీ!"

తల సన్నగా దువ్వి జడలు అందంగా ఎత్తుగా సిగజుట్టి, రుమాలు ముక్కోణంగా మలచి పిన్నులతో టోపీలాగా తలపై అమర్చింది. అతని పల్లెటిదిక్కున పల్లెపడుచులు దాదాపు అల్లా ముక్కోణాకృతి నున్న టోపీలనే ధరిస్తారు. తెల్లని నీలిపట్టు పవళ గౌను, పాలనురుగులాగా మడతలు పడేట్టు ధరించి, అతని ఎదుట నిలచి కళ్లు మిలమిలా మెరిపించుకుంటూ "దివోనీలా ఉన్నానా!" అని అడిగింది.

కాదు. కాదు, ఏమాత్రం కాదు. అసలు ఆ చిన్నటోపీలో ఆమె ఎవరిలాగా లేదు. అచ్చు ఆమెలాగే ఉంది. ఆటోపీకూడా, ఆనాడు ఆమె నేర విచారణ సమయంలో, ప్రియుడైన ముద్దాయికి వీడ్కోలు చెప్తూ "పర్వాలేదు ప్రియతమా, మళ్ళీ మంచిరోజులు వస్తాయి" అంటూ ముద్దులు విసుర్తూన్నప్పుడు ధరించిన టోపీని—ఆమె కప్పుడు మహా అందంగా అమరిందని అందరూ అన్న టోపీని—ఆ పూర్వ వేషాన్ని స్ఫురింపచేస్తోంది.

ఆస్మృతి రేకెత్తగానే, మనస్సు చీకాకై పోయి, దుర్భరంగా తోచి, ఆమె ప్రక్కకు చేరిన మరునిముషంలోనే, ఆ రూపంలో ఆమెను చూడ నిచ్చలేక దీపం ఆర్పేశాడు.

* * *

మర్నాడు ప్రొద్దున్నే, ఆ బాబాయి బడబడ లాడుకుంటూ చేతికఱ్ఱ తిప్పుకుంటూ, పెద్దరికం ఒలకపోసుకుంటూ "ఏమట్టోయ్, పిల్లలూ" అంటూ గగ్గోలుగా లోపలకొచ్చాడు. అతగాడు మునుపు, 'పెయ్యనాకుడు' పిల్లతో పారిస్‌లో గడిపినరోజుల్లో కార్చివేసి ఆ పెద్దరికపుతీరులోనే అతగాడి గదిలోకి గబాలున వచ్చి పలకరించేవాడట. సిజేర్ క్రిందటి రోజుకన్నా మరీ హుషారుగా ఉన్నాడు. హోటల్ 'కుజా'లో నివాసమే ఆ ఉల్లాసం తెచ్చి ఉంటుంది. అంతకన్నా బాకీవసూలులువచ్చిన 8000 ఫ్రాంకులు, జేబులో పర్సులో ఉన్నాయి. ఆ పబ్బెట్టి రోన్‌నది లంకను, తప్పకుండా కొంటాడు. అయితేమటుకు అందులో ఒకటో, అరో, చిల్లర ఖర్చుపెట్టి కొడుకునీ, కోడలునూ, కొత్త కులాసాగా విందుకు తీసుకెళ్ళే అధికారం అతనికి లేదంటారా!

"మరి డాక్టరు బూచరోదగ్గిర కెళ్ళటంఎప్పుడు" అన్నాడు గాసిన్. వీల బిగిని రెండు రోజులు ఆఫీసుకు సెలవుపెట్టేందుకు అతనికి అస్కారం లేదు. చివరికి ఛాంప్స్ ఎలీసిన్‌లో అంతా పొద్దున్నే టిఫిన్ తీసుకొని, అక్కడినుంచితర్వాత మొగాళ్లిద్దరూ పెద్ద డాక్టరుగారిని చూడటానికి వెళ్లాలని నిర్ణయించుకొన్నారు.

అసలు పోకేలా అనుకొన్నదల్లా కాదు. దర్జాగా నాలుగుగుఱ్ఱాల పార్టులో, వైన్ పేకీజీలు బండీనిండా అమర్చుకొని, మహా ఆటోపంతో, సెయింట్ క్లౌడులో చూసే జనంఅంతా బిత్తరపోయేటట్లు రోజల్లా విందు జరిపించాలనుకొన్నాడు. అయినా హోటల్ డాబామీద చెట్లనీడల్లో టేబిల్ అమర్పించి, చెట్లఆకుల సందులనుంచి ఎదుటి హోటల్ నృత్యగానాల సంరంభం హాయిగా చెవిసోకుతూ ఆ చెట్ల సువాసనలు ఆస్వాదిస్తూ, కమ్మగా విందారగిస్తూంటే, అక్కడా, అనుకొన్నంత కాకపోయినా, కొంత మజాగానే ఉంది. సిజేర్, ఈ పారిస్ నివాసుల సమ్మోహపరచే ప్రయత్నంలో, అతిగా మాట్లాడేస్తూ మహాగౌరవ మర్యాదలన్నీ ఒరుపుతున్నాడు. వెయిటర్‌ను నిత్యం కనిపెట్టి మన్నిస్తూ, పాక ప్రవీణత నుగ్గడిస్తూ, అ తెచ్చిపెట్టుకొన్న సంతోషంలో, దంబ్బరులో వందిమాగధుల వెంగలితనమంతా అనుకరిస్తున్నాడు. జీన్‌కిది చాలా సంకటంగా పరిణమించింది. అంతకన్నా ఆ మామా కోడళ్ళమధ్య క్షణక్షణాభివృద్ధి పొందుతున్న అతి పరిచయం మరింత బాధ పెట్టసాగింది. ఇవేవీ అతని అదుపాజ్ఞలలో లేకుండా పోయాయి.

ఆ యిద్దరినీ చూస్తే అసమం ఇరవైయేళ్ళనుంచైనా వాళ్ళకు స్నేహం ఉందా అన్నంత చనువుగా ఉన్నారు. ఒక్కొక్క సీసా ఖాళీ అవటంతో, పోకేలా మరింత మధురహృదయుడై పోతున్నాడు. కౌసిలెట్‌నుగురించీ, దివోనీనిగురించి, తమ బుల్లి అబ్బాయి జీన్‌నుగురించీ, అతిఆర్ద్రంగా మాట్లాడుతున్నాడు. తమ బుల్లాడు ఆమెలాంటి స్త్రీతో ఉన్నందుకు తనకు చాలా సంతోషమైందని అన్నాడు. ఆ వివేకవతి అతణ్ణేం తెలివి తక్కువ పనులు చెయ్యకుండా చూడగలదని సంతోషిస్తున్నాడు. ఇక వాడు ఎప్పుడూ ఏదో మనాదిగా

ఉండటం విషయం ప్రసంగిస్తూ, ఆమెచేతులు నిమురుతూ అతి మెల్లగా మాట్లాడుకొంటూ రావాలో, కొత్త పెళ్లికూతురుకు చెప్పినట్టు అన్నీ చెప్తున్నాడు. ఆ కైపులో అతని గొంతుక గాద్గదికమౌతూ, మాట ముద్దగా వస్తూ, కళ్లు నీళ్లు గ్రమ్ముకుపోతున్నాయి.

డాక్టరు బూచరో, ఇంటికి వెళ్ళేటప్పటికి మళ్ళీ కొంచెం మామూలుస్థితికి వచ్చాడు. డాక్టరు ఇంటిదగ్గర క్రింది గదులలో రెండుగంటలు పడి ఉండాల్సి వచ్చింది. గదులు ఎత్తుగా పొడుగ్గా, ఏ సౌకర్యమూ లేకుండా, వెరపు పుట్టించేటట్లుగా ఉన్నాయి. హాలులనిండా జనం. రోగులు, వారి బంధువులు, ఆవేదనలు బిగబట్టుకొంటూ నిశ్శబ్దతతో మొగాలు దీర్ఘంగా పెట్టుకొని కూర్చున్నారు. ఒక హాలునుంచి ఒకహాలుకు, ఒక అంతరం తర్వాత మరొక అంతరం గడుస్తూ జాగరణచేస్తూ కదిలిన ఆ రెండుగంటలూ మనసులోని ఆదుర్దావల్ల రెండు యుగాల నరకయాతనంతా అనుభవింపజేసినట్లు చేశాయి. చివరికి ఎల్లాగో ఆ మహామహుని సముఖానికి చేరారు.

డాక్టరు బూచరో జ్ఞాపకశక్తి అద్వితీయం. గాసిన్ సతివిషయం అంతా అతనికి స్పష్టంగా జ్ఞాపకం ఉంది. పదేళ్ళక్రిందట, ఆమెకు జబ్బు ప్రారంభించినప్పుడు, ఒకసారిమాత్రం ఆ డాక్టరును కొసిలెటోకు పిలుచుకు వెళ్ళారు. ఆ తర్వాత జబ్బు పరిస్థితులన్నీ వివరంగా వాళ్ళనడిగి తెలుసుకొన్నాడు. మునుపటి ప్రిస్క్రిప్షన్లన్నీ జాగ్రత్తగా పరిశీలించాడు. అంతా విని ఆమన్య మెదడులో కల్గిన అపస్మారకానికి కారణం వాళ్లకు వివరించి ధైర్యం చెప్పాడు. కొన్ని ఘాటైన మందులు వాడటంవల్ల అది వచ్చిందని చెప్పాడు.

అని చెప్పి టేబిల్ మీదికి వంగి, సన్నగా చికిలించికొన్న ఆ గద్దకళ్ళమీద గుబురు కనుబొమ్మలు తీవ్రంగా ఏకరేఖగా ముడిపడుతూ ఉంటే, అవిగ్నన్‌లోని డాక్టరుకు చికిత్స విషయం సలహా ఇస్తూ ఉత్తరం రాస్తూ కూర్చున్నాడు. అతనివంక ఆదుర్దాతో చూస్తూ వాళ్లిద్దరూ ఊపిరి బిగబట్టుకొని కాగితంమీద పాళీ బరుకుతూన్న చిరుశబ్దం వింటూ కూర్చున్నారు. ఆ మహాపట్టణపు రొద అంతా, ఆ చిరుశబ్దంలో లీనమైపోయి వినరాకుండా ఉంది. ఒక్కసారిగా, ఈ నవీనకాలంలో డాక్టరుకున్న ప్రభావమెంతగొప్పదో వాళ్ళకు అవగతమయింది. నరుని అచంచల మూఢనమ్మకాలకు, మహోన్నత భక్తివిశ్వాసాలకు, మూలాధారమైన శక్తికి ముది పూజారి ఈ నవీనవైద్యుడు...

అక్కడినుంచి బైలు పడేటప్పటికి సీజర్‌కు కైపు పూర్తిగా వదలిపోయి తీవ్రాలోచనానిమగ్ను డయాడు.

"నేను హోటలుకు వెళ్లి, మూటా ముల్లె సర్దుకొంటాను...చూశావ్ ఈ పారిస్ గాలి నాకు పడదురా, అబ్బాయి! ఇక్కడే ఇంకా ఉంటే ఏదో అవకతవక పని చేసేస్తాను. అందుకని సాయంత్రం ఏడుగంటలబండికి బయలుదేర్తాను. కోడలుపిల్లకు నా తరఫున మళ్ళీ రానందుకు క్షమాపణలు చెప్పు. ఏం! చెప్తావ్ కాదూ?" అని జీన్‌ను అడిగాడు.

అతనికి అడ్డు చెప్పకుండా జీన్ చాలా జాగ్రత్త పడ్డాడు. అసలు ఈ వెంగలిబాబాయ్ ఏం కుట్టితపు పనులు చేస్తాడో అని అతనికి నిత్యం అడలుగా ఉంది.

మర్నాడు ప్రొద్దున్న నిద్రలేచి, అమ్మయ్యా! ఇప్పటికి బాబాయి క్షేమంగా ఇంటిదగ్గర, దివోనీ కాపలాలో పెట్టెలో పెట్టినట్లుంటాడుగదా అని, గలరాత్రే అతన్ని పంపేసినందుకు తన్ను తను అభినందించుకొంటున్నాడు. అభినందించుకొంటూ ఉండగానే, అరాత్తుగా ఆ బాబాయి, మొగమంతా వాడిపోయి ముడుతలుపడి, ఒళ్ళంతా కుంచుకుపోయి శోకదేవత మూర్తీభవించినట్లు ప్రత్యక్షమయాడు.

"ఆ! భగవంతుడా! బాబాయి, ఏమయింది? అల్లా ఉన్నావేం?" అని అడిగాడు.

సిజర్ బాబాయి నోటమాట లేక, కాలు చేయాడించలేక, అక్కడ పడకకుర్చీలో కుప్పగా కూలిపోయాడు. తర్వాత తర్వాత నెమ్మది నెమ్మదిగా తేరుకుంటూ పశ్చాత్తాపప్రకటనం ప్రారంభించాడు.

కార్బ్‌జేబితో తిరిగిన రోజులనాటి మిత్రుడొకడు కనపడ్డాడు. ఇద్దరూ కలిసి సుష్టుగా హోటల్‌లో భోజనపానీయాలు జరిపించారు. రాత్రికి రాత్రికి జూదపాటలో ఎనిమిదివేల ఫ్రాంకులూ హరించిపోయాయి. రాగిడబ్బుకూడా మిగల్లేదు! ఏమీ లేదు! ఇంక ఏ మొహం పెట్టుకొని ఇంటికిపోయి దివోనీతో చెప్తాడు? లా పిబూరెట్ లంకకూడా కొందామనుకొన్నాడు! అకస్మాత్తుగా అతనికి

గుబులు పుట్టుకొచ్చినట్లు కదిలిపోయాడు. రెండు చేతులా కళ్లు గట్టిగా మూసుకొని బొటనవేళ్లు చెవుల్లో కుక్కుకొని, పెద్దరాగాలూ, వెక్కిళ్లూ పెడ్తూ శోకన్నాలు ప్రారంభించాడు. జానపదుల అచ్చపు ఆవేశంతో, తనను తాను నిందించుకొంటూ, తన యావజ్జీవిత పాపచరితనంతా ఉద్రేకంతో వాళ్ళ ముందర వెళ్ళబోసుకొంటున్నాడు. తమ వంశానికి చీడపురుగు తను. వంశానికి సిగ్గుచేటు తెచ్చిన దౌర్భాగ్యుడు. అలాంటి కుటుంబాలలో తనలాంటివాళ్ళు ఉండకుండా శాసనాలేవైనా ఉంటే బాగుండును! తనలాంటివాడిని నిప్పూ నీరూ పుట్టకుండా పిచ్చికుక్కను తరిమినట్లు తరమేయాలి. తన అన్న సౌదార్యంవల్ల గాకపోతే తను ఎక్కడుండవలసిన వాడు! బందిపోటుదొంగలు, ఘోర్దరీకోరుల ప్రక్కన జైలులో కఠిన నరకం అనుభవిస్తూ ఉండాల్సినవాడు కాదా!

"బాబాయ్! ఇదిగో బాబాయ్" అంటూ అతని ధోరణి ఆపేందుకు జీన్ ఎన్నోవిధాల దీనంగా బ్రతిమాలుతున్నాడు.

కాని ఆబాబాయి ఏమీ వినదలుచుకోలేదు, కనదలుచుకోలేదు. ఆ పాపప్రకటనోత్సాహంలో నిమగ్నుడైపోయి, ప్రతిస్వల్పాంశమూ వివరంగా చెప్తున్నాడు. ఫాన్నీ, జాలీ, గౌరవమూకూడ మిళితమైన చూపుతో అతనివంక తేరిపార చూస్తూకూర్చుంది. ఏది ఏమైనా ఈ మనిషిలో అథమం కొంత నిలాకేఉంది! ఆమె తత్వానికి అలాంటి ఉదృతమనస్కులు నచ్చుతారు. అతన్ని చూస్తూంటే ఆమె గుండె కరిగిపోయింది. నవనీతహృదయురాలైన వేశ్యకుండే ఉపకారబుద్ధి ఆ హృదయసౌజన్యంలో పొటమరించింది. అతనికేదైనా సహాయం చెయ్యాలి అని ఆలోచిస్తుంది. కాని ఏం సహాయం? ఎవరినడుగుతుంది? ఏడాదిపాటు ఆమె ఇతరుల నెవ్వరినీ చూడలేదు. జీన్ ఎరిగున్నవాళ్ళూ ఎవరూ లేరు. అకస్మాత్తుగా ఒకపేరు ఆమె మనస్సులో స్ఫురించింది. డెషిలెట్! ఇప్పుడతను పారిస్‌లోనే ఉండిఉండాలి. ఎంతో సహృదయుడుకూడా.

"కాని నాకతనితో అంత పరిచయం లేదే!" అన్నాడు జీన్.

"నేనే స్వయంగా వెళ్తాను"

"ఏమిటి! నువ్వు వెళ్తావా..."

"ఏం, వెళ్తే?"

ఇద్దరికళ్ళూ కలుసుకొన్నాయి. ఒకళ్ళనొకళ్ళు అర్థం చేసుకొన్నారు. అంటే డెషిలెట్ కూడా ఆమె ప్రియులలోనన్నమాట! ఆమె స్మృతిపథంలోనే నిలవని ఏకరాత్రి ప్రేమికుడు! ఆమె మర్చిపోయినా, వాళ్ళలో ఒక్కర్నీ, అతను మరిచిపోలేకుండా ఉన్నాడు. ఆ పేర్లు అన్నీ వరసగా, దశావతారాలపేర్లలాగా అతని మనస్సులో హత్తుకుపోయినయి.

"నీకేమైనా అభ్యంతరముంటే, పోనీ..." అంటూ ఫాన్నీ బెరుకుబెరుగ్గా మొదలుపెట్టింది.

అంతవరకూ పెద్దరాగాలు పెట్తూన్న సీజేర్ ఈ వివాదం జరుగుతూంటే నిశ్శబ్దంగా చెవులు దోరబెట్టుకొని వింటున్నాడు. ఇద్దరివంకా దీనాతిదీనంగా జాలిచూపులు పరపుతున్నాడు. ఆ చూపు చూసి జీన్ పళ్ళు బిగబట్టుకొని ఒప్పుకొన్నాడు.

ఆ గంటసేపూ ఇద్దరికీ ఒక మహాయుగంలాగా దుస్సహమైపోయింది. బాల్కనీపిట్టగోడమీద ముందుకువంగి ఒకరికొకరు చెప్పుకోలేని-ఎవరి ఆలోచనలతో వాళ్లు సతమతమౌతూ, ఆమె రాకకై ఎదురుచూస్తూ రోడ్డుమలుపుకేసి దృష్టి సారించి నిలిచారు.

"ఈ డెషిలెట్—వాడి ఇల్లు ఇక్కడికి చాల దూరమా?"

"అబ్బే కాదు. కూడలి రోడ్డులోనే—సందు మలుపు తిరగ్గానే ఉంటుంది" అని తీవ్రంగా జవాబు చెప్పాడు జీన్. ఈ కొంత దూరానికి ఫాన్నీ చాలాసేపు చేస్తోందనే అతనికి అనిపించింది. "రేపు లేవోయ్" అంటూ ఆ యింగ్లీష్ చెప్పిన సూక్తినీ, శాఘోనుసరించి, అన్నీ ఉడిగిపోయిన కామజ్యోతి, అంటూ నిరసనంగా అతనన్న మాటలను జ్ఞప్తికి తెచ్చుకొంటూ మనస్సును సమాధానపరచుకో ప్రయత్నిస్తున్నాడు. కాని అంతలో ప్రేమికుని ఆత్మాభిమానం పొటకరించి, తన రంభ, డెషిలెట్ కంటికికూడా, ఇప్పటికీ అందంగానే, వలపించేటట్లే, కనబడాలని కోర్కె కల్గించింది. ఆ కోరిక అజ్ఞాతంగా కలుగుతూండగానే ఇంతలో మళ్ళీ తెలివిడి తెచ్చుకొన్నాడు. అబ్బా! యీ బుద్ధిలేని సిజేర్ బాబాయి, ఇప్పుడే ఎందుకు రావాలి! వచ్చి, తన పాతగాయాలన్నిటినీ మళ్ళీ ఎందుకు పెళ్ళగించాలి!

చివరికి, సందు మలుపున ఫాన్నీ దుస్తులు తళుక్కుమనటం గమనించగల్గారు. అతి ఉత్సాహంతో వెలిగిపోతూ, లోపలికి వచ్చింది.

"ఇదిగో! డబ్బు తెచ్చాను"

ఎనిమిదివేల ఫ్రాంకులూ ముందరపరచిఉంచేటప్పటికి, సిజేర్ ఆనందం పట్టలేక బొటబొటా కన్నీరు కారుస్తూ, నోటు రాసిస్తాననీ, వడ్డీ వాయిదా

తేదీ అన్నీ స్పష్టంగా అంగుళాలో వివరిస్తాననీ పట్టు బట్టాడు.

"ఏం అవసరం లేదు, మామా! డబ్బు తేవటంలో నీ పేరు నే చెప్పలేదు. నాకోసమని చెప్పే బదులు తెచ్చాను. అందుచేత నాకుతప్ప ఇది నీ కెవ్వరికీ బాకీ లేవు. నీ యిష్టంవచ్చినప్పు డెప్పుడైనా తీర్చ వచ్చు, తొందర లేదు"

"అమ్మాయి! ఇల్లాంటి ఉపకారాలు ఆజన్మ మైత్రితో తప్ప తీర్చగలవి కావు" అంటూ కృతజ్ఞత అంతా ఉట్టిపడుతూ సీజేర్ జవాబు చెప్పాడు.

ఈమాటైనా బాబాయిని స్వయంగా ఇంటికి పంపించాలని జీన్ స్టేషన్‌దాకా వెళ్లాడు. వీడ్కో లిస్తూ సిజేర్ కళ్ళనీళ్ళెట్టుకొని, "ఏం మనిషిరా! రత్నంలాంటి పిల్లరా! అబ్బాయి ఆమె సుఖంగా ఉండేట్టు చూస్తూ ఉండు" అంటూ జీన్‌తో ఇంకో సారి తన కృతజ్ఞత వెల్లడించాడు

* * *

ఈ సంఘటనతో జీన్ మళ్ళీ పూర్తిగా మన స్స్వాస్థ్యం గోల్పోయాడు. దీనితో, తనను కట్టేసిన గొలుసు అంతకంతకూ మరింత గట్టిగా బిగిస్తూ, సీల కొట్టబడుతూన్నట్లనిపించింది. తన కుటుంబం, తన ఈ వ్యసనం, ఈ రెంటినీ, సహజమైన మనస్సున్ని తత్వంతో, విడివిడిగా దూరంగా ఉంచుకోందా మనుకొన్నాడు. కాని ఈ రెండూ ఒకదానిలో ఒకటి చొచ్చుకు కలిసిపోతున్నాయి. సీజేర్ బాబాయి, ఇంటిదగ్గరనుంచి, కాసిలెట్ నిత్యవ్యవ హారాలూ, ద్రాక్షతోటలకు తను తెస్తూన్న అభివృద్ధీ అన్నీ ఏకరువు పెడుతూ జీన్ ప్రియురాలికి ఉత్త రాలు రాస్తున్నాడు. ఫానీ తీరుబడిగా కూర్చుని, ద్రాక్షతోటల విషయంలో కౌన్సల్ మొండిపట్టును విమర్శిస్తూ, అతని తల్లి ఆరోగ్యం విషయం మాట్లా డుతూ, అనవసరపు, అప్రస్తుతపు సలహాలన్నీ యిస్తూ, అతని ఒళ్లు మండిస్తూండేది.

తమవంశానికి సిగ్గుచేటుగా, తను చేసిన పను లన్నీ పోకేలా ఆమెతో చెప్పుకొనిఉన్నాడు. ఆమె ఎప్పుడూ ఆ ప్రసక్తిగానీ అతనికి తనుచేసిన ఉపకారంమాటగానీ ఈషణ్మాత్రమూ తెచ్చేది గాదు. ఒక్కసారే జీన్‌మీదికి అబాణం తిప్పింది. అదైనా ప్రత్యేకపరిస్థితుల్లో.

ఒకనాడురాత్రి నాటకానికెళ్లి ఇద్దరూ ఇంటికి తిరిగివస్తూ, వాన కురుస్తూంటే, బూల్‌వర్డు బళ్ళ స్టాండులో, ఒక గుఱ్ఱపు బండీ ఎక్కారు. ఆ బండి కటకటలాడ్తూ అతిపాతదై పోయి ఉంది. అర్ధరాత్రి వేళతప్ప రోడ్లమీదికి పనికివచ్చేటట్టు లేదు. బండి బయలుదేరటానికే చాలాసేపు పట్టింది. బండీవాడు కునికిపాట్లు పడుతున్నాడు. గుఱ్ఱం దాణాసంచీలో ముట్టె కదుల్చుకుంటూ నిల్చునిఉంది. వాళ్లు లోపల ఎక్కి కూర్చుంటుండగా ప్రక్కబండీవద్దనుంచీ ఒక ముసిలాడు, కంచీకి కొత్తతాడు పళ్ళతో బిగిస్తూ, నెమ్మదిగా బండికిటికీదగ్గరకొచ్చి, కల్లువాసన ఘుమ్మనిపిస్తూ బొంగురుగొంతుకతో ఫానీని పల్క రించాడు.

"పిల్లా! ఎల్లా ఉంది నీపని"

"ఎవరు, నువ్వా!" తనలో కలిగిన కదలికను వెంటనే సర్దుకొంది. ప్రేమికునితో మెల్లగా "మా నాన్న" అంది.

ఇత డన్నమాట ఈవిడతండ్రి! ఈ బండిమనిషి! బురదకొట్టుకున్న ముతక లాంగ్‌కోటు, ఎప్పటిదో ఏ జమీందారీ నౌకరులనాటిదో తొడుక్కొన్నాడు. దాని లోహపుబొత్తాములన్నీ ఊడిపోయాయి. రోడ్ గ్యాస్‌లైటువెలుగులో ఆ మొగం, తాగుడు అల వాటుతో ఉబ్బరించి, కమిలిన రంగులో ఉంది. ఆ మొగంలో అ[illegible]ద్ద కళ్ళల్లో ఫానీ, కనుముక్కు తీరులు ఛాయగా గోచరిస్తూన్నట్లు గాసిన్ కని పించింది ఇద్దరిలోనూ ఉన్న ఆ లాలస స్వభావ సారూప్యం కొట్టవచ్చినట్టు కనిపించింది. ఆ మనిషిని గాని ఆ కూతుర్ని గాని పరిగణించనట్లే, అసలు మాడ నట్లే కూర్చున్నాడు. ముసిలి లెగ్రాండ్, ఇంటివిష యాలన్నీ ఆమెతో చెప్తున్నాడు. "ముసిల్ది రెండు నాళ్ళుంచి ఆస్పత్రిలో పడిఉంది. నువ్వు ఎప్పు డైనా ఓసరునా రంనాడు పోయిచూడరాదూ! దానికి కూడా కొస్త ఇదిగా ఉంటుంది. నా అదృష్టమా అంటూ, ఈ ఘటానికేమీ ష్లోకా లేదు. కొరడా వరంతాడు గట్టిగుంటే, కొరడా గట్టిగుంటుంది. అదీ సంగతి. అన్నట్టు వ్యాపారం మునుపటిలాగా సాగటంలేదు. నీకేమైనా బండీమనిషి అవసరం ఉంటే చెప్పు. నేనే, పనికి కుదరగలను. అక్క ర్లేదూ! పోనీలే ఏం చేస్తాం! పోయివస్తా"

వాళ్ళ వీడ్కోలు లవగానే బండి ముందుకు కదిలింది.

"ఏం! ఏమి టాలోచిస్తున్నావ్" అంటూ ఫానీ సన్నగా గొణిగింది. అని వెంటనే తన పుట్టు పూర్వోత్తరాలు చెప్పసాగింది. "పాపిష్ఠి గొడవ" అనీ, "పశుతుల్యంగా ఉంటుంద"నీ ఇన్నాళ్ళు చెప్ప కుండా తప్పించుకు వచ్చింది. కాని ఇప్పుడొకళ్ళ సంగతి ఒకళ్ళకు బాగా తెలిసింది కాబట్టి ఇక నేదీ దాచనవసరం లేకపోయింది.

పారిస్ పరిసరాలలో; మొలిన్-అ-ఆంగ్లే, అనేచోట జన్మించింది. గానాయన అప్పుడు మిలిటరీ

లోంచి వచ్చి పారిస్‌కు, ఛాటిలాన్‌కు మధ్య గుఱ్ఱపు బళ్లు తోలుతూండేవాడు. ఆ దోవలో ఒక కల్లు పాకలో దాసీమనిషి ఈ బండివాడికి తటస్థపడింది. ఆ క్షణికకలాపంలో తను తల్లి గర్భాన పడింది.

తల్లి నేనాడూ ఎరుగదు. తల్లి పురిటిలోనే చని పోయింది. కాని ఆ రోడ్డుపాక గృహస్థులు కాస్త సజ్జనులేమో, ఈ పిల్లకు తండ్రి తనని ఒప్పుకోవలసిం దనీ, ఆ మెను సాకేందుకు ఒక దాదిని ఏర్పరిచి అఖర్చు ఇచ్చుకొంటూండవలసిందని బలవంతపరిచారు. వాళ్లకి అప్పటికే చాలా బాకీ ఉన్నాడేమో, అతను ఒప్పు కోక తప్పలేదు. ఫాన్నీకి నాల్గేళ్ళు వచ్చేటప్పటికి బండి తోలుతూ ప్రక్కను కుక్కపిల్లను కూర్చో పెట్టుకొన్నట్లు, బండిగూడుదిగువను ఎత్తు సీటుమీద కూర్చో పెట్టుకొని పోతూండేవాడు. దోవగతుకులలో బండి ఎత్తి కుదేస్తూ కుదుపుతూండేది. ఇటూ అటూ రోడ్డు ప్రక్కలాంతగ్గు జనక్కు పరుగెత్తుతున్నట్లు రమ్యంగా ఉండేవి. గుఱ్ఱాల వీపులు పైకీ క్రిందికీ ఉబ్బుతూ కదుల్తూ, అవిర్లు కక్కుతూండేవి. ఆ పిల్ల కా ప్రయాణం అంతా ముచ్చటగానే ఉండేది. ఆ బండి కుదుపుకు అట్లాగే జోగుతూ చలిగాలికి ముడుచుకుపోతూ, గుఱ్ఱాల మెడలో చిరుగంటలు, మువ్వలమోతలు జోలపాడ్తూంటే నిద్రపోయేది.

కాని ఈ పితృవాత్సల్య నాటక నిర్వహణము, తండ్రి లిగ్రాండ్‌కు చికాకు కల్గించసాగింది. ఎంత తక్కువైనా, ఈ పసిదానికి తిండీ బట్టలకంటూ కొంతఖర్చు పెట్టాల్సి వచ్చేటప్పటికి అదికూడా అత నికి భారమనిపించింది. అదీకాకుండా అతను పెళ్ళి చేసుకోటానికికూడా పిల్ల కొంత అభ్యంతరంగా ఉంది. అతను రోజూ పోయేదోవలో ఒక కూరగాయ లతోటఉండేది. పుచ్చలు, దోసలు, కాయగూరలు అన్నీ చక్కగా పండుతూన్నతోట. ఆ తోట యజ మాని బ్రతికున్నప్పుడు బజారులో కూరగాయల వర్తకం చేస్తూండేవాడు. ఇప్పుడతని పెళ్లాం, ఒక్కతే ఆతోటంతా చూసుకొంటూంది. ఆతోటమీదా, తోట అమ్మమీదా కన్ను వేశాడు లిగ్రాండు. అప్పట్లోనే ఫాన్నీకి అర్థమయింది. ఆ త్రాగుబోతుతండ్రి, పెళ్ళికి అడ్డురాకుండా ఎల్లా అయినా తనను నాశనం చేయ చూస్తున్నాడని. నిజానికి ఆ తోట అమ్మ, పుణ్యాత్ము రాలుమాచామి, దయదలచి ఆమె రక్షణలోకి తనను తీసుకోకపోతే తనగతి...

"అన్నట్టు, ఆమెను నువ్వూ ఎరుగుదువుకాదూ, మాచామి!" అంది ఫాన్ని.

"ఎవరు! నీయింట్లో అప్పుడు పనిచేసేమనిషా."

"ఊఁ! ఆమె: నా సవతితల్లి. నా చిన్నప్పుడు నన్ను చాలా దయతో చూసేది. ఆవిడను పెళ్లిచేసి కొన్నాక ఈ దరిద్రుడు ఆమె ఆస్తి అంతా తాగేసి, ఇల్లూ వాకిలి లేకుండాచేసి, నిత్యం చావమోదుతూ ఉండేవాడు. పై పెచ్చు తనొక తొత్తును చేరదీసి, దానికికూడా చాకిరీ చేయమని మాచామిని చంపే వాడు. 'వీడితోటి నీకొద్దు. పోదాం పద'మని చెప్పి, నేనే ఆవిడ నక్కడనుంచి కదలనీసుకొని వచ్చాను. కాని ఏం లాభం! అందగాడైన మొగుడికోసం, ఆపది ఎన్ని కష్టనష్టాలు భరించాలో, పాపం ఆ మాచామీకే తెలుసు. నేను ఇన్ని చెప్పి, ఇంతాతీసు కొచ్చాక, తీరా నన్నొదిలేటప్పటికి, చెప్పిందంతా పెడచెవిని బెట్టి, మళ్లీ వాడిదగ్గరకేపోయింది, వాడితో ఉందామని! అదిగో, ఇప్పుడు హాస్పిటల్లోపడ్డది! అది దగ్గిర లేకపోయేటప్పటికి ఈ దుర్మార్గుడు మళ్ళీ ఒళ్లు చెరుచుకొంటున్నాడు. అబ్బ! మురికోడుతూ లేడూ! దిక్కులేని ద్రిమ్మరిలా ఎల్లా ఉన్నాడో! ఆ కొరడా తప్ప మనిషికి వేరు ఆస్తి ఏమీ లేదు. ఆ కొరడా ఎంత నిగారుగా పుచ్చుకొన్నాడో చూశావా! తాగి తందనాలాడుతూన్నా సరే. కొరడా అల్లాగే కొవ్వొత్తి పట్టుకొన్నట్లు ముందుకు ఖడేరావ్‌లా కదలకుండా పట్టుకుంటాడు. అదొక్కటే అత గాడిలో సుగుణం. 'నరంతాగు గట్టిదైతే కొరడా గట్టిదౌతుంది' ఎప్పుడు చెప్పినా అదేమాట చెపు తూంటాడు"

ఎవరో ఎరగనివాణ్ణిగురించి చెపుతూన్నట్లు, ఏ అరమరలు లేకుండా, అతినిదానంగా, సిగ్గుగాని చీద రింపుగాని ఏమీ లేకుండా, శాంతంగా చెప్పుకొని పోతోంది. ఆ ధోరణి చూసి జీన్ విభ్రాంతుడై పోయాడు. ఏమి తండ్రి! ఏమి తల్లి! కౌన్సల్, తీవ్ర గంభీరవదనము, గాసిన్‌సతి అమరమందహాసము.— వాటికీ వీటికీ పోలిక ఎక్కడ?— ఈమె ప్రక్కను కూర్చొంటేనే ఈ సాంఘిక కశ్మలం తన దేహం నిండా చిందినట్లయి అసహ్యంతో కుంచుకొనిపోయి నిశ్శబ్దంగా కూర్చుని ఉన్నాడు. అకస్మాత్తుగా ఫాన్ని ఆ ప్రేమికుని మూగతనంలో మనోగతమైన వ్యగ్రతనంతా పసికట్టినట్లు, వేదాంతధోరణిలో అన సాగింది. "అయినా ఇల్లాంటి దేదో ప్రతికుటుంబం లోనూ ఉండేదేలే! అది మనతప్పు కాదు. మనమేం చేస్తాం! నాకు లిగ్రాండులాంటి తండ్రి ఉన్నాడు! నీకు మీ సీజేర్ బాబాయి ఉన్నాడు."

కంఠీరవరాజు యక్షగానకృతులు

(గత సంచిక తరువాయి)

శ్రీ నిడుదవోలు వెంకటరావు

ఈ యక్షగానమును సంస్కృత శ్లోకముతో నిట్లు ప్రారంభముగుచున్నది.

"శ్రీ భూమీకరపల్లవవ్యతికరా
  విర్భూత నిద్రాసుఖః
శక్రాదిత్రిదశేంద్ర మౌళిమణిరు
  క్కిమ్మీరి తాంఘ్రిద్వయః
కారుణ్యామృత వారిరాశివి
  చల ద్దివ్య త్తరంగా యతాం
పాంగోపశ్చిమరంగ జిష్ణురవతు
  శ్రీరాజకంఠీరవమ్.

తరువాతి గీతి పద్యము

శ్రీకరోదార శృంగార సింధువైన
సకలనాట్య కళాప్రౌఢిసారమగుచు
నలరుదిక్పాలక విలాసమునెడు కృతిని
రీవి కల్పించి తౌర కంఠీరవేంద్ర!

కథాప్రారంభమున నింద్రుఁ డొకనాఁడు అష్ట దిక్పాలకులతో నాట్యశాలలో కొలువై యున్నప్పుడు, వాసవి పావకి, వైవస్వతి, నైరుతి, వారుణి, వాయవి, కౌబేరి ఐశాని అను నెనమండుగురు నాట్యకత్తెలు తమ తమ విద్యావిశేషములను ప్రదర్శించి యీవిద్యల తారతమ్యము నెఱగింపుమని యింద్రుని కోరగా నా సురమునియైన నారదుఁడు.

"వినవయ్య! సురరాజ విద్యానిధాన
మైన పశ్చిమరంగమను పట్టణమున
భూనాథచంద్రుండు పురుషసింహుండు
కౌమరొప్ప నాత్రేయ గోత్రసంభవుఁడు
విమతరాజవిభేదవిక్రమార్కుండు
సంగీతసాహిత్య సార్వభౌముండు
రంగేశ చరణ సారసచంచరీకుఁ
డన్ని విద్యలగల్గు నందంబుఁ దెలియు
కన్నడరాయ విఖ్యాతిచే వెలయు
ఘనుఁడు మైసురి రాజకంఠీరవేంద్రుఁ
డనురాజు సర్వజ్ఞుఁడవనిలోఁ దెలఁగు
నతఁడు వీరల విద్యలన్నియుఁ దెలిసి
మతినెంచి తారతమ్యము నిశ్చయించు
ననిన"—అమ్మునిమాట కతిహర్షమంది వారలను పెలపీయఁగా నా నాట్యకత్తెలు కంఠీరవరాజు సమ్ముఖమునకు వచ్చిరి. ఆ వచ్చినవారిలో తొలి నాట్యకత్తె వాసవి విధానమెట్లున్నదో యీ క్రింది సీసపద్యమున వర్ణితమైనది.

"మహనీయ మందారమాల్య సౌరభ్యముల్
  వేణీభరంబుపై వేడ్కమీఱ
ముక్తామణీహారములు లసత్కుచ కుంభ
  యుగళిపై సారెకుజిగిదొలంక
కలితక్వణన్మణీ కంకణధ్వని గుచ్ఛ
  ములు హస్త పల్లవములు నటింప
ఘల్లుఘల్లని పాద కంజాతములయందు
  రవఘంట సరిపెణల్ రవళిఁ జేయ
గరిమె బిరుదంబె దిక్కులఘనతకెక్క
జగము మెప్పింపగల విద్యసరణిఁ దెలియ
నిదిగో సెలజాణ వాసవి యిందువచ్చె
నింపుతో రాజకంఠీరవేంద్రు సభకు"

ఈ యక్షగానమున వాసవి నాట్యప్రదర్శనమునకు కంఠీరవరాజు మిక్కిలి హర్షించినట్లు గలదు, అంతమున ఏకతాళి.

మంగళం జయ నవమనసిజరూపా
జయజయసుకృతకలాపా
జయజయ మృదుమధురాలాపా
జయజయ కంఠీరవభూపా

దీనివెనుక క్రమక్రమముగా పావకి, వైవస్వతి, నైరుతి, వారుణి వాయవి కౌబేరి కంఠీరవరాజువద్దకు వచ్చినట్లుగ చిన్నచిన్న కృతులు రచితములైనవి.

ఈ కంఠీరవరాజు మైసూరి రాజుచరిత్రమున పేర్కొనఁబడిన రెండవ కంఠీరవనరసరాజు. ఈతనిఁ గూర్చి మైసూరి గెజటీరునందుగల విషయము నుదాహరించుచున్నాఁడను.

Kanthirava Narasaraja II 1704-1713 AD.

Kanthirava Raja the son of Chikadevaraja was born deaf and dumb and hence called mukarasu. But through the influence of Timmalaingar he suceeded to the throne. During his reign the Dalavay Kanthirava attempted te reduce Chikaballapur, but lost his life in the enterprise. His son Basavaraju appears to have continued the siege and suceeded in levying tribute. An inscription of Kanthirava's dated 1705 A D. states that the Temple of Venkateswara in the Bangalore fort was built by Chikadevaraja his father and he made a grant to it [MAR. E.C IX Bangalore 118] There are hardly any other inscriptions of his time though they are few nirupas orders dated between 1707 1711.

Mysore Gazetteer Vol. II Part IV Page 2464, G. Haysvadana Rao.

వాని స్వరూపము తెలుంగుట కిందుతో వానిని పొందుపఱచుచున్నాను.

పావకి నాటకము.

" శ్రీరామా హృదయాభి రాముఁడచల
శృంగార సారాస్పదుం
డారూఢోన్నత వైభవుండు రవిచం
ద్రాలోకుఁ డవ్యాజ స
త్కారుణ్యామృత పూర్ణుఁ డహి—
తల్పైక నిద్రాళుఁడీ
శ్రీరంగేశుఁడు ప్రేమ సంతసముగన్
శ్రీరాజకంఠీరవున్ "

వ చ న ము.

యివ్విధంబున వాసవి వినుతించినపిమ్మట పావకియనే భామాశిరోమణి వచ్చిన క్రమం బెటు వలెనన—

ద్వి ప ద.

శ్రీవలయు రత్నంబు చికిలి సొమ్ములను
గీలించాల్చి ప్రౌఢిమ మీఱి సరస
చందన ఘనసార సౌరభ్య మెనసి
చందంబుగా విరిసరి జడజుట్టి
వగమీఱ పరిగంచు వలువయు గట్టి
వగలాడి పరువంపు వయసు మిటారి
తెఱజాణ ధరగల్గు తెలఁతలకెల్ల
పరికింపఁగా మేటి బాగైనబోఁటి
మెఱుఁగైన క్రొమ్మించు మెఱసినయట్లు
వరుసతో నటియించు వనితాలలామ
పావకియను భామ భాగ్యనిస్సీమ
కీర్తితో రాజకంఠీరవాధ్వర
సమ్ముఖమునకును సౌరస్య మెనసి
యెమ్మెమీఱఁగ వచ్చె నింతి తానపుడు.

దరువు - ఆదితాళము.

గరిమతో పావకి వినిపించవచ్చెను
వరవైభ వేంద్ర కరుణతో జూడుమీ
ఘనమైన పాత్రము కంఠీర వేంద్ర !

గీ తి ప ద్య ము.

సకలరాజన్య మూర్ధన్య సరసమాన్య.
సత్యభాషా హరిశ్చంద్ర శౌర్యసాంద్ర
ధణిర నెవ్వరు నాజోడు దయను జూడు
ధీరవిభ వేంద్ర ! రాజకంఠీర వేంద్ర !

ధ్రువ తా ళ ము.

ఎక్కువలాడె నేల యిదిగో నా విద్య జూడు
గ్రక్కున మైమూరి కంఠీర వేంద్ర !

మ ఠ్య తా ళ ము

తిన్నగ నేనూ తెలిసిన మాత్రము
విన్నవించెదను వేడుకమీఱ
ఎన్నికలోన మన్నించిచూడు
కన్నడరాయ ! కంఠీర వేంద్ర !

రూ ప క ము.

కరుణమీఱఁగ నన్నుగని పరికించితే
సరసవిద్యలమేలు చాలగల దిందూ
మఱిమాటలేటికి సరియెవరు తనకు
గరిమతోఁ జూడుము కంఠీర వేంద్ర !

ఝం పె.

ఇంతి యెవ్వతె యైన యెదురునిలిచిన దిపుడు
పంతమున రాశిరోబట్టి పలికింతు
వంతైన నీదుదయ యింతగలిగిన చాలు
కాంతామనోమదన కంఠీర వేంద్ర !

త్రి పు టి.

ఎంచిచూడగ వారివారిలో
ఎలమి నొక్కటిగలదు యెక్కువ
ఇంచుదన మొకయందు గలుగును యిది నిజంబు
అంచితంబుగ తెలియు నన్నియు
మంచినగలై తోచునప్పుడు
కాంచనాచల ధీర మైసురి కంఠీర వేంద్ర !

అ ట తా ళ ము.

శ్రీరంగనాయక సేవానురీణ !
చారు సకలవిద్యాసార ప్రవీణ
వీరకంఠీరవవిబుధసంత్రాణ !
గౌరవింపుము నన్ను కన్నడజాణ !

ఏ క తా ళ ము

జయజయ విద్వజ్జనలోల !
జయజయ నయశాస్త్రానుకూల !
జయజయ సంతతజయశీల !
జయ కంఠీరవజనపాల !

పావకి నాటకము సంపూర్ణము.

వైవస్వతి నాటకము.

" శ్రీనాథ శ్రితలోకపాలన కళా
లీలైక దత్తక్షణః
పంకేజాత కుముద్వతీసఖ మహో
సంరాజమానేక్షణః
కావేరీ పవమానపాదిత మహా
రంగేభుజంగేశయః
శ్రీకంఠీరవ భూమిపాల మవతా
దక్రాంతమాద్యః పుమాన్

వ చ న ం.

ఈ రీతిన పావకి వినిపించిన వైవస్వతి జనుక వచ్చిన క్రమం బెటువలెనన.

ద్వి ప ద.

శ్రీరమ్యతనుకాంతి జితదమయంతి
సారమంజులహాస సరసవిలాస

శరదిందుబింబాస్య సముదితలాస్య
హరిణాక్షి జనమనోహర సుధాలాప
వరవైభవాపాంగవంచితభంగ
గురుకుచవినుతాంగ గుణగణోత్తుంగ
స్థిరకళావారాశి శృంగారరాశి
హరినీలసమవేణి అంబుజపాణి
అసియాడు కౌనురాయంచ నెన్నడలు
ఒసపరిసొబగునీటు నొయ్యారి సొగసు
భావంబుగలిగిన బాగైనలేమ
నైవస్వతియను వరదివ్యభామ
వరుసతో నాట్య వివాదంబు దీర్చు
కొఱకు వేడుకమీఱ కూర్మితోవచ్చి
రాజాధిరాజ సంగ్రామనిశ్శంక
రాజకంఠీరవ రాజేంద్రవినుము.

దరువు – ఆదితాళము.

వచ్చెను జూడరె నైవస్వతిలలన
హెచ్చైన కంఠీరవేంద్రు సమ్ముఖమ్మున

వచనము.

ఈ తెఱంగునవచ్చిన నైవస్వతి యనే భామ, రాజకంఠీరవేంద్రుని చూచి యేమని విన్నవించెననిన,

గీతి

"భోగ సౌభాగ్యములచేత పొలుపుమీఱి
ఆయురారోగ్య సంపద లతిశయించి
ధరణివర్థిల్లు మాచంద్రతారకముగ
సరసకంఠీరవ నృపాల జయవిశాల"

ధ్రువతాళం.

ఘనమైన తాళసంగతిమీఱఁగ వినుపింతు.
కనుగొను మీ విధము రాజకంఠీరవేంద్ర.

మఠ్య.

చేరితినిన్ను చేకొనిచూడు
వీర శ్రీకంఠీరవ భోజ.

రూపకము.

వింతవింతగ నేను వినిపించగలను
కంతు సన్నిభరూప కంఠీరవేంద్ర.

ఝంపె.

అందరందము దెలిసియాడుదును నాదు
యందమున నిక నెవతె యాడ గల దిందు
పొందుగా నారీతి పూనిభావించు
ఇందుముఖి కంఠీరవేంద్రు భూచంద్రు

త్రిపుట.

పేరుగలిగిన వారిలోనే నారినైనా నేమి నాతో
పోరినిలువగలేదు విను కంఠీరవేంద్ర.

అటతాళం.

చారునాట్య శాస్త్రమున సాటిలేని దానవని
గారవించి తేరరాజ కంఠీరవేంద్ర.

ఏకతాళం.

జయజయ వితరణ పారమహీజ
జయజయ సంగీతసాహిత్యభోజ
జయజయ శిక్షిత కుజనసమాజ
జయకంఠీరవ భాస్కరసమతేజ.

నైరుతి నాటకము.

శ్రీకంఠీరవ నృపతేః శ్రితజన సుర
భూరుహాయమానస్య
శ్రీ పశ్చిమరంగేశః శ్రేయాం
సిదదాతు భూయాంసి.

వచనము.

ఈ విధంబున నైవస్వతి వినిపించినపిమ్మట ఆనైరుతి క్రమం బెటువలెనన.

ద్విపద.

శ్రీసార శృంగార సింగార వెలయు
భాసురమైన వైభవములఁ జెలఁగు
నొయ్యన తనుకాంతి యుప్పతిల్లగను
నొయ్యారమున గూడి యుల్లాసమెనసి
కలకంఠరవముల గాబరిసేయు
సులలితగానము సొలసిపాడుచును
ననుపుగ దనరారు నద్భుతమైన
ఘనతరలాస్యము గరిమఁజూపుచును
వరధీరవాదంబు వక్కాణింపుచును
వరుసతో జాతి విధమువఘళించుచును
విలసితోరగవేణి వెలయు విరిబోణి
జలజకోమలపాణి సరసకల్యాణి
మదనుని చేనున్న మాల్యపూబంతి
యిదిగో నైరుతి యనే యింతి తావచ్చె
వరగుణ విధువంశ వారాశిచంద్ర
సరసకంఠీరవ సామిగాఁ జూడు

దరువు.

సదయకంఠీరవ సామినీగనుగొన
యిదిగో నైరుతివచ్చె యింపుమీఱఁగను.

వచనము.

ఈ విధంబునవచ్చి రాజకంఠీరవేంద్రు సమ్ముఖమ్ముజొచ్చి యేమని విన్నవించెననిన.

"యువతిజనమనసిజా కృతి
నవనవవిద్యాభిరామనయగుణధామా
అవిరతము వెలయు కంఠీ
రవధరణీదేవరాజ రవిసమతేజా!

ధ్రువ తా ళం.
వరుసతోనే నాడు వై ఖరిచూడు
సరసకంఠీరవ సామి పరాకు.

మ ఠ్య తా ళ ం.
పరికింపుము నాభావములెల్ల
గరిమతో రాజకంఠీరవేంద్ర

రూ ప క ము
పేరైన విద్యల బిరుదాడినేను
చేరితిని కంఠీరవ రాజేంద్ర.

ఝ ం పె.
ఆ నాకమున నెవ్వరైన నీసరిజూడగాన
నేవిను రాజకంఠీరవేంద్ర
నను కరుణించితి భోగసాంద్ర

ఏ క తా ళ ం.
జయజయ సుజనాధార
సంగ్రామాంకణశూర
జయజయ సద్గుణసాంద్ర
జనపాల కంఠీరవేంద్ర!

వారుణి నాటకము.
శ్రీరంగేశతురంగ శ్రీలలనా
వర్తనోచితరంగం
సదితకాంతి తరంగం సమాశ్రయే
సప్తపది మంగళోత్తుంగం.

వ చ న ము.
ఈ విధంబున నైరుతి వినుపించిన యనంతరం
బున వారుణివచ్చే క్రమం బెటువలెనన.

ద్వి ప ద.
శ్రీమనోహరముగా చెలులవిలసిల్లు
సోముని వగగేరు సొగసైనమోము
కలువల హాసియించు కనుగవగీటు
తిలకింప శంఖముఁ దెగడెడు గళము
సరసమృణాలము జడికించు భుజము
నరుదైన జలజము నదలించుకరము
కరికుంభముల మించు గబ్బిగుబ్బలును
హరినీలపంక్తితో నమరు నూగారు
కేసరియందంబు గేరు సెన్నడుము
వాసైన పులినముకంటె జఘనము
అనటికంబను సొంపు లణచు పెన్తొడలు
మనసిజ శరధితోమలయు జంఘలును
చిగురుల చీకాకుసేయు నడుగులును
వగలాడిభావంబు వర్ణింపఁదరమె
ఈరీతిబాగైన యింతి మరుదంతి
వారుణి యను భామ వచ్చె వైపునను

కలితవైభవరాజ కంఠీరవేంద్ర
వెలఁదిని దయఁ జూడు వేడ్కతో నిపుడు

దరువు. రాగం సారంగ.
వారుణి యనే లలన వచ్చెను
వన్నెమీఱఁగ నిదిగో
శ్రీరాజకంఠీరవ రాజేంద్ర
జాణని యాదరించి చూడు.

ఈ రీతిని వచ్చిన వారుణీభామ రాజకంఠీర
వేంద్రునిఁ జూచి యేమనుచున్నది.

"ఇలఁగలిగిన రాజులలో
పల నీవే జాణవనుచు ప్రస్తుతిసేయన్
తెలిసితి కంఠీరవ భూ
లలనావర కరుణఁ జూడు లావణ్యనిధీ!

ధ్రు వ తా ళము.
ఇలనేలు కంఠీరవేంద్రుని సముఖమున
తెలిసితివని రాఁదీలు నెవ్వరికి
వెలయునేర్చినయంత విడిగ వినిపించంగ
కలిదానరాధేయ కనుగొనుము దయతోను.

మ ఠ్య తా ళ ము.
వరుసను సముఖము వనితామణులను
పరికింపగ నెవ్వరు సరిలేరు
సరగలరెటువలె దయతోఁజూడు
కరుణాసాగర కంఠీరవేంద్ర!

రూ ప క ము
ధీరకంఠీరవేంద్ర జేగూడి
కోరినకోరికలెల్ల నేడు
ఈరీతి నీవద్దఁ జేరి వినిపించె
యెక్కువ తనము గలిగెను

ఝ ం పె.
ఇలజనులుజూడనే విదరువేరు
విద్యాకళఁ దెలియు ఘనమైనవారు
తిలకింపనీవలెను తెలివిగలవారెందు
గలరు మైసూరి రాజకంఠీరవేంద్ర!

త్రి పు ట.
చెలువ కంఠీరవ నృపాల
చిత్తగించు నేర్పుతో
వెలఁది యెవ్వతె మత్స్యఘటి
వెలయు నావలె వింతగా

అ ట తా ళ ం.
ఘనుఁడ కంఠీరవేంద్ర కరుణతో నీలాగ
జనువిచ్చినడపిన చందమే మేలు.

ఏ క తా ళ ం.
జయ సంశ్రిత జనమందార
జయ పాథోనిధి గంభీర

జయ కలియుగ కర్ణావతార
జయ రాజకంఠీరవధీర.

వాయని నాటకము.

శ్రీరాజ కంఠీరవ భూమిపాలం
శృంగార సౌందర్యకళా (వతారం) విశాలం
సంగీతసాహిత్య సమగ్రశీలం
రంగేశతారగ్రుతు రమ్యశీలం.

వచనము.

ఇవ్విధంబున వారుణిభామ వినిపించిన యనంత
రంబున వాయని వచ్చే క్రమం బెటువలెనన.

ద్విపద.

శ్రీమత్పటీర కాశ్మీరకస్తూరి
కామల్లికాజాతిఘనసౌరభములు
గరిమ దిక్కులనెల్ల ఘుమ్ముఘుమ్మనను
సరవి వాసింపగా చాతుర్యమెనసి
వీణతుంబురముఖ వీణవేణులను
రాణించుమద్దెల రహిమీఱ ఢక్క
ఘల్లుఘల్లనెడి బంగారు గజ్జెలను
సులలితనాదంబు శ్రుతిలీయముగను
మేళసన్నాహంబు మెఱుఁగువసిఁగాంచి
తాళక్రమంబున తిప్పకనాట్య
విద్యావిలాసంబు వేడ్కనుప్పొంగ
హృద్యముగా నటియించు వగలాడి
సౌందర్యలావణ్య సౌభాగ్యసీమ
అందచందముల వాయని యనేభామ
సకల రాజాధిరాజకిరీట కాంతి
వికసిత పాదారవిందుఁడై చెలఁగు
రాజకంఠీరవ రాజేంద్రుసభను
రాజసముగ వచ్చె రమణితానిపుడు

దరువు.

వచ్చెనిదిగో వాయని యను వన్నెలాడి మిటారియై
హెచ్చుగల్గిన రాజకంఠీరవేంద్రు సమ్ముఖముననూ.
తాటంకమణికృత తతకాంతి సంతతి
తళుకుఁ జెక్కులమీద తాండవింప
పెద్దైన ముత్యాలపేరులు కుచకుంభ
కోరకద్వయముపై కునిసియాడ
కాంచీమణీధామ కాంచనఘంటికల్
జఘన భాగంబున సందడింప
అభినయచ్ఛాయల నందంబుఁ జూపుచో
కరకంకణంబులు కళుకుఁజేయ
భావరసరాగతాళానుబంధబంధు
రాభినయదృష్టివైఖరు లపుడు మెఱయ
వరుస నరుదెంచె వాయని వన్నెమీఱ
రాజకంఠీరవ కుమారమణుసభను.

ధ్రువతాళం.

భూమీశ కంఠీరవేంద్ర భోజునిసభయందు
కామోద ముప్పొంగ నమలుగ నటియింతు
సీమతరము గాదు శృంగారనాట్యము
సామిగాఁ జూడుము ప్రేమమీఱఁగను.

మఠ్యతాళం.

సదయుఁడ నీకు సమ్మతిగాను
మృదుతర లాస్యము మెలఁగుచునేను
ఇదిగో నాడుదు ముదమున బోదు
కదన సంహార శ్రీకంఠీరవేంద్ర!

రూపకము.

ఆటలపాటల అందము చందము
మాటికి మదనుడు చూచి మెచ్చిన
మేటి నిను కంఠీరవేంద్ర!
మేలుగలిసి చూడుము.

ఝంపె.

పలుక నేటికి విద్యకలిగిన తనుదాన
నిలయు కస్తూరి తావి వివరింప నేల
లలితసర్మ విశాల లాస్యవిద్యాలోల
ఇల నేలు కంఠీరవేంద్ర భూపాల.

త్రిపుటి.

రాజకంఠీరవ నృపాలక రమ్యముగ
నావిధముఁ జూడుము
రాజవిద్యల మేలు
తెలిసిన రాజు నీవు.

అటతాళం.

రాజులలో నెఱజాణవు నీవు
రమణులలో నెఱజాణను నేను
రాజకంఠీరవ రాజేంద్ర.
మది రంజిలగఁ గను గొంటేని.

ఏకతాళం.

జయ రణరంగవీర జయజయ శృంగారహార
జయకంఠీరవ రాజధీర జయదాన.

కావేరి నాటకము.

శ్రీరాజకంఠీరవ భూవరాయ
చారు ప్రరూఢోన్నత వైభవాయ
శ్రీసింధుకన్యా హృదయాభిరామః
శ్రీరంగనాథః శ్రియ మాతనోతు.

వచనము.

ఈరీతి వాయని వచ్చినమీదట కావేరివచ్చిన
క్రమం బెటువలెను.

ద్విపద.

శ్రీరమ్యమగుచు వాసికెక్కనట్టి
సారగాయకవృత్తి జరిపి తుంబురుఁడు

నలకూబరుఁడు తాళనయ ముచ్చటింప
నలవసంతుఁడు మద్దెలలర వాయింప
తలఁప మారుఁడు సూత్రధారుఁడై మెలఁగ
కలితనూపురణములు గరిమనరించి
విలసిత సౌరభ్య విభవముఁ జెంది
వలయు కీల్జడయందు విరిసరుల్ జుట్టి
తిలకింప కస్తూరి తిలకంబు నుదుట
నలరఁ గాఁదీర్చి యొయ్యారంబు మీఱ
గంధర్వమేళ సంఘటన దీపించి
గంధేభయాన యొక్కతె చెంత నిలిచి
కపురంపు జిలుగుబాగుల నందియ్య
నిపుణత నందొక్కతె లేఁత సొంపుగను
తెలనాకుమడుపులు తీరుగా నొసఁగ
నలువిరివండ నాకౌమై యొసఁగ
ఆదిందెనుండొక్కతె యబ్జాయతాక్షి
కైదండ యీయఁగా కావేరి వచ్చె
ఘనముగా శ్రీరాజకంగీర వేంద్రు
తనరినసభయందు తా నటియించె.

దరువు.

వయసతో నటియింపవచ్చె కావేరి
కరుణమీఱఁగఁ జూడు కంగీర వేంద్ర.

మత్తేభము.

చలనామోదము లుప్పతిల్లెడు గతిన్
సారంగకర్పూరపుం
బలుమల్ సప్పరనీతి వస్త్రైలల
ద్భావంబు నందంబునన్
నలయున్ తెమ్మెరవీచినట్టు లమృతా
విర్భూతి పొంకంబునన్
చెలువొంద న్వినిపింతు రక్తి వినఁ గన్
శ్రీరాజకంగీరవా !

ధ్రువతాళము.

సంతతకనక వసంత కంగీర వేంద్ర
వింతగ జక్కిణి విధమును నేను
వంతుకెక్కవదాన మన్నించి దయఁజూడు
కంతు జయంతవసంతసమరూప

మఠ్యతాళం.

తప్పన్న దేశపు జాణలలో నిన్ను
మెప్పింపఁగలిగిన మెలఁతను నేను
తప్పమాటాడెడి తరుణి నేగాను
చెప్పఁగ విను కంగీరవ భూప.

రూపకం.

చెలఁగిదవిణమల్లురు ఓరుదువలకూబరుచేత వంది
వెలసినదానగాన నేను చెలువ రాజకంగీరవరాజ.

ఝంపె.

అందచందముల కెల్లఁ బను
ఆటపాటలకెల్ల
పొందైన నీదు దయ భూషణంబగును
ఇందులకుగా నే నిటువచ్చితిని జూడు
కందర్పసమరూప కంగీర వేంద్ర

పదములు.

రాగం తోడి = త్రిపుట.

వారివారి కిట వలచినవాఁడే
వీర కంగీరవేంద్రుని వింతలు జూడే

పల్లవి.

అలివేణి వినవె అల్లటు చూపా నేని వాని
బలునైన చెక్కిలి జీరెడిది యొకతె
అలరుమోవి నున్న యున్నతి మేదిరాయని
వెలయ పంట నొక్కు వింతలాడి యొకతె
చారుగుబ్బల మొనల బలిమిగొ గ్రుమ్మి
వీరముతో జడను విగిసి జుట్టుకొని
చేకెనికొకను వలదివలెరా యని
యీరీతి గూడి యున్న యింతిని నొకతె
బారాడు కురులను బాగుగా వగపుల్కి
మోరసిగ వేసిన యొయ్యారి యొకతె
వీరా కంగీరవేంద్ర యొకతె కోరినదని
గారుచేసే బలు గయ్యాళి యొకతె.

రాగం, ముఖారి.

విన్నవించరో ఓయమ్మ
కన్యరో యీవగ లెల్ల కంగీరవేంద్రుతోన

పల్లవి.

విడిదికివచ్చిన పొమ్మనెదునన్ని పుడు విడనాడేవు
విడెమీయఁగా నందుకోరాద వింతజేసేవు
దుడుకు లేటికి నాతోవాద దూరుకో నేదా
కడుదుడే చెదేమురుదా కాని నేనెమె సాద
అలదని చెట్టబట్టితి కొంటి ఓంకము తోన అటుజూచు కొంటి
మొల్లమొగ్గలవంటి మోవి యానుకొంటి
అల్లసానిదాని యింటినుండి వచ్చేదమానంటి
గురిగా మైనూరి చేలువంటి
రాజితఘన గుణవంతుఁడంటి
వీరకంగీరవ వీరుడంటి వద్దజేరుంటి
నిరతానెనుగూడి నాడంటి నే నమ్మియుంటి
మొఱసివారగనుంటి మేరగా దనియుంటి.

'నటరాజ'



దక్షిణాది కంచుప్రతిమల ప్రతిభ

శ్రీ వేలూరి రాధాకృష్ణ

దక్షిణాది కంచు ప్రతిమల శిల్పకౌశలం భారత కళాచరిత్రకు విశేషమైన అధ్యాయాన్ని చేకూర్చింది. పాశ్చాత్యదేశాలైన యూరప్ అమెరికాలలో పేరు ప్రఖ్యాతుల్ని తెచ్చి భారతదేశంలో రూప విన్యాసంలోని అపూర్వప్రతిభ, దృష్టిగోచరమైన భావంతో ఆయా దేశాలలో కళాకోవిదులను అచ్చెరువొందించినది. 'సత్యదేవత'యైన నటరాజశిల్పం, ఆశిల్పశ్రేణిలోనిదే! ప్రొఫెసరు విలియమ్ రోథెన్‌స్టీన్ "ఏదైనా దేశప్రకళాకారుడూ 'నటరాజు'వంటిగాని, 'సుందరమూర్తిస్వామి'వంటిగాని, అపూర్వ శిల్పాన్ని సృష్టించలేకపోయాడు" అని అన్నారు. ప్రఖ్యాత ఫ్రెంచి శిల్పియైన ఆగస్టే రోడార్ అన్నట్లు "భారతదేశపు 'నటరాజు' హస్తరీతిలో సౌందర్యాన్ని ప్రదర్శించి మా 'వీనస్' ప్రతిమకంటె మిన్నయైన సౌకుమార్యాన్ని కలిగి అపూర్వమైన భావప్రదర్శన కనబరుస్తాడు."

మతనియమితమైన భారతీయశిల్పపు విశేష గుణగణాదులవిషయంలో మనమితరులతో ఏకీభవించినా, అసలు దక్షిణభారతంలోని కంచుప్రతిమలు, తొమ్మిది పదిశతాబ్దాలనుంచి ఉత్తరభారతంలోని శిల్పవిశేషం కన్న విచిత్రమైన గుణవిశేషాన్ని చాతుర్యాన్ని వృద్ధిచేసుకుంటూ వచ్చినవి. కంచులో ప్రతిమలను తయారుచేయటం, మొదట దక్షిణభారతంలో అతి ప్రాచీనదశలోనే ప్రారంభమయింది. కంచులో బుద్ధుని విగ్రహాలు ఐదారుశతాబ్దాలలో వప్తుని పరిపాలనకాలంలో, కృష్ణాజిల్లాలోని 'బుద్ధావని'లో లభ్యమయినవి. అలాగే, తొమ్మిదవశతాబ్దంలో 'మహాయానాని'కి చెందిన సింహళాలలో లంక అనురాధపురంలోనూ, మరితరచోట్లా ముఖ్యంగా బుద్ధవిగ్రహాలు అనేకం లభించినవి. అసలు దక్షిణాది కంచువిగ్రహాపు చేత అనేక ప్రత్యేకపుపద్ధతిలో తయారయింది. దానికొక చక్కని సాంప్రదాయం ఉంది. అనేక శతాబ్దాల అనుభవం సాధనతో అపూర్వనైపుణ్యాన్ని గడించింది. ప్రాచీన దక్షిణభారతం లంకలో బౌద్ధ శిల్పయుగం, ఉత్తరభారతంలోని గుప్తపల్లవుల శిల్ప కాలంనాటిదని తేలుతుంది.

తొమ్మిదవశతాబ్దానికి శైవమతం దక్షిణదేశాన్ని ప్రభావితం చేసి పూర్వపు శిల్పచాతుర్యానికి క్రొత్త మార్గాన్ని చూపి అసమానమైనవిశేషత్వాన్నీ గుణాన్నీ ఇచ్చింది. పల్లవుల శిల్పకళానైపుణ్యం అప్పటికే (7-9 శతాబ్దాలు) శైవశిల్పానికి మంచి పునాది నిచ్చింది. అదే చెన్నపట్టణానికి దగ్గరనున్న 'మహాబలిపురాన్ని' సృష్టించింది. దానితరువాత ప్రఖ్యాత చోళరాజ్యపరిపాలనాసమయంలో (9 నుంచి 12-వ శతాబ్దం) రాతిశిల్పానికి దీటుగా ఉండే కంచు శిల్పం ప్రారంభం అయి వృద్ధిచెందింది. దక్షిణాదిన ఉన్న అనేక దేవాలయాల్లో మధ్యయుగానికి చెందిన హైందవ కంచువిగ్రహాలు కనిపెట్టబడినప్పటికీన్నీ అవి ఫలానా కాలంలో తయారయినవని చెప్పటానికెవ్వడూ సాహసించలేరు. వాటి శిల్పరీతినిబట్టికూడా పల్లవుల సంస్కరణకు చెందిన ఏ లోహవిగ్రహాలతోనూ పోల్చటానికి వీలులేకుండా ఉంది. ఇంతవరకూ కనిపెట్టిన శిల్పచరిత్రనుబట్టికూడా కంచుతో గాని మరి యే లోహ శిల్పాలతో గాని పల్లవుల కళావిశేషాలను పోల్చటాని

కలవికాదు. ఇంకా ఎక్కువ పరిశోధనచేసి కొంత గుప్తమైన చరిత్రను బైటకు తీసేవరకూ ఆ శిల్పవిశేషాలను చోళరాజులకాలంనాటితో పోల్చవలసిందేను. (హేమాద్రిచే సేకరించబడిన) హిందూమతగ్రంథాలు రాతికన్న లోహశిల్పమే శ్రేష్ఠమని ('శైలజాత్ లోహజమ్ శ్రేష్ఠం') నిరూపిస్తున్నా పల్లవరాజుల రాజ్యవైభవసమయంలో లోహశిల్పాలు తయారు చేయటం సరియైన ఆచారం కాలేదు. పల్లవరాజులు 'లలితకళాకోవిదులు' అని ప్రఖ్యాతి గాంచినవారైనా, వారి కళాభినివేశానికి తగిన రాతిశిల్పాలను నిరూపణగావిడిచినా, పై విషయాన్ని మాత్రం నమ్మలేము. 'కాంచీపురం, వశం చేసుకున్నారన్నకథ ప్రకారం (ప్రస్తుతపు 'కంజీవరం' అవంతైచోళునిచే జయింపబడి పల్లవుల రాజధానిగా చేసుకోబడింది) అదంతైచోళునిచే కావింపబడిన కొంత యుద్ధకాండ ప్రకారం పల్లవ రాజధానిలో లోహప్రతిమలు తయారుచేసే శిల్పులు ఉన్నారని నిరూపించే పురాల్ దుర్గంలోని కంమద్వారం చెబుతుంది.


చోళరాజుల ప్రారంభదశను తెలుపు ఏ చరిత్ర కూడా వారి పరిపాలనాసమయంలో లోహశిల్పరీతిని తెలిపే వర్తమానం ఏమీ గోచరం కాదు. నిజానికి (985-1018) ఒకటవ రాజరాజు పరిపాలనవరకూ మనకే ఆధారమూ లేదు. ఆతరువాత తంజావూరువద్దనున్న ప్రఖ్యాత శివాలయపు చరిత్రనుబట్టి లోహవిగ్రహరీతినిగూర్చినవర్తమానం దొరికింది. దేవతల, ఋషుల మూర్తులకై విగ్రహాలను ప్రతిష్ఠాపించేపద్ధతి, ఇంకా అతిప్రాచీనమైన ఆచారమైయుంటుంది— 'చలన' విగ్రహాలపద్ధతి ఆచరణలోకి వచ్చినప్పటి నుంచీ అని చెప్పవలసియుంటుంది. ఆలయంలో ప్రతిష్ఠాపితమై అచలమైయున్న శివదేవుని చిహ్నమైయున్న 'లింగ' ప్రతిమ భక్తులందరి మతతృష్ణని తీర్చియుండలేకపోవచ్చును. పవిత్రతలో అతిపవిత్రమైన ఆ శివాలయంలోకి అందరికీ ప్రవేశం కలగలేదు. ఆలయంలో ప్రతిష్ఠాపించిన 'అచల'మైన (ధ్రువబేర) విగ్రహానికి వ్యతిరేకమైన 'భోగమూర్తు'లను 'ఉత్సవమూర్తు'లనూ కల్పించారు. ఈ 'ఉత్సవమూర్తులు' (చలనమూర్తి) అతివైభవంగా పండగదినాలలోనూ, మతసంబంధమైన పర్వదినాలలోనూ వీధులవెంట సర్వజనభక్తిసంతృప్తికోసం ఊరేగింపు చేయబడినది.



వినాయక

దేవాలయం ఏదేవునికైతే సమర్పింపబడేదో, ఆ స్థిర దేవునికి, ఈ 'భోగ' 'ఉత్సవ' మూర్తులు ఆయనకు పర్యాయరూపములైనవి. ఈ ఉత్సవమూర్తులు మామూలుగా 'రాగి' 'కంచు' అరుదుగా వెండి, బంగారు లోహాల్లో పోత పోయబడేవి. ఈ పోతవిషయమైన చాతుర్యమంతా లోహకారులచేతులలోని చమత్కారమే! అప్పటికే పల్లవులపరిపాలనలో శైవమతం ప్రచారం అయింది. ఆ శివదేవుని ('కర్ణాగమం' 25 లీలామూర్తులను పేర్కొన్నది) పదహారు రూపాలలో రూపించారు. ప్రతిరూపమూ ఒక ప్రత్యేక భావవిశేషాన్ని ప్రదర్శిస్తుంది. చోళులకాలంలో ఈ ప్రతివిశేషరూపమూ, రాతిలోనూ, లోహంలోనూ తయారయింది. రాతిలో తయారయిన విగ్రహాలు ఆలయప్రాకారాలలో ఏర్పరిచిన ప్రత్యేకపు గూళ్లలో అమర్చారు. లోహవిగ్రహాలను చిన్నగర్భాలయాల్లో ప్రతిష్ఠాపించారు. ఈ లోహ విగ్రహాభివృద్ధిలో చిత్రమైన అంశం ఇంకోటుంది. ప్రతివాడూ, ప్రతివిగ్రహానికీ ప్రత్యేకమైన దేవాలయాన్ని కట్టలేకపోయేవాడు. అందుచే, వానివాని భక్తిపూర్వకంగా ఒకేస్థానికమైన దేవాలయానికి ఒక్కొక్క విగ్రహాన్ని సమర్పించేవాడు. పవిత్రగ్రంథాలు అనేక దేవదానాలరీతులను పేర్కొన్నవి. అందులో అతిప్రఖ్యాతమైంది చోళరాజ్యపరిపాలనలో 'మూర్తిదానం'. ఒక్కొక్కప్పుడు ఈ ప్రతిమలు 'త్రిమూర్తి

దానం' గానూ, 'చతుర్మూర్తిదానం' గానూ ఇవ్వబడేవి. ఈవిధమైన 'మూర్తిదానం' ఒకటవరాజు పరిపాలనకు పూర్వంవరకూ ఉంది. దానిని గూర్చినచరిత్ర ఆయన పరిపాలనసమయంలో రాగి ప్రతిమలమీద వ్రాసిన శాసనములద్వారా ఇది తెలుస్తుంది. ఈరాజే తంజాపూరులోని బృహదీశ్వరాలయంలో శైవఋషుల ప్రతిమలను ప్రతిష్ఠాపించి, వాటికై శాసనాలను వ్రాయించినట్లు తెలుస్తుంది. నిజంగా ఈ ఆలయపుప్రాకారాలన్నీ ఆరాజుచేతా, రాణిచేతా, ఆయన మంత్రులచేతా, సేనానాయకులచేతా, రాజరాజు తరువాత రాజైన రాజేంద్రచోళుని



'ఉత్సవమూర్తి'

చేత సమర్పింపబడి, శాసనములు వ్రాసి అమర్చిన విగ్రహాలతో నిండిపోయినవి! చోళరాజుల అపూర్వ దైవభక్తినిగూర్చిన వర్తమానంఅంతా పైవాటిద్వారా తెలుస్తుంది. వారికున్న దైవభక్తి భారతదేశంలోని ఏరాజులకూ లేదనిపిస్తుంది! వారు జయించిన రాజ్యాలు, యుద్ధాలు మొదలైనవాటికి చిహ్నంగా అనేక ఆలయాల బహూకరణ జరిగింది. బృహదీశ్వరాలయం కట్టించిన రాజు ఆ ఆలయదేవుని ఉత్సవ విశేషాలకి కావలసినంత ధనవ్యయానికి సరిపడిన గ్రామగ్రామాలనూ మాన్యాలుగా వ్రాసి యిచ్చారు. రాజరాజునకు, అందుకై ఇవ్వబడిన బిరుదులలో ఏదీ కూడా ఆ భక్తివైశాల్యాన్ని తెలుపలేదు. ఆ బిరుదు 'శివపాదశేఖర' అని, (శివునిపాదములే కిరీటముగా కలవాడు). ఆరాజు అతిభక్తిపూర్వకంగా చేసినబహుమానాలు, తరువాత పరిపాలనలో జరిగినవాటికన్న మిన్నయైనవి. విదేశంలో హెన్రీ III 'వెస్టుమినిస్టర్ ఎబ్బే' చర్చికి చేసిన అతిప్రఖ్యాతమైన బహుమానాలు, విగ్రహాలూ, చిత్రాలూ, నగలూ, సంస్మరణావశిష్ట చిహ్నాలూ మొదలైనవన్నీ చిరస్మరణీయమైనవి. అట్టి హెన్రీ III తో మనరాజును పోల్చవచ్చును. తమిళ రాజులలో అనేకులు శైవమత సంబంధమైన గ్రంథాలకు రక్షకులైనారు. అందులో ముఖ్యమైనవి, 'దేవారామ్' 'తిరువాసగమ్' 'తిరుమురై' మొదలైనవి. ఈ గ్రంథాలను ప్రజలకు చదివి వినిపించటానికి వీలుగా చదువరులకు పారితోషికాలనూ, మడులు మాన్యాలనూ ఏర్పరచారు. ఆ చదవటానికి ప్రత్యేకించిన రోజులని 'అధ్యయన ఉత్సవాల'ని పేరొన్నారు. అందువల్లనే దక్షిణాదిన ప్రబలమైన బౌద్ధ మతం జైనమతంనుంచి ప్రజలమనస్సును త్రిప్పి, శైవ మతంవైపుకు మరలించి, దానియందు భక్తివిశేషాలనుగాఢంగా కలగజేసినవారు శైవఋషులు. పల్లవ, చోళ, పాండ్యరాజ్యాలలో పాలనచేసినరాజులు బౌద్ధ, జైన మతాలంటే అపూర్వ భక్తివిశేషాలు కలవారు. శంకరాచార్యుని మతప్రచారానికి పూర్వం ప్రఖ్యాతిగడించిన తమిళఋషులు వారి శ్రావ్యమైన, భక్తిమయమైన గానమాధుర్యంతో జనబాహుళ్యంలో వారి శైవమతంయెడల అపూర్వ భక్తివిశేషాలు కలుగజేశారు. వారిదేశమంతా, ఆ శివదేవునిపై, ఆయన లీలపై, పాటలనుకట్టి, శ్రావ్యంగా పాడి, జనుల్ని ముగ్ధుల్ని చేశారు. నిజంగా దక్షిణాదిలో ఇప్పుడు ప్రబలంగాఉన్న శైవమతంయొక్క దృఢత్వానికి ఆకాలపు శైవఋషుల సమ్మోహనమైన ప్రచారమే కారణం. వారి గేయాలలో వర్ణించిన ఆ ఆలయాలే ఇప్పటికీ పవిత్రంగా ఉంచబడినవి. వారి తదనంతరం వారి సంస్మృతికై ప్రతిమలు తయారుచేయబడినవి. అవే శివాలయాల్లో ప్రతిష్ఠాపింపబడినవి వారికి భక్తి పురస్సరంగా పూజలు సలుపబడినవి. వారి స్మారకంగా పెద్దపెద్ద విందులు జరుపబడినవి. ప్రత్యేక పర్వదినాలు వారికై కేటాయింపబడినది. ఈ శైవాచారులుగాని లేక 'అడియార్లు' శైవాగమసిద్ధాంతాన్ని వేదాంతబోధనగా వారి దివ్యగానంద్వారా ప్రచారంసాగిస్తూ అందులో భక్తి శైవమతప్రకారం ఏవిధంగా ఉండవలసిందీ, ఆ సిద్ధాంతాలను కులమ

సంబంధం లేకుండా సర్వజనసమ్మతంగా తయారుచేసి ప్రజల కందించారు. వేయేల! ఈ బోధనలూ, ఈ పాటలూ, 9, 13 శతాబ్దాలకాలంలో దక్షిణాదినీ, లంకనూ శైవభక్తిలో ముంచి తేలనెత్తినవి! ఆ ప్రచార వైశాల్యాన్ని అశోకుని కాలంలో బౌద్ధమతానికీ, చైతన్య ముని కాలంలో వైష్ణవమతానికీ పరిపోల్చ వచ్చును. శైవ మత ఆచార్యులలో నలుగురు అతి ముఖ్యంగా పేర్కొనదగినవారు. మొదట మాణిక్క వాచగర్, ('ఎవరి వాక్కులు మాణిక్యాలవంటివో'). ఆయన బోధనలు 'తిరువాసగమ్' అనే ప్రసిద్ధ గ్రంథంలో ఉన్నవి 'మదురై' నగరరాజుకి ఇతడు ప్రధానిగా ఉన్నాడు. తరువాత 'తిరుజ్ఞానసంబంధ' (విజ్ఞానం దేవునితో సంబంధం కలవాడు) అనే ఆయన. ఈయన బాలయోగి. ఈయన సమకాలికుడు అప్పార్ (తండ్రి) ఒకడు. వీరిద్దరు ఏడో శతాబ్దం లోనివారు. వారు రచించిన పాటలు 'దేవారం' అనే ఒక గ్రంథంలో ఉన్నాయి. ఈ శైవ నాయకులలో నాలుగవవారు 'సుందరమూర్తిస్వామి'. ఈయన ఎనిమిదవశతాబ్దంలోనివారు. బ్రాహ్మణుడై జన్మించి, పెరిగి, ఆయన వివాహసమయాన సన్యాసం పుచ్చుకున్నారు. ఆయన పెండ్లి ఊరేగింపును శివుడు, వృద్ధబ్రాహ్మణరూపంలోవచ్చి, ఆపుచేసి, పెండ్లికుమారుని ఆయన కుటుంబానికగా నిర్ధారించారు. 'వృద్ధబ్రాహ్మణుడు' ఆ బాలుని శివాలయానికి నడిపించి, తన నిజస్వరూపంలో ప్రత్యక్షమయారు! 'నీవు నా పూర్వభక్తుడవు' అన్నారు! ఆ అనంతంలోనే 'సుందరుడు' ఆనందపారవశ్యంలో ఒక పాట ఆశువుగా పాడసాగారు! ఈ సాక్షాత్కార సన్నివేశం, ఆయన చారిత్రికరూపాలలో చిరంతనంగా చిత్రించబడింది. ఆయన పూర్వానుయాయులకంటె ఇతడు అతి లౌకికమైన మానవులలో మానవుడై, తను ఆశువుగా పాడినపాటలకు సమర్పించుకున్న పారితోషికాన్ని నిరస్కరించక, తన భక్తిని ప్రచారం చేశారు: "నా అప్పార్ నాకోరకే పాడాడు. సంబంధార్ అనకై పాడాడు. కాని సుందరుడు స్వర్ణానికై పాడాడు." అనిశివ పుడన్నట్లు ప్రచారం—శిల్పానుకృత రీత్యా అతి ప్రాముఖ్యత లోహవిగ్రహాలకూ దీపప్రతిమలకూ ఇవ్వబడింది. ఈ 'బహూకరణ' విధానం రాజులచే ప్రారంభింపబడి

అదే అనుస్యూతంగా ధనవంతులచేతా, చెట్టియార్ల చేతా పోటీలతో సాగింపబడింది! లూసియన్ ఈ పద్ధతినిచక్కగా అన్నారు "ఓదేవా! నీ సుందరరూప శిల్పసమర్పణకన్న మిన్నయైనదేదీ నేను చేయలేను!" అని ప్రాచీన గ్రీసు దేశంలో ఈ విధమైన సమర్పణలు చేయబడినట్లు చరిత్ర చెబుతుంది. శిల జనన సందర్భాన ఆ దేశంలో 'ఆర్టెమిస్' విగ్రహాలు మామూలుగా సమర్పించారు. క్రైస్తవుల చర్చి విషయంలోకూడా ఇదే విధమైన కథాపద్ధతిని, చిన్నచిన్న మూర్తులూ, బహూకరణలుగా కనపడతవి. దక్షిణాదిన ఈ విగ్రహ సమర్పణవిధానంలోని బాహుళ్యం, ధారాళం ఇతర దేశాల సమర్పణలని మించిపోతున్నవి. దక్షిణాదిన ఉన్న మహా దేవాలయాలలోని శాసనాలన్నిటినీ చదివితే



విత్తే ఎంతో ఆనందంగా ఉంటుంది. తంజావూరులో బృహదీశ్వరాలయంలో శైవఋషి ప్రతిమను రాజరాజు బహూకరించటం తెలుస్తుంది. కులోత్తుంగరాజు సమర్పించిన శాసనం నెయ్‌వనాయ్ ఆలయంలో, మాన్యాలను సమర్పించిన నన్నజ్జివన్ మరైయమ్‌చే నటరాజవిగ్రహం బహూకరింపబడినట్లు చెబుతుంది. మాధవ రాజరాజ పుత్రుడైన పాలనచరించిన శాసనంలో, తిరువిలమిలై దేవాలయంలో మూడో ప్రాకారంలో మన్నికావానగర్ విగ్రహప్రతిష్ఠాపన తెలుస్తుంది. ఈ సమర్పణలో ఎక్కువభాగం శైవమత సంబంధమైనవి. వైష్ణవమత పూర్వకమైనవికూడా తక్కువకాదు! రాజేంద్రచోళునిపల్లికి 'అల్గియ మనవల' అనే వైష్ణవఋషి విగ్రహం బహూకరింప


బడింది. కంజీవరానికి సంబంధించిన తిప్పరపిల్లై అనే ఆయన 'నరసింహపుర'వద్ద లక్ష్మీనరసింహమూర్తి విగ్రహాన్ని బహూకరించినట్లు శాసనం చెబుతుంది. వీటిలో అనేకవిగ్రహాలు 'ఉత్సవ' మూర్తులుగా నిర్దేశింపబడినవి. 'ప్రహ్లాదపురందర' అనేవిగ్రహంపై అలా నిర్దేశించినట్లు శాసనంద్వారా తెలుస్తుంది. దురదృష్టవశాత్తూ వైష్ణవలోహవిగ్రహాలు ఇంతవరకూ కనుగొన్నవి, శైవమతవిగ్రహాలతో పోలుస్తే అంత ప్రశంసాపూర్వకమైనవి కావని చెప్పాల్సొస్తుంది. బహూకరణాలు శైవ, వైష్ణవ భక్తులైన ఇద్దరిచే బహూకరింపబడినప్పటికినీ శైవశిల్పాలలోనున్న విన్యాసం వైష్ణవ శిల్పాలలో కనపడదు.


ఏమైతేనేమి, రాజులూ, ధనికులూ, శైవులూ, వైష్ణవులూ అంతులేని బహూకృతుల్ని దేవాలయాలకిచ్చినపుడు ఈ ప్రతిమలకై విపరీతమైన 'గిరాకి' ఎక్కువైంది. గిరాకీకి తగిన సరుకు దొరకటంవల్ల ఎడతెగని ప్రాపకం ఉండేది. దానికి తగినట్లుగా నేర్పరులైన శిల్పుల, కంచు విగ్రహకారుల సమిష్టి కార్యదీక్ష ఉండేది. ఆ పనివాండ్లనే 'స్థపతు'లని పిలిచేవాళ్లు. ఈ శిల్పులు తామే ఒక గ్రామగ్రామం నిండియుండేవారు. ప్రాచీనకాలంలో అలాటి శిల్పుల గ్రామాలు అనేకం ఉండేవి. అందులో ఒక గ్రామం ఇప్పటికీ ఉంది. కావేరీనదిమీదనున్న 'స్వామిమలై' అనే గ్రామం కుంభకోణానికి మూడుమైళ్ళదూరాన ఉంది. ఆ గ్రామంలో కొన్నితరాలనుంచీ వంశవృత్తిగా ఉంచుకున్న కంచు, రాతి విగ్రహకారుల కుటుంబం ఇప్పటికీ ఉంది. నిజానికి ఈ చిన్న శిల్పకారులబృందమే ఇప్పటికీ పూర్వపు కళాప్రతిభనీ, కౌశల్యాన్నీ చెక్కుచెదరనివ్వకుండా పనితనాన్ని తరతరాల నిలబెట్టింది. పూర్వపు 'స్థపతులు' ఏరకపు పద్ధతినైనాసరే — దారువులోగాని, ఇటికలోగాని, రాతిలోగాని, లోహంలోగాని, —ఏదైనాసరే అతి నేర్పుగా విగ్రహాలను తయారుచేశారు. వారిలో కొందరు కేవలం లోహపుపనినే చేశేవారు. వారికి కొన్ని పద్ధతులూ, నియమాలూ కలవు. ఆ నియమం, ఆ కార్యక్రమపద్ధతీ, సంస్కృతంలోనున్న శిల్పశాస్త్రగ్రంథాలద్వారా అలవర్చుకున్నారు. వారికి అర్థంకావడానికిగాను ఆ సంస్కృతగ్రంథాన్ని తమిళంలో తర్జుమాచేసి అందరి అందుబాటులోకి తీసికొని వచ్చారు.

ఈ శిల్పశాస్త్రగ్రంథాలు పూర్వం అనాది కాలంలో ఋషివర్యులచే రచించబడినవని చెబుతారు. ఆ గ్రంథాలలో మొదటగా కళాకారునిచే అవలంబింపవలసిన పద్ధతులను తెలుపుతూ చిన్న చిన్న పద్యాలు 'ధ్యానా' లని ఇష్టదేవతాప్రార్థనవిధంగా వ్రాయబడినవి. తరువాత 'ధ్యానం'లో సూచించిన విధంగా ఏయేలక్షణాలుండవలసింది, ఆ లక్షణక్రమం అంతా రూపొందించేందుకు అనుగుణంగా పద్యరీతిని వ్రాయబడింది. ప్రతిప్రతిమకూ కావలసినన్ని సూత్రాలు, కొలతలు, వంపులు, భంగిమలరీతి వ్రాయబడినవి. అవిధంగా ప్రముఖమైన ప్రతిమలైన శివ నటరాజ, విష్ణు, విగ్రహాల ఎత్తు, పొడవు 'దశతల' రీతిన —పదితలలపొడవు—ఉండాలని నిర్ణయింపబడింది. ఒక తలయొక్క పరిమాణం పరిమితిగా పెట్టుకొని, అట్టి పదితలల పరిమాణం కలది, ఒక విగ్రహపు ఎత్తు అనినిర్ణయింపబడింది. 'దేవి'విగ్రహాలకు ('అష్టతాలా భవేద్దేవీ') ఎనిమిదితలల పరిమాణం నిర్ణయింపబడింది. అంతకన్న చిన్నవిగ్రహాలవిషయంలో—అనగా బాలగణేశ, రాక్షసవిగ్రహాలకు 'పంచతల' పరిణామం నిర్ణయింపబడింది. మిగతా శరీరంలోని అవయవాల నిడువు పరిమాణాలు, అతి నేర్పుగా ఖచ్చితంగా జ్ఞాపకానికి అతిపీలుగా, అతిచిన్నసూత్రాలలో—పిల్లలు కూడా కంఠస్థం చేయడానికి అనుకూలంగా—వ్రాయబడినవి. అవిధంగా బాలకృష్ణుని విగ్రహానికి ఒక చిన్నశ్లోకంలో కావలసిన పరిమాణరీతి వ్రాయబడింది:

"కర నవ నయన నస్తైః నాగ పాతాళ భాను రుద్ర
కర హృదయ మానం పంచ తాలంచ కృష్ణం"

అని అలాగే వివిధమైన ప్రతిమలకు ఆయా ఆధ్యాత్మిక రసవిశేషాన్ని బట్టి, భావ ప్రాబల్యాన్ని బట్టి తగిన భంగిమలు—, అభంగ, సమభంగ, అతిభంగ, త్రిభంగ మొదలైనవి—నిర్ణయింపబడినవి. ఈ భంగిమలు 'బ్రహ్మసూత్ర' ప్రకారం మధ్యరేఖ ననుసరించి శరీరం ఏవైపు ఎంతవంగియుండాలో నిర్ణయింపబడినవి. అవి 'అభంగ'ము కల విగ్రహాలు. ఒక కాలిమీద బరువునిలిపినట్లు ప్రశాంతస్థితిలోనున్నట్లు చూపబడినవి. 'సమభంగ' స్థితిలోనున్న విగ్రహాలు మామూ





అభయహస్త




వరదహస్త




లుగా 'సాత్త్విక ప్రతిమలు'గా నిర్ణయింపబడినవి. దివ్యతేజస్సుతో, ధ్యానముద్రలో కూర్చునియుండి, తమ భక్తుల ప్రార్థనలను వింటున్నట్లుగా రూపించబడినవి. 'అతిభంగ' రీతిలోనున్న విగ్రహాలు, నృత్యం చేస్తున్నట్లుగాని, అతి వేగమైన స్థితిలో నున్నట్లు—నటరాజ, కృష్ణతాండవ, లేక కాళియమర్దన, కాల సంహార (శివ) రూపాలు — వ్యక్తీకరింపబడినవి. ఈ పుష్పభంగరీతులలో చూపబడిన విగ్రహ నిర్మాణ రీతిని చూస్తే, పాశ్చాత్యదేశంలోని 'గోథిక్ మడో నా'లవలె ఉన్నట్లు తోస్తోంది. ఈ సౌకుమార్యం, అందం, ఈ విగ్రహాలలో వరుసగా కనిపిస్తున్నదాన్నిబట్టి ఆ శిల్పరీతి సౌశీల్యమే కదా! భారతీయ శిల్పంలో నేపాలీ బౌద్ధవిగ్రహాలను మినహాయించి మరి యేవిగ్రహాలూ, ఈ దక్షిణాది అతి సుందర విగ్రహ భావప్రదర్శనతో సరి పోలవు.

ఉత్తరభారతానికీ దక్షిణభారతానికీ ఉన్న భేదమే ఆ విగ్రహాలలోని హావభావ ప్రదర్శనలోని ఆ అందమేను. హస్తగమన రీతులలో భారతీయ కళాకారులు, అతి భావపూర్వకమైన ప్రదర్శనకు తగినభంగిమలరీతిని ఏర్పరుచుకున్నారు. ఆ భంగిమలవలన భక్తితన్మయత, ఆధ్యాత్మిక చింతనలైన అత్యుదాత్తమైనభావాలు అతిసులభంగా తెలుస్తవి. దానినిబట్టి ఆ 'స్థాపకులు' భావంలో పవిత్రతవలెనే, బాహ్య విశేషమైన అతిపవిత్రతను తెచ్చుటకు, ఈ అపూర్వమైన నిర్మాణక్రమాన్ని ఏర్పరచుకున్నారనిపిస్తుంది. ఈ అభినయాలలో కొన్ని నాటి ఇతరసంజ్ఞా స్ఫురణలతో ఉంచి, అత్యద్భుతమైన ఆకర్షణ కలిగి ఆధ్యాత్మికమైన అలౌకికమైన సౌకుమార్యాన్ని పొందియున్నవి. చేతుల, వ్రేళ్ళకదలికలలో అనేక ప్రత్యేకత ఉంది. శుక్రాచార్యుడు ఈ కదలికలనే 'దివ్యక్రియ'లన్నారు. ప్రపంచకానికీ, శాంతికానికీ ప్రతీకమని అర్థం. భరతముని 'నాట్యశాస్త్రం'లో పేర్కొన్నవిధంగా నాట్యభంగిముల కనుకూలమైన కర, హస్త లాఘవరీతి యావద్భారతానికీ ఒకేరీతియైనది. ఆరీతి నే దక్షిణాదికళాకారులు అలవర్చుకున్నారు. అందులో కొన్ని హస్తముద్రలను ఇక్కడ పేర్కొంటాను: 1. కటకహస్త, (సంకేతాన్ని తెలియజేసేసంజ్ఞ) 2. లోల హస్త అదే లమ్బహస్త లేక గజహస్త (క్రిందికి వ్రేలాడ వేసిన చేయి) లేక గజతొండముల వలె బరువుగా క్రిందకు వ్రేలాడవేసిన చేయి. ఇది నటరాజవిగ్రహంలో చూడ నగును. లంబహస్తరీతి 'కోదండరామ' విగ్రహంలో కానవగును. 3. త్రిపతాకహస్త—(మూడు వేళ్ళను చూపు) ఈరీతిని మామూలుగా ఆయుధాలను పెట్టిన వాటిలోనే కనుగొనవచ్చును. అనగా గొడ్డలి, కృష్ణ మృగము మొదలైన శివునిసంజ్ఞాపూర్వకమైన దివ్య చిహ్నాలు. 4. సర్వవిదితమైన 'వరద' 'అభయహస్త'




(అ) కటకహస్త



లోలహస్త



(ఆ)



లంబహస్త

ముద్రలు ఉత్తరాది విగ్రహాలలో కనుపించినదానికి దక్షిణాదివాటిలో కొద్దిభేదంగా కనిపిస్తవి. 5. నిద్రితహస్త. ఇది 'పార్వతి' విగ్రహంలో చూడవచ్చును. నటరాజవిగ్రహాలలో ఢమురుకమును పట్టుకున్న చేయిని 6. 'ఢమురుహస్త' అనిన్నీ, అగ్నిని పట్టిన చేయిని 'అర్ధచంద్రహస్త' (అర్ధచంద్రాకారంలోనున్నది కాబట్టి) అని అంటారు. ఋషుల, భక్తుల విగ్రహాలలో 'అంజలి హస్త'మే చూపబడింది.

దక్షిణాదివిగ్రహాలలో మరియొక ప్రత్యేకత ఉంది. అది అలంకరణాలలోగాని, వేణీబంధాలలోగానీ శివుని జటాజూటం (జటామకుటం) ఒక అందమైనరీతిన పైకి కలిపి కట్టినట్లు (దానిమీదనే మనిషి పుర్రె, పాము, చంద్రుడు ఉంటారు) చూపబడింది. శివుడు 'చంద్రశేఖరుడు'గా ప్రతీతి. నటరాజ విగ్రహంలోని తాండవస్థితిలో ఈ జటలు సంప్రెని ఆకారంలోనున్నట్లు చూపబడింది. దానిమీదనే గంగ—నాగిని చిహ్నంకూడా ఉంచడం చూస్తాము. ఆ తల వెనుకపద్మరూపంలో ఒకఅలంకరణ ఉంది. శైవమతి రూపకమైన విగ్రహాలలోని చెవులు వివిధమైన అలంకరణాలతోనున్నట్లు 'మకరకుండలం' కుడిచెవికి, 'పత్రకుండలం' ఎడమచెవికి—దేవుని 'శక్తి' ఏక మహాగుణము, వ్యక్తిగతచిహ్నంగా ద్యోతకమయ్యే విధాన చూపబడింది—నటరాజు ద్విగుణసంపన్నుడు—శివ-శక్తి అని. అదేభావం 'అర్ధనారీశ్వర' అనే దానిలోకూడా చూపబడింది. కంఠమాలలవిషయంలో వక్షస్సుపై హారం, కంఠానికి 'ఉపగ్రీవ' అలంకారం ఉన్నవి. హస్తాలంకరణంలో పై చేతులకు కేయూరములనీ, ముంజేతులకు వలయములనీ ఉన్నవి. శివప్రతిమకు మామూలు 'నాగాభరణ'మనే అలంకరణ కలదు. పామునే కంఠమాలగా అలంకరించటం. భుజద్వయానికి ప్రత్యేకమైన అలంకరణ 'బాహుమాల' అని. తొడలవద్దనున్న అలంకరణ 'ఊరుమాల' యజ్ఞోపవీతానికి మధ్యగా అడ్డంగా నడుముచుట్టూ ఉండు ఉదరబంధ లేక రత్నకోదరబంధ అనే అలంకరణ. ఈ అలంకరణావిధానం ఉత్తరాదివిగ్రహాలలో కనిపించదు. ఇంకో ప్రత్యేకాలంకరణ ఏమంటే, కటిబంధ-ఇది కటిస్థానాన ఏర్పరిచిన వస్త్రధారణాన్ని సమస్థాయిలో, పరిమితిలో నుంచుతుంది. దీనినే 'కీర్తిముఖ' అంటారు. ఇది నిజానికి 'ఒడ్డాణం'లాగా పనిచేస్తుంది. కాళ్ళకు ప్రత్యేకాలంకరణ 'నూపుర' స్థగితమైన అలంకరణ. విష్ణు విగ్రహాలు, మరితర దేవీ విగ్రహాలు అనేక ప్రత్యేకమైన మకుటాలంకరణ కలవి. వాటినే 'కరండమకుట' అంటారు.

సూత్రాలూ, విధానాలూ, శిల్పశాస్త్రగ్రంథాలలో అతినియమరూపకంగా ఉండటానికి కారణం శతాబ్దాలనంతరంకూడా ఒక సమానత్వాన్ని ఏర్పాటుచేయుటమే. లేనిచో, క్రొత్తవిధానాల ప్రయత్నంలో స్థిరత్వముండదనిభావన. ఈ నిరంతరసాధన వృత్తిలో ఒక మహనీయమైన శిల్పం తయారయినప్పుడు దాని ప్రతిరూపనిర్మాణానికి ఒక క్రమాన్ని ఏర్పాటుచేసి తదనుగుణంగా శిల్పశాస్త్రాలలో, అతి నియమితమైన, అనతిక్రమణీయమైన సూత్రాలని వ్రాశారు. అందువల్లనే విశ్వఖ్యాతిని గాంచిన 'నటరాజ' విగ్రహాన్ని నిర్మాణంచేసినప్పుడు దానినిర్మాణంలోని పరిపూర్ణతనీ, ప్రత్యేకతనీ, దివ్యత్వాన్నీ, ఏవిధంగానూ తగ్గించేలు కాకుండా ప్రవీణతలేని కొద్దిపాటి శిల్పులచేతులలో అపభ్రంశం కాకుండా ఒక చిరంతనమైన విధానక్రమాన్ని ఏర్పాటుచేయటంవల్లనే ఇప్పటికీ ఆవిగ్రహం నిర్మాణంలో పాడు కాలేదు. ఈ సాధనవిధానాలు ఏ వ్యక్తిగత చాతుర్య ప్రకటనకు అలవి కానివి! అలాగే పాశ్చాత్యదేశాలలో కూడా కాథలిక్ క్రిస్టియన్ కళలోకూడా. "వ్యక్తిగతభావనలకి లొంగని అనతిక్రమణీయమైన సిద్ధాంతాలకు కట్టుబడి కళాన్వితంగా పవిత్రప్రతిమలు నిర్మాణమైనవి" అని వారే అన్నారు.

ఇక దక్షిణాది స్థపతులచే, నియమింపబడిన కంచు విగ్రహాపోతనుగురించి కొంత వివరణఅవసరం. శిల్పశాస్త్రాలలో కంచుకు 'పంచలోహ' అని పేరు. అనగా ఐదు లోహామిశ్రమంతో వచ్చిన పర్యవసానము-రాగి, వెండి, బంగారం, ఇత్తడి, తెల్లసత్తు కలిపిన ఫలితం-మామూలుగా ఈ మిశ్రమంలో రాగి ఎక్కువగా కనిపిస్తుంది. ఇప్పుడు తయారయ్యే విగ్రహాలలో అసలు బంగారం, వెండి, ఇత్తడి లేనేలేవు. అందువల్లనే, వాటిని 'కంచువిగ్రహాలంటంకంటే, రాగివిగ్రహాలంటం మేలు! ప్రస్తుతపు విగ్రహాలలోని లోహామిశ్రమం ఈవిధంగా చేయబడుతోంది: పది భాగాలు రాగి, సగంభాగం ఇత్తడి, నాలుగోవంతు

భాగం తెల్లసత్తు. ఈ మిశ్రమసూత్రం 'సయామ్' లో పరిపాటిగా తయారుచేయు కంచువిగ్రహ పోత విధానప్రకారం అలవర్చుకున్నది. దీనినే 'సయామ్' లో 'సమ్నతొ' అంటారు.

దక్షిణాదిన లోహప్రతిమపోత 'సిరె పెర్దు' అనే పద్ధతి. దానినే *Lost Wax* పద్ధతి అంటారు. ఒక శిల్పశాస్త్రగ్రంథప్రకారం "లోహానాం ప్రతిమాకలం యత్ మధూచ్ఛిష్టేన నిర్మితం" అనగా లోహప్రతిమలన్నీ మధూచ్ఛిష్టం (మైనం)తో నిర్మింపబడినవి. ప్రథమంగా మైనంతో విగ్రహాన్ని (మధూచ్ఛిష్ట విధానం) తయారుచేస్తారు. ఆ మైనవిగ్రహం చుట్టూ ఇసుకపొరల వరుసగా, [illegible] మట్టితో నింపు తారు. [illegible] లోని మైనాన్ని కరిగిస్తారు. [illegible] ఖాళీలు ఉంటాయి. [illegible] ఈ విగ్రహానికి [illegible] కంచుని కరిగించి పోస్తారు. [illegible] తీస్తారు. [illegible] తయారైన విగ్రహాన్ని శిల్పి పనిముట్లతో నగిషీచేసి, అలంకరించి పూర్తి చేస్తారు. శిల్పశాస్త్రప్రకారం కంచు విగ్రహాలు [illegible] గా — [illegible] లేకుండా నిండుగా బరువుగా ఉండాలనే నియమం.

పై ముఖహారించిన కంచు విగ్రహాలన్నీ [illegible] శిల్పశాస్త్రంలో నిర్దిష్టంగా, అంతను అతిక్రమించి ఏమీ చేయలేరు. భాగాలు కూడా శివదేవుని విధిగా రూపింపబడినవి. అందులో సర్వజనపదతిమైన నటరాజ, కాల సంహార, ఊర్ధ్వ తాండవ, (ఊర్ధ్వసంహార) పోను స్కందవ, గజసంహార, గంధార, చంద్రశేఖర, దక్షిణామూర్తి, భిక్షాటన, కల్యాణసుందర, అర్ధనారీశ్వర, వృషవాహన, లింగోద్భవ, త్రిపురాంతక. శివుని స్త్రీరూపమైన 'శక్తి' అనేకరూపాలలో నిర్మాణమైంది. అవి ఉమ, గౌరి, పార్వతి, [illegible] శక్తి, ఆధారశక్తి, — మరొకటి చిత్రమైన పేరు, 'శివకామసుందరి' అని. సకలసంహారానికి రూపమైన కాళియే, దక్షిణాదిన 'పిడారి' అయింది. [illegible] హాసాలలో వర్ణించిన వాటిలో [illegible], లేక సుబ్రహ్మణ్య (కార్తికేయ) అయ్యనారుల కూడా విగ్రహరూపాలలో వర్ణింపబడ్డారు. శివభక్తులూ, తదితర మునులూ, మరితరులూ, వారి భార్యలతో సహా రూపింపబడ్డారు. సూర్యుడు మొదలైన నవగ్రహాలన్నీ కూడా చిన్నరూపంలో తయారుచేయబడినవి. వైష్ణవ

గాథలలో, విష్ణు (పెరుమాళ్) వరదరాజ, మహావిష్ణు కూడా ఎక్కువగా కానవచ్చును. కాని కృష్ణ విగ్రహాలలో ఎక్కువగా కనిపించేవి, 'కాళియ దమన,' 'నవనీత'. నృత్యరామాయణంలోని కథారూపకమైన విగ్రహాలు కూడా ఉన్నవి. విశేషంగా 'కోదండ రామ' విగ్రహాలు కూడా కొరతపడవు. హనుమంతుని విగ్రహం కూడా అంతే. [illegible] పిలవబడే వైష్ణవభక్తులు కూడా [illegible] రూపంలో కానవస్తారు దీపలక్ష్మి మొదలైన అలంకరణ ప్రాధాన్యకమైన విగ్రహాలలో శిల్పం ఎంతో కనిపిస్తుంది.

ఈవిధంగా అసంఖ్యాకంగా, దక్షిణాది కంచు విగ్రహాలు కళాదృష్టిగలవారి కనులకు విందు. కొన్ని విగ్రహాల నిర్మాణసమయం [illegible] [illegible] [illegible] పొలన్నారువలో కొన్ని [illegible] విగ్రహాలను కనిపెట్టవచ్చును. బృహదీశ్వరాలయం [illegible] ఆ అతిపెద్ద విగ్రహాలన్నీ [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] 'నటరాజమూర్తి' [illegible] మైనది. విగ్రహం యొక్క [illegible], [illegible] ప్రాచీనమైనది [illegible] ఇతర విగ్రహాల [illegible] పొందింది. పొలన్నారువాలోనున్న విగ్రహాలన్నీ కొలంబో మ్యూజియంకి తరలింపబడినవి. వాటిలో చాలా భాగలక్షణం నుంచి [illegible] పాటించని [illegible] ర్యాన్ని బట్టి కనిపెట్టవచ్చును. ఆవిధంగా [illegible], తిరుచినాపల్లి, మధుర, తిన్నవేలి [illegible] మైన విగ్రహాలను కనిపెట్టవచ్చును [illegible] ముఖ్యమైన కేంద్రాలు తంజావూరు, తిరుచినాపల్లి, ఉత్తర దక్షిణ ర్కాట్లూ, రామనాడ్ లాను [illegible] అన్నిటినుంచి సేకరించిన విగ్రహాలన్నీ చెన్నపట్నం మ్యూజియంలో కలవు. అందులో కొన్నిటిని ఏరి బొంబాయిని లలితకళాకేంద్రానికి పంపించారు. ఆ కేంద్రానికి అధిపతిగా కీ. శే. శ్రీ ఆనందకుమారస్వామి ఉంటూ ఉండేవారు.

భావ ప్రదర్శనలోనూ, లావణ్య లక్షణాలలోనూ, భంగిమక్రమంలోనూ అద్వితీయమైన ప్రతిభను చాటుతున్న ఈ దక్షిణాది కంచుప్రతిమలు నిజంగా, సర్వకాల [illegible] వ్యవస్థలయందూ, చిరంతనంగా సంస్కరింపబడు బ్రాహ్మణవేదాంతాన్ని ఎల్లెడలా చాటునవి. వాటి నిర్మాణంలోని సంపూర్ణత మరి యే శిల్ప కళాఖండాలలోనూ, చివరికి గ్రీకు శిల్ప అభ్యుదయకాలానికి చెందిన 'అపూర్వ' విగ్రహాలలో కూడా, కానరాదని నొక్కి వక్కాణించగలను!

గానసుధ



శ్రీ భట్టిప్రోలు కృష్ణమూర్తి

వానలు లేక బీటవడి పాడయి వేడిమికేడ్చు బీడునై
పానము వోలె ఊర్పుల సదా ఎగజిమ్ముచు మ్లానజీవినై
గాన సుధారసమ్ము కొరకై తపియించుచు నుందు నేను — నా
మానస మీ ప్రవాహమున మగ్గుచునున్నది వాడు పూవుగా !

వెతలేవో ఎద జుట్టియున్నవి బృహత్ జ్వాలా ప్రపూర్ణ స్ఫురి
తతులై, ఊపిరినాడనీవు — మధు నాదస్నిగ్ధ శీతాంబు న
క్షతుషారామృత సేచనమ్ముల పరిష్వంగంపు గాఢత్వమి
త తొలంగం గాదోయి నెచ్చెలి ! గళద్వారమ్ములం దేల్చుమా !

ఏదో ఎడారిదారి అతి తృష్ణకు సైపఁగలేని పాంథుడ
ట్లే దురదృష్ట భారమున కేడ్చుచు మూర్ఛిల, స్వప్న వీథులం
దాదృతి మీఱ ఎవ్వరో, వియచ్చర, అచ్చర వచ్చి వాని శీ
ర్ణాధరసీమ అల్లన సుధామృతమున్ జిలికించునట్లుగా

పాడుము — జీవితమ్మునకు భావియు భూతము రెండు ఉన్నవన్
పాడు తలంపు రాలిపడ వాడిన ఆకయి వర్తమానపున్
నీడనె క్రాఁగుబోతునయి నిల్తును: నీగళరావ సంపుటుల్
గోడలు గట్టు నా ఎడదకున్ నలుమూలల పాలరాతితో !

గణయతి ప్రాసలన్ నిలుపు కష్టము, సార్థకమౌ పదాల పూ
రణ మొనరించు బాధ చెదరన్, తమ అంతన లేచి ఏవెవో
రణగొణ శబ్దముల్ తలపులన్ కదలన్ కలదిచ్ఛ — మైకమం
దణులు సమస్తమున్ గడచి — హాయిగ నీవెలుగెత్తి పాడగా !

క్రిందికి పైకి నీ ఎలుగు కిన్నెర తీగలను శ్రుతిన్ స్వనిం
వం దుఱదూచి చెప్ప ఉపమానములా అనుభూతి గోచునే ?
సందెగదా ఎడందకది జాగ్రదజాగ్రదవస్థలన్ ! రస
స్పందితమౌ మనస్సు నిలువంగలదే, స్ఫుటమై, అలోలమై?



రాజీ



శ్రీ బుర్రా అప్పారావు

రాజీలాంటి మనిషి భర్తతో దెబ్బలాడి, కొడుకుని కూడా వొదిలిపెట్టి, పుట్టింట కొచ్చేసిందంటే నేను నమ్మలేక పోయాను. పండుక్కి నేను మావాళ్లింటికి వెళ్లినప్పుడు మావాళ్లు చెప్పిన మాటలూ, ఇతరులవల్ల విన్న విషయాలూ నన్ను నిజంనుంచి మరింతదూరం చేస్తున్నట్టనిపించింది. అందులోనూ రాజీ అసలు సంగతి ఎవ్వరితోనూ—తన వాళ్లకి కూడా—చెప్పకపోవడంవల్ల, చెప్పుడుమాటలు విని మనుషుల మంచి చెడ్డలు నిర్ణయించే లోకందృష్టిలో రాజీ కన్యాయం జరుగుతున్నదేమో అని నా మనస్సు బాధపడ్డది. కాబట్టి రాజీని కలుసుకుని వీలయితే ఆమెనుంచి నిజం తెలుసుకుందామని వాళ్లింటికి వెళ్లాను.

నా రాక తెలుసుకుని తనగదిలో ఉన్న రాజీ హాలులోకి వచ్చి "సరూ, ఎన్నాళ్ళకి? రెండేళ్ళయింది కదూ మనం కలుసుకుని? నీ కూతురేమయింది?" అని శాంతిని చేతుల్లోకి తీసుకుంది. రాజీని చూడటంతోటే నిలువునా నీరయ్యాను. ఈమె పూర్వపు రాజీయే కాదు. ఈ రెండేళ్ళలోనూ యెంతమార్పు! ఆ చిరునవ్వు యిప్పుడూ ఉందిగాని అది మునపటలాగ వెన్నెలలు విరజిమ్మడం లేదు. ఆ కళ్లలో మునపటి వెలుగు లేదు.

"ఇప్పుడేనమ్మా రాజ్యం మొహంలో ఆమాత్రం ఉత్సాహం చూడగలిగాను. పిచ్చిపిల్ల యెంత దుఃఖం మనసులో దాచుకుందో!" అని రాజీ తల్లి కామేశ్వరమ్మ కళ్లల్లో నీరు గ్రుక్కుకుంది.

"రా గదిలోకి. ఈ నిలువు భత్యమెంతసేపు?" అని రాజీ నా చెయ్యిపట్టుకుని తన గదిలోకి తీసుకువెళ్లింది. రాజీచేత మనసు విప్పి మాట్లాడించగల చనువూ సానుభూతీ నాకొక్కర్తికే ఉందని నాకు తెలుసు. "రాజీ, ఇంత అప్రతిష్ఠపని చేశావేమిటే? నీ చదువూ, తెలివితేటలూ యే గంగలో కలిపావు?" అన్నాను వాళ్ళమ్మ తన పనిమీద వెళ్లిన తరవాత.

"పోనిమ్మా సరూ. లోకం అనేక విధాలనుకుంటుంది. మనం యెంతమందితో చెప్పి మెప్పించగలం?" అంది. మళ్లీ యేదో తెలుసుకుందామన్న అభిప్రాయంతో "ఇంతకీ నేను చేసిన అపరాధమేమిటి?" అని ప్రశ్నించింది.

"వాళ్ళకేమిటి తెలుసు చెప్పు, నువ్వు మొగుణ్ణీ పిల్లాడినీ విడిచిపెట్టి పుట్టింటికి వచ్చేశావని తప్ప అసలు సంగతి తెలియనంతసేపూ లోకం చెడ్డనే అనుమానిస్తుంది, ముఖ్యంగా ఆడవాళ్ల విషయంలో" అన్నాను. రాజి ముఖంలో చిరునవ్వు మాయమయింది. కళ్ళలో నీటిచుక్కలు కూడుకుంటున్నాయి. నిరుత్సాహంగా, నిస్పృహగా "సరూ. అర్థంచేసుకోలేదే లోకం నా బాధని." అంది. "పోనీ అర్థంచేసుకోడానికి ప్రయత్నించే మాలాంటి వాళ్ళకైనా తెలియక్కర్లేదా? నీ దగ్గరివాళ్ళకైనా ఏమీ చెప్పకపోతే యెలా చెప్పు. చూడు రాజీ, దుఃఖాన్నంతటినీ కడుపులో దాచుకుని యెందుకలా కుమిలిపోతావు? నీ బాధ తీసీలేము గాని నీ కష్టాలు మా కష్టాలు కావూ? నాదగ్గరెందుకే దాపరికం?" అన్నాను. రాజి నా ఒళ్లోకి ఒరిగింది. ఆమె తలను నా చేతుల్లోకి తీసుకున్నాను సానునయంగా. మెల్లగా తలెత్తి రాజీ తన కథ చెప్పింది. సౌలభ్యంకోసం ఆమె చెప్పినట్టు కాకుండా నా మాటల్లా వ్రాస్తున్నాను.

రాజీ భర్త విశ్వనాధం తన మొదటి భార్య చచ్చిపోయిన కొద్ది రోజుల్లోనే ఆరేళ్ళ కొడుకు శంకరాన్ని వాళ్ళ తాతగారింటికి పంపేశాడు. మరెప్పుడూ తనవద్దకా పిల్లవాడిని తీసుకురావడంగానీ, తానువెళ్ళి చూడడంగాని చెయ్యక తన జీవితంలోని మచ్చను శాశ్వతంగా చెరిపేసుకున్నాననుకున్నాడు.

తరవాత అయిదేళ్ళవరకు, అంటే అతని తల్లి గతించిన కొంతికాలంవరకు, అతనికి తన జీవితంలో భాగ స్వామి ఒకరవసరమన్న తలపు కలగలేదు. ఈసారి సర్వపరీక్షలూ చేసి అన్నింటికీ తగిన రాజిని (అసలు పేరు రాజ్యలక్ష్మి) పెళ్లిచేసుకున్నాడు.

[illegible] వైదం [illegible] ; [illegible] ; ప్రపంచంలో [illegible] కొన్ని ఘన కార్యాలు సాధించాలని [illegible] శంకరం [illegible] అనుకుంటా [illegible] అతణ్ణి తనవద్ద [illegible] పిల్లల పెంపకం విషయంలో అనుకున్న [illegible] కొంతికాలాని [illegible] ప్రస్తా వించింది.

"ఇదం [illegible], [illegible] విషయం నే చెప్పడం చేయలు [illegible] . ఇప్పుడు [illegible] తక [illegible] కష్టం [illegible] మన్నా [illegible] చెయ్యి." అన్నాడు విశ్వనాథం. "కాదండీ. అలా [illegible] ? [illegible] ఆ అప్రతిష్ఠ మీకు మాత్రం [illegible] అతణ్ణి [illegible] ప్రకారం తిప్పడం [illegible] . [illegible] కొంచెం మీరల్లా చెప్పకండి" అంది [illegible] . "ఏమో, నను చెప్ప వలసింది చెప్పాను. తరవాత నీ యిష్టం." అన్నాడు విశ్వనాథం.

[illegible] తరవాత [illegible] కాలేదు. మొదట అమ్మమ్మ [illegible] కొంత [illegible] శంకరాన్ని ఆ [illegible] పోయిన తర వాత [illegible] భార్య [illegible] కరకదా అన్నట్టు [illegible] . [illegible] శంకరం భారాన్ని [illegible] వదలించుకుంది. [illegible] కోల్పోయి, తండ్రి [illegible] యెరగని శంకరం [illegible] తన యింటికి తిరిగివచ్చాడు.

[illegible] పరిస్థితి ఏర్పడింది. రాజి మాటలు— "[illegible] , [illegible] స్వతస్సిద్ధంగా తండ్రికి కొడుకు మీద ఉండవలసిన మమకారం శంకరంమీద లేదు. ఇక నేనుకూడా లోకంలోని సవతి తల్లుల్లాగే అయితే అతనికా యింట్లో సుఖమెలావస్తుంది? అతనికది తన యిల్లు, అక్కడికి [illegible] తనకో [illegible] అభి మానంతో ఎదురుమాటేవాళ్లొక [illegible] , అన్న [illegible] కలిగించలేకపో [illegible] గర్వమేమిటి చెప్పు."

కొట్టొచ్చే [illegible] పరిస్థితుల్లో [illegible] ఎక్కువ [illegible] శంకరం [illegible] కలిగింది. [illegible] శంకరం కూడా [illegible] . పైగా యితరుల [illegible] చేర్చుకున్నాడు. [illegible] తన [illegible] మెర్పడను [illegible] ([illegible]) " [illegible] , [illegible] గా జాలిగా [illegible] ఉన్నట్టు [illegible] యింటి [illegible] "

తరవాత [illegible] ఘటనలుకూడా [illegible] మరింత [illegible] .

శంకరానికి [illegible] విలంకూడా [illegible] లేదు. ప్రతి [illegible] కొంచెం ఆకతాయి మనస్తత్వం [illegible] ప్రతివాళ్ళకే అర్థం లేని [illegible] పెట్టడంలోనూ, [illegible] పిల్లలకి [illegible] ఒక [illegible] కలిగించడం లో [illegible] చేతులు. తోడి పిల్లవాళ్ళ చరిత్రల్లో యేమున్నా [illegible] కూపీలు తీసి వాటి నాధారంగా [illegible] మరింత గుంపు భోజనం చేయ [illegible] ఘటికులు. ఈ [illegible] కి చెందిన వాళ్ళల్లో తాసిల్దారు రాఘవులు నాయుడు కొడుకు రంగనాయుడూ, అతని అను చరులు [illegible] కలిసి శంకరాన్ని బాధించే బాధ్యత తమనెత్తిమీద పెట్టుకున్నారు. ఒకసారి శంక రాన్ని "మీ అమ్మగారెక్కడుంటారోయ్?" అని ప్రశ్నిస్తే, "హైదరాబాదులో ఒక [illegible] దగ్గ రుంటుంది" అని యింకొకడు జవాబు చెప్పడం,

"ఒరేయ్, మన శంకరానికి యిద్దరు తురక తమ్ముళ్లు కూడా ఉన్నారట్రా! వాడికేం మహారాజు" అని అపహాస్యం చేస్తున్న శంకరం మనసులో మరొకడు ఆజ్యం పొయ్యడం తరుచు చేస్తుండేవారు. ఓర్పు అలవాటు చేసుకున్న శంకరం యీ దెప్పి పొడుపులకు జవాబు చెప్పకుండా మనసులోనే కుమిలిపోతూ ఉండేవాడు. శంకరం యింటిదగ్గర యీ విషయాలు చెప్పేవాడు కాడు. ఉడుకుతున్న అతని మనసుకు అదరంగో కూర్చున్న రాజీ మాటలొక్కటే చల్లదనాన్నిచ్చేవి. సాయంత్రం యింటికి రాగానే ఆమె స్వహస్తాలతో అందించే కాఫీటిఫిను అతనికెంతో నచ్చేవి. బ్రతుకులోని తీపిని అతనొక్కరాజీ మూలంగానే తొలిసారి రుచిమూసి గిలిగాడు.

ఒకనాటి సాయంత్రం శంకరం యింటి వచ్చి తన గదిలోకి చేరికాకుండా ఎళ్ళిపోవడం రాజీ గమనించలేదు. "నా కాఫీ యేది చిన్నీ?" అనే పిలుపు కోసం యెదురు చూస్తున్న రాజీ వంటింటివిపు నుంచి యెక్కడో సామానులందుచ్చి పనిలో ఉండిపోగా హాలులోంచి కేకవుగా "ఒరే శంకరం, యింటిగా వచ్చావా" అన్న విశ్వనాథం మాటలు వినపడ్డాయి. వినగానే యినిగించిన్న తలపు రాజీ మనసులో కలిగింది. ఆమె చటుక్కున హాలుపక్క గదిలోకెళ్లి చాటుగా విషయం కనిపెడుతోంది. ఒక కుర్చీలో తాసిల్దారు రాఘవులు నాయుడు కూర్చున్నాడు. ఆఫీసుకుమస్తాలన్నా విషవని విశ్వనాథం ఇంకొక కుర్చీలో ఉన్నాడు.

"అయినా యింతపొగరుబోతు వనంకూడేమండీ. ఈవేళ మీ కుట్టివాడిరయాడు; స్నేహితులం కాబట్టి సరిపోయింది. మరొకరైతే యింకేమన్నా ఉందా?" అన్నాడు విశ్వనాథం.

"సాధారణమైన గాయాలయితే నేను మీదాకా రానివ్వకపోదును. తలమీద దెబ్బ చాలా గట్టిదనీ, కొన్ని రోజులదాకా కుర్రాడు మస్లా లేవడనీ డాక్టరన్నాడు." అని రాఘవులు నాయిడంటూ ఉండగా శంకరం హాలులోకివచ్చి తండ్రికెదురుగా నిలుచున్నాడు.

"ఏమిరా రౌడీ వచ్చావా. వీరి అబ్బాయిని నువ్వీవేళ కొట్టావా?" అన్నాడు విశ్వనాథం.

శంకరం తాసిల్దారు వేపు ఒకమారు చూసి "ఔను" అన్నాడు.

"ఎందుకు కొట్టావు? ఒళ్లు పొగరెక్కా?"

శంకరం మాటాడలేదు.

"నిన్నే. మాటాడవేం?" గద్దించాడు విశ్వనాథం.

"నన్ను నొప్పించాలని అన్నాడు నాన్నా"

"నువ్వేమీ అనకుండానే అన్నాడా? ఏమిటా నొప్పించే మాటలు?"

శంకరం జవాబు చెప్పలేదు.

"నిన్నే అడిగేది. నోరు పెగలదేం?"

ఇంకా జవాబు చెప్పలేదు శంకరం. అతని కళ్లల్లో నీళ్లు తిరిగాయి. మరుక్షణం అతని చెంప ఛెళ్లుమంది. "పోరా, నాకు నీ దరిద్రపుమొహం చూపించకు." అని గర్జించాడు విశ్వనాథం. శంకరం చెంప చేత్తో పట్టుకొని గదదారిపట్టాడు. ఆ దెబ్బ తనకే తగిలినట్టయింది రాజీకి. నోట మాటరాక ఉండిపోయింది.

రాఘవులు నాయుడిని సాగనంపి కోపంతో లోపలికి వచ్చిన భర్తకోసం మానంగానే కాఫీ ఫలహారాలపెట్టి చల్లగా శంకరం గదికివెళ్లింది రాజీ. టేబిలుమీద మోచేతులానుకుని, చేతుల్లో తల పెట్టుకుని కూర్చున్నాడు శంకరం. కంది ఉబ్బిపోయిన చెంప ఎదురుగా కనిపించింది రాజీకి. చెంపల మీదుగా జారిన కన్నీళ్లు అరి చారలుకట్టాయి. రాజీని చూసి "ఏం చిన్నీ?" అన్నాడు. దగ్గరగా వెళ్లి "శంకరం, నువ్వీవేళ కాఫీకోసం నా దగ్గరకు రాలేదేమీ? చిన్ని చచ్చిపోయిందనుకున్నావా?" అంది రాజీ. "లేదు చిన్నీ, ఈవేళ మనసు బాగు లేదు." అన్నాడు శంకరం. అతని తలను తన రెండు చేతుల్లోకి తీసుకుని రాజీ అతిని ముఖాన్ని తేరి చూసింది. నదుటమీద సన్నంగా పొడవుగా ఒక గాయం కనుపించింది. చూడగా అతని మోచేతుల నుంచి మండలవరకూ బాగా గీరుకుపోయిన గాయాలు కూడా కనుపించాయి. "శంకరం, తోటి పిల్లలతో పోట్లాడుతున్నావా? తప్పుగాదూ?" అంది రాజీ. అతడు ఆమె కళ్ళల్లోకి తేరిచూశాడు. ఇదవరకందని ఏదో అతని కామె ముఖంలో దొరికినట్టయింది.

"పిన్నీ, నేనవసరంగా పోట్లాడుతానా?" అన్నాడు.

"ఏం, ఏమి జరిగిందేమిటి? నాన్నగారడిగితే చెప్పావు కావు. నాతో కూడా చెప్పకూడదా?" అంది రాజీ ఆప్యాయంగా.

"పిన్నీ, వాళ్లు రోజూ నన్ను చంపుకు తింటున్నారు. అమ్మను గురించి వాళ్లాడే మాటలు యెంత బాధ గలిగిస్తున్నాయనీ. ఎంత ఓర్చుకుని జవాబు చెప్పకుండా ఉందామనుకున్నా వొదలరు. పోనీ అమ్మమాట అలా ఉంచినీ. ఈవేళ......" అతని గొంతు జీరపోయింది; పెదవులు వణికాయి; కళ్లు చెమ్మగిల్లాయి "నిన్ను......ఇంత మంచిదానివైన నిన్ను కూడా......వెధవలు" పళ్లు కొరికాడు "మా పిన్నెప్పుడు పరారీ చిత్తగిస్తుందోయ్" అంటే ఎలా సహించేది పిన్నీ?" వెక్కి వెక్కి ఏడుస్తూ క్రిందపడి రాజీ కాళ్ళను పెనవేసుకున్నాడు.

రాజీ కళ్లు కూడా చెమ్మగిల్లాయి. లేవదీసి అతని తల గుండె కదుముకుంది. "పిచ్చి శంకరం, నేనంటే నీకెందుకోయ్ ఇంత అభిమానం? మంచిపని చేశావులే. ఈమారు వాళ్లు నీ జోలికి రారు" అంది.

అతని గుండెలో బరువు తగ్గిపోయింది.

* * *

రాజీ తన పురిటికి పుట్టింటికి తొమ్మిదో మాసం ప్రవేశించిన కొద్ది రోజులదాకా రాలేకపోయింది. రాజీలేని యింట్లో పది రోజులన్నా ఉండలేక పోయాడు శంకరం. తండ్రివద్దకు వెళ్లి "ఒకమారు పిన్ని యెలా ఉందో చూసివొస్తానునాన్నా" అన్నాడు. "ఏడిశావులేవోయ్. ఇంకా పదిరోజులన్నా కాలేదది వెళ్లి; ఏమిటోయ్ ఆరాటం? అందులోనూ స్కూలు ఫైనలు పరీక్ష నెత్తిమీద పెట్టుకుని, బడిమానేసి నువ్వక్కడికి వెళ్లి యేరాచ కార్యం వెలగబెట్టాలోయ్?" అన్నాడు విశ్వనాధం. ఆ మూడోనాడు తండ్రితో చెప్పకుండా బయలుదేరి రాజీదగ్గర వాలాడు శంకరం. గర్భభారంతో గదిలో పడుకున్న రాజీ శంకరాన్ని దగ్గర కూర్చోపెట్టుకుని "ఏమోయ్ శంకరం, నాకోసం యింత దూరం వచ్చావా? నాన్నగారితో చెప్పావా?" అని ప్రశ్నించింది చెప్పి ఉండడనే అనుమానంతోనే.

"చెపితే వొద్దన్నారు పిన్నీ. అందుచేత నువ్వొచ్చినప్పుడు నాకిచ్చిన అయిదు రూపాయిలూ పట్టుకుని వచ్చేశాను"

"ఎంత పనిచేశావు? నాన్నగారికి కోపం రాదూ? పైగా నెల్లాళ్ళలో పరీక్షలాయె. చదువుకోకపోతే యెలా పాసవుతావు శంకరం?"

"నా తో ముఖ్యమైన పుస్తకాలు తెచ్చుకున్నాను పిన్నీ. బడికివెళ్ళకపోతే యేమీ భయం లేదులే; కోర్సు లేమీ మిగిలిపోలేదు."

రాజీతోపాటు పురుడయేవరకు యిక్కడే ఉండిపోదామన్న నిశ్చయంతో శంకరం వచ్చినట్టు కనిపించింది. రాజీకేమీ పాలుపోలేదు. ఒకవేపు భర్తకు కోపమొస్తుందన్న భయం; ఇంకోవేపు శంకరం పరీక్ష పాడుచేసుకుంటాడేమన్న కించ.

"పోనీలే. వొచ్చినవాడివెలాగా వొచ్చావు. ఎప్పుడు తిన్నావో! ఆ ఫ్లాస్కులో ఓవల్టీనుంది తాగు. తరవాత మాటాడుకోవచ్చు" అంది రాజీ. ఓవల్టీను తాగుతూ ఉంటే పిన్ని కష్టంలేనిపని చేశానేమో అన్న అనుమానం శంకరానికి తట్టింది. మెల్లగా రాజీ దగ్గరికివెళ్లి "నువ్వు చెప్పావుగాని నేనుండలేకపోయాను పిన్నీ. అందులో పురుడు రెండో జన్మతో సమానమన్న మాట విన్నప్పటి నా కెక్కడలేని భయమూ యెత్తుకొచ్చింది. నువ్వు లేకున్నా అయితే నాకేమిటుంది పిన్నీ?" అన్నాడు చెమ్మగిల్లిన కళ్ళతో.

"పిచ్చి, అదేమిటోయ్ అలా అవుతావు? నా కొచ్చిన భయమేమిటి? నిన్ను విడిచిపెట్టి నేనెలా పోతానోయ్ యముడితోనన్నా దెబ్బలాడుతానుగాని?" అంది రాజీ. అతని ముఖం వికసించింది.

మూడు రోజుల తర్వాత అతడిని ఒప్పించి తిరిగి పంపించడానికి తల ప్రాణం తోకకొచ్చింది రాజీకి. వెళుతూ "నువ్వొచ్చినప్పుడు నాకొక చిట్టి తమ్ముణ్ణి తీసుకొస్తావు కదూ పిన్నీ" అన్నాడు. "బారసాల కొస్తావు కదటోయ్" అంది రాజీ.

పురుడయిన నెల రోజులు తిరగకుండానే రాజీ పురిటి పిల్లాడిని తీసుకుని వాళ్ళ ఊరువెళ్లి పోయింది.

* * *

రాజీకి జ్వరంవచ్చి స్పృహ లేకుండా పడి ఉంది. శంకరం ఆ మొగది వదలలేదు. ఎప్పటి కప్పుడు మందులూ పళ్లూ అవి అందించడం, తమ్ముడు చెల్లెలిని ఆడించడం, రాత్రిళ్లు కనిపెట్టుకుని ఉండి ఏ అవసరమైనా అది చేస్తూ, నిద్రాహారాలు మానుకుంటున్నాడు. పిలవగా పిలవగా రెండు మెతుకులు కతికి ఆ యింట దరిపెడుకుంటున్నాడు. ఇంటరు పరీక్షకోసం ఏకాగ్రతతో చదువుకుంటున్న వాడు మూలవేసి మూడు రోజులాయె పుస్తకాల వేపన్నా చూడలేదు. నాలుగోరోజు వంటావిడ విశ్వనాథంతో "బాబూ, చిన్నబాబు జొత్తిగా తిండి మానేస్తున్నాడు. అంటేగా దబ్బున రాత్రికి రెండు మెతుకు లంటించుకుంటాడు. ఎప్పుడూ అమ్మగారి దగ్గరే ఉండి పళ్లు పిండుకుంటున్నాడు. మీరన్నా కొంచెం చెప్పండి." అంది. విశ్వనాథం తెలిసి కూడా చూసుకుంటున్నాడు, శంకరం నోట్సులు రాసుకోలేదు, చదువూ లేదని ఎప్పటి గూడుకొమ్మగా శంకరంతో చెప్పాడు.

ఆ సాయంత్రం విశ్వనాథం యేదో మందివ్వబోయి బల్లమీద రెండు సీసాలు ప్రమాదవశాత్తు పడగొట్టి, గాభరాలో గాజు పెంకులు త్రొక్కి గాయం చేసుకుని మంచం వేశాడు. ఎప్పటినుంచో శంకరానికి మనస్ఫూర్తిగా తను చేయాలని కోరుకుంటున్న రాజీ సపర్యలు చేయడానికి అవకాశమూ, అవసరమూ కలిగాయి.

ఆ రోజున డాక్టరు జ్వరానికి టైఫాయిడ్ అని తేల్చిచెప్పాడు. వెంటనే విశ్వనాథం మామగారికి తెలియపరచి అత్తగారిని సహాయంకోసం రప్పించాడు. కాని, శంకరం మాత్రం రాజీ సపర్యలు మానలేదు. కామేశ్వరమ్మ రాత్రి పది గంటలప్పుడు రాజీ మంచందగ్గర క్రిందను మంచానానుకుని కూర్చున్న శంకరాన్ని చూసి "బాబూ, నీకెందుకోయ్ యీ అవస్థ? పెద్దదాన్ని నేనున్నాను కదా! రాత్రి నేనిక్కడుండి రాజీకి కావలసినవి చూస్తానులే. నువ్వుపోయి పడుకో, లేదా, చదువుకో ఏమో చెయ్యి" అంది.

"అమ్మమ్మగారూ, పెద్దవారు రాత్రల్లా మేలుకుని మీరెలా ఉండగలరండీ? ఎప్పటి కేమందు లివ్వాలో, పళ్ళరసం అవీ యెప్పుడెలా యివ్వాలో మీకు బాగా తెలియదు. పిన్నికి నా చేతుల్తో సేవ చేసి ఆవిడ ప్రాణం దక్కించుకున్నాననే తృప్తి నాకు కలగనివ్వండి. మీరు తమ్ముణ్ణి చూసుకోవలసిన అవసరమెంతోగా ఉంది కదా!" అన్నాడు శంకరం.

ఒకరాత్రి రాజీకి తెలివివచ్చి కళ్లువిప్పి చూసేప్పటికి పక్కకు దగ్గరగా క్రింద కూర్చుని, మంచంమీద తలవాల్చి నిద్రపోతున్న శంకరం కనుపించాడు. నీరసించిన ఆమె కుడిచెయ్యి మెల్లగా అతని తలమీదకు వెళ్ళింది. వ్రేళ్లు జుట్టులోకిపోయి ఉంగరాలు తిరుగుతున్నాయి. "శంకరం", అని పిలిచింది. త్రుళ్లిపడి లేచాడు "ఏం పిన్నీ, ఏమి కావాలి? కాస్త ఓవల్టీ నివ్వనా? వరిగా యింతలోకే వచ్చేసింది." నేరం చేసిన వాడిలాగా [illegible]న్నాడు.

"ఇంత రాత్రిప్పుడు ఇక్కడే కూర్చున్నావేమోయ్? అమ్మ ఉందిగా? నువ్వు నిద్రాహారాలు మానుకుని యెందుకింత శ్రమపడతావోయ్? చూడు, ఆ కళ్లు లోతుకుపోయి, చిక్కిపోయి యెలా ఉన్నావో! మీ అమ్మ ఉంటే నిన్ని పరిస్థితికి తీసుకురావడానికి ఒప్పుకుంటుందా? నేనుండి నీకు చేస్తున్న ఉపకారమిది" అంది రాజీ.

"లేదు పిన్నీ, ఇప్పుడే చదువు పూర్తిచేసుకుని ఒక్కసారి నిన్ను చూసిపోదామని వచ్చాను" అని అబద్ధమాడాడు.

"ఏమో, నాకెప్పుడు తెలివొచ్చి చూసినా పగలూ రాత్రీ నువ్వీగదిలోనే కనిపిస్తున్నావు. ఎప్పుడు తింటున్నావో, ఎప్పుడు చదువుకుంటున్నావో, అసలు పడుకుంటున్నావో లేదో తెలియకుండా ఉంది. పోయి పడుకో నాయనా ఒంటి కొస్తుంది. కావలిస్తే అమ్మనిపంపు" అంది రాజీ.

"అలాగే పిన్నీ. నేను మాత్రం యెంతోసేపు కూర్చుంటానా? ఇప్పుడే తమ్ముడేడుస్తూ ఉంటే అమ్మమ్మగారిని వాడి దగ్గరికిపంపి యిక్కడ కూర్చున్నాను" అని కదలకుండా అక్కడే కూర్చున్నాడు.

రాజీకి జ్వరం తగ్గి స్వస్థత చేకూరుతున్నప్పుడు కూడా శంకరం ఆమెదగ్గర రాత్రిళ్లు కాపలా ఉండడం మానలేదు. ఒక అర్ధరాత్రి రాజీ అంది "శంకరం, నువ్వు నన్ను బ్రతికించడానికి కంతశ్రమ పడ్డా

వోయ్? నీఋణం యెలా తీర్చుకుంటాను?" శంకరం కళ్లు చెమ్మగిల్లాయి. "పిన్నీ, నువ్వు నాకుచేసిం దానిలో యిసుమాత్రం? బ్రతుకంటే రుచీ ఆసక్తి కలిగించిన న్నన్ని విధాలా కాపాడావు. తల్లిలేని లోటులేకుండా చేసి నా తప్పులన్నీ నీ కడుపులో దాచుకున్నావు. పెంచి పెద్ద చేశావు. నువ్వు సవతి తల్లివి కావు పిన్నీ. నిన్ను దక్కించుకోగల [illegible] నా [illegible] [illegible]?" అన్నాడు. రాజీ అతని తల నిమురుతూ కళ్లు మూసుకుంది.

రాజీకి స్వస్థత [illegible] బాగా [illegible]. శంకరం పరిచర్య తప్పాడు. విశ్వనాథం శంకరంగారు [illegible].

*

మరికొద్ది రోజులలో శంకరంలో [illegible] వచ్చింది. రోజూ తగ్గుతూ [illegible] వస్తూంది. డాక్టరు [illegible] అనుకున్నారు. అతని పరిచర్యలో రాజీ నలుగురి [illegible] మళ్లీ పడిపోతుందేమో అన్న భయం కలిగింది విశ్వనాథానికి. "రాజీ, నువ్వంటి శ్రేమపడ వలసిన అవసరం లేదు? అది మామూలు జ్వరం. అలా నిద్ర మానుకుని కూర్చుంటే మళ్లీ [illegible] [illegible]" అన్నాడు.

"ఏమో నండీ. నాకిలిని జ్వరంమాస్తే భయంగా ఉంది. నాను [illegible] సేవంతా చేసి ఇలా పడిపోయాడు [illegible] బాబు. ఎంత [illegible] మానాడు కాడు." అంది రాజీ.

"అది సరే. అందుకు ప్రతిఫలంగా నువ్వు కూడా అలా చేసి మళ్లీ పడాలని ఉందా?" అన్నాడు విశ్వనాథం.

రాజీ మాటాడ లేదు. కాని రెప్పవేయకుండా శంకరం పరిచర్య మానలేదు. చిక్కి [illegible] రాజీనిచూసి ఒకరాత్రి విశ్వనాథం కోపం పట్టలేక పోయాడు. "నేను చెప్పినమాట వినవలదనుకోలేదా రాజీ? మీ ప్రవర్తన నాకు వింతగా ఉంది. ఎక్కడినుంచి వచ్చాయి మీకీ అభిమానాలూ, ప్రేమలూ? ఏమిటోయ్ మీ బాంధవ్యం?" అన్నాడు తీవ్రంగా.

రాజీనిర్వేదపాటుతో "అదేమండీ అలా అంటారు! శంకరం మనకొడుకు కాడుటండీ!" అంది.

"కొడుకు! ఎక్కడి కొడుకు? పరాయి వాడితో లేచిపోయిన నీచురాలు కన్నవాడు నా కొడుకని ఎవరికి నమ్మకం? దానికోసం మరిగి పోయి, [illegible] శాశ్వతంగా సుకిచేసుకున్నా ననుకున్న నా గుండెలమీదికి కుంపటిలా తీసుకొచ్చి నువ్వే వాడిని నిక్కపెట్టావు. నాను [illegible] [illegible] [illegible] ఈ వయసులో [illegible] [illegible] శాంతీ సుఖమూలేకుండా చేస్తున్నాడు [illegible]. ఈ [illegible] నువ్వు వాడి పరి[illegible]." అన్నాడు.

"[illegible]! [illegible] కదండీ! కన్న [illegible] [illegible] [illegible] [illegible]?"

"[illegible] నా [illegible]" అన్నాడు విశ్వనాథం [illegible].

"[illegible] కొడుకు కాకపోతే నా కొడుకు. నా [illegible] [illegible] చెందుకున్నాను. అన్ని [illegible] [illegible] లోకంనుంచి కాపాడుకున్నాను. కనకపోయినా అతడు నా కొడుకే" అంది రాజీ [illegible].

విశ్వనాథానికి కోపం బాగా పెరిగింది. ఏమంటున్నాడో తెలుసుకోలేని స్థితిలో ఉన్నాడు. "కొడుకుట! ఎవరు నమ్ముతారు? మొగుడి కూతురూ అన్నీ సరిగ్గా అన్వయిస్తాయి?" అన్నాడు.

రాజీ [illegible] పాములా అయిపోయి కుర్చీలో కూలబడిపోయింది. ఒక్కసారి మెదడులోంచి అనేక విరుద్ధ [illegible] పెదవులలో [illegible] [illegible]. బాధతో క్రుంగిపోయి మరి మాటాడలేక పోయింది.

మరునాడు రాజీ శంకరం మేనమామకి ఒక ఉత్తరం వ్రాసింది. శంకరం చాలా జబ్బుగా ఉన్నాడనీ, తండ్రికి అతనిమీద ఆదరాభిమానాలు లేని కారణంచేత తానుకూడా అతడిని సరిగ్గాచూడ గలిగిన స్థితిలో లేననీ, ఇక్కడే ఉంటే శంకరం స్థితి

విషమిస్తుందనీ, కాబట్టి తప్పక వెంటనే వచ్చి అతడిని తీసుకెళ్ళవలసిందనీ వ్రాసింది. ఆ రోజల్లా రాజీ శంకరం గదిలోకి వెళ్ళలేదు. ఆ రాత్రి శంకరానికి జ్వరం తీవ్రమై అమితంగా దగ్గుకూడా వచ్చింది. అతను ఖణేల్ ఖణేల్‌మని దగ్గుతున్నప్పుడల్లా రాజీ గుండెలో శూలాలతో పొడుస్తూన్నట్టనిపించింది. కాని అతని సహాయానికి అతని గదిలోకి వెళ్ళడానికి కాళ్లు రాలేదు. పాపం యేమి చేయగలదు? అబల; నిస్సహాయ. మరునాడు డాక్టరు శంకరాన్ని చూసి విశ్వనాథంతో యేవో చెప్పి వెళ్లిపోయాడు. విశ్వనాథం రాజీతో యేమీ చెప్పలేదు. రాజీ అడగలేక పోయింది కూడా. కాని యేదో ముంచుకొచ్చిందన్న దిగులు మాత్రం ఆమె గుండెలో ప్రవేశించింది.

మరి రెండు రోజులకి శంకరం మేనమామ మేనత్తా వచ్చారు. ఈలోగా అతని జ్వరం ఉధృతం కొంత తగ్గింది. సుందరమ్మ అసలు సంగతి తెలుసుకుందామని రాజీని కంగించి అడిగింది. రాజీయేమీ చెప్పలేకపోయింది. "ఏదో పెంచి పెద్దవాడిని చేద్దామనుకుని మీకుగాకుండా తీసుకొచ్చాను. లోకంలో ఆపది చేయగలిగిందేముంది చెప్పండి. పోనీ మీ దగ్గరన్నా అతను బ్రతికి బట్టకడితే అంతే చాలు. వొదినగారూ, శంకరం అమాయికుడు; వెన్నలాంటివాడు. ఈ లోకానికి తగ్గవాడు కాడు. జాగ్రత్తగా చూడండి. ఇకమీద అన్నింటికీ మీరే అతనికి" అని కళ్ళల్లో నీరు గ్రుక్కుకుంది రాజీ.

శంకరానికి తన్ను ప్రయాణం కడుతున్నారన్న సంగతి తెలిసేప్పటికి అంతా అయోమయంగా తోచింది. అప్పటికి మూడు రోజులై రాజీ తనకంటికి కనబడకపోవడంకూడా యెంతో విపరీతంగా తోచి బాధపడ్డాడు. వెళుతున్నప్పుడు తండ్రిదగ్గర సెలవుపుచ్చుకోడానికి వెళ్లి "నాన్నగారూ, వెళుతున్నాను, మళ్లీ యెప్పుడు వొస్తానో తెలియదు. తప్పులేమన్నా ఉంటే క్షమించండి" అన్నాడు. విశ్వనాథం అటువేపు మొహం తిప్పుకుని "సరే" అన్నాడు. ఇంక రాజీదగ్గర సెలవు పుచ్చుకోవడమే మిగిలింది. అసలే నీరసంగా ఉన్న అతనికి రాజీగది సమీపించేప్పటికి కాళ్లు వణికాయి. గదిలోకివెళ్లి, తన మంచందగ్గర నిలుచున్న రాజీ కాళ్ళ ముందు సాష్టాంగపడి ఆమె పాదాలు పట్టుకున్నాడు.

"పిన్నీ, వెళుతున్నాను. ఇంతకాలం నా అపరాధాలన్నీ కడుపులో దాచుకుని నన్ను సాకావు. తల్లి లేనిలోటు కనపడనుండా చేశావు. నీకుకూడా నా మీద దయతప్పిపోయిందా పిన్నీ నన్ను పంపించేస్తున్నావు?" అన్నాడు. రాజీ మరి నిలుచోలేక పోయింది. అటువేపు తిరిగి, మొహం రెండు చేతుల్తో కప్పుకుని, అలాగే మంచంమీదికి ఒరిగి పోయింది. ఎంతసేపటికీ మాటరాకపోవడం చూసి శంకరం ఆ గదిలోనే ఆడుకుంటున్న ఆనందాన్ని చేతుల్లోకి తీసుకుని "చిట్టీ, నన్ను మరిచిపోకూ, అమ్మకి నామీద కోపమొచ్చింది. తెలిసి నేనే తప్పూ చెయ్యలేదురా తమ్మూ. బ్రతికుంటే వొచ్చి తన పాదాలదగ్గర క్షమాపణ చెప్పుకుంటానని చెప్పూ. మనమ్మకి మనమీద కోపమెంతకాల ముంటుందోయ్?" అన్నాడు.

శంకరం రాజీ దీవన పొందకుండానే వెళ్లిపోయాడు.

* * *

వేగిపోతున్న మనసుతో రాజీ శంకరం ఆరోగ్యం గురించిన ఉత్తరంకోసం రోజూ యెదురు చూస్తూంది. ఒక్కొక్కప్పుడు ఆమెకి తెలియకుండానే కాళ్లామెను శంకరం గది దగ్గరికి యీడ్చుకెళ్ళివి. ఇంకా అతనక్కడే ఉన్నాడన్న భ్రమతో గదిలోకి చూసేది. ఖాళీగాఉన్న గదిచూసి తన పొరపాటు తెలుసుకొనేసరికి యేదో దిగులు కడుపులోంచి పుట్టుకొచ్చేది. నెల్లాళ్ళయినా యేకబురూ తెలియకపోయేసరికి ఆత్రం, అనుమానమూ హెచ్చయాయి. భర్తకేమన్నా తెలుసేమో అనుకున్నా అడగలేకపోయింది. ఈపాటికి బాగుపడి ఉండదా అని మనస్సుని సమాధానపర్చుకుందామనుకుందిగాని సాధ్యంకాలేదు. అందరూ తనకు వ్యతిరేకంగా గూడు పుఠాణీ చేస్తున్నారేమో అనిపించింది. ఏమన్నా ఉత్తరాలువచ్చినా భర్త తనకి చూపించలేదేమో! ఈ అనుమానం మనసులోకి రాగానే ఆగలేకపోయింది. వెంటనే సుందరమ్మపేర ఒక ఉత్తరం శంకరం ఆరోగ్యమెలా ఉన్నదీ వెంటనే తెలియపర్చవలసిందని వ్రాసింది. తిరుగుటపాలో సుందరమ్మదగ్గరనుంచి జవాబు వచ్చింది.

"మీ ఉత్తరం చూస్తే యిదివరకు మేము వ్రాసిన రెండుత్తరాలూ మీరు చూడనట్టు తెలు

స్తూంది. అన్నగారి ఆఫీసు యడ్రసుకు వ్రాయడం చేత ఆయన మీకు చూపించలేదేమో అన్న అనుమానం కలిగి యీ ఉత్తరం మీ పేరనే వ్రాస్తున్నాను. శంకరానికి క్షయవ్యాధి అని యిక్కడి డాక్టరు నిర్ణయించి యేదన్నా ఆరోగ్యాశ్రమంలో కొంతకాలం ఉంటే బాగుపడవచ్చునేమో అని సూచించాడు. మాకది సాధ్యంకాక యీ విషయం మేము మొదటి ఉత్తరంలో మీకు వ్రాస్తే దానికేమీ జవాబురాలేదు గాని, రెండువందలు మనియార్డరు మాత్రం అన్నగారు పంపారు. రెండువందలన్నీ రోజుల్లో యెందుకు సరిపోతాయి చెప్పండి? అందుచేత ప్రస్తుతం యిక్కడే శంకరానికి మందిప్పిస్తున్నాం.

"శంకరం తన పరిస్థితి తెలుసుకున్నాడు. అతనికి మిమ్మల్ని మళ్లీ చూడలేకపోయానన్నదొక్కటే చింత. ఈ విషయం మీకు మా రెండో ఉత్తరంలో తెలియపరుస్తూ, ఒక్కమారు మీరువస్తే బాగుంటుందని వ్రాశాం. శంకరం రోజూ మీకోసం యెదురుచూస్తూ 'రాకపోయేసరికి ' ఈ వేళ కూడా రాలేదు కదూ? పిన్నికి నామీద కోపంపోలేదు. పిన్ని నన్ను క్షమించలేదు ' అంటూ ఉంటాడు.

"ఇప్పుడతని ఆరోగ్యం బాగా క్షీణదశకి వచ్చేసింది. అట్టే రోజులు బ్రతికడం కష్టమని డాక్టరంటున్నాడు. వీలు చూసుకుని మీ రొక్కమారు రావాలని మా కోరిక. మిమ్మల్ని చూడకపోతే అతనికి శాంతి ఉండదు."

రాజీకి కడుపు తరుగుకు పోతూంది. గుండె బరువెక్కి పోట్లుపొడుస్తున్నట్టనిపించింది. నిస్త్రాణలో కుర్చీలోకూల బడిపోయింది. అలా యెంత సేపుందో ఆమెకు తెలియలేదు. దుఃఖం కెరటాల్లాగా పెల్లుగా వొస్తోంది. కర్తవ్యం తోచడంలేదు. ఆమె మనసు విలవిల కొట్టుకుంటూంది.

విశ్వనాథం ఆఫీసునుంచి యింటికివచ్చే వేళకి యెలాగో గుండెదిటవు చేసుకుని ముఖంమీది కన్నీటి చారలు కడుక్కుంది. గదిలోకివచ్చిన విశ్వనాథానికి కాఫీ కప్పులోపోసి, అతనికి దగ్గరగా టేబిలుమీద చేతులానుకుని నిలుచుంది. రాకుండా ఉన్న మాటని అతి ప్రయత్నంమీద తెచ్చుకుని "శంకరానికి చాలా జబ్బుగా ఉందట" అంది. కాఫీ త్రాగుతున్న అతను ముఖమెత్తి ఆమెవేపు నిదానించి చూసూ "నీకెలా తెలిసింది" అన్నాడు.

"ఉత్తరం వచ్చింది—నా పేర. మీకొచ్చిన ఉత్తరాలు నేనేమీ దొంగతనంగా చూడలేదులెండి" అంది రాజీ.

"వాడి ప్రసక్తి నువ్వు మానడం లేదన్నమాట" నిశితంగా ఆమె ముఖం పరిశీలిస్తున్నాడు.

"మానలేను. ఈ కట్టెలో ప్రాణమున్నంత వరకు మానలేను" ఆమె గొంతు వొణికింది.

"సరే" సగంత్రాగి బల్లమీద ఉంచిన కాఫీ కప్పులోకి చూస్తున్నాడు. ఆ మాటలో బెదిరింపు ధ్వనిస్తూంది.

కొద్ది క్షణాల మౌనం. రానున్న పటపటాంగంలో యెవరి స్థానబలం వాళ్లు ఊహించుకుంటున్నారు.

రాజీ: "శంకరం యెన్నో రోజులు బ్రతకడు. అతణ్ణి నా పొట్టను పెట్టుకున్నాను పాపిష్టిదాన్ని. పుట్టెడు రోగంతో వాయింట్లో బాధపడుతూ ఉంటే కూడు రోజులు కంటితో చూడనన్నా చూడలేదు. చివరకు చస్తున్నానని చెప్పడానికి వొస్తే మాటన్నా మాటాడకుండా మొహం తిప్పేసుకున్నాను." అతను కుర్చీలోంచిలేచి చరచరా కిటికీ వద్దకు నడిచి అవతలికి చూస్తున్నాడు. ఆమెకూడా అతనివెంటనే నడిచి ఉద్రేకంతో "ఇదంతా మీకు భయపడి. మీ అనుమానం నా నవనాడ్లూ బిగించేసి నన్నెందుకూ పనికిరానిదాన్ని చేసేసింది. అతని చావుకి జవాబు చెప్పకోవలసిన బాధ్యత మనిద్దరి మీదా ఉంది. అతను మనల్ని చూడాలని అలమటిస్తున్నాడు. ఇప్పుడన్నా పొరపాటు దిద్దుకుని వ్యవధి ఉండగానే వెళదాం పదండి" అంది.

అతను ఒక పెద్ద నిట్టూర్పు విడిచి గిరుక్కున ఆమెవేపు తిరిగాడు "ఇదిగో, ఆఖరుసారి చెపుతున్నాను; అవూసు మళ్లీ యెత్తొద్దు" అని విసురుగా గదిలోంచి నడిచాడు.

ఆ రాత్రి రాజీ విశ్వనాథాన్ని మరి చూడలేదు. మరునాడు ప్రొద్దున్నే తన బట్టలు పెట్టెలో సర్దుకుంది. పోయి కిటికీదగ్గర నిల్చుని శూన్య దృష్టితో ఆకాశంలోకి చూస్తోంది. నిద్రలేకపోవడం వల్లో ఏడవడంచేతనో ఆమె కళ్లు వాచి యెర్రగా

ఉన్నాయి. చెక్కిళ్లు పాలిపోయాయి. చిట్టి ఆకలి కేడిస్తే ఫ్లాస్కులోని ఓవల్టీ నిచ్చింది. తనకోసం సుబ్బమ్మ ఎల్లమీదుంచిన కాఫీ అలాగే చల్లారి పోతుంది.

తుపాను రాబోయేముందు వాతావరణంలా యిల్లంతా నిశ్శబ్దంగావుంది. నౌఖర్లు ఈ అనర్థాన్ని శంకించి యేం చప్పుడుచేస్తే యేకొంప పగులుతుందో అన్నట్టు పనులు చేసుకుంటున్నారు.

మెయిలు వేళకి రాజీ బంట్రోతు సూరయ్యను పిలిచి ఒక రిక్షాను తీసుకొచ్చి అందులో తన పెట్టెను పెట్టమని చెప్పింది. సూరయ్య తలతడుముకుని బెదురుతూ యేదో చెప్పబోయాడు. " చెప్పినపని ముందు చెయ్యివోయ్ " అని రాజీ శాసించేసరికి వాడినోటికి తాళంపడి పరుగెత్తాడు. పిల్లవాడి నెత్తుకుని రాజీ విశ్వనాథం ఉన్న పడకగది గుమ్మందగ్గరకు వెళ్ళింది.

" నేను వెళుతున్నాను " అంది.



"మళ్లీ రావడం యిష్టం లేకపోతే నా అర్థ్యం తరం లేదు" అన్నాడు విశ్వనాథం ఆమెవేపు చూడకుండానే.

"నా కిప్పుడు బోధపడుతోంది మొదటావిడ యెందుకలా చేసిందో" అంది రాజీ రోషంతో.

"ఆవిడ ననుసరించదలచుకుంటే నాతో చెప్పడమెందుకు?" అన్నాడు విశ్వనాథం.

మొదట పుట్టింటికే వెళదామనుకుంది గాని ఆమెలో తిరుగుబాటు తలెత్తింది. "వెళతాను. శంకరం దగ్గిరికే వెళతాను. నన్నెవరాపగలరో చూస్తాను" అంది కోపంగా.

విశ్వనాథం కొంచెం చలించాడు. కాని మళ్లీ గుండె కఠినం చేసుకున్నాడు. "నామాట గడ్డిపరకంతన్నా విలువ చేయకుండా నన్ను తిరస్కరించి వెళుతున్నావు. రాబోయేది కాసుకోకుండా ఉన్నావు. నువ్వు వెళితే వెళ్లొచ్చు. కాని పిల్లవాడిని మాత్రం తీసుకెళ్ళనివ్వను" అని చిట్టిని ఆమె చేతుల్లోంచి లాక్కుంటున్నాడు.

రాజీ భయపడ్డది. "వాడు నా కొడుకు. వాణ్ణి నాదగ్గిరినుంచి వేరుచేయకండి. నన్నన్ని విధాలా చంపేయకండి" అంది చిట్టికోసం పెనుగులాడుతూ.

చిట్టిని చేతిలో లంకించుకున్న తరవాత "ఇప్పుడెలా వెళతావో చూస్తాను" అని విశ్వనాథం దూరంగా వెళ్లాడు. చిట్టి గోలపెట్టి యేడుస్తున్నాడు. కట్టేసినట్టుగా రాజీ గదిద్వార బంధానికి చేరబడిపోయింది. ఏదో పెద్ద పెనుగులాట ఆమె గుండెలో ప్రారంభమైంది. కాస్సేపటికి ఆమె ముఖం గంభీరమైంది. చరచరా వీధిలోకి నడిచింది. రిక్షాయెక్కబోతూండగా సూరయ్య "అమ్మగారూ, అమ్మగారూ, కాసింత నిదానించండి. మమ్మల్ని తల్లిలేని వాళ్ళని చేసేకండి" అన్నాడు. ఒకమారు సూరయ్యవేపూ, యింటివేపూ చూసి "నడవవోయ్ స్టేషనుకి" అంది రాజీ రిక్షావాడితో.

* * *

రాజీ శంకరం మేనమామగారింటికి వెళ్లేప్పటికి శంకరం పరిస్థితి నేడో రేపో అన్నట్టుంది. ఉబికి వస్తూన్న దుఃఖాన్ని ఆపుకుంటూ అతను పడుకున్న మంచాన్ని సమీపించింది. పెరుస్తున్న ఆకళ్లుతప్ప అతడిలో నునపటి శంకరం పోలికే లేదు. రాజీని చూసి "పిన్నీ, వొచ్చావా? నిన్ను మళ్లీ చూస్తాననుకోలేదు. తమ్ముడేడీ?" అన్నాడు.

"వాడికి ఒంట్లో బాగాలేదోయ్. తీసుకురాలేదు. అందుకే యిన్నాళ్లూ రాలేకపోయాను కూడా" అంది రాజీ.

"తమ్ముణ్ణిచూసే అదృష్టం లేదు. పోనీ, నీ దర్శనమన్నా లభించింది. అదే పదివేలు. నిన్ను చూడకుండా యెలా చచ్చిపోగలను పిన్నీ?" అతని కళ్ళంట నీళ్లు కారుతున్నాయి.

"అలా అనకు శంకరం. నీకేమీ భయంలేదు. పదిరోజుల్లో మళ్లీ తేరుకుంటావు" అని అబద్ధమాడింది రాజీ. ముఖం అటువేపు తిప్పుకుని పైట చెంగుతో కళ్లు తుడుచుకుంది.

నిస్ప్రుహతో కూడిన చిరునవ్వొకటి అతని యెండిన పెదవుల్లో మెరిసింది. "నాకు తెలుసు పిన్నీ. నాకింకా యెన్నో రోజులు గడువులేదు. నన్నొక్కటే యిన్నాళ్లూ బాధించింది. నామీద నీకెందుకు కోపమొచ్చిందో తెలియలేదు. ఎంత వెతుక్కున్నా నా నేరమేమిటో కనుక్కోలేకపోయాను. తెలియక చేసిన తప్పేదన్నా ఉంటే క్షమించు పిన్నీ" అని నీరసంవల్ల కళ్లు మూసుకున్నాడు. రాజీ పైట చెంగులో ముఖం పెట్టుకుని వెక్కి యేడుస్తోంది. అతను మళ్లీ కళ్లు తెరిచాడు.

"ఏడుస్తున్నావా పిన్నీ? నామీద నీకు కోపం లేదన్నమాట. ఆ వొక్కమాట నీ నోటంట వింటే వేరు కోరేదింకేమీ లేదు. హాయిగా నిద్రపోతాను" అన్నాడు.

"నీమీద నాకు కోపమేమిటోయ్ బాబూ? అదంతా నాకర్మ. నువ్వు నిశ్చింతగా పడుకో." అంది రాజీ ఏడుస్తూనే.

శంకరం కళ్లు మూసుకుని శాంతంగా నిద్రావస్థలోకి జారాడు.

ఆ మూడో రోజు రాత్రి శంకరం ప్రశాంతంగా రాజీ తొడమీద తలపెట్టుకుని శాశ్వతంగా కళ్లు మూసుకున్నాడు.

* * *

రాజీ వాళ్ళవూరు తిరిగివచ్చే సరికి యింటికి తాళంపెట్టి ఉంది. సూరయ్యను కనుక్కుంటే "బాబుగారు రెండు నెలలు సెలవుపెట్టి చిట్టి బాబుగారితో కూడా యే వూరో వెళ్లిపోయారమ్మా" అన్నాడు.

రాజీ అలాగే పుట్టింటికి వచ్చేసింది.

పండితారాధ్యచరిత్రము—ప్రజాజీవనము



శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్య

ప్రజాజీవనం పరిస్ఫురించే కావ్యాలు కలిగి వుండడం ఉత్తమసాహిత్యానికి ఒక ప్రధాన లక్షణం. ఈ కాలంలో వున్న మనం పూర్వ కాలంలో మనజాతి యెంత ఉచ్చదశలో వుండినదో, ఎటువంటి నాగరికతను అలవరచుకొన్నదో, నాటి ప్రజాజీవనం ఎలా వుండేదో తెలుసుకోవాలంటే చరిత్రకు తరువాత సాహిత్యమే మనకు ఏకైక సాధనం. మనపూర్వులకు చారిత్రక జిజ్ఞాస అంతగా లేకపోవడంచేత మనవారిలో యెవరూ చరిత్రరచనకు తొడగలేదు. చరిత్రకారులు కాలేదు. అందువలన చరిత్రనుబట్టి ప్రజాజీవనాన్ని తెలుసుకొనే అవకాశం మనకు లేకపోయింది. ఇక వున్నదల్లా మనకు మనసాహిత్యంమాత్రమే. మనసాహిత్యంలో వెలసిన కావ్యాలని ఆధారంచేసుకునే మనం ఆనాటి జాతీయ జీవన దర్శనాన్ని చేయవలసి వున్నది.

తెలుగుసాహిత్యంలో వెలసినకావ్యాలు సాధారణంగా సంస్కృత సాహితీమార్గాన్ని వరవడిగా పెట్టుకొని రచింపబడినవి కావడంచేత తెలుగువారికి మనకు ఈ అవకాశమయినా పూర్ణంగా ప్రయోజనపఱుచుకొనే మహాభాగ్యం లేకపోయింది. తెలుగు సాహిత్యంలో తొలుత వెలసిన కావ్యాలు సాధారణంగా సంస్కృతానువాదాలు. సంస్కృతగ్రంథాన్ని రసవత్తరంగా అనువదించడంలో నిమగ్నుడైన తెలుగు కవీశ్వరునికి నాటి ప్రజ జీవనం దృష్టిపథంలోనే లేదు. వస్తువు యుగయుగాలనాటి పౌరాణికేతివృత్తం కావడంచేత అనువాదం చేస్తున్న కవి మూలానికి కట్టుబడి రచనలో అస్వతంత్రుడు కావడం చేత పురాణయుగపు కవి ప్రజాజీవనాన్ని లక్షించ లేకపోయినాడు. ఆ తరవాత వెలసిన ప్రబంధకవులు పురాణేతి వృత్తం తీసుకుని స్వతంత్రంగానే కావ్యాలు రసవత్తరంగా రచించినా, కళా తపస్వులైనవారు రససిద్ధికోసమని నేల విడిచిన సాముగా మిన్నులలోనే విహరించినారు. రసనిర్వహణంలో చూపు నిలిపిన ఆ కవీశ్వరులు పలుకుపొంకము, సంభాషణవైవిధ్యము, కథాగమనము, వర్ణనాచమత్కృతి— వీటి నిర్వహణవిషయంలో జాగరూకులై వుండడంలోనూ, ఇందులో సెబాసనిపించుకోవడంలోనూ నిమగ్నులయిపోయి రససముద్రంలో పోటుపాటులకు ముగ్ధులవుతూ, ప్రజాజీవనానికి తామూ తమ కవిత్వమూకూడా దూరమవుతున్న సంగతిని మఱచిపోయినారు. అసహజంగానైనా కావ్యత్వ మర్యాదలకోసమని అష్టాదశవర్ణనలనూ గుప్పించవలెననే వారి దృష్టి వుండేదికాని సహజతకు సన్నిహితంగావుండి కావ్యానికి సహజాలంకారమైన ప్రజాసామాన్య జీవనాన్ని వర్ణించవలెననే అభిలాష వారికి లేకపోయింది.

అయినా కొందఱు కవీశ్వరులు తమకు నిత్య సన్నిహితాలుగానూ, తమ నిత్యానుభవంలోనూ వున్న కొన్ని విషయాలను తమ కావ్యాలలో అక్కడక్కడా తెలపకుండా వుండలేకపోయినారు. వారు ఆయా విషయాలను బుద్ధిపూర్వకంగా తెలపాలని తెలపకపోయినా యిది ఆ కవీశ్వరుని కాలపునాటి విషయం సుమా అని మనకు ఆ విషయంపట్టి యిస్తూనే వుంటుంది.

పార్వతి జననీజనకులచేత అనుజ్ఞపొంది తపస్సు చేయడానికై తపోవనాన్ని ప్రవేశించినసందర్భంలో నన్నిచోడుడు ఎఱుకులేమలను వర్ణించిన పద్యం యిది!

“పటికపుఁబోల ముల్ వెదురుఁ
బ్రాలాగిఁబోయుచు గొరుకొమ్ముఁ రోఁ
కట గొని దంచుచుఁ శబరకామిని
వెక్కులు రాగముల్ మదో

త్కటముగఁ బాడెఁ జుట్టిన మృగంబులు
  సోమ, మనుష్యరూప ధూ
ర్జటి మునిముఖ్య లోక గురు
  జంగమలింగము మల్లికార్జునా.

కుమా - ౬ ఆ. ౮౭ .ప

శబరకామిని పటికపురోటిలో వదురుబియ్యము పోసి ఏనుగుకొమ్ము రోకటితో దంచుతూ జంగమ మల్లికార్జునునిమీద పెక్కు రాగములతో పాట పాడినదట! అపు డక్కడ చుట్టుపట్టులనుండిన మృగములు కూడా నోడలు మఱచి సొమ్మసిల్లినవి!

ఈ పద్యంలోని విషయం ఎలుకు జీవితవర్ణన మాత్రంగానే పయికి ప్రతిభాసిస్తున్నా యిది ఆనాటి ప్రజాజీవనంలోని ఒక ప్రధానవిషయాన్ని పట్టి యిస్తున్నది. శబరకామిని అపుడు పాడిన పాటలు దంపుళ్ళ పాటలు! క్రీస్తుశకము పంద్రెండవ శతాబ్దినాటికే దంపుళ్ళపాటలు ప్రజాజీవన వ్యవహారంలో వుండినట్లు ఈ పద్యంలోని విషయం మనకు ప్రబలమైన సాహిత్యాధారాన్ని ప్రసాదిస్తూ వున్నది. సువ్వి, సువ్వాల లనబడే దంపుళ్ల పాటలు నన్నిచోడని కింకా పూర్వంనుండీ మన తెలుగునాట వ్యవహారంలో వుండినవని యిందువలన మనకు తెలియవస్తున్నది. ఇలాగే ప్రజాజీవనస్ఫూర్తితో మెఱసిపోయే ఘట్టాలు తెలుగు కావ్యాలలో అక్కడక్కడా మబ్బులలో దాగుడుమూత లాడుతూ వుంటవి. సోమనాథుని పండితారాధ్య చరిత్రమూ, శ్రీనాథుని క్రీడాభిరామమూ, పలనాటి వీరచరిత్రా, కృష్ణరాయని ఆముక్తమాల్యదా, నారాయణ కవి హంసవింశతీ ప్రజాజీవనాన్ని పరిస్ఫురింపజేసే గ్రంథాలలో ప్రధానంగా పేర్కొ దగ్గవి.

వస్తువు, భాష, భావము, ఛందము—ఇన్నిటిలోనూ సంస్కృతసాహిత్యమార్గాన్ని అవలంబిస్తున్న మార్గకవుల పైఖరి శివకవులయిన సోమనాథుడు మొదలయినవారికి నచ్చలేదు. దేశికథావస్తువుతో, జానుతెనుగుపదములతో, దేశిఛందస్సులో కవిత చెప్పి శివకవులు ప్రజలకు సన్నిహితులయినారు. ప్రజాజీవనాన్ని ప్రజలభాషలో రచించి ప్రజాకవు లనిపించుకొనినారు. సోమనాథుడు నాటి ప్రజాజీవనాన్ని పండితారాధ్య చరిత్రలో అందులోనూ పర్వతప్రకరణంలో ఈకాలంలోవున్న మనంకూడా కన్నులార దర్శింపగలిగేటట్టు చిత్రించినాడు.

పంటకోతలు ముగిసి నూర్పిడి అయినతర్వాత సంక్రాంతినాటికల్లా కొత్తధాన్యాన్ని ఇల్లు చేర్చుకుని తెలుగు రైతాంగం సంక్రాంతినాడు పెద్ద పండగ చేసుకుని, కొత్తబియ్యంతో పొంగిళ్లు పొంగింపుకుని యింటిల్లిపాదీ ఆరగించి ఆనాలుగైదు రోజులూ ఆత్యానందంగా వెళ్లబుచ్చుతారు. ఆ తరవాత మళ్ళీ పొలందున్ని విత్తనాలుచల్లేదాకా వుండే మధ్యకాలమంతా వాళ్ళకు విశ్రాంతి. ఈ విశ్రాంతి కాలంలోనే రైతాంగం సాధారణంగా యాత్రలు తలపెట్టుతుంది. సదా సర్వకాలమూ పంటచేలల్లో తీరిక అనేది లేకుండా పాటుపడిన రైతాంగానికి మొక్కుబడులు తీర్చుకోవడానికి, అనూచానంగా పెద్దలనాటినుండీ వచ్చే వంశాచారాలని ఆచరించడానికి, ఇలవేల్పులకు మొక్కుకోవడానికి ఇదే చాలా అనువైన కాలం. విశ్రాంతిదృష్టితో మాత్రమే కాక ఆర్థికదృష్టితో చూచినా ఇది వాళ్ళకు చాలా అనుకూలమైన కాలం. సాధారణంగా శైవ సంప్రదాయానికిచెందిన తెలుగు రైతాంగం శివరాత్రి నాటికి శ్రీశైలయాత్ర తలపెట్టేది. భక్తకోటి శ్రీశైలయాత్రచేసేసందర్భంలో ఎటువంటి సాంఘికజీవనం (*Social life*) గడపేవో మనకు యీ ఘట్టంలో బాగా తెలుస్తుంది.

దోనమరాజయ్య శ్రీశైలయాత్రపోతూ మహేశ్వరద్వారమార్గంలో నడుస్తూవుండగా అతగాడితో కూడా యాత్రచేసే పరుస జనం

'సందడింపకుఁ డెంచుఁ జక్కరం డనుచు
వెనుకఁ జిక్కకుఁ డంచు వేగరం డనుచుఁ
జనుఁడు ముందరనంచుఁ జనకేమి యనుచుఁ
దొలఁ దొలఁ డనుచు నాత్రోవఁ బొం డనుచుఁ
దలరకుఁడీ యంచు దవ్వెంత యనుచు
పిరిగిరి యిదె యంచుఁ జేరితిమంచుఁ
బురమున కెన్నఁడు వోదుమో యంచుఁ
బొదపొదఁ డిపుడేమి వోయె మీ కనుచుఁ
బదినాళ్ళకైనఁ బోయెదమ కా కనుచు
నీయూరి బగుతులిం డ్లెఱుగుదే యనుచు
నారేఁడు విడియమే యీయూర ననుచు

జయవెట్టు డిటుగూడ పాఁ తెల్ల ననుచు
జయజయ ఘే యుఘే జయజయ యనుచు'—

సల్లాపాలూ, సరసాలూ చేసుకుంటూ, ప్రయాణ శ్రమ పరిహరించుకొంటూ ముందుకు సాగిపోతూ వుండినది.

దోనమరాజు ఎదురుగ్గా బసవేశ్వరుని ఆలయం చేరుకుని నిత్యలింగార్చన నియమములుతీర్చి పండితారాధ్యుణముగా భక్తమండలికి పందువు చేసినాడు. పందువు ముగిసినతరవాత పరుసజనం పరవశం చెంది

'చిందులు ద్రొక్కుచుఁ జెలఁగి యాడుచును
జప్పట్లు వెట్టుచు సఖులఁ బట్టుచును
నుప్పొంగి పేర్చుచు నుబ్బి యార్చుచును
బవ్యముల్ సదువుచుఁ బ్రభల నొదవుచును
వాద్యముల్ గూర్చుచు వడిఁ దనర్చుచును
నాళీకముల్ వట్టుచు దనుకు దట్టుచును
సాళెముల్ సూపుచు సెలవి నింపుచును
బ్రమదిఁ గొల్చుచు సముథంగి నిల్చుచును
గణులఁ బ్రోలుచును నాళకుల సోలుచును'—

కేళికలు సేసినది. పన్నెండంపవ శతాబ్దినాటి ప్రజానీకం పందువులు జరుపుకున్న తర్వాత ఎంతెలా ఆనందంగా ఆ పండుగదినాన్ని గడిపేవారో మనకు యిందువల్ల తెలుస్తుంది. ఆనాటి సాంఘిక జీవనం యిందులో మనకు కన్నులకు కట్టినట్లు లేదూ!

దోనమరాజు శ్రీశైలయాత్ర పోతూవుంటే మార్గంలో అతనికి తగిలినవారు అనేకులు, అనేక విధాలవారు, అనేక వేషాలవారు, జంగమకోట్లూ, వృద్ధతపోధనులూ, మిండజంగాలూ, శీలవంతులూ, విరక్తులూ, శివయోగులూ, అభ్యాసయోగులూ, పుణ్యాంగనలూ, జోగులూ, పిచ్చుకుంటులూ, చెంచు ధర్మాత్ములూ, ఒకరేమిటి? ఎందరో యెందరో యెన్నిరకాలవారో అతని బాటలో తారసిల్లినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కవి ఆయా వ్యక్తుల వేషభాషలను తనివితీర వర్ణించి మన కౌనాటి ప్రజల వేషభాషలు కనులకు కట్టేటట్లు చిత్రించినాడు. నాటి మిండజంగాల గడుసుతనమూ, వారి వ్యవహారమూ చూడండి—

'బసకులచేత దాపఁగ నిచ్చినట్లు
దగిలి థట్టించి యర్థములు దెచ్చుటలు
రారోరి బసవ! తేరా లంజ కనుచు
నారంగ ప్రయమున కడిగి తెచ్చుటలుఁ
గలియుఁగ బసవండ విల నీవ యనుచు
నలరించి భక్తుల వడిగి తెచ్చుటలుఁ
బ్రాకటంబుగ వచ్చు పుణ్యాంగనలను
బ్రేకంటఁ జూచుచుఁ గేలిసేయుటలు
సరసతఁ బుష్పమంజరులు వైచుటలు'

అనే వారి నడతలు నేటికీ రోత కలిగిస్తూ వారు ఎంత అవినీతిపరులుగా వుండేవారో తెలుపుతున్నవి. యాత్రకు పోతూవుండే పరుసజనం వెంటబడి పిచ్చుకుంటులు పాటలు పాడుతూ బిచ్చమడిగేవారు. ఆబిచ్చమడిగే తీరు ఆనాడు ఎలా వుండేదో ఈ వాక్యాలు మనకు తెలుపుతు చేస్తున్నవి. చూడండి—

'తార మొసంగరే ధర్మాత్ములార!
రారో! యనుచు మమ్ముఁ జేరంగఁ బిలిచి
యేలయా యింగుంలో సెవ్వరేఁ గరుణ
నాలించి యక్కటా! యనరయ్య మాకు
వీవంగఁ జేతులు లేవయ్య, నడచి
పోవంగఁ గాళ్లును లేవయ్య, యంధ
కులమయ్య, పిచ్చుకుంటులమయ్య
తలపోయ నభాగ్యగతులముసుండయ్య
యగపడ్డ వెడఁగుల మమ్ముఁ బ్రోవఁ
దగవదుఁజుండయ్య, దయ గల్గుడయ్య,
పరమమహేశుండు బసవయ్య కరుణ
సిరిగిరినాథుని కరుణయూ, మీకు
సుంకరబంకయ్య సురియ చౌడయ్య
శంకరదాసయ్య వెంక మంచయ్య
దేవరదాసయ్య దెలుఁగు జొమ్మయ్య
బావూరి బ్రహ్మయ్య బాచి రాజయ్య
భూమిలోఁ బోలెడు స్వామి భక్తుండు
దా మడివాలుఁడు లేఁడే మల్లినాథ!"—

అంటూ ఒక పిచ్చుకకుంటు పాడితే అతడివెంట వుండే తక్కిన పిచ్చుకకుంటులు 'తార మొసంగరే ధర్మాత్ములార!' అని పల్లవి అందుకుని చేయి చాపేవారట! ఇక చెంచు ధర్మాత్ములు పరుసజనానికి యాత్రాసందర్భంలో అవసరమయిన సమస్తపదార్థాన్ని తమవెంట తీసుకునివచ్చి యాత్రికులకు తలసినవారికి వలసినపదార్థాలు యిచ్చేడమే కాకుండా గిక్కి

దలిపందిళ్ళు, సత్రశాలలూ, చెలమలూ, పందిళ్ళు, మరుగులూ, విడిదలలూ, ఎప్పటికప్పుడు ఏర్పరుస్తూ జంగమారాధన చేసేవారు. అంతమాత్రమే కాదు. పరుసజనానికి నీరు, పువ్వులు, కజ్జాములు, విడెములు ఇచ్చేవారు. నడవలేనివారిని నడిపించుకొని వచ్చేవారు. ప్రయాణపు బడలికతో సొక్కి సోలుతూ వుండే పరుసజనానికి చెంచుధర్మాత్ముల వుపచారాలు అమృతోపమానాలు!

పరుసజనం చుక్కలపర్వతం ఎక్కుతూ పాడే పాట యిది!—

'చేదుకో చేదుకో శ్రీగిరినాథ!
చేదుకో మల్లయ్య చేదుకో మొర్రాయి
చేదుకో చేదుకో శ్రీశైల నిలయ!
చేదుకో మల్లయ్య చేదుకో మొర్రాయి
చేదుకో చేదుకో చేసేత నాయయా!
చేదుకో మల్లయ్య చేదుకో మొర్రాయి"—

ఈపాట పాడుతూ చిందులు తొక్కుతూ పరుసజనం చుక్కలపర్వతం ఎక్కేవారు. పరుసజనంలో అనేకజాతులవారు, అనేకప్రాంతాలవారు, అనేక భాషలవారు వుండేవారు. ఏయేభాషలు మాట్లాడేవారు ఆయా భాషల్లో కలిసికట్టుగా జట్లుగూడి పాటలు పాడుతూ కొండ యెక్కేవారు. అందులో తెలుగునేలనుండి వచ్చిన పరుసజనంపాడేపాట!—

"వల్లవో! వల్లవో! నగరాజరాజ!
మల్లయా! మల్లయా! మహనీయతేజ!
పరమపాతకకోట్లు భస్మమైపోలు
సిరిగిరి మల్లన్న శరణన్నఁ జాలు
రాఁబోవ నెంతదూరంబైన నడవ
నేఁ బోదు మల్లయ్య నేఁటేఁ గొలువఁ
బాతాళగంగా ప్రవాహ మెంతైనఁ
జూతునే మల్లికార్జున దేవునైనఁ
జుక్కలపర్వతం బెక్కు డెంతైనఁ
జిక్కకపోదు నే శిఖరేశుఁ గాన
వల్లవో! వల్లవో! నగరాజరాజ!
మల్లయా! మల్లయా! మహనీయతేజ!"—

శ్రీశైలయాత్రపోయిన దోనమురాజయ్య శివరాత్రి నాటికి శ్రీశైలము చేరుకున్నాడు. శివరాత్రినాడు రాత్రి అందరూ జాగరణ. ఆ రాత్రల్లా శ్రీశైలంలో ఒకటే కోలాహలం. ఆటలూ, పాటలూ, నాటకాలూ ఒకటేమిటి? అన్నీ వింతలే. అన్నీ వేడుకలే! ఎన్నని చెప్పేది? గడలు పట్టుకొని పైకి యెక్కిపోయి అక్కడ వేడుకలు చూపేవారు కొందరు. మోకులుకట్టి ఆ మోకులమీద నడుస్తూ పక్షుల మోస్తరు ఆడేవారు కొందరు. తెరమరుగులో వుండి బొమ్మలను కథానుకూలంగా ఆడిస్తూ భారతాది కథలను చూపేవారు కొందరు. ఆకాలంనాటికి తోలుబొమ్మలాటలు ప్రజాజీవనంలో ప్రముఖపాత్ర వహిస్తుండినట్లు ఇది తెలుపుతుంది. కొందరు ప్రచ్ఛన్న వేషములు ధరించి ప్రేక్షకులను సంతోషం కలిగించేవారట! ఇప్పటికీ గ్రామాలలో పగటివేషగాళ్లు కావడిమోసుకుంటూవచ్చి కావడి ఒకచోట దింపి అందులోనుంచి మీసాలు అవీ పెద్దగా తీర్చి రంగులుతీర్చివున్న [illegible]కి ముగమునుతీసి తలకు తగిలించుకొని గ్రామంలోనిపిల్లలకు వినోదంకలిగించడం మనలో అనేకులు బాగా ఎరుగుదుము. అటువంటి ప్రచ్ఛన్న వేషాలు ఆనాడుకూడా విరివిగా వేసేవారు. శివరాత్రినాడు శ్రీశైలంలో భక్తకోటి ఆడిన ఆటలు!—

'దప్పట్లు పెట్టంగ జక్కన లేచి
యప్పాట నెషపూట లాడెడువారు
వేడుకతోఁ జిందువాడంగ నుబ్బి
కోడంగి యాటలఁ గునిసెడువారుఁ
బ్రన్నని నిజదేశభాషల జతుల
కన్ని కోడంగాట లాడెడువారు
భ్రమరముల్ సాళెముల్ బయకముల్ పెఱవి
రమణఁ బంచాంగి పేరణి యాడువారు
ప్రముఖ పురాతన పటు రీతులుఁ
గ్రమమొంద బహునాటకము లాడువారు
లలితాంగ రసకళాలంకారరేఖ
లలవడ బహురూప మాడెడువారుఁ
గరణముల్ మెరవణుల్ గతులఁ జిత్రములు
నరుదుగ వేడ్డంగ మాడెడువారు
సమరాంగనలు దివి నాడెడుమాడ్కి
సమరంగ గడలపై నాడెడువారు
నాలియగ్గతిఁ బత్తులాడెడునట్టి
భావన మోకులపై నాడువారు
భారతాది కథలఁ జీరమఱుఁగుల

సారంగ బొమ్మల నాడించువారు
గడు నద్భుతంబుగఁ గంబసూత్రంబు
లడరంగ బొమ్మల నాడించువారు
నాదట గంధర్వ యక్షవిద్యాధ
రాదులై పాడెడు నాడెడువారు
వినమునఁ బ్రచ్ఛన్న వేషముల్ దాల్చి
యధికోత్సవము దులుకొన నట్లాడు"—

భరత శాస్త్రాభినయం చేసే నటుడి అలంకారం ఏవిధంగా వుండేదో మనకు యిందులో తెలుస్తుంది.

'శిరమున నురమునఁ జెవులఁ గంఠమునఁ
గరములఁ గూకటఁ గాళ్ళఁ గెల్వురఁ
గిరదండెలును గనుఁగవ గరణికలు
సవరంబులును గలశంబు దండలును
భసితంబుప్రాఁతపై బరఁగు బచ్చెనలు
నసలారు చిఱుగజ్జియలు నందియలును
సరి రత్నపంక్తుల జలపోసనములుఁ
గిరమొప్ప తొంగళ్ళు గల చల్లడములుఁ

బొల్పు దంతావళుల్ పుష్పమాలికలు దాల్చి'—

నటుడు రంగస్థలంమీదికివచ్చి తెర యెత్తేందుకు ముందుగా నార్భట మిచ్చేవాడు. దానికి తగ్గట్టుగా వాద్య సమ్మేళనంకూడా వుండేది. ఆతరవాత తెర తీసేసరికల్లా నటుడు త్రిభంగి నిలిచి వుండేవాడు. ఆ తరవాత అభినయం శాస్త్రమర్యాదలో సాగి పోయేది. ఆ అభినయంలో అతడు చూపే నేర్పులు చాలా వున్నవి. అందులో కొన్ని—

"చిలుకయుఁ బోలెఁ జెన్నొలయఁ బల్కుచును
జలచరంబులువోలె జనుల కుల్కుచును
గలహంసయునుబోలె గతుల నేర్చుచును
నిల మృగము ట్లెరిమిరిమి చూచుచును
గండుఁ గోయిలవోలెఁ గడఁగి కూయుచును
నండి క్రోఁతియుఁ బోలె వికృతిసేయుచును
మహి భుజంగమువోలె మలకలు గొనుచు
విహగంబు క్రియ నభోవీధిని జనుచు"—

నటుడు ఆడుతూవుంటే ప్రేక్షక జనం పరవశం చెందిపోయేది—

ప్రజలను ఇలా వశం చేసుకున్నతరవాత అతడు శివలీలలను అభినయించి చూపేవాడు. అది శివరాత్రి పర్వదినం కావడంచేత ఆనాడు ప్రత్యేకం శివకథాభినయం చూపడం, శివకథానాటకా లాడించడం పుణ్యప్రదంగా పరుసజనం భావించేది—

'పురములు గాల్చినపోల్కి నాడుచును
మరుఁ జిఱు వుచ్చినమాడ్కి నాడుచును
సతి కర్థ మిచ్చిన చందమాడుచును
యతులు గొల్వఁగనున్న యందమాడుచును
నంధకాసురుమదం బడఁచు టాడుచును
గంధగజాసురు గడపు టాడుచును
బన్నంబు ద్రుంచిన చాళి నాడుచును
వన్నెంకు గన్నిచ్చు వేళ నాడుచును
గిరిశంబు దాల్చిన కరణి నాడుచును
సరి నజుతలఁ గొన్న సరణి నాడుచును'—

నటుడు శివలీలలను అభినయించి చూపుతుంటే పరుసజనం తను జన్మ తరించినట్లుగా తలపోసి తృప్తి చెందేది. ఇవిగాక యింకా యెన్నో శివకథలను నాటకాలుగా ఆడేవారు. ఇలా ఆటలతోటి, పాటలతోటి శివరాత్రి జాగరణం ముగిసేది.



కళాపథము

శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి

లేత తురాయి వేకువ చలించిన దూరపతత్త్రి కంఠ సా
కూత కషాయగీతమ్మనుకూలముగా విని, ప్రాచివాలు కీల్
రాతిరి కొప్పువీడి యెదరాచిన తీయని కైశ్య జాలికల్
పాతరలాడగా తెరల బాయగ ద్రోయుచు రమ్యవీథికై !

పూచిన మావిగా, సొగసుమోచిన వంపుల బాళి బాటగా,
నేచిన కొండగా, తరగలేదిన యేటి మలంక హోరుగా
వేచిన, ద్రిమ్మరిల్లిన, దపించిన, వేగుడుసుళ్లు వోయినన్
దోచద, యెంతకుందనివి దూకొనదా రమణీయ భావితన్ !

అదురుగడన్ దనంత నెదుర్రై, కమనీయ పథాంతరంబునన్
మృదుపదముల్ భువిన్నిలుపు నేరుపులన్ హావణించు మించహో !
యిది యటుగాక నేల ప్రభవించి, యొయారముగా నడించి నా
యెదుట త్రపాన తాంగి యగు నేనును మోకరయొ ! నాదు జెంగటన్

నిలిచిన కమ్రమూర్తి ! మహనీయ శిలాజడ రమ్యభావనా
కలిత సుశిల్పవాహిని ! చకచ్చకిత ప్రణయ ప్రవల్హికా
సలలిత రాగరేఖ ! యెదచాయల లత్తుక రేకలద్ది భా
వలలిత రీతులం గొనరి భాషణల న్నను బల్కరించునే !

రాకకు పోకకున్, చలతరంగము మాడ్కి నిగారపుం జగా
వాక హొయల్ దలిర్ప నెదబాటల సన్నరొదల్ ఘటించుం
మ్యాకృతి కల్వపూల తడియారని నిద్దపు టోరజూపులే
జోకగు మాలగా నరుత జొప్పడ, కావ్యకళా పథాలలో

అదరుం బెదవుల యొరపో,
మదకల కలకంఠి కంఠ మాధుర్యము, కన్
దుదలం బాదలెడు లౌల్యము !
యెదలో సెలయేటి నడలు, యెలదేటి రుతుల్ !

అపరాజిత

"అమరేంద్ర"

"దారి అడగటం కోసం వచ్చారా? చెప్పాంగా. ఇక వెళ్ళండి." అంది ఆ యువతి దురుసుగా.

అంతవరకూ జర్మన్ సైనికుడు ఆమెని సరిగ్గా చూడలేదు. అందకత్తె అనటానికి వీలులేదు. నల్లగా నిగనిగ మెరిసేకళ్ళూ, కోటేరు వేసినట్లున్న ముక్కూ. ముఖంలో నెత్తురు తక్కువ. వేషంకూడా సాదాగా వుంది. అయినా ఆ యువతిలో ఏదో ప్రత్యేకతకనిపిస్తోంది. యుద్ధం సాగిన దగ్గర్నుంచీ తోటి సైనికులనోట ఫ్రెంచి యువతుల సౌందర్యాన్ని గురించి ఎన్నో స్తోత్రాలు విన్నాడు. తన దేశపు స్త్రీలలో లేని నాజూకు, విలాసం ఫ్రెంచి యువతుల్లో కనిపించినయ్.

"సీసాఖాళీ చెయ్యి, పోదాం" అన్నాడు స్నేహితుడు.

కాని జర్మన్ సైనికుడు తాపీగాకూచున్నాడు. అక్కణ్నుంచి కదల బుద్ధి పుట్టటంలేదు. "నువ్వు రైతుకూతురులాగా కనబడటం లేదే" అని ఆ యువతితో మాట కలిపాడు.

"అయితే ఏమంటావ్?" అంది యువతి వెంకెగా.

"మా అమ్మాయి పంతులమ్మ" అంది తల్లి.

"అయితే బాగా చదువుకుందన్న మాట" అని ముఖంకేసి చూసేసరికి యువతి కోపంగా ముఖం చిట్లించింది.

"ఇది మీ దేశానికి ఎన్నడూ దొరకని అవకాశం. ముందు యుద్ధానికి మీరే కాలుదువ్వారు. పొగరు అణిచాం. మీ ఫ్రాన్సు దేశాన్ని బాగుచేస్తాం. దేశంలో అశాంతిని అణిచేస్తాం. పని చెయ్యటం నేర్పుతాం. సోమరితనం పోగొట్టి మీకు విధేయతా, శిక్షణా అలవరిచి మరీవెళ్తాం" అని సైనికుడు ఏమిటో వాగేస్తున్నాడు. కోపంతో కందిపోయిన ముఖంతో పిడికిలి బిగించి, పళ్లు కొరుకుతూ ఆ యువతి కొరకొరా చూసింది.

"నిషాలో వున్నావు పోదాం పద" అన్నాడు స్నేహితుడు.

"లేదు. లేదు. నిజం చెబుతున్నాను. నిషా లేదు, గిషా లేదు" అన్నాడు సైనికుడు.

"తప్పతాగావు. ఇకపో ఇక్కణ్నుంచి" అంది యువతి చీదరించుకుంటూ.

"బాగా చదువుకున్నావు, కదూ. మా భాష అర్థం అవుతుందిగా. మంచిదే, వెళ్తాను. కాని ముందు నాకొక ముద్దు ఇవ్వాలి" అంటూ లేచాడు సైనికుడు. తప్పించుకోవాలని ఒక అడుగు వెనక్కి వేసింది. కాని అమాంతం లేచి యువతి చెయ్యిపుచ్చుకున్నాడు సైనికుడు.

"నాన్నా నాన్నా" అని అరిచింది యువతి. తండ్రి అమాంతంగా జర్మన్ సైనికుడి మీదపడ్డాడు. ఆమె చెయ్యివొదిలేసి ముసలాడిముఖంమీద ఒక్క గుద్దు వేసేసరికి అంతదూరాన పోయిపడ్డాడు. యువతి తప్పించుకు పారిపోయేలోగా గిర్రున వెనక్కి తిరిగి చేతుల్తో చుట్టేశాడు. బలంకొద్దీ సైనికుడి ముఖాన యువతి గుద్దింది. "జర్మన్ సైనికుడు ముద్దు అడిగితే ఇదేనా నీ మర్యాద? ఫలితం అనుభవిస్తావులే" అని క్రూరంగా నవ్వాడు. బలంకొద్దీ ఆ యువతి చేతులు వెనక్కి విరిచిపట్టుకుని జరజరా పక్కగదిలోకి ఈడ్చుకుపోతున్నాడు. తల్లి అడ్డంవస్తే ఒక్క తోపు తోసేసరికి గోడకివెళ్ళి కొట్టుకుంది.

"హాన్స్ ! హాన్స్ ! ఏం పని యిది ?" అని స్నేహితుడు కేకలు పెట్టాడు. "కోరియాసుకో" అని జర్మన్ సైనికుడు హాన్స్ హుంకరించాడు.

యువతి నోరుగట్టిగా నొక్కేవాడు చేత్తో, అరిచినా వినబడకుండా ముద్దుకి బదులుగుద్దు ఇచ్చింది యువతి. అదే తెచ్చిపెట్టింది ఈ మువ్వ.

తిరిగి వెళ్ళిపోతూ ఇంకా మూలపడి మూలుగుతున్న ముసలాణ్ని, గోడకి అంటుకుపోయి గజగజ వొణుకుతున్న ముసలమ్మనీ చూసి హాన్స్ నవ్వుకున్నాడు. "భయంలేదు. ఇదిగో ఈ డబ్బుతో కొత్తబట్టలు కొనుక్కో" అంటూ బల్లమీద డబ్బుతో ఉబ్బిన సంచీ ఒకటిపడేసి, టోపీ తగిలించుకుని "వెళ్దాంపద" అన్నాడు అక్కడే కూచున్న స్నేహితుడితో.

ముసలమ్మ తపీమని తలుపు వేసింది. గదిలో సోఫాలో కూతురు ప్రాణంలేని బొమ్మలాగా పడి వుంది.

* * *

మూడు నెలల తరవాత హాన్స్ మళ్ళీ ఆవూరు వచ్చాడు. ఆనాడు తనకి కోపం తెప్పించి తన కామానికి బలి అయిన యువతిని ఒకసారి చూసిపోవాలని పించింది. ఆమెకి ఏదైనా ఖరీదుగల కానుక ఇవ్వాలని తోచింది. ఎందుకని తోచిందో ఎవరు చెప్పగలరు ?

ఆ యింటిని ఇట్టే గుర్తుపట్టాడు. సాయం కాలం. ఆకాశం మబ్బులేకుండా నిర్మలంగావుంది. మోటార్ సైకిల్ దూరంగా విడిచి ముందుకినడిచాడు. కుక్క మొరిగింది. వినిపించుకోలేదు. తలుపుకొట్టకుండా తోసుకుని లోపలికి సూటిగావెళ్లాడు. ఆ యువతి చాకుతో బంగాళదుంపలు చెక్కుతీస్తున్నది. సైనికుడిని చూడగానే చివ్వునలేచి నిలబడింది. "ఎందుకు ?" అని ముఖంకేసి తేరిపారి చూసి అతన్ని గుర్తుపట్టి గోడప్రక్కకి నడిచి, పొడిచేట్లుగా కత్తి పైకెత్తి "నువ్వా ? రాక్షసుడా ! మళ్లా వచ్చావా సిగ్గులేక ?" అని అరిచింది.

"భయంలేదు. నిన్నేం చెయ్యను. చూడు నీకోసం ఒక చిన్న కానుక తెచ్చాను"

"తీసుకు ఫో. ముందు బైటికినడూ" అని ఎత్తిన చాకుతో బెదిరించింది.

"కత్తిదించు. తొందరపడకు. ఎందుకు నాతో భయం ?"

"నాకేం భయం లేదు" అంటూ యువతి చాకు కిందికి జారవిడిచింది. టోపీతీసేసి కుర్చీలో కూచుని కాలితో నేలమీది కత్తిని దగ్గరికి లాక్కుని "నీకు పని సాయంచెయ్యనా ? కొన్ని దుంపలు నేను తరగనా ?" అంటూ ఒక దుంప అందుకుని చెక్కుతియ్యటం సాగించాడు.

ఆ యువతి కదలకుండా గోడకానుకుని నిలబడింది. ముఖంలోనూ, కళ్ళల్లోనూ కోపం, రోషం, రోత.

"ఎందుకల్లా కొరకొరా చూస్తావ్ నాకేసి ? ఆ రోజు నేను నిషాలో తొందరపడ్డాను నీకేం అపకారంచేశాను ? ఎందుకంత కోపం ?"

అతనికేసి ఎగాదిగా చూసి "ఫో బైటికి" అని అరిచింది యువతి.

"అప్పుడేనా ? నా యిష్టంవచ్చినప్పుడు నేను పోతాను"

"అయితే మా నాన్న వెళ్ళి నీ మీద అధికారికి ఫిర్యాదు చేస్తాడు"

"ఎన్ని చేసినా బుట్టదాఖలే. ఫ్రాన్స్ ప్రజలతో పరిచయం చేసుకోమని అధికారి ఆజ్ఞ. సరేకాని నీ పేరేమిటే ?"

"అదంతా నీ కనవసరం. మర్యాదగా నడు అవతలకి" కోపంతో యువతికళ్లు మెరిసినయ్. ముఖం జేవురించింది. ఇంత అందం ఆమెలోవుందని ఇదివరకు హాన్స్ గుర్తించలేదు. ఆ స్త్రీయువతుల నాజూకూ, విలాసం ఆమెకి శోభనిస్తున్నయ్. ఆమె పంతులమ్మ అన్నమాట గుర్తొచ్చింది. అందుకే కాస్సేపు ఉడికించా లనిపించింది. వేళ్ళతో ఉంగరాలజుట్టు సవరించుకుంటూ, "మీ అమ్మ నాన్నా లేరా ?" అన్నాడు.

"పొలంలో వున్నారు."

"అయితే-నాకు భలే ఆకలిగావుంది. కొంచెం ఏమన్నా తినటానికీ తాగటానికీ ఇస్తావా ? ఊరికే వద్దులే. డబ్బిస్తాలే"

"ఇంట్లో ఏమీలేదు. ఉన్నది మాకేచాలదు. మా గుర్రాలూ, ఆవులూ, కోళ్లూ అన్నీ మీ కోసమేగా గుంజుకు పోయిండి ?" అంది కోపంగా.

"అన్నిటికీ డబ్బు ఇచ్చే తీసుకున్నాంగా ?"

"ఏం చేసుకుంటాం పాడుకాగితాలు ? నూరుకు తాగుతామా ? తిండి లేకపోయాక డబ్బు వుండి ఎందుకు ?" అంటుంటే కళ్ళలో నీళ్ళు తొణికినయ్.

"ఆకలేస్తోందా ?" అని ఆదుర్దాగా అడిగాడు హాన్స్.

"లేదు. ఏదో వొకటి తిని కాలం వెళ్ళదీస్తాం ఎల్లాగో బతకలేకపోతామా ?"

"నా మాట విను. నేను నువ్వనుకునేటంత చెడ్డవాణ్ని కాను. మాకు తినటానికీ తాగటానికీ కొల్లలుగా దొరుకుతోంది. ఈ మాటు చాలామంచి తినుబండారాలు తెస్తాను. ఏం ?"

"ఎవరిక్కావాలి నీ కానుకలు ? పో- నేను మాడిచస్తాను కాని ప్రాణంవుండగా నువ్వు తెచ్చే వాటిని వేలు వేసి ముట్టను"

"అల్లాగే. మాద్దాంగా" అని నవ్వుతూ గుడ్ బై అంటూ వెళ్ళిపోయాడు.

పదిరోజుల తరవాత జర్మన్ సైనికుడు హాన్స్ మళ్ళీ ఆవూరికి వెళ్ళటానికి వీలు కలిగింది. మునుపటి లాగే దభాలున ఇంట్లోకి అడుగుపెట్టాడు. ఈసారి ఆ యువతి తల్లిదండ్రు లిద్దరూ ఇంట్లో నేవున్నారు. తండ్రి బల్లముందు కూచున్నాడు. తల్లి పొయ్యిమీద ఏదో వండుతోంది. వాళ్ళిద్దరూ సైనికుడికేసి ఒక్కసారిమాసి మెదలకుండా వూరుకున్నారు. వాళ్లు ఇంట్లోలే నప్పుడు తను వచ్చివెళ్ళిన సంగతి కూతురు చెప్పేవుంటుంది. కళ్లు అప్పగించిమాస్తారే కాని ఒకళ్లూ నోరువిప్పరు.

చివరికి హాన్స్ "నేవొక మంచి కానుక తెచ్చాను" అంటూ పొట్లంవిప్పాడు. తేలికగా దొరకని తినుబండారాలు, ఖరీదుమండిపోయే పానీయాలు. వాటికేసిమాడగానే ముసలమ్మ నోరూరింది. కళ్ళలో ఇవన్నీ ఎప్పుడు అమాంతం తినేస్తానా అనే ఆత్రం మెరిసింది. సైనికుడు తన తెలివికి పొంగిపోయాడు. ముసలాడు మాత్రం వాటికేసి కోపంగా ఓర చూపులు విసురుతున్నాడు.

"ఆ రోజు నేను కొంచం దురుసుగా ప్రవర్తించినందుకు మన్నించాలి. మెదలకుండా వూరుకుంటే, మీరిద్దరూ అడ్డంరాకుండావుంటే నాకంత కోపం వచ్చేదికాదు. అంటూ సైనికుడు రాజీకి దిగుతుండగా యువతి ఎక్కణ్ణుంచో ఇంటికి తిరిగి వచ్చింది.

"ఎందుకొచ్చావ్ మళ్ళీ ? ఏమిటివన్నీ ?" అంటూ బల్లమీది పదార్థాన్నిటినీ ఒక్కట్లో పుట్లోసి "తీసుకుపో. ఎళ్లు అవతలికి" అని అవన్నీ సైనికుడి మొహాన పారేసింది.

"అమ్మాయ్ ! నీకేమైనా మతిపోయిందా ?" అంటూ తల్లి అడ్డంవచ్చింది. కిందపడ్డ పదార్థాలన్నిటినీ పోగుచేసింది.

"ఈ కానుక లేవీ నాకక్కర్లేదు" అంది యువతి తీవ్రంగా.

"నీ కక్కర్లేకపోతే పోనీ. ముసలాళ్ళకయినా పనికివస్తయ్ కదా" అన్నాడు నవ్వుతూ.

తల్లి తినుబండారలన్నీ పోగుచేసి ఆప్యాయంగా గుండెలకి అదుముకుంది. తిండిదొరకని యుద్ధకాలంలో వాటి విలువ అమూల్యం. ముసలమ్మ ఆ పొట్లాలని కళ్ళకద్దుకుంది. ఈ దృశ్యం మాసి యువతి భగ్గునమండి తొణికేకన్నీళ్ళతో "ఎంత సిగ్గుచేటు !" అని అరిచింది.

"అరుదైన సరుకులు కానుకగా తేస్తే అందుకోటానికి సంకోచం దేనికి ?" అంటూ కుర్చీలో కూలబడి సిగరెట్ వెలిగించాడు. మిగతా పెట్టెని ముసలాడికి అందించాడు. కొంచెం తటపటాయించి, తమాయించుకోలేక ఒకటి తీసివెలిగించి పెట్టె సైనికుడికి తిరిగి ఇవ్వబోయాడు. "అక్కర్లేదు. వుండనీ. నాకు బోలెడు దొరుకుతయ్." అంటూ గట్టిగా పీల్చి ఒక పొగనుబ్బుని ముక్కుల్లోంచి వొదిలాడు. "జరిగిందేదో జరిగింది. ఇకముందు మనం మంచిగా ఎందుకుండకూడదూ ? నేనీ వూళ్లో చాలా రోజులుంటాను. అప్పుడప్పుడువచ్చి చూసిపోతాను. మంచి తినుబండారాలు తెచ్చిపెడతాను. నేనంటే భయం దేనికి ? ఆ రోజు తొందరపడ్డాను. కాని ఇక ముందు మీ అమ్మాయినీ మిమ్మల్నీ ఎంతో గౌరవంగా చూసుకుంటాను. నన్ను కూడా మీరు స్నేహంగా చూడకూడదా ? నేను స్వభావంలో చెడ్డవాణ్ని కాను. యుద్ధంలో ఇల్లాంటివి జరుగుతునే

వుంటయ్. మీ అమ్మాయి స్నేహాన్ని నేను మన సారా కోరుతున్నాను" అని ముగించాడు హాన్స్.

"మా ఇంటికి మళ్ళెందుకు రావటం? మా దారిన మమ్మల్ని బతకనీ. వెళ్లు" అంది యువతి కోపంగా.

ఎందుకో అతనికే తెలియదు. శత్రువులమధ్య చిక్కుకున్న హాన్స్ మానవహృదయం మధురమైన మైత్రికోసం పలవరిస్తోంది. ఈ యువతి పేరు ఏనెట్. పెద్ద రూపసి అని ఆమెని కోరటం లేదు. తనలాగా నీలిరంగు కళ్లూ, ఒడ్డూ పొడుగూ, బలమూ వున్న స్త్రీలనే అతను ఇన్నాళ్లూ ఆరాధించాడు. కాని ఈ యువతి ఏనెట్‌లో ఏదో మాటలకి అందని ఆకర్షణ కనిపించి అతన్ని ముగ్ధుణ్ని చేస్తోంది. ఆ యింటికి మళ్ళీమళ్ళీ వెళ్లాలని మనస్సుకి ఎందుకు అని పిస్తున్నదో చెప్పలేకపోయాడు. ఏనెట్ కేసి తిరిగి తిరిగి చూస్తూ హాన్స్ వెళ్ళిపోయాడు.

తను కానుకగా ఇచ్చివచ్చిన పదార్థాలు ముసలాళ్ళిద్దరూ తీసేసివుంటారు. అనుమానం లేదు. కాని ఏనెట్ కూడా తింటుందా? తేరగావచ్చేవి జారవిడుచుకుంటారా ఎవరైనా? పైగా యుద్ధంలో క్షోభించి జాతికి వెన్నెముక విరిగింది. తనమీది కోపం వల్ల నోరూరించే పదార్థాలని తినకుండా వుండగల నిబ్బరం వుందా ఆ యువతిలో? ఎప్పుడూ ఆ యువతి నాజీ మనస్సంతా. ఇదివరకెవరూ తనని ఇంతగా ద్వేషించలేదు. స్త్రీలు తనకోసం పడి వచ్చేవారు. కోరిన స్త్రీ తనచేత చిక్కేదాకా వదిలే ఘటం కాదు హాన్స్. కాని ఈ యువతిలో కరుడు కట్టిన ద్వేషం అతనికో కొత్త అనుభవం ఇస్తోంది. ఆమగువ మనసులో ఈ పగలోంచి హఠాత్తుగా మమత అంకురిస్తే ఎంత బాగుండును అనుకుంటున్నాడు.

చాలా రోజులకి మళ్ళీ అటుకేసివెళ్ళే వీలు దొరికింది. మునపటికంటే అరుదైన, ఖరీదైన వస్తువులు మూటకట్టుకు తీసికెళ్లాడు. తండ్రీకూతురూ పొలంలోవున్నారు. ముసలమ్మ ఒక్కత్తే ఇంట్లో వుంది. అతని చేతులో మూటమాడగానే ముసలమ్మ మురిసిపోయింది. హాన్స్ చేతులోంచి అందుకుని వొణుకుతున్న చేతుల్తో మూట విప్పుతోంది. అతను తెచ్చిన అమూల్య వస్తువులు చూస్తుంటే ఆనందంతో కళ్లు తడసిపోతున్నయ్. "హా, హో హాన్స్! ఎంతమంచివాడివోయ్!" అంది ముసలమ్మ.

"ఇంతమాత్రానికేనా?" అంటూ కూచున్నాడు. ముసలమ్మ కిటికీలోంచి కూతురు వస్తోందేమోనని చూసింది. రావటంలేదని గ్రహించి ఒక గ్లాసునిండా మంచి బ్రాందీనింపి "తాగునాయనా" అని ఆప్యాయంగా అందించింది.

తిండిమీది మక్కువవల్ల ముసలమ్మ తనని మంచిచేసుకోవాలని ప్రయత్నించటం హాన్స్ గ్రహించాడు. కూతురుమాసి ఏమంటుందో అని బెరుకుగా వుంది ఆమెకి.

"మొన్న నేను తెచ్చినవి నచ్చినయ్యా?"

"అద్భుతంగా వున్నయ్. జన్మలో మరవగలనూ వాటి రుచి"

"అయితే ఈసారి ఇంకా మంచిసరుకులు తెస్తాను. మీ అమ్మాయికికూడా నచ్చినయ్యా?"

"పిచ్చిపిల్ల! అది వేలువేసి ముట్టలేదు. తిండి లేక మాడి చావనైనాచస్తాను కాని ఈ పదార్థాలు ముట్టుకోనని పట్టుపట్టింది"

"తెలివి తక్కువ. మూర్ఖం" అన్నాడు హాన్స్.

"నేనూ అదే అన్నాను. ఇల్లాంటి అరుదైన పదార్థాలు తినకుండా నోరు విగించుకోటం ఒట్టి వెర్రితనం" అంది తల్లి.

"నిజం. నిజం. ఈసారి ఇంకా మంచివి తెస్తాను" అంటూ లేచాడు హాన్స్.

తరవాత రాకపోకలు ఇంకా తరుచుగా సాగినయ్. హాన్స్ వచ్చినప్పుడల్లా ఏదో తెస్తునే వుంటాడు. ఆవేళ ముసలి దంపతులకి పండగ. కాని యువతిలో మార్పేమీ లేదు. లోపల పగసెగలు రగులుతునేవుంది. ఏనెట్‌ని ప్రసన్నం చేసుకోవాలని ఎన్ని ఎత్తులు ఎత్తినా, పాచికలు వేసినా ఫలితం కనబడలేదు. తనమీద ప్రీతి కలగకపోగా రోజులు గడిచిన కొద్దీ ఏనెట్‌కి రోత ఎక్కువవుతోందని హాన్స్ తెలుసుకున్నాడు. అతన్ని తృణప్రాయంగా చూస్తున్నది. ఆమె ప్రవర్తనకి ఒక్కొక్కప్పుడు ఉడికిపోయేవాడు. ఆ కోపంలో ఏనెట్‌ని చంపేసెయ్యాలనిపించేది. ఎందుకో తనంటే అంతరోత, అంత అంతులేని ద్వేషం?

ఒకరోజున పెళ్ళేసరికి యువతి ఒంటరిగా ఇంట్లో కనిపించింది. హాన్స్ రాగానే లేచి వెళ్ళిపోబోయింది. దారికి అడ్డంగా నిలబడి "ఎక్కడికి? ఆగు. నీతో మాట్లాడాలి" అన్నాడు హాన్స్.

"ఏమిటి మాట్లాడాలి. నేను అబలని. అసహాయస్థితిలో వున్నాను."

"బెదిరిపోకు. మరేం లేదు. నేనింకా కొన్నాళ్ళు ఈవూళ్ళోవుంటాను. ముందు ముందు ఇంకా గడ్డుకాలం వస్తుంది మీకు. నేను సాయపడతాను. మీ అమ్మగారు నన్నెంత ఆదరంగా చూస్తున్నారో? మీనాన్న ఆనాటి దెబ్బమరిచిపోయి ఎంత స్నేహంగావుంటున్నాడో? మరి నీకొక్కర్తెకే ఎందుకింత పగ నామీద? ఎన్నాళ్ళకీ నీ మనస్సుమారదేం?" అని బతిమాలుకుంటున్న కంఠంతో అడిగాడు.

"కారణం చెప్పనా?" అంటూ తొణికే కన్నీళ్ళతో గౌను మడతల్లో ఎదుగుతున్న పొట్టకేసి చేతుల్తో చూపించింది. పాలిన చెక్కిళ్ళమీద కన్నీరు జారింది.

హాన్స్ తలతిరిగిపోయింది. తన కళ్ళని తను నమ్మలేకపోయాడు. ఒక అపూర్వమైన ఆనందానుభవంలో మనస్సు సుడితిరిగిపోయింది. "నిజంగానా? తల్లివికాబోతున్నావా?" అన్నాడు కందుతున్న ముఖంతో. ఏనెట్ కుర్చీలో చతికిలపడి చేతులతో ముఖం దాచుకుంటూ గుండెబద్దలైపోయేట్లు వెక్కి వెక్కి ఏడ్చింది.

హాన్స్ ఒక అడుగు ముందుకి వేసి ఆమెని కౌగిట్లోకి తీసుకోవాలనుకున్నాడు. మెరుపులాగా చరాలున లేచి అతన్ని ఒక్క తోపుతోసి "నన్ను తాకకు. వెళ్ళిపో. వెళ్ళు. చేసింది చాలదా? నడూ బైటికి" అంటూ గదిలోంచి దూసుకుపోయింది.

ఒక్కడే అక్కడ కూలబడిపోయాడు. కదలేకపోయాడు. దారిపొడుగునా, బసలోనూ అదే ఆలోచన. చేతుల్లో ముఖం దాచుకుంటూ దీనంగా ఏడ్చినప్పటి ఆమె రూపం మనస్సులో హత్తుకుపోయింది. ఆమె లావెక్కిన నడుమూ, పాలిన చెక్కిళ్లూ, బరువెక్కిన నడకా కళ్ళలో మెదులుతున్నయ్.

ఆ ఎదిగే పొట్టలో తన శిసువే మెదులుతోంది. మెదడులో తుపాకి పేలినట్లుగా అయింది. అవును. ఏనెట్‌ని తనకి తెలియకుండా ప్రేమిస్తున్నాడు. ఆమె ద్వేషంతోపాటు తన ప్రేమ పెరిగిపోతోంది. అందుకే తన హృదయంలో ఏదో తీరని బాధ, తీయని బాధ. అందచందాలు అట్టే లేకపోయినా ఎందుకో ఆమెమీద తనకింత మక్కువ? ఆమెని తన చేతుల్లోకి తీసుకోవాలని, తన మాటల్తో లాలించాలని, కన్నీళ్ళతో బరువెక్కిన ఆ రెప్పలమీద మెత్తని ముద్దులు కురిపించాలని ఆరాటపడుతోంది అతని హృదయం. ఆమె అందమైన కళ్ళలో ఒక్కసారి ప్రసన్నదరహాసం మెరిసిపోతే తన ఆవేదన అంతా పటాపంచలు కాదూ?

ఒకరోజున రోడ్డుమీద ముసలమ్మ కనిపించింది. కట్టెలమోపు తీసుకుపోతోంది. పక్కగా వచ్చి మోటర్ సైకిల్ ఆపాడు. ముసలమ్మ ఉలిక్కిపడి, హాన్స్‌నిచూసి ఆగింది.

"ఆ సంగతి నాకు తెలిసింది" అన్నాడు మెల్లిగా.

ముసలమ్మ విస్తుపోతూ "నిజంగానా? నీకు తెలియకూడదని పట్టుదల" అంది.

"ఏనెట్ తనే చెప్పింది."

"నువ్వేగా ఈ ముప్పు తెచ్చిపెట్టింది!"

"ఇంతకిముందే ఎందుకు చెప్పలేదూ?"

"ఏం లాభంచెప్పి? సరేకాని ఈ మాటువచ్చేప్పుడు కాసిని కుట్టుకు నేసూదులు తెచ్చిపెడతావా? ఈ యుద్ధంలో అన్నిటికీకరువే" అంది ముసలమ్మ.

"ఓ అల్లాగే. రేపే తెస్తాను. ఆదివారం మాకు ఖాళీ" అంటూ వెళ్లిపోయాడు.

చీకటి పడుతున్నది. ఎప్పటికంటే పెద్దమూట పట్టుకుని హాన్స్ లోపలికి వచ్చాడు. ముసలాయన ఏదో పాతపత్రిక తిరగేస్తున్నాడు. ముసలమ్మ వంటచేస్తోంది. ఏనెట్ ఏదో అల్లుతోంది. "ఇదిగో మీకు కావల్సినవన్నీ తెచ్చాను, మంచి సూదులూ, ఫూలూ. తాగటానికి షాంపేన్‌కూడా తెచ్చాను" అన్నాడు హాన్స్.

"నాకేమీ అక్కర్లేదు" అంది ఆమె.

"ఏం ఎందుకనీ? మన పాపాయికి బుల్లి మేజోళ్ళు అల్లరాదూ?"

"నిజమేనే" అని దీర్ఘాలుతీస్తూ తల్లి షాంపేన్ సీసాకేసి రెప్పవాల్చకుండా చూసింది.

"మాటలో ఏముందో చెప్పవా? ఏం చెప్పాలో తెలియకుండావుంది" అని ఆమెకేసి తిరిగి "ఆ రోజు నేనుచేసిన పనికి సిగ్గుపడుతున్నాను. అది పూర్తిగా నా తప్పుకాదు. పరిస్థితులన్నీ అల్లా తోసుకొచ్చినయ్. నన్ను క్షమించవూ?" అని దీనంగా అడిగాడు హాన్స్.

కోపంతో ఒక్కసారి చురచుర చూసింది అతనికేసి. "అసంభవం. నాజోలికి రాబోకు. నన్ను సర్వనాశనంచేసింది చాలదా? నాదారిన నన్ను బతక నివ్వరాదా?"

"నేనేం అపకారం చేశానూ? తండ్రి కాబోతున్నానని నా కెంతో గర్వంగావుంది. ఆ సంగతి విన్నప్పట్నుంచీ నాలో ఏదో గొప్ప మార్పువచ్చేసింది."

"గర్వంట. సిగ్గులేకపోతే సరి మొహానికి!" అని క్రూరంగా అంది.

"మన పాపాయిని భద్రంగా కాపాడు."

"నీకు నోరెల్లావస్తోంది ఇల్లా మాట్లాడటానికి?"

"నిజంచెబుతున్నాను. నామాటవిను. నా మనస్సంతా నీతోనే నిండిపోయింది. ఆరు నెలల్లో యుద్ధం ఆఖరవుతుంది. అప్పుడు నిన్ను పెళ్ళిచేసుకుంటాను"

"నువ్వా? నన్నా?" అని ఆశ్చర్యంగా అరిచింది ఆమె.

"అవును. నిన్ను ప్రేమిస్తున్నాను."

"ప్రేమ...ప్రేమ" అంటూ బిగ్గరగా వికటంగా నవ్వటం మొదలుపెట్టింది. కళ్ళల్లోంచి నీళ్ళు జలజల రాలుతున్నాయ్. తల్లి ఇది విని గబగబా వచ్చి "ఏంలేదు. దానికీ మధ్యమధ్య ఇల్లా హిస్టీరియా వొస్తూవుంటుంది" అని సద్ది చెప్పింది.

క్షణంలో ఆమె తెప్పరిల్లి, సంబాళించుకోగలిగింది.

"మన పెళ్ళి నిశ్చయం చేసుకోటానికే షాంపేన్ సీసా తెచ్చాను" అన్నాడు హాన్స్ జర్మన్ భాషలో "నువ్వు తల్లివి కాబోతున్నావని వినేదాకా నీ మీద నాకున్న ప్రేమని గుర్తించలేకపోయాను. ఆ నిమిషంలో గ్రహించగలిగాను. మొదటినించీ నిన్ను నేను గాఢంగా ప్రేమిస్తూనే వున్నాను"

"ఏమిటే అతననేదీ?" అంది తల్లి. "ఏదో చెత్త వాగుతున్నాడు" అంది ఏనెట్.

ముసలాళ్ళిద్దరూ వినాలని ఫ్రెంచిభాషలో అందుకున్నాడు హాన్స్ "మాకూ ఇల్లూ వాకిలీ, పొలం తోటా వున్నయ్. నాభార్యవైతే నీకే కొరతావుండదు. మా ఇంట్లో టెలిఫోనూ, రేడియో, కారూ వున్నయ్, నేను ఓ కారినికాను. మా నాన్నకి చుట్టుపక్కల బోలెడు పలుకుబడి."

"నా సుఖానికేం?" అంది వెటకారంగా.

తండ్రి నోరు విప్పాడు. "ఈయుద్ధం మాఒక్క కొడుకునీ పొట్టన పెట్టుకుంది. అమ్మాయితప్ప మాకెవరున్నారు? దాన్ని నిమిషంకూడా విడిచివుండలేం" "వీరల్లా అంటారని నాకు తెలుసు, పోనీ నేనే ఇక్కడవుండిపోతే?" ఏనెట్ అతనికేసి నిప్పులు చెరిగే చూపు విసిరింది.

"నిజమేనా నీ మాటలు?" అంది ముసలమ్మ.

"నిజం మా తమ్ముడు ఇంటిదగ్గర పెద్దవాళ్ళని కనిపెట్టుకుని వుంటాడు. నేనిక్కడే వుండిపోతాను. ఈ దేశం వొదల బుద్ధికావటంలేదు. నా బలమూ తెలివీ ధారపోసి మీ పొలంలో బంగారం పండిస్తాను. నాలాటి పడుచువాళ్లు పూనుకుంటే సుక్షేత్రంగా మారుతుంది మీబీడు." ముసలిదంపతులు ఒకళ్ళ మొహం ఒకరు చూసుకుంటున్నారు. వాళ్ళు పొలంలో హాలంపట్టే బలంకల యువకుడికోసమే కలవరిస్తున్నారు! కొడుకుపోయిన దగ్గర్నుంచీ వాళ్ళకి ఇదే దిగులు. ఇటువంటి అల్లుడు దొరకటం వాళ్ళకి వరప్రసాదం. "అయితే బాగా ఆలోచించుకో తల్లీ! కుర్రాడు బుద్ధిమంతుడు" అంది ముసలమ్మ.

"నువ్వు మాట్లాడబోకు" అని గట్టిగా అరిచింది ఏన్నెట్. అతనికేసి తిరిగి "నేనిదివరకే ఇంకో యువకుణ్ణి ప్రేమించాను. పెళ్ళికూడా నిశ్చయమయింది. అతను యుద్ధంనించి తిరిగిరాగానే మా

పెళ్ళి. నీకున్న బలం, అందం అతనికి లేవు. కాని అతని మొహంలో మెరిసే తెలివితేటలూ, అతని ప్రతి కదలికలో తొంగిచూసే సంస్కారం నేను ఆరాధిస్తున్నాను. జంతువును నేనెన్నడూ మెచ్చుకోలేను. నేనతన్నే మనసారా ప్రేమిస్తున్నాను" అని నిబ్బరంగా అనేసింది.

అతని మొహంమీద నల్లటినీడ పాకింది. "ఇప్పుడెక్కడున్నాడు?" "ఇంకెక్కడా? మీ జర్మనీలో బందీగావున్నాడు. నువ్విక్కడ తెగ మెక్కి బలుస్తుంటే అతనక్కడ ఆకలికి చిక్కి శల్యమై పోతున్నాడు. ఎన్నిసార్లు చెప్పాలినీకు? ఇంత మూర్ఖం ఏమిటి? నేను నిన్ను ఎంతగా ద్వేషిస్తున్నానో ఇంకా తెలుసుకోలేవా? క్షమించటం అసంభవం. నిన్ను ప్రేమించటం కలలోమాట" అని కొంచెం ఆగింది. ముఖం దుఃఖంతో వివర్ణమయిపోయింది. "అతను నన్ను క్షమిస్తాడనే నమ్మకముంది నాకు. కాని నువ్వు ఎరచూపిన కానుకల వలలోపడి లొంగిపోయాననుకుంటాడేమోనని నాగుండెమండిపోతోంది. దుబ్బుజుట్టూ, ఒడ్డూ, పొడుగూ, నీలపుకళ్లూ అన్ని విధాలా నన్ను గుర్తుకి తెచ్చే నీ శిశువుమూలాన మాజీవితం ఎంత దుర్భరం అవుతుందో? భగవంతుడా! ఎందుకు నాకీబాధలు?" అంటూ వంటింట్లోంచి బైటికి వెళ్ళిపోయింది. ముగ్గురూ కొంచెంసేపు మౌనంగా కూచుండిపోయారు. హాన్స్ విచారంగా షాంపేన్ సీసాకేసి చూశాడు. నిరాశతో ఉసూరుమంటూ లేచాడు. సాగనంపటానికి ముసలమ్మకూడా లేచింది, గడప దాటుతుంటే మెల్లిగా "నిజంగా అమ్మాయిని పెళ్ళిచేసుకుంటావా?" అని అడిగింది.

"అక్షరాలా నిజం. నేను గాఢంగా ప్రేమించాను"

"నువ్వు ఇక్కడే వుండిపోవటం నిజమేనా?"

"మాట ఇస్తున్నాను."

"అయితే ఇవంతా నీదేనాయనా! ముసలాయన ఉన్నన్నాళ్ళు ఉండరు కదా! ఆం యేమిటో! దానికెంతతోస్తే అంతే, ఆ కుర్రాడు మా కెవ్వరికీ ఇష్టంలేదు. మా అమ్మాయివుండగా దానిమాటకి అడ్డుచెప్పనివ్వలేదు. ఇష్టంలేకపోయినా తల ఆడించాం. ఇప్పుడంతా తారుమారయిపోయింది."

"సొంతపొలం అమ్ముకోటం అంటే ప్రాణంపోయినట్లే అనిపిస్తుంది."

"నిజం చెప్పావు నాయనా! మళ్ళీ దబ్బున రా" అని అతని వీపుమీద చెయ్యివేసి వీడ్కోలు చెప్పింది.

ముసలాళ్ళు తన పక్షమే మొగ్గుతున్నారు. కాని ఆమె ఇంకో మనిషిని ప్రేమించటమే చిక్కు అయిపోయింది. అయినా అతను ప్రస్తుతం ఖైదీ. అతను విడుదలైరాకముందే ఆమెకి పురుడు రావచ్చు. శిశువుకలిగాక ఆమెలో ఏం మార్పు వస్తుందో ఎవరు చెప్పగలరు? అదొక్కటే అతని ఆశ. కాలానికే వొదిలిపెడదామనుకున్నాడు ఈ సమస్య. తేలేదాకా ఓపిక పట్టాలి. దారిపొడుగునా ఆమె సంస్కారాన్ని పొగడుకుంటూ తనని తనుతిట్టుకున్నాడు. కొరడా దెబ్బల్లాటి ఆమె మాటలవల్ల బాధతోపాటు ఎందుకో అతనికి ఆనందంకూడా కలిగింది.

వారాలు గిర్రున తిరుగుతున్నయ్. పై అధికారి చాలామంచివాడు. సైనికులని ఊపిరిసలపకుండా పనిచేయించే రకంకాదు. జర్మన్ విమానాలు ఇంగ్లండు దేశాన్ని ధ్వంసంచేస్తున్నయ్యనీ, విర్రవీగే బ్రిటీషు ఓడలు జర్మన్ జలాంతర్గాముల ధాటికి తట్టుకోలేక ఒకటి తరవాత ఒకటి పుటుక్కున మునిగిపోతున్నయ్యనీ, కొద్దిరోజుల్లో యుద్ధం అంతమైపోతుందనీ వార్తలు వస్తున్నయ్. వసంతకాలంవచ్చేసరికి జర్మన్ సైనికులు జగత్తంతటికీ అధిపతులౌతారనే విశ్వాసం నిషాలాగా తలకెక్కుతోంది. హాన్స్ తండ్రికి ఉత్తరం రాశాడు. తను ఒక ఫ్రెంచి యువతిని పెళ్లాడదలుచుకున్నాననీ, తన వాటాకివచ్చే ఆస్తి తమ్ముడికి అమ్మేస్తాననీ, తను ఫ్రాన్సులోనేవుండిపోవాలనుకుంటున్నాననీ రాశాడు. క్రమంగా ఏసెట్ తండ్రికూడా హాన్స్‌మీద మంచి గురికుదిరింది. కొత్త యంత్రాల సాయంతో పొలాన్ని బాగుచేసే విషయం ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకునేవాళ్ళు. ముసలమ్మ అతన్ని ఆప్యాయంగా ఆదరిస్తూ విందులకి ఆహ్వానిస్తోంది. కాబోయే అల్లుడనే ధోరణకొద్దీ అతనికి జీన్ అనే ముద్దుపేరుపెట్టి పిలుస్తోంది ముసలమ్మ.

కాని ఆమెలోమటుకు ఏసంకూడా మార్పు లేదు. ఆమెలో రోత, ద్వేషం, ఏవగింపూ రోజు రోజూ పెరిగిపోతున్నయ్. అతన్ని నోటితో ఎన్నడూ పలకరించదు. అత నేదైనా అడిగితే ముభావంగా ముక్తసరిగా రెండు ముక్కలు మాటాడి గదిలోంచి వెళ్ళిపోతుంది. ఆమె ముఖంలో గంభీరసౌందర్యం నానాటికీ మెరిసిపోతోంది. నెలలునిండిన ఆమె రూపంలో హుందాతనంతో కూడిన కొత్త సోయగాన్ని చూస్తూ హాన్స్ పరవశుడవుతున్నాడు.

ఒకరోజున తొందరగా హాన్స్ మోటార్ సైకిలు మీదపోతున్నాడు. ముసలమ్మ చెయ్యి ఊపిపిలిచింది. ఆగాడు. "ఏమిటి సంగతి?" అని ఆత్రంగా అడిగాడు.

"అతను చనిపోయినట్లు కబురు తెలిసింది"

"ఎవరూ?" "అతనే అమ్మాయి ప్రేమించిన బడిపంతులు"

ఒక్కసారి హాన్స్ హృదయం ఎగిరిగంతు వేసింది. ఇంకేం? ఇక తనదారిలో అడ్డంకులు లేవు. ఇక తన కోరిక నెరవేరి తీరుతుంది అనుకున్నాడు.

"ఏనెట్ చాలా దిగులుపడుతోందా?"

"లేదు. కన్నీటి చుక్కయినా రాల్చ లేదు. పోనీ పాపం అని నేను ఓదార్చబోతే కరిచేట్లుగా మీదికొచ్చింది. ఇవాళ నువ్వు కంట పడితే నీప్రాణం తీసేస్తుంది"

"అతని చావుకి నేను బాధ్యుణ్ణా? నామీద కోపం ఎందుకూ? నేనేంచేశానూ?"

"యుద్ధ ఖైదీల శిబిరంలో తిరుగుబాటు రేగిందట. ఖైదీలకి తిండిపెట్టక మాడిస్తే తిరగబడ్డారుట. చివరికి నాయకుల్ని కాల్చి చంపేశారుట. అందులో అతనూ వున్నాడుట."

హాన్స్ మౌనంగా విన్నాడు. "కొన్నాళ్ళ పాటు దాని కంటపడకు, కొంచెం ఈ దెబ్బనించి తేరుకోనివ్వు. అన్ని విషయాలూ నెమ్మదిగా దానితో మాట్లాడుతాను. నేను రాసిన ఉత్తరం చూసుకున్నాక ఇంటికి వద్దువుగానిలే. తొందర పడితే అసలుకే మోసం" అంది ముసలమ్మ.

"తప్పక రాస్తావు కదూ?" "ఎందుకు రాయనూ? మా ఇద్దరికీ ఈ సంబంధం ఇష్టమే. ఈ పరిస్థితుల్లో నీకంటే మంచి వరుడెక్కడ దొరుకుతాడు? అందులో, కొద్ది రోజుల్లోనే పాపాయి కూడా వస్తుంటే!"

"మగపిల్లాడు కావాలని కోరుకున్నాను" అన్నాడు హాన్స్.

'మేమూ అల్లాగే అనుకుంటున్నాం' అని నవ్వుతూ వెళ్ళిపోయింది ముసలమ్మ.

౨

పదిరోజులు గడిచి పోయినయ్. ముసలి దంపతులుకూడబలుక్కున్నారు. భోజనాలముందు తల్లి జంకుతూ ఇల్లా అంది "మొన్న ఉత్తరం రాశాను. హాన్స్ రేపొస్తాడు."

"ముందుగా చెప్పావు. సంతోషం. గదిలోంచి బైటికిరానేరాను" అంది ఏనెట్ కోపంగా.

"ఈ వెర్రిమాటలిక కట్టిపెట్టు. పరిస్థితులని బట్టి మారకపోతే ఎల్లాగే తల్లీ? అతనెల్లాగో పోనే పోయాడు. హాన్స్ నువ్వంటే ప్రాణం విడుస్తున్నాడు. మనిషైనా అందవికారా? ఏ పడుచుదైనా ఎగిరి గంతేసి చేసుకుంటుంది. అతను అంపెగావుండి మన పొలం బాగుచేసి బంగారం పండిస్తాడు. ఎంత సేపూ గడిచిపోయినవే తవ్వుకుంటే, పాత సంగతులే పట్టుకు వేళ్లాడితే, ఎల్లాచెప్పూ?" అని తల్లి నచ్చచెప్పబోయింది.

"అనవసరంగా ఎందుకమ్మా నీకీ కంఠశోష? నా పొట్ట నేను పోసుకోగలను. అతను నా ప్రబల శత్రువు. అతన్ని ఎల్లా పెళ్లాడమంటావు? అతని పొగరుమోస్తే నాకు అరికాలిమంట నెత్తికొస్తుంది. అతన్ని చంపినా నాకసితీరదు. నన్నెల్లా బాధించాడో అల్లా బాధిస్తాను. నాగుండెల్లో ఎటువంటి గాయం చేశాడో అతని గుండెల్లోనూ అంతటి గాయాన్ని చేస్తేకాని నామంట చల్లారదు" అని ఉద్రేకంగా అరిచింది.

"ఎందుకమ్మా అల్లా ఆవేశం తెచ్చుకుంటావు? నిదానంగా ఆలోచించు" అని తండ్రి అందుకున్నాడు.

"జీన్‌మీద ఎందుకే నీకింత కోపం? ఆ రోజు నిన్ను బలాత్కారంచేశాడే అనుకో. అప్పుడు నిషాలోవున్నాడు. అడ్డంపెడితే మీ నాన్నని

కొట్టాడు. ఆ దెబ్బకి నెత్తురుకరదలు కట్టింది. కాని ఆయన అవన్నీ మరచిపోలేదే! అతనంటే ఆయన కిప్పుడు ఎంత ప్రేమనుకున్నావ్ ?"

"ఆ సంఘటనని నేనెప్పుడో మరిచిపోయాను. కుర్రాడికేం ? నిక్షేపంలాటి సంబంధం!" అని తాళం వేశాడు తండ్రి.

"అంతగొప్పశక్తి నాదగ్గర లేదు. అవమానాలని అంత తేలిగ్గా మరచిపోవటం నీదగ్గరే నేర్చుకోవాలి" అని చురక వేసింది కూతురు వెటకారంగా నవ్వుతూ.

"ఎవరైనా నవ్విపోతారు, ఊరుకో. చేసిన తప్పు దిద్దుకున్నాడుగా పాపం. మనకోసం ఎన్నెన్ని కొని తెచ్చాడు! మీ నాన్నకి ఎన్ని సిగరెట్లు తెచ్చి పెట్టాడు. అతను ఆదుకోకపోతే ఈపాటకి మలమల మాడిపోయేవాళ్ళమే!" అని తల్లి మళ్ళీ హాన్సని వెనకేసుకొస్తూ అన్నది.

"నీకు అభిమానమనేది లేశమైనా వుంటే అవన్నీ అతని మొహానవేసి కొట్టేదానివి" అంది కూతురు.

"పెద్ద చెప్పొచ్చావులే కబుర్లు. నువ్వూ తిన్నావుగా"

"లేదు. లేదు."

"మనింట్లోవున్న సరుకులన్నీ అతను తెచ్చినవేగా. అందరితోపాటు నువ్వూ అవే నీకు తెలియకుండా తిన్నావు"

"తిన్నది నేనుకాదు. నాలోవున్న రాక్షసుడు తిన్నాడు. ఎంత తిన్నాతీరని ఆకలితో తిన్నాడువాడు" అంది తడిసిన కళ్ళతో.

"అదంతా నాకెందుకూ ? నువ్వూ తిన్నావా లేదా ?"

"సిగ్గుతో సగంచచ్చి, ఏడుస్తూ విధిలేక తిన్నాను. ముందు విమానాలతో, టాంకులతో మన బలాన్ని నాశనంచేశారు. బానిసలమైనాక ఆకలి చిచ్చుతో మన ఆత్మల్నికూడా ధ్వంసం చేస్తున్నారు."

"ఉద్రేకపడి లాభమేమిటి చెప్పు ? చదువుకున్నదానివి. అన్నీ తెలిసినదానివి. గతాన్ని మరిచిపోవాలి. పరిస్థితులననుసరించి నడుచుకోవాలి." అని తల్లి చేసిన హితబోధ వినికూడా ఏనెట్ నిమ్మకి నీరెత్తినట్లు కూచుంది.

*　　　*　　　*

మర్నాడు హాన్స్ వచ్చాడు. ముందుకూడ బలుకున్న ప్రకారం ముసల్ళిద్దరూ ఏదో వంక చెప్పి ఆ సమయానికి ఇంట్లోలేకుండా ఎక్కడికో వెళ్లారు.

అతనికేసి మౌనంగా చూసింది ఆమె.

"నన్ను చూసి పారిపోలేదేం ?" అని పలకరించాడు చిరునవ్వుతో.

"కూచో నీతో మాట్లాడాలి" అంది ఏనెట్. టోపీతీసి, కోటువిప్పి కుర్చీదగ్గరికి లాక్కున్నాడు. ఈ మాత్రం ప్రసన్నంగా పలకరించినందుకే అతనికి బ్రహ్మానందంగా వుంది.

"మాఅమ్మా నాన్నా నిన్ను పెళ్ళిచేసుకోమని తొందర పెడుతున్నారు. నీ కానుకలవల్ల వాళ్ళని తేలిగ్గా బుట్టలో వేసుకున్నావు. కాని నేను ఒప్పుకోను. నిన్ను ద్వేషించేటంతగా ఈ సృష్టిలో ఇంకే వ్యక్తినీ నేను ద్వేషించటంలేదు." అని స్పష్టంగా చెప్పేసింది.

"కాని నేను నిన్నే ప్రేమిస్తున్నాను. నీ అందాన్ని, నీ సంస్కారాన్ని నేనెంత ఆరాధిస్తున్నానో చెప్పలేను. ఇప్పుడు మన మధ్య అవరోధాలుకూడా తొలగిపోయినయ్ కదా! అతను చనిపోయాడని విన్నాను"

"ఆ సంగతి ఎత్తకు." అని వెర్రిగా అరిచింది ఆమె ఉలిక్కిపడి.

"అతని మరణానికి చాలా చింతిస్తున్నాను"

"మీజర్మన్‌లే కదా అతన్ని కాల్చిచంపింది?" అంది శోకతొక్కిన త్రాచులాగా.

"నేను కాదుగా ? ఆత్మీయుల్ని పోగొట్టుకుంటే మనస్సు చాలా బాధపడుతుంది. కాని కాలమే అన్ని దుఃఖాలనీ మరిపిస్తుంది. ఆ తరువాత అయినా మనిద్దరం సుఖంగా పెళ్ళిచేసుకుని మన చిన్న పాపాయితో హాయిగా కాలంగడపవచ్చు"

"అసంభవం! ఇంతమందబుద్ధి మీ జర్మన్‌దేశీయుల్లోనే కనిపిస్తుంది. ఈ శిశువు నాశాక మాయని మచ్చ అని గ్రహించవేం నువ్వు? ఈ కళంక

చిహ్నంతో నేను నలుగురిలో ఎల్లా తలఎత్తుకోగలను? వాలో ప్రేవహించి రక్తం ప్రవహిస్తున్నంతవరకూ నేను నిన్ను పెళ్లాడటం జరగదు. నిన్నొకక్కటే కోరు కుంటున్నాను. నామీద నీకేమైనా దయవుంటే ఇక్కణ్నుంచి ఈ క్షణమే వెళ్ళిపో. మళ్ళీ నీ ముఖం చూపించకు. వెళ్ళు."

"ఎల్లా వెళ్ళను? కలగబోయే శిశువునాది, నాకొకావాలి"

"తప్ప తాగి ఒళ్ళుతెలియక చేసిన పాపానికి ఫలితం ఈ శిశువు. దీనితో నీకేం పని?"

"చెప్పినా తెలుసుకోలేవు నువ్వు. శిశువు పుట్టకుండానే నాకళ్లు తెరిపించాడు. ఇన్నాళ్ళ నించీ నిన్ను ప్రేమిస్తున్నాననే విషయం నువ్వు తల్లివి కాబోతున్నావని విన్న నిమిషంలో తటాలున మెరిసించి. అప్పటినించీ నాదృష్టి మారిపోయింది. వాడికోసమే బతుకుతున్నట్లు, వాడు లేకుంటే జగత్తే లేనట్లు—ఏవేవో కొత్త అనుభవాలతో మనస్సు ఉక్రూతలూగుతోంది." అని హాన్స కొంచెం ఆగాడు.

ఈ మాటలు వింటుంటే ఆమె కళ్ళలో ఒక వింత వెలుగు తళుక్కుమన్నది. విజయోత్సాహం ఆమె కళ్ళలో, పెదవులమీది నవ్వులో చిత్రంగా మెరిసింది.

"పుట్టబోయే పసివాడిమీదే నా పంచ ప్రాణాలు. వాడిమీదే అ స్తమానం నాఆలోచలనన్నీ. వాడిని గురించే నా కలలన్నీ" అన్నాడు హాన్స.

"మగపిల్లడే కావాలన్నమాట!" అంది ఏసెట్ పరిహాసంగా.

"కొడుకే కావాలి నాకు. వాడికి ఎన్నో ఆటలూ, పాటలూ, కబుర్లూ, కథలూ నేర్పుతాను. వాణ్ని గొప్ప వీరుడుగా తయారుచేస్తాను; వాణ్ని చూసుకొని నేనెంతో గర్వపడతాను"

అతనికేసి రెప్పవాల్చకుండా చూస్తోంది ఏసెట్. కళ్ళలో కరుణలేని కఠినమైన చూపు. మనస్సులో ఏదో భీకరమైన ఆలోచన మసకగా మెసులుతోంది. అతన్నుమటుకు పొళ్లుమరిచిపోయి మాట్లాడేస్తున్నాడు. ఇంతగా నేను వాణ్ని ప్రేమిస్తుంటే కొంత కాలానికైనా నీకు వాడిమీద మమత ఏర్పడదా? వాడూ, నువ్వూ, నేనూ, ఈ యింట్లో, ఈపాలాలమధ్య దివ్యంగా జీవించుదాం"

ఆమెనోట ఒక్క మాటయినా లేదు. అల్లాగే అతనికేసి చూస్తూ రాతిబొమ్మలాగా కూచుంది.

"పలుకే బంగారమై పోయిందే? ఎందుకింత కోపం నామీద?" అని దీనంగా అన్నాడు హాన్స.

ఆమె ముఖం జేవురించింది. పిడికిలి బిగబట్టి ఆవేశంతో వొణికే కంఠంతో "నువ్వు నా శత్రువివి. ఎప్పటి నా శత్రువువే. నేను నిన్ను ఎన్నడూ ప్రేమించలేను. నాదేశాన్ని దోపిడి చెయ్యటానికి విరుచుకుపడిన విరోధులతో నేనెన్నడూ రాజీపడను. ఎవరెలా చేసినా సరే. నేను మాత్రం నా ఆత్మకి ద్రోహం చేసుకోలేను. నిన్ను పెళ్లాడేటంతటి సిగ్గు చేటుపనికి నేనెన్నడూ పూనుకోలేను. నిన్నూ, నీవల్ల కలిగే శిశువునీ నేను విషంలాగా చూస్తాను. ఇవాళ మీరు గెలిచారు. మమ్మల్ని ఓడించారు. కాని అచిరకాలంలోనే మాదేశం విముక్తిపొందితీరు తుంది. ఆ తరుణాన్ని కళ్లారా చూడటంకోసమే నేను బతుకుతున్నాను. కొద్ది కాలంలోనే మీరు గ్రహిస్తారు మాలోరేగే ఆరని అగ్నిని! ఇక వెళ్ళు. నా మనస్సు మార్చటం బ్రహ్మతరంకాదు. నేను అనుకున్నంతా చేసితీరుతాను" అని నిప్పులు కురిపించింది.

హాన్స నివ్వెరబోయాడు. కొంచెంసేపటికి తెప్పరిల్లి "అయితే మంత్రసాని కుదిరిందా? పురిటి ఖర్చులు నేను భరిస్తాను" అన్నాడు.

"మా దురదృష్టాన్ని ఊరూనాడూ చాటుకుంటామా? మా అమ్మే దగ్గరుంటుంది"

"ఏదైనా ప్రమాదం వస్తే ఎల్లా?"

"ముందు నువ్వు నడూ బైటికి" అంది క్రూరంగా. హాన్స లేచి వెళ్ళిపోతున్నాడు. జాలిగా తలవంచుకుని నడిచి వెళ్ళిపోతున్న అతని రూపమూ, ఇందాకటినించీ అతని నోట్లోంచివచ్చిన మాటలూ— ఆమె మనస్సుని చివుక్కుమనిపించినయ్. అనుకోకుండా మెత్తబడుతోంది ఆమె రాతిగుండె.

"ఓ భగవంతుడా! శక్తిని ప్రసాదించవా నాకు?" అని వొణికే పెదవుల్తో వేడుకుంది.

అతను ఇల్లుదాటి తోటలోకి అడుగుపెట్టగానే ఏళ్ళతరబడి ఇంటిని కనిపెట్టుకునివున్న ముసలికుక్క మొరుగుతూ వెంబడించింది. దాన్ని మచ్చిక చేసుకోవాలని ఎంతప్రయత్నించినా లాభంలేకపోయింది. నిమురుదామని దగ్గరికివెళ్తే కోరలుబైటపెట్టి కరవబోతుంది. ఇవాళ చికాకులో, నిస్పృహలో మొరుగుతూ మీదికొచ్చే కుక్కని ఈడ్చి ఒక్కతన్ను తన్నాడు. కుంయ్యోమంటూ కుంటుతూ పొదలోకి వెళ్ళిపడింది ఆదెబ్బ విసురుకి.

"ఒట్టిపశువు. ఈ పశువుమీదా నాకు జాలి ?" అనుకుంటూ గోడనున్న అద్దంలో తన నీడకేసి చూచుకుంది ఏనెట్. తన నీడనిచూసి నవ్వుకుంది అది నవ్వుకాదు. పిశాచి వికటాట్టహాసం !

తరవాత పదిహేను రోజులదాకా అతనికి శిబిరంలో పనితో ఊపిరిసలపలేదు. ఆదివారం తీరిక చేసుకుని ఏనెట్ ఇంటికి బయలుదేరాడు సైనికుడు హాన్స్. మంచుపడుతోంది. మసకగా, నీరసంగా, వుంది పూరంతా. అడుగుపెట్టే సరికి "వచ్చావూ ? ఇన్నాళ్లూ తొంగిమాడనైనా లేదే ? ఏమైపోయావో అనుకుంటున్నాం" అంది ముసలమ్మ ఆత్రంగా, ఆశ్చర్యంతో.

"రావటానికి వసలేదు. మా పటాలం ఏ నిమిషానైనా మకాం ఎత్తేందుకు సిద్ధంగావుంది. ఉత్తరువులు రావటమే తరువాయి" అని సంజాయిషీ చెప్పుకున్నాడు హాన్స్.

"ఇవాళ ప్రొద్దున్నే పురుడువచ్చింది. మగపిల్లడు" అంది మురిసిపోతూ ముసలమ్మ.

అతను ఒళ్లుతెలియని ఆనందంతో ఒక్కగంతు వేశాడు. "ఆదివారం పుడితే అదృష్టం ! తల్లి ఎల్లా వుంది ?"

"పురుడు తేలికగానే వచ్చింది. అట్టే బాధపడలేదు. కులాసాగానే వుంది" చుట్టకాలుస్తూ కూచున్న ముసలాడు హాన్స్ ఆనందాన్ని చూసి ముచ్చటపడుతూ "మొదటిసారి తండ్రి అయినప్పుడు మనస్సుకెంతో ఆనందంగా వుంటుంది" అన్నాడు.

"అంతా నీ పోలికే. పట్టుకుచ్చులాంటిజుట్టు. కళ్లు అచ్చగా నీలాగే నీలంగా మెరుస్తున్నయ్. ఇంత ముద్దులు మూటకట్టే పాపని నేనెన్నడూ చూడలేదు. పెద్దయాక నీలాగే అందంగా వుంటాడు" అని మురిపెంగా ముచ్చటగా వర్ణించింది ముసలమ్మ.

"నా ఆనందం ఎల్లా వెల్లడించను ? మాటలు దొరకటంలేదు. ఒక్కసారి ఏనెట్ని చూడొద్దా ?" అని ఆత్రంగా అడిగాడు హాన్స్ గాలిలో తేలిపోతూ.

"తొందరపడకు. అంత ఆరాటమైతే ఎల్లా బాబూ ? పిల్లణ్ని ఎత్తుకొచ్చి నేనే చూపిస్తాలే" అంటూ లోపలికి వెళ్ళింది ముసలమ్మ.

"అరే. ఏమయిందీ ? అమ్మాయేదీ ? పిల్లవేడీ" అంటూ ఇల్లు ఎగిరేట్లు కేకలువేసింది ముసలమ్మ. అంతా కలిసి పిచ్చిగా ఇల్లంతా గాలించారు. దొడ్డి తలుపు తెరిచివుంది. "ఇది ఏం పిచ్చిపనిచేసి కొంప ముంచుతుందో ! అయ్యో ! ఏం పాడుపని తలపెట్టిందో నర్రా ! కొంప మునిగిందర్రా ! ఇంత మంచులో పచ్చి బాలింతరాలు బైటికివెళ్తే ఇంకేమైనావుందా ? ఏం పిచ్చిపట్టిందో దీనికి !" అంటూ ఆదుర్దాగా శోకాలు పెట్టింది.

"వెతుకుదాం పదండి" అంటూ అప్రయత్నంగా నదివైపుకి దారితీశాడు హాన్స్.

ఎదురుగా ఏనెట్ కనిపించే సరికి స్తంభించిపోయాడు హాన్స్. వొంటిమీద తడిసిన నీలంరంగు గౌను. బుజాలమీదికి తడిసినజుట్టు ముద్దలుగా పడుతోంది. ముఖంలో కత్తివేస్తే నెత్తురుచుక్క లేదు.

తల్లి అమాంతంగా వెళ్ళి కావిలించుకుని "అయ్యో నా తల్లీ ! తడిసి ముద్దయినావే ! ఏం పిచ్చిపనే ఇది" అంటూ ఆవురుమన్నది.

ఏనెట్ బదులు చెప్పకుండా హాన్స్వైపుకి తిరిగి "సరిగ్గా సమయానికే వచ్చావు నువ్వు. సంతోషం" అంది కసిగా.

"పిల్లాడేడీ ? ఏం చేశావే ?" అని గొల్లుమంది తల్లి.

"తరవాత ధైర్యాల చాలదని ఇప్పుడే తెగించాను. గుండెరాయి చేసుకున్నాను"

"ఏం చేశావే రాక్షసీ ?" అని అరిచింది తల్లి బుజాలుపుచ్చుని ఊపుతూ.

"ఏం చెయ్యదలుచుకున్నానో అదే చేసి వచ్చాను" అంది తొణుకూ బెణుకూ లేకుండా.

"నిజం చెప్పు" అన్నాడు తండ్రి పట్టరాని ఆక్రోశంతో

"నీళ్లలో ముంచాను. ప్రాణం పోయాక నదిలో వొదిలేసి వచ్చాను" ఆ మాట చెవినిపడగానే హాన్స్ బాణపుదెబ్బ గుండెల్లో తగిలిన మృగంలాగా ఒక్క అరుపు అరిచాడు. ముఖాన్ని చేతుల్లోకప్పుకుని తాగినవాడిలాగా పడుతూ లేస్తూ వెళ్ళిపోయాడు. వెనక్కి తిరిగి చూడకుండా.

పక్కమీద బోర్లపడుకుని ఏనెట్ వెక్కివెక్కి ఏడ్చింది. సంతతధారగా కట్టతెగిన కన్నీరు !

(సోమర్సెట్-మామ్ "అన్ కాంక్వర్డ్" అన్న కథకు అనువాదము)

సంధిగీత



శ్రీ రాంగోపాల్

ప్రాతిపదికగా, ప్రపంచ సంఘర్షణకి,
ప్రస్తుతం జరుగుతోంది, పెద్ద ఘర్షణ—
కోటి నక్షత్రాలు చూపిస్తా డొకడు,
కొడవలీ సుత్తీ ఎత్తంటా డింకోడు—
నక్షత్రాలు మ్రింగలేక
కొడవలి వంకని క్రుంగలేక,
కూడులేని సిపాయిలూ,
పత్తులేని పాపాయిలూ,
కోటానుకోట్లు కృశిస్తే యేం?
కూరగాయలై నశిస్తే యేం?
క్రొత్త పురుగులను పుట్టిస్తారు,
క్రొత్త పీడలూ సృష్టిస్తారు,
పస్తు పెడతారు, శాసిస్తారు,
క్రొత్త బస్తీలూ, సరి
క్రొత్త యాటల కుస్తీలూ,
సాగిస్తారు!
క్రొత్త క్రొత్త
ఇస్తోకులూ
వెలుస్తారు!
తమ్ముడూ—
కొమ్మెత్తు మళ్ళీ—
ఓం! ఓ!......
ఓహుం, ఓహూం,
ఓహాం, ఓహోం,
ఓహం, ఓం!......
ఆకాశా అకళించనీ,
ఆకాశాలే ఆవులించనీ,
అమాయకం నీ నాదం,
అంతులేని యీ వేదం!
వాళ్ళు మన నోళ్ళు
భవితవ్యపు కీళ్ళు,
వే వకాలతు వకీళ్ళు,
జీవితపు ముళ్ళు!
నీ కడుపు కేమిటి పాళమో,
నా నోటి కెప్పుడు తాళమో,
వాళ్ళకే తెలుసు!
చావకుండా తిండి జల్లి,
బ్రతకకుండా కట్లు కట్టి,
చావు బ్రతుకుల సంధి మానవ
సార మందురు, స్వేచ్ఛ యందురు,
వాళ్ళకేం తెలుసు!

పంజరం బంగారమైనా,
పగలు రాతిరి మేతలున్నా,
బయలు పైపై కెగరడానికే,
పక్షి గిజగిజలాడు నైజం
వాళ్ళకేం తెలుసు?

బండరాళ్ళలో, కొండలు సైతం,
చీల్చుకుంటూ, చెట్టయి వెలసే
విత్తు మహత్తూ, ఆత్మ వికసన
వేధా, చేతన విశ్వగాథా,
వాళ్ళకేం తెలుసు?

చెట్టుపిట్టల చైతన్యానికి
చివరి మెట్టూ, ఆటపట్టూ,
మనిషి యంటే మట్టి కాదని,
మనిషి యంటే పొట్ట కాదని
వాళ్ళకేం తెలుసు?

కామ్యమైనా, సామ్యమైనా,
మనిషికోసమె మతము లన్నది.
జిలుగు శవముల లెక్క కంటే
చీమ యొక్కటి చాలు నన్నది
వాళ్ళకేం తెలుసు!

తమ్ముడూ!
పూరించు శంఖం!
తాహ తెరిగిన తత్వపుంఖం!—
ఓం, ఓం,
ఓహం, ఓం,
ఓహం, ఓహం,
ఓహం, ఓం!—

ఆకలి మిగిలే ఆశలు దాటి,
అసలు మోసం యవనిక దాటి,
అధికారాలూ, అహంకారం,
అధిగమించే పథం మూదని—
తమ్ముడూ!
పూరించు శంఖం!

తరతరమ్ముల నివురు త్రోసుకు
తరుణతేజం మేలుకుందని,
తరతమమ్ముల తమసు చీల్చుకు
అరుణగిరి తత్వమని యందని—
తమ్ముడూ!
పూరించు శంఖం!

సాహిత్య మీమాంస :

"ప్రవాసం - ఊర్వశి"



'సు ర భి'

జూన్ భారతిలో "ప్రవాసం-ఊర్వశి" అనే కావ్యంపై శ్రీ పాట్లపల్లి సీతారామారావు గారు చేసిన విమర్శనం ఎక్కువభాగం ప్రాచీనాచారాలపై ఆధారపడి ఉంది. అందుకని, దాని కాపద్ధతిలోనే సమన్వయం చేసి, సమాధానం కుదర్చటానికి, ప్రయత్నిస్తున్నా. కనక సహృదయలోకం సార్ద్రంగా విషయాన్ని గ్రహించాలని, సవినయంగా మనవి చేస్తున్నా.

"వాగ్ధేనుర్దోగ్ధి (దుగ్ధ) ఏకంహి
రసం యన్ బాల (లాభ) తృష్ణయా
తేన నాస్య సమః సస్యా
ద్దుహ్యతే యోగి భిర్హియః"

అన్నారు భట్టనాయకులు

కావ్యరూపాన పరిణమించే వాక్కనే కామధేనువు ఏమీ యెరగని ఉపాసక కవి యనే దూడ యందు దివ్యమైన, సారభూతమైన, రసక్షీరాన్ని స్రవిస్తుంది. ఈ భావాన్నే ఆధారంగా తీసుకొని కుమార సంభవంలో, హిమాలయ వర్ణనంలో, కాళిదాసు,

"యం సర్వ శైలాః పరికల్ప్య వత్సం......
దుదుహుర్ధరిత్రీం"—అన్నారు.

కనక నే యోగులచే ప్రాణాయామక్రమంవలన పొందబడే బ్రహ్మానందరసంగూడ వాగ్రసంతో సమం కాజాలదు. సరస్వతీ ప్రసాదంవలన సముపలభ్యమయ్యే రసం యోగాభ్యాసంవలన పొందే రసం కంటె రమ్యం. పండజేసిన కసుగాయకంటే స్వయం పరిపక్వమైన ఫలం స్వాదుతరంగదా!
అన్నారు గదా, ధ్వన్యాచార్యులు

"సరస్వతీ స్వాదు తదర్థ వస్తు
నిష్యందమానా మహతాం కవీనాం
అలోక సామాన్య మభివ్యనక్తి
ప్రతిస్ఫురంతం ప్రతిభా విశేషం"

అంటే భారతి వస్తుతత్వాన్ని స్రవిస్తూ, మహాకవులకు అలోకసాధారణమై ప్రకాశించే ప్రతిభావిశేషాన్ని అభివ్యక్తీకరిస్తుందట! ఈ ప్రతిభయే లోకకల్యాణనిర్వహణసమర్థమై కావ్యరూపంలో ప్రసన్నమౌతుంది. ప్రతిభ అంటే అపూర్వవస్తునిర్మాణక్షమమగు ప్రజ్ఞ అని, "అభినవ గుప్తపాదు" లన్నారు. ప్రతిభావిశేషమంటే రసావేశ వైశద్య సౌందర్య కావ్యనిర్మాణ క్షమత్వమని వారే ప్రవచించారు. అందుకనే మునులుకూడా,

"కవేరంతర్గతం భావం—"

అని దాన్ని వివరించారు. దీన్ని బట్టిమా స్తే మహాకవి వొర్లించే ప్రతీవాక్కూ ప్రతిభాద్యోతకమై ఉంటుందని తెలుస్తోంది. మహోత్కృష్టమైన భావనా వేదిక మీద ఎలుంగురేకులా కూర్చొని, కవి నిర్మాణానికి పూనుకుంటాడని మన మనుకోవాలి.

కవి మనస్సు పాలకడలివంటిది. జగత్తు ఒక మందర పర్వతం. కామక్రోధాదులు వాసుకి మొదలగు రజ్జువులు. సంతోషం, విచారం, పడుచుదనం, ముసలిదనం, సౌఖ్యం కష్టం - క్రమంగా దేవతలు రాక్షసులూ అనుకోండి. ఈ దేవతలూ, రాక్షసులూ కలసి బాగా కడలిని పరవళ్లు తొక్కుతూ మధిస్తారు. ఉజ్జ్వలమైన వేదన బయలుదేరుతుంది. ఇలా తరచగా తరచగా అమృతం హాలాహలం లక్ష్మి, ఊర్వశి, కామధేనువు, కల్పకం మొదలగున వావిర్భవిస్తవి. అప్పుడా నటరాజ కవి హాలాహలాన్ని కంఠంలో అదిమిపెట్టి, అమృతాన్ని స్రవిస్తాడు లోకానికి వాగ్రూపంలో. వేదనని తానను భవిస్తాడు, లోకానికి చిమ్ముతాడు, వెన్నెలలను. అన్యదుర్లభమైన ఊర్వశిని తానారాధించుకుంటాడు.

శోభాహేతువైన లక్ష్మిని, లోకానికిస్తాడు. అతడు చంద్రమకుటుడు. ఫాలాక్షుడు కూడాను. అందుకనే కవి శివుడన్నారు విశ్వకవి రవీంద్రుడు. దీన్నిబట్టి వేదనలోనే అంటే అశ్రుపాతంలోనే మహాకవిత్వ మావిర్భవిస్తుందన్నమాట. దానికి ఋషి చక్రవర్తి వాల్మీకే తార్కాణం. అందులోనించే విశ్వజనీనమైన ప్రేమభావం పుడుతుంది. విశ్వాత్మకులా కవి ప్రేమైపోతాడు. అది కరుణంలో పర్యవసిత మౌతుంది. అందుకనే

"ఏకోరసః కరుణఏవ" అని అన్నాడు భవభూతి అయనా శివుడే కాబట్టి.

"మధురతమః కరుణయితి"—అని లోచనకారు లన్నారు.

లోకంలో అంతకు మిక్కిలి అందగత్తెలున్నారు. సుందరంగా ఉందంటే ఎవతెనైనా రంభలా ఉందంటాం. కాని ఊర్వశులు లేరు. ఊర్వశి ఒక్కతే. స్త్రీజాతి ఆదర్శమే ఆమె. అందమే ఆమె. ప్రేమే ఆమె. అందాలకందం. ఆభరణాలకాభరణం. వలపునకు వలపు. పరిధులకు పరిధి. ఎక్కడో స్వర్గ ద్వారంలో, దేహళిప్రాంతంలో వియోగ పాండురమైన కపోలాల్తో, ఘనసళిపరీతములై ముకురకపోలాలపై చిందులుత్రొక్కే చికురాలతో పూలను లెక్కిస్తూ కూచుంటుంది. అమ్మ అనే శబ్దం వినపడేటప్పటికల్లా సీతమ్మయే అమ్మని ఎలా అనుకుంటామో, ప్రేయసి అనేటప్పటికల్లా ఊర్వశి అని అనుకోవాలి. అలాంటి ఊర్వశిని కవితా నాయికగా తీసికొన్నారు కృష్ణశాస్త్రి. ఆయన హృదయాన్ని పంచుకొన్న రసస్వరూపిణి, ఆమె.

శృంగార రస సార్వభౌమత్వాన్ని ఋజువుచేస్తూ, విద్యాధరుడు "ఏకావళి"లో, "కామస్య సకల జీవలోకానంద కందళన హేతుతయా సర్వైః ప్రతి హృద్యతే ఇతి తన్మూలః పూర్వం నిర్దిష్టః శృంగారః" అని అన్నారు. శృంగార రసం సకలజీవలోకాన్ని ఆనంద పులకితం చేస్తుందని తాత్పర్యం. ప్రకటనానికి బలంగా, ఆనందవర్ధనులు ధ్వన్యాలోకంలో, "శృంగార ఏవ మధురః పరః ప్రహ్లాదనోరసః" అని అన్నారు. అది ఒక్కటే మధురమని, ప్రహ్లాదనజనకమని వారి యభిప్రాయము. దీనికే వ్యాఖ్యానాన్ని సమర్పిస్తూ లోచనకారులు "మధురోహి, శర్కరాది రసో వివేకినో వా స్వస్థస్య ఆతురస్య వా ఝడితి రసనాని పతితః తావదభిలషణీయ, ఏవ భవతి. తన్మయమితి" అని ప్రవచించారు. పంచదార నాల్కపైబడగానే, వివేకికీ, అవివేకికీ, స్వస్థునకు, ఆతురునకు, (ఎల్లవారికి) ఎంతగా చవులూరునో, శృంగారమంత మధురముగానుండునని వారి యభిప్రాయము. మఱియొకచోట అభినవగుప్తులు "సంభోగ శృంగారాత్ మధురతరో విప్రలంభః తతోపి మధురతమః కరుణ ఇతి, తదభివ్యంజన కౌశలం శబ్దార్థయోః మధురతర మధురతమత్వం చేత్యభిప్రాయో ణాహ కరుణే చేతిచ శబ్దః క్రమమాహ ప్రకర్షవదితి, ఉత్తరోత్తరం తరతమ యోగేనేతి భావః" అని అన్నారు. శృంగారమే సకలజీవలోకములకు మధురమని, మాధుర్య గుణవిశిష్టమగు రసమని మనవిచేసితినిగదా! సంభోగ శృంగారముకంటె విప్రలంభ శృంగారము మధురతరమట! అంతకంటె తియ్యగా నుంటుందట. బలేచవుల్ని పుట్టిస్తుందన్నమాట. అంతకంటె కరుణ రసం మధురతమం. వానియొక్క మాధుర్య తర తమత్వములు ఉత్తరోత్తర న్యాయంలో గ్రహించాలన్నారు.

ఆచార్య ప్రోక్తమైన మధురతర విప్రలంభ శృంగారం కృష్ణశాస్త్రిప్రవాసానికి ప్రధాన రసం. ఇలాంటి రసరాట్టు అభివ్యక్తమౌతూ ఉంటే, ఆ కావ్య మధురిమ చెప్పేదేముంది? ఎక్కడెక్కడ జలజలా తేనె పెరలు, విరిసిపోతుంటాయి.

విప్రలంభమన గా వంచన. వంచనయందువలెనే ఇచటకూడ కోరబడిన వస్తువు లభింపకుండుటయే కారణముగ దీని కీపేరు గల్గినది. దీనిలోని భేదములను అభిలాష, ఈర్ష్య, విరహ, ప్రవాసములుగా పేర్కొన్నారు.

కృష్ణశాస్త్రిగారి "ప్రవాసం - ఊర్వశి" లో ప్రధానరసం విరహ విప్రలంభం. అది కావ్యమునందు పరిపుష్టంగా భాసిస్తోంది. అంగిరసానికి ఎక్కడా భంగంలేదు. విభావానుభావాదులు పరిస్ఫుటంగా ఉంటేనేకాని రసపుష్టి జరగదని విజ్ఞుల అభిప్రాయం. ఆత్మాశ్రయకవిత్వంలో కవే ఆలంబన విభావంగా ఉపచరిస్తాడు గాబట్టి పరిపుష్టరసపుష్టి తారసిల్లదని కొందరివాదం. పరిశీలిస్తే కొంతవఱకు వాదం హేతుదూరంగా కనబడుతుంది. రసపుష్టి జరిగేది పాఠకుల్లోనక (సామాజికుల్లో) "నేను

"నేను" అని కవి తానుగాకొంటే చర్వణీయమైనాను భూతిని వివరిస్తుంటే ఏ సహృదయుడూ, రసదూరుడు కాడు. కవే ఆలంబనవిభావం కావడంవల్ల ఏమాత్రం విభావపుష్టికి లోటు వాటిల్లదు.

ఈ కావ్యమునకు నాయికా నాయకులు "ఊర్వశీ కవులు"—వారే అలంబనవిభావములు. అట్లగుటచేత కవి, తాను, ఆలంబనవిభావమగుచు పల్కుటచే విభావపరిపుష్టి లేక రససృష్టి జరగదని కొందరి మతం.

అంతమాత్రముచేత రసభంగ మగునని చెప్ప గలమా? మన యలంకారశాస్త్రము లన్నియూ ప్రాచీనసంప్రదాయములపై నిర్మింపబడినవి. ప్రసిద్ధేతివృత్తగ్రహణము చేయుచూ, ప్రఖ్యాత నాయికా నాయకులను ఆలంబన విభావములుగా నుంచుటయే మనకు నలిగినదారి. కాని అచటనైనను కవి నాయికానాయకుల అనుభావసంచార్యాదులను తానుగా భావించుకొనియే రసమార్గము నేర్పరుపవలయును. తానావిధముగ భావింపనినాడు రసపుష్టి జరుగ నేరదు. ఇచటనైనను కవి ప్రసిద్ధమగు నితివృత్తము నే గ్రహించెను. నాయికానాయకులలో నాయకునకు బదులుగా "నేను" అని వాడినాడు. అంతమాత్రముచే ఏద్గత భావభావనకుగాని, రసపరిపుష్టికిగాని భంగము కలుగ నేరదు. భావము విభావానుభావ వ్యభిచారులతో పరిపుష్టినొందిననాడు, రసత్వమునందక తప్పదు. ఈ కావ్యమున ఊర్వశీకవులు ఆలంబనవిభావములుగా తద్గతఅనుభావాదులు నిర్వేదగ్లాని శంకామరణాంత వ్యభిచారిభావములుపరిపుష్టముగ వర్ణింపబడుటచేజనించిన రతిరూపభావము రసపర్యవసితం అవుతోంది. ఇందు రసమేలేదనుటకు ఎన్నడునూ అవకాశము లేదు. మాధుర్యమనుగుణము ప్రధానంగా గలదని నుడువుట సమంజసం కాదు. రసంలేనిదే గుణముండుట సంభవము గాదు. గుణములు రసాశ్రయాలు. అచ్చట మాధుర్యమనునది విప్రలంభ శృంగార రసమున వృద్ధి పశమై, ఆశ్రయమై అలరారు గుణం. గుణప్రధానమై రసాభిముఖమైయున్నచో నక్కావ్యము శిరోధార్య మగును. క్షేమేంద్రునివచనంలో గుణప్రధానకావ్యము దుష్టమని నిరూపింపబడినట్లు అగపడదు. ఔచిత్యము మాత్రము చెడరాదని ఆలంకారికులందరు అంగీకరించినవిషయమునే వారుకూడ ప్రతిపాదించిరి. అట్టి ఔచిత్యభంగము మహాకవులలోగూడ సంఘటిల్లును. కాని అది "అశక్తికృతమైనచో అనౌచిత్యమువలె భాసించును. లేనిచో కవియొక్క ప్రతిభయే దానిని కప్పి వుచ్చును" అని ధ్వన్యాచార్యులే చెప్పిరి. కుమార సంభవంలో దేవీసంభోగము వర్ణించుట ఔచితీ దూరముకాదా? అయినను కాళిదాసు లోకోత్తర ప్రతిభ దాని నాచ్ఛాదించుచున్నది. అటులనే ఏవో కొన్ని అనౌచిత్యములు కావ్యములోనుండిన నుండవచ్చును, కాని అవి అశక్తికృతములా, వ్యుత్పత్తి కృతములా యని పరిశీలింపవలెను. కృష్ణశాస్త్రిగారి రచనలో నట్టి రసభంజకము లగు ననుచిత వర్ణనములు గాని సంఘటనలుగాని, భావములుకాని, కల్పనలు కాని చేయబడి యుండలేదు. అని సర్వజనాంగీకృతము. అట్టితరి ఇచ్చట రసములేదు. ఔచిత్యము లేదు. సంప్రదాయము లేదు, గుణప్రధానము అని నాకొనుట తత్కాలోదితావేశ ప్రభావమేమో!

కాని, సార్వత్రికంగా సంప్రదాయాల్ని స్పృశించటం మహాకవులకుగూడ దూరముగువిషయం. శ్రీ సీతారామారావుగారు స్పృశించిన సంప్రదాయములే వీరి సంప్రదాయాభిమానమునకు నిదర్శనములు కాగలవు. వీరి కవిత్వంలో విభావము అనగా రతి మొదట ప్రతిపాదింపబడినదో ఆ భావమే చివరి వఱకు పరిపుష్టమై రసత్వమునందినదేగాని శాఖాచంక్రమణ మేమియు లేదు.

ఇక మాధుర్యగుణాతిశయమువలన రచనఅంతా గుణప్రధానమైపోయిందనిగదా శ్రీ సీతారామారావు గారి యూహ! ఇందున్నటువంటి మాధుర్యగుణ మేమాత్రమును, రసమును చెఱచునదిగా లేదు. ఈ సందర్భములో ధ్వన్యాచార్యులు "శృంగారే విప్రలంభాఖ్యే కరుణేచ ప్రకర్షవత్ మాధుర్య మార్ద్రతాంయాతి యతస్తత్రాధికం మనః" విప్రలంభశృంగారములోను, కరుణరసంలోను, మాధుర్యమే ప్రకర్షవంతమని వారి యూహ. అదియే సహృదయస్పందనమునకు ప్రధాన హేతువౌతుంది. అటువంటి మాధుర్య గుణం ప్రతిపాదంలోనూ ప్రతిపాదిత మౌతోంది. ప్రధాన రసావిష్కారానికి చేదోడు వాదోడుగా ఉపకరించిం దీగుణమే.

ఈ కవిత శబ్దాలంకారాలు శ్లేషలు అట్టే వాడినట్లులేదని ఒక అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రస

జ్ఞానమున్న కవి, ఎవడూ శృంగారంలో శబ్దాలంకారాలు శ్లేషలు మొదలగు గారడీలు చేయడు.

శబ్దాలంకారాల్ని శృంగారరసంలో వాడటం గురించి ధ్వన్యాచార్యులు "ధ్వన్యాత్మభూతే శృంగారే యమకాదినిబంధనం శక్తావపి ప్రమాదిత్వం విప్రలంభే విశేషతః" అన్నారు. అంటే ధ్వనికి ప్రాణమైన శృంగారరసంలో యమకాద్యలంకారాల నుపయోగింపరాదు. సమర్థునకూ ప్రమాదమట; విశేషించి విప్రలంభంలో అసలే పనికిరాదన్నారు. దీని వలన విప్రలంభ శృంగారరసంలో ఉండే సౌకుమార్యాతిశయం వ్యక్తమౌతోంది. మెత్తటి దూదిపింజ లాంటిదన్నమాట. ఏ సందర్భంలోకూడ ప్రయోగింపరాదని శాసించారు. అందుచేత మనకెక్కడా శబ్దాలంకారాలు కృష్ణశాస్త్రి రచనలో కన్పడవు. కావ్యంలో చేసే ప్రతీపనీ రసోపస్కారకంగానే ఉండాలిగదా !

ఇక అలంకారాలనుగూర్చి చర్చింతము. సీతారామారావుగారు చెప్పినట్లు అలంకారం భావమునో, రసమునో, కనీస మేవస్తువునో ఉద్దీపింపజేయునట్లు వాడుట మన కవులసంప్రదాయం. దాన్నెవరు కాదన్నారు? సమర్థుడైన కవి అలాగే చేస్తాడు. ఎవరూ కూడ నిష్ప్రయోజనంగాఅలంకారంకోసంపద్యమును వ్రాయడనుకుంటాను. ముఖ్యంగా కృష్ణశాస్త్రి అలంకారాన్ని కేవలవ్యామోహంతో వాడరు. ఆయన పలికే ప్రతిపలుకునకూ ఉపయోగించే అలంకారానికి ప్రత్యేక ప్రయోజనం ఉంటుంది. వారు రూపకాలంకారాన్ని గ్రుక్క త్రిప్పకుండా గ్రుక్కారని అన్నారు. ఒక్క రూపకమన్నరూ లేమి? ఉపమల్ని వాడతారు. సందేహాన్ని వాడతారు. ప్రదీపాన్ని వాడతారు. ఉత్ప్రేక్షల్ని వాడతారు. ఒకటేమిటి! ఏది ఎప్పటి కవసరమొస్తే దాని నప్పుడు గ్రహిస్తారు. లేనపుడు విడిచిపెడతారు. ఆయా సన్నివేశాల కుచితంగా ఆయాఅలంకారాల్ని వాడతారు. ఇవన్నీకూడ రసోపస్కారకంగానేఉంటాయి. ఒకప్పుడొక అలంకారాన్ని తీసుకొంటారు. దాన్ని పూర్తిచేయకుండానే మఱొకదాన్ని నిబంధిస్తారు. ఇదంతాకూడా శిల్పానికి సంబంధించినదనే. దీనిని గురించే "కుమారసంభవ" వ్యాఖ్యానంలో, "అలంకారస్య కవయో యత్రాలంకరణాంతరం, అసంతుష్టానిబధ్నంతి హారాదేర్మణి బంధవత్" అని అన్నారు. హారాలే అసలు ప్రకాశంగా ఉంటాయి. అయితే అందులో మణులు పొదుగుతా రెందుకు? ఇంకా అందాన్ని కలిగించటానికి. అందుకే యీ అలంకారాల్లో అలంకారాల్ని పొదుగుతారువారివి శిల్పాలు. ఈ సందర్భంలోనే శ్రీ మదభినవ గుప్తపాదులు తమ శ్లోకాన్ని

"శీతాంశో రమృతచ్ఛటా
యదికరాః కస్మాన్మనో మేభృశం
సంప్లుష్యం త్యథకాలకూట పటలీ
సంవాస సందూషితాః
కిం ప్రాణా న్నహరం త్యుత
ప్రియతమా సంజల్ప మంత్రాక్షరైః
రక్ష్యంతే కి ము మోహమేమి
అహహా నో వేద్మికోయంగతిః"

ఉదాహరించారు. పై శ్లోకం అర్థాన్ని మనవిచేస్తాను. "ఇవి చంద్రుని సుధాకిరణాలే అయితే నన్నిలా వేపుకున్నాయెందుకు? ఓహో! కాలకూటవిషంతో చెలిమి ఫలితంకాబోలిది! అయితే నా ప్రాణాలు తియ్యవేం? నా ప్రియురాలి సంజల్ప మంత్రాక్షలచే మంత్రింపబడ్డాయిగాబోలు ! అయితే నాకీమోహమేమిటి? కారణం తెలియటం లేదు" అని ఒక విరహోగ్గుడంటాడు. ఇందులో రూపకసందేహనిదర్శనాలంకారాలున్నాయి. ఏనినీ పూర్తిగా పోషింపలేదు. అలంకారాలను విడిచివేయడం తిరిగి గ్రహించటం కేవలం రసపోషణకొరకే యని లోచనకారు లన్నారు. ఇంతకీ చెప్పేదేమిటంటే కృష్ణశాస్త్రిగూడ అలంకారాన్ని భావోద్దీపకంగానో రసోద్దీపకంగానో వాడారుతప్ప అలంకారం అలంకార మర్యాదకోసం ఎక్కడా ప్రయోగింపలేదు. ఒకవేళ వాడినవాటిలో రూపకాలసంఖ్య ఎక్కువ కావచ్చును. అదైనా వాడడంలో ప్రత్యేక ప్రయోజనం ఉంది. రూపకధర్మం - ఉపమానోపమేయ అభేదత్వం అంటే తాదాత్మ్యం. తానుగూడ ఊర్వశి గతిచేతస్కుడై ఆ తాదాత్మ్యానికై తహతహ పడుతున్నాడు. అలాంటిసందర్భంలో రూపకంలా పనిచేసే అలంకారం మఱొకటి ఏల ఉంది? వారిరువురి మనస్సులలో పెనవైచుకొని యున్న ప్రణయతత్వాన్ని, తదభేదత్వాన్ని ప్రకటించాలంటే రూపకమే శరణ్యము. అలాంటి సందర్భాలలో మహాకవి అన్నవాడల్లా అలాగే చేశాడు. ఉత్తర హరివంశములో జనార్దనుడు జనార్దన సాన్నిధ్యానికి పోయినపుడు,

"గోపాల నవపుష్పగుచ్ఛంబు దరిగొన్న
పరిచారికాద్విరేఫములలోన,
తపనదేవసుత సరోవరములో నోలాడు
సనకాది దివ్యహంసములలోన"

అని ప్రతిపాదంలోనూ రూపకాన్నుపయోగించాడు. పరమాత్మసక్తమైన జనార్దనుని మనస్థితిని వర్ణిస్తూ చెప్పిన పద్యం ఇది. ఈ జనార్దనుడూ ఆ జనార్దనుని మధ్యనున్న అభేదత్వాన్ని బయటపెట్టేది ఆ రూప

కాలంకారమే.: అందుచేత పునఃపునఃరూపక ముపాత్తమైన రస పరిపోషణముకొఱకే అని మనవి చేస్తున్నా. పైగా కృష్ణశాస్త్రి రూపకాలు కట్టె బొమ్మలు సృష్టిలో మఱొకచోట కన్పడవు. ఉదాహరణానికి,

"ఏనాక వియోగశాలినీ హృదయరాగ
వేదనారేఖ ఆకలి వేగునాకు
అంగుళీ కిసలయ దంచలాంచలముల
విడివడియనంత విశ్వాన పడిలినాడు"

"అంగుళీకిసలయము లాకలితో వేగుచున్నవని రూపకము చేయుటతో పద్య ముక్కిరి బిక్కిరైన దట! నిజమే నేమో! మనకు బాగా ఆకలి వేసినపుడు తూలి సోలిపోతాము. మన శరీరంలో ప్రతిభాగం తపించిపోతూన్నట్లు మనము బాధపడటం పరమ సహజం. అలాగే ప్రేమకూడాను. అదిక, వియోగంలో చెప్పనక్కరలేదు. ఆమె వ్రేలికొనలలో గూడ ప్రేమ భావం విద్యుత్తులా ప్రసరిస్తోంది. ఈ మహాభావాన్ని ధ్వనించటంకోసం "ఆకలివేగు" అని చెప్పారు. గాఢమైన అనుభూతి మనలో ఉంటేతప్ప దీన్నానందించలేము. ఇలా ఆయన వాడే ప్రతీమాట, సార్థకంగా ఉంటుంది. ఈ పద్యం చూడండి!

"వసివసి వడంకిపోదు జీవనపుకొనల
నెన్నడే నాసకళ తలయెత్తెనేని
ఉభయ సంధ్యాంచలములనెలో వెలుంగు
కలుగ కలవరపోవు ఘూకమ్మువోలె"

తాను ప్రవాస భారంతో క్రుంగి పోతున్నాడు. శాపవశంవలన నెత్తిపైబడ్డ విరహభారాన్ని సహించలేకపోతున్నాడు. కేవలం చీకటిముద్దలో తారాడుచున్నాడు, ఎప్పుడైనా ఊర్వశీదర్శనం అనే ఆశాలేశంతనలో అంకురించిందా—సర్వేంద్రియాలు స్పందించిపోతున్నాయి. అంతేకాదు. ఆ భావాన్ని భావించటానికే ధైర్యం చాలటంలేదు. ఇదీ! తనస్థితి. ఉభయసంధ్యలలో వెలుతురినిచూచి భయపడే దివాంధంతో తన్ను పోల్చుకున్నాడు. వెలుగు తునక కనపడేసరికల్లా వసివడా వణికిపోతుంది ఘూకం. ఆ వెలుగునుచూచి భయపడ్డందుకే సాదృశ్యము. ప్రాతస్సంధ్యా చర్చ అప్రస్తుతం.

ఇక కృష్ణశాస్త్రి భావమరీకృతకమైందనీ ఒక పరిమితిని చుట్టి పెట్టుకొని తిరుగుతుందనీ, వాడిన యేశబ్దం శక్తిమంతమైంది కాదనీ ఏ భావాన్నయినా ఒకటే పోతపోస్తాడని శ్రీవారి యాక్షేపణ. ప్రయత్నమువలన చేసేపని యేదైనా కృతకంగానే యుంటుంది. అది కావాలని చేసేపనిగనక. అందులో పోషితమయ్యేభావానికి స్ఫోరకంగా శబ్దప్రయోగం జరగాలి.

శబ్దమెప్పుడూ ఒక పరిమితమైన అర్థాన్ని చుట్టి పెట్టుకొనే తిరుగుతుంది. కవిశక్తినిబట్టే శబ్దానికి గూఢ ప్రయోగంలో క్రొత్తకాంతి చేరుతుంది. కొత్త కొత్త రంగుల్ని రుచుల్ని పరిమళాల్ని చిందుతుంటుంది. శంఖం భిక్షుకుని చేతిలో యాచ్ఞావృత్తికి, భక్తునిచేతిలో దైవారాధనానికి ఉపకరించినట్లు శబ్దం సామాన్యునిలో సామాన్యంగానూ, వీలైతే హీనంగాను మహాకవిచేతిలో సర్వార్థంగానూ దొర్లుతుంటుంది.
ఉదాహరణానికి

"నాకు గాదులు లేవు
నా కుషస్సులు లేవు
నేను కృష్ణానంత హేమంత శర్వరిని."

"నటియించు ఆపురావు లెటు నవ్వుచున్నవో
సురిమి విసరుచు వాని ఎరుగ నేరని దూర
దూరాలలో రహస్త్రీరాలలో చెలీ!
తప్పికొందున కనలు!
కప్పగల నాయెడద!
నాసఖీ! నా శ్రీ! నే నైపగాలేను."

"కలుగునా నాకు నీవియోగమ్ము సకియ
వాలు నీకనురెప్పల జాలి మాపు
లల్ల దిగజారి దిగజారి అమరనాగ
కంఠమాలా సుమదళాలు కాగ, గగన
వాహినీ నీరజాలినీ నీలపక్ష నీల
నాట్యములుగ, తారాతోరణములు గాగ
నింగి నీడల మెట్లుగా నీలి మొయిలు
జిలుగు విరుపులు గాపులు గులుగనలగు
లుగ నలలుగా కలలుగాగ సాగయపోని
విసివివోని వింత వలపు వేడి వేడి
తొందరల పరువుల నెంత తూలితూలి
ఎంత దిగజారి దిగజారి ఎంతవెదకి
వదకిపడినవో............వదలని కౌగిలి బెదరు
గాక లజ్జాగాఢ వేదనాగ్ని......"

పైవానిని మనవి చేస్తున్నాను. "ఉగాదులు లేవు ఉషస్సులు లేవు" అన్న పదాలు సర్వసామాన్యాలయినా ఆ కవితాబంధంలో ఇరుక్కుపోటప్పటికల్లా వాటికి క్రొత్తచేవ కల్గింది. సకారాంత శబ్దమైన 'ఉషస్' శబ్దం వాడటంవలన ఉషోరేఖలు ఉజ్జ్వలంగా భాసిస్తున్నాయి. 'కృష్ణానంత హేమంత శర్వరిని' అనటం రమ్యంగా ఉంది. ఆ శర్వరీ దైర్ఘ్యాన్ని మొదటిలో బిగించిన సవర్ణ దీర్ఘసంధివలననే అభివ్యంజితమవుతోంది. 'శర్వరి' అన్న శబ్దప్రయోగమే చీకటిముద్దను స్ఫురింపచేస్తూంది. అరకొరకారాలలో ఉన్నది ప్రాణం. సూక్ష్మసూక్ష్మాంతరభేదాలు తెలిసికోగల్గితేకాని ఈలాంటిప్రయోగాలు చెయ్యటం

జరగదు. తరువాత ఊర్వశి ఎలా దిగి వచ్చిందో చెప్తున్నాడు. ఇంద్రలోకంలో ప్రహరీ కావలాలో పడి ఉందామె. ఆమె అవన్నీ విశిపించుకొని క్రిందకు రావాలి. అందుకనే నెడట సమాసాలు వేసి...... రానురాను శిథిలబంధం చేస్తూ జాగ్రత్తగా ఆమెను క్రిందికి దింపాడు. కవిత్వానికి ప్రాణమైన శిల్పం ఇంతకంటే ఏం కావాలి? అందుచేత సమర్థుడైనవాడెవ్వడూ శబ్దాన్ని తేలికగా చూడడు.

"కృష్ణశాస్త్రిగారి ఊర్వశిని స్వర్గంలోని ఊర్వశిగానే కల్పనలతో చమత్కరించిన బాగుండేది. మానవసామాన్యంగా వర్ణించడంతోనే అందలి స్వారస్యం చెడి పోయారకున్నది" అని సీతారామారావుగారి అభిప్రాయం. ఇదికూడా సహేతుకంగా అన్నట్టే కనబడుతూంది. ఊర్వశి మన సంప్రదాయాల ప్రకారం ఎలా అవతరించిందో పూర్వపు ఇతివృత్తాలను ఒకసారి పరిశీలిస్తే కృష్ణశాస్త్రిగారు చేసిన చమత్కారం అర్థమవుతుంది. ఇది వేదకాలం నుంచి పారంపర్యంగా మనకు సంక్రమించిన ఇతివృత్తం. ఋగ్వేదంలో శతపథ బ్రాహ్మణంలో (XI-V-I) ఈ ఇతివృత్తం ఉంది. ఊర్వశి తానా కట్టిన మూడునియమాలకు లోబడేపద్ధతిలో పురూరవుని ప్రేమిస్తుంది. అందులో ఒకటి పురూరవుని ఎన్నడూ ఆమె నగ్నంగా చూడకుండటం. గంధర్వులామెను తిరిగి స్వర్గానికి తీసుకపోవాలనే గురుద్దేశ్యంతో ఆమె మంచానికి కట్టుకొన్న రెండు గొర్రెపిల్లలని కొంగిలించారు. వెంటనే ఆమె కెవ్వుకేక వేసింది. సుప్తుడైఉన్న పురూరవుడు వేసప్పట్టాలు సవరించుకోకుండానే దొంగలని తరుముదామని లేస్తాడు. అతన్ని నగ్నంగా ఉండేస్థితిలో చూస్తుందామె. వంటనే స్వర్గానికి దూకుతుంది. ఇలా జరుగుతుంది కథ అక్కడ. ఈ ఇతివృత్తం రామాయణ భారత హరివంశవిష్ణుపురాణాలలో కాళిదాసుని విక్రమోర్వశీయంలో మళ్ళీ మనకు కనపడుతుంది. టాగూరు—అరవిందమహాశయుల గీతాలలో కనపడుతుంది. తరువాత కృష్ణశాస్త్రి ఊర్వశి సాక్షాత్కరిస్తుంది. అయితే యీ ఇతివృత్తం ఆయా కవుల భావనాప్రపంచంలో ఎలా ఎలా రూపాంతరాల్ని పొందిందో మనము తెలిసికోవాలి.

ఋగ్వేద ఇతివృత్తంలో కామం — కరుణం ప్రధానంగా కనపడుతూ మానవజీవితానికి దగ్గరగా ప్రతిబింబిస్తున్నట్లు మనకు కన్పడుతుంది. కాళిదాసునికృతిలో ఊర్వశి కొంతవరకూ స్వార్థప్రవృత్తి కలవేశ్యలా కనుపడుతుంది. చివరకు అచ్చపునీడలా భావింపవచ్చును. విక్రమోర్వశీయ చతుర్థాంకం— కేవలం *Lyric* మార్గాన్ని ఆశ్రయించినట్లు కనుపడుతుందితప్ప నాటకీయంగా ఉండదు.

కాని రవీంద్రుని గీతాలలో అందాలని పుణికి పుచ్చుకొన్న స్త్రీమూర్తిలా దర్శన మిస్తుంది ఊర్వశి. ఆయనదృష్టిలో సృష్ట్యారంభంనుండి మానవుని కాష్టోదాన్ని కూర్చే సౌందర్యమూర్తిలా సాక్షాత్కరిస్తుంది. ఒకచేత్తో అమృతం మరొకచేత్తో విషం పుచ్చుకొని బయలుదేరుతుం దాయన గీతికలో.

అరవిందుని ఊర్వశి మరోతరహాలో కన్పడుతుంది. మానవుని కర్తవ్యాన్నుంచి నివారిస్తూ భవిష్యానికి అంధునిగాచేసే సౌందర్యమూర్తిలా ఆమె దర్శన మిస్తుంది.

కాని కృష్ణశాస్త్రి ఊర్వశి అక్కడెక్కడా రవీంద్రుని ఊహాంచలాలని స్పృశించినా ప్రత్యేక మూర్తిత్వంతో శోభిస్తూంటుంది.

"నీవు తొలిప్రొద్దు నను సంజవీవ సోనవు
నీవు వర్షాశరత్తుల నిబిడసంగమునున పొదమిన
సంధ్యాకుమారివి"
అనటంలో రవీంద్రుని సౌందర్య మూర్తిత్వము ధ్వనితమవుతోంది.
"ఊర్వశి! ప్రేయసీ! నేనో యమృతదివ్య
చరణ మసృణారుణోదయ సురభి కాంతి
పలుకరించున, సోకునా, తళుకుమనున
ఆరని సలుంగ నా గీతి కాంతికముల
చేర్చికొని కూర్చికొని భవచ్ఛ్రీవిలాస
హాసవాస నా వేళను లంచికొనగ
రమ్యహిమవాలు కాగ్ని నీరాజనమగ
ఈయనా నాసఖీ!"

వైదిక ఊర్వశి తన ముగ్ధసౌందర్యంచేత తపస్సంపన్నులని తపస్సమాధినుండి మలచినట్లు వింటాము. కాని కృష్ణశాస్త్రి ఊర్వశి ఆయనకు బ్రహ్మాండమైన ఆవేశాన్ని, ఉద్దీపనాన్ని ఇచ్చినట్లు పై పద్యమువలన వ్యక్తమవుతోంది. అంతేకాదు. తన మానవ పరిచయాన్ని పరిచితమానవత్వాన్ని పాడుగొల్పుతాడామెతో.

"తొలివియోగిని నేను, తొలిప్రేయసిని నేను ఆనాటి కీనాటికేను నీదాననే" అన్న గీతాలు ఈ అర్థాన్ని దీపింప చేస్తాయి.

"నునుమబ్బు లేదునక్క కొనలపై సోనలా గెల వంక చిరునవ్వు చలువపాట" అని ఆలపించిన పద్యాలలో ఆమె సౌందర్యభారంవలన తాను క్రుంగిపోయి—తిరిగి మహోన్నత్యాన్ని తాకిన అవగులను రూపిస్తాడు.

ఇలా అక్కడక్కడా మానవసామాన్యంగా ఊహించడంవలననే కృష్ణశాస్త్రికొక విశిష్ట సాహితీ స్థానం సంపాద్యమయిందేమో! ఇది పరమరమ్యమైన

కల్పన. దీనివలన సహృదయస్పందనం ఏమాత్రం జారిపోదు.

వారు చెప్పినట్లు ప్రతిభాదోషమే పెద్దది. శబ్ద దోషాలు ప్రతిభాభంగానికి సహాయకారులు కానంత సేపు పరవాలేదు. అనుకొన్నంత శబ్దదోషం అయినా యీ కావ్యంలో లేదు. "ఊహా పర్ణాంచలములు" అన్న ప్రయోగము వ్యాకరణ సాధువే.

"ఊహః ఘఞ్ అంతః ఊహా స్త్రీత్వాత్ టాప్ తర్కః" అని అభిధాన రాజేంద్రు డన్నాడు.

Apte గారి డిక్షనరీలో "ఊహా—*Supplying an ellipsis*" అని ఉన్నది. హింగీ సంస్కృత శబ్దార్థ కౌస్తుభంలో.

"ఊహా—అధ్యాహార. వాక్యమే త్రుటికో పూరాకర్ నా" అని ఉన్నది.

వాచస్పత్యంలో "ఊహా—స్త్రీ. ఊహ. అ. స్త్రీత్వాత్ టాప్ (1) అధ్యాహారే ఊహాశబ్దార్థే" అని ఉన్నది.

పై ఆధారములవలన వ్యాకరణ సాధుత్వము వ్యక్తమవుతూంది.

"తారలే కనువిచ్చి తమములే ప్రతివిచ్చి"

తారకలు కనువిచ్చుట కంగీకరించినవాడు తమములు ప్రతివిచ్చుటలో అభ్యంతర మేమున్నది? ఈ ప్రయోగము పూర్వమూ—అపూర్వంకూడా.

కాళిదాసుకూడ కుమారసంభవంలో హిమవన్నగప్రాశస్త్యం ఉగ్గడిస్తూ చీకట్లు సూర్యునికిజడిసి కొండ శరణుచొచ్చా యని వర్ణించాడు విమర్శక శిఖామణులు జయన్ని దూయబట్టారు.

ఆప్రయోగం సహృదయసమ్మతం అయినప్పుడు ఇదెందుకు కాదు?

"నీ హృదంతికములో" బదులు హృదంతికమున అనుట సంప్రదాయమే. అంతమాత్రంచేత హృదంతికములో అని అనరాదని చెప్పలేముకదా! కవులప్రయోగపద్ధతినిబట్టి విభక్త్యర్థాలు మారుతూంటాయి. "నూతిలో నెలువడ గోమలిందిగిచె" అనుట కంటె నూతన్ అని వాడుట సంప్రదాయమన్న ఎంత బాగుంటునో దీన్ని ఆక్షేపించడం అంత బాగుంది.

"నిరుపమానాఖాత రత్నాకరా మూల్యరాగ సంపద మెరయు" అఖాత రత్నాకరములు రెండును సమానార్థకములుగ ప్రయోగింపబడలేదు. అయిన మిత్రుని హృదయం త్రవ్వబడని సాగరమని సహజ రత్నాకరత్వాన్ని వర్ణింపజేస్తూ వాడారు. సముద్రం త్రవ్వబడిందని మన విశ్వాసం. ఆ సెచ్చెలి హృదయం సహజంగా ఏర్పడ్డసముద్రం. ఆలోతులకు పోయి శ్రమించి తవ్వితే తప్ప యందలి రత్నసంపద కనపడదు. అదొక పెద్ద గనిలా ఉన్నదన్న మాట. దీన్నిబట్టి కవి ఎంత భావుకుడో ఊహింపవచ్చును.

సంజియ శబ్దప్రయోగం తప్పు కావచ్చును. ఆశబ్దాన్ని వింటే మూర్ఖుడైనా మధ్యాహ్నమనే అర్థస్ఫూర్తిని పొందడు. అర్థస్ఫూర్తి చెడనంతసేపు—సంజ అయినా సంజియ అయినా పరవాలేదు.

ప్రవాసం-ఊర్వశిలో మహోజ్వలంగా ఉండే రెండుమూడు గీతాలను సహృదయలోకానికి వివరించి నా వ్యాసాన్ని ముగిస్తాను. మచ్చుకి ఈ క్రింది గీతాలు చూడండి.

"ఊర్వశీ! ప్రేయసీ! నేడో యుష్మదీయ
చరణ కరుణామసృణకణమ్మె కొరకు నేమొ
మూడులోకాల సుక మొక్క ముడి నిమిడ్చి
విసరలేనా కాలాంతమే వెనుకబ్రాక."
"నీ కైశిక ధ్వాంత నిశ్శబ్దముం జీల్చి
నాకొఱకె నాకొఱకె నా శర్వరీసతీ
కోటి నవమల్లికలు కోటికన్నులువిచ్చి
విరహ వీక్షణ భయంకరమూగురుల నన్ను
పలకరించిన చెలీ పులకరించిన బ్రతుకు
వేగిపోవునొ ఏమొ ఆగలేనో యేమొ!
నాసఖీ నాసఖీ నే సైపగాలేను."
"నీకుంతలములలో నాకై శిరసు లెత్తి
నవ బోల్చుకొన్నవో నను పిల్చుచున్నవో
నటియించు అపూవు లెటు నవ్వుచున్నవో
తురిమి విసరుము వాని సొరుగ నేరని దూర
దూరాలకో రహస్తీరాలకో చెలీ!
కప్పికొందువ కనులు! కప్పగల నా యెడద!
నాసఖీ! నాసఖీ! నే సైపగాలేను"

మొదటిపద్యంలో తనకి కనక ఊర్వశి పొందు కల్గితే జరగబోయే పరిణామాన్ని సూచిస్తున్నాడు. త్రిలోకసుఖాన్ని ఒక్కసారిగాపేని ముడివేసి విసురుతాడట. కాలాంతమే వెనక్కిపోవాలికాని దీనికేం ఢోకాలేదు. ఉజ్వలమైన సుఖాన్ని పొందుతూంటే ఏమానవుడూ కాలగమనాన్ని లెక్కించడు. వాని జ్ఞానమే ఉండదు. ఆ సుఖానంత్యం అంతగా అతన్ని తన్మయుని చేస్తుందన్నమాట. మూడులోకాల సుఖాల్ని ముడివెయ్యడం ఒక చక్కని ఊహ. దాన్ని బ్రహ్మాండంగా పోషిస్తోంది విసరివేయడమనే క్రియ. కాలమే మాత్రం వారి ప్రణయలోకంలో కాలెట్టకూడదని వారి తాత్పర్యం. "నకాలస్తత్ర భవతి" అనే వేదాంత వాక్యస్ఫూర్తి సర్వతోముఖంగా ఇక్కడ జరుగుతోంది.

రెండవగీతాన్ని చూడండి. ఊర్వశి కేశపాశం దట్టంగా అలముకొన్న చీకట్లలాఉన్నాయి. ఆ నలుద చీకట్లలో చుక్కలు కోటి మల్లెలు వికసించినట్లు దర్శనమిస్తున్నాయి. అవికూడా భర్తృవియోగంతో బాధపడుతున్నాయి. ఆ విరహార్తమైన చూడ్కులు నాపై ప్రసరిస్తే—అసలే ప్రవాసభారంతో క్రుంగి క్రుశిస్తూన్న నేను ఆగగలనా చెలీ! అంటున్నాడు. ఈ భావన ఎంత ఉజ్వలంగాఉందో చూడండి.

వెంటనే వానిని కొప్పులో తురిమి దూరంగా పారెయ్యమని అర్థిస్తున్నాడు ప్రేయసిని. ఈ కల్పన మరీ అతిలోకంగా ఉంది. ఊర్వశి కేశపాశంలో సవరించుకొన్న పూలులా ఆ తమస్సంతానంలో చుక్కలు మిలమిల లాడుతున్నాయి. ఊర్వశి తన చెంత నున్నంతసేపూ ఈ నక్షత్రాలు ఇంత మిడిసి పడలేదు. ఆవిడ కొంచెం దూరమయిందనగానే వీటి కెక్కడలేని ఉబ్బు వచ్చింది. అందుకని ఇతన్ని చూచి పరిహసిస్తున్నాయి. ఆ చీకట్లకంటె దట్టంగా నల్లగా ఆమె కేశాలుండేవి. ఆ నక్షత్రాలకంటె ఈ వలలో ఆమె తురిమిన పూలు శోభాసనాథంగా ఉండేవి. అందుకని ఆ ఉజ్జ్వలమూర్తిఎదుట తమ ప్రతాపాన్ని చూపించటాని కీవరలో జంకేవి. ఇప్పుడో ప్రవాసభారంతో క్రుంగే కవిని చూచే టప్పటికి వాటికి వేళాకోళంగా ఉంది. "ఏమయ్యో! ఈ వరలో ఊర్వశి చేలాంచలాకర్షణాలతో మమ్మల్ని ఈసడించావు ఇప్పుడేమైంది నీగతి? అని అంటున్నట్లున్నాయి అతనితో. అందుకని వాటిని వెంటనే విసిరిపారెయ్యమని ప్రేయసిని అర్థిస్తున్నాడు. ఈ కల్పన బాగుండలేదనటానికి ఎవరొప్పుకుంటారు? ఎక్కడ దూహించినా అతడిలానే ఊహిస్తాడు.

ఒకసారి కింకపీంద్ర ఘటాపంచాననులు శ్రీ వేంకటశాస్త్రిగారు కాకినాడ కళాశాలకు ఆహూతు లయ్యారు. ఆ రోజుల్లో కృష్ణశాస్త్రి అక్కడ పనిచేసేవారు. అక్కడి ప్రముఖులు కృష్ణ శాస్త్రిగారి కవిత్వాన్నిగురించి తమ అభిప్రాయ మేమి అని శ్రీ వేంకటశాస్త్రిగారి నడిగారు. అప్పు డాయన చెప్పారుకదా! "ఒకరాజున్నాడు. సాయం సమయంలో వాహ్యాళికి పోయాడు. సరస్సమీపంలో చదికిలి పడ్డాడు. సంజకెంజాయ విరిసింది. ఆ సమ యంలో అచ్చటికి వచ్చిన హంసాన్ని ఒకదాన్ని పట్టుకొన్నాడు. "నీకేదైనా మేలు చేస్తాను. నన్ను విడిచిపెట్టు"మని అతన్ని కోరింది. వెంటనే విడి చాడు. విదర్భకు వెళ్ళింది. దమయంతిని చూచింది" ఇంతవరకూ మేము చెప్పాము. చెప్పగలము. ఇక్కడ నుంచీ కృష్ణశాస్త్రి చెపుతాడు. అదీ అతని కవిత్వం" అన్నారట శతావధానులు. సావధానంగా వారాడిన మాట కృష్ణశాస్త్రి కవితాజీవిత వ్యాఖ్యావివరణంగా ఉంది. ఏ అనుభూతినైనా కృష్ణశాస్త్రి తరిమిణి పడితేకాని తొడుగు తొడిగి దేశానికి వదలడు.

ఈ కావ్యాన్ని ముగిస్తూ నటరాజ సౌంద ర్యానికి ముగ్ధుడై తల పంకిస్తాడు కవి. ఈ కల్పన మహోదాత్తంగా ఉంది.

"అంతనే వెఱ్ఱినైపోదునయ్యా -
నిన్ను బోలి పాడబోవుదు; నిన్నుబోలి
నాట్యమాడబోవుదు; లజ్జబోనాడి కాక
ఇంతదాహమ్ము దహియింప ఎట్లు మనుదు?
ఏవిధాన సౌందర్య రసైకజీవి
నిలువనేరుతు నిట నొక్క నిముసమేని
మామకీన జీవిత శూన్యమార్గముల
త్వదీయ పాదమంజీరముల్ మ్రోయకున్న!
ఆటతో పాటతో నేర్చినట్లు దేవ
ఏనుకూడ నీవలె నటియింపనిమ్ము
ఎడతెగని యాత్ర నెట్లో సాధించువరకు!
ఎట్లో నీదర్శనమ్ము సాధించువరకు!"

శివుడు—జీవలోక ఆనందమూర్తిఅయిన మన్మ థుడు—రతిభావాన్ని ఆయనలో నూల్కొల్ప టానికి ప్రయత్నిస్తే అమాంతం ఆయన్ని భస్మం చేశాడు. అందుకే పార్వతికికూడా కోపం వచ్చి కఠోరంగా తపస్సు చేసింది. తరువాత ఆమెను స్వయంగా వరించాడు. అంతేకాదు ఆమె సౌంద ర్యానికి జోహారుచేసి సగం శరీరాన్ని సమర్పించాడు. "అద్యప్రభృత్యవనతాంగి తవాస్మిదాసః" అన్నాడు. ఇంకా ఇంకా ఎన్నెన్నో విలాసవికారాలు చేశాడు, తదనుగుణమైన సంతానాన్ని పొందాడు. కవి ఆయ నలో ఉండే అవుకును గట్టిగా పట్టుకొన్నాడు. "ప్రభూ! నేనుకూడా నీకు మల్లే సౌందర్య ఆరాధ కుణ్ణి. నన్నుకూడా తదభిముఖుణ్ణిగా - తదంతర్లీను నిగా చెయ్యి - నేను దాన్ని విడచి బ్రతకలేను. నీలో ఐక్యం అయ్యేదాక నాకీ తెరువును సాధించి పెట్టు - అని కావ్యాన్ని ముగించడం అతి లోకంగా ఉంది. శివునివలెనే తానుగూడ సతీ సమేత శాశ్వతత్వాన్ని బడయాలంటాడు. కాళిదాసు కూడా ఇలాగే మేఘసందేశాన్ని ముగిస్తాడు. ఇంత కంటె కృష్ణశాస్త్రి కావ్యాన్ని గురించి చెప్పడం కావ్యగౌరవాన్ని శంకించడం అవుతుంది కవిత్వ మెవరిముల్లై కాదుకదా!

"తయా కవితయా కింవా తయా వనితయాచకిం
పద విన్యాస మాత్రేణ యయా న హ్రియతేమనః"

బొమ్మలు

శ్రీ ఇచ్ఛాపురపు జగన్నాధరావు

గదిలో కూర్చుని రేడియో వింటూంటే శ్రీపతి వచ్చాడు..."ఏం బాబాయ్ అంత శ్రద్ధగా వింటున్నారివేళ?" అంటూ.

"ఏముంది? పాట బాగుందని. కూర్చో" అన్నాను.

వాడింకా చిన్నవాడు—ఈ పాటలు వయసు ముదిరిన మా మనస్సులని పెట్టేబాధలు వాడి కేమిటి తెలుస్తాయి? ఒక్కసారి చంద్రలోకానికి ప్రయాణం చెయ్యొచ్చు; కామెట్స్‌ని వంట తిరమెచ్చు; ఈ మహాశాస్త్రవిజ్ఞానంతో ఏమైనా చెయ్యొచ్చు... కాని, ఒక్క గంటైనా కాలంలో వెనక్కి ప్రయాణించలేము. నాతికంగా, ఇలాంటిపాటలూ, ఇతర జ్ఞాపకచిహ్నాలూ మాత్రం మిగిలి, ఒక్కొక్కసారి మనస్సుని కొన్ని సంవత్సరాలు వెనక్కి తీసుకుని వెళ్తాయి. కొద్దిక్షణాలు ఈ విశాలమైన ప్రపంచాన్నీ, దానిలో తన నిస్సహాయతనీ గుర్తించుకుని మనస్స ఏడుస్తుంది...గతించినది గతించిపోయిందని తెలుసుకుని దీనంగా విలపిస్తుంది. అందుకే మాధుర్యం ఒలికించే సుఖపూరితస్మృతులకన్న దుఃఖస్మృతులే ఎక్కువ ఉపకారులు. ఆ క్షణంలో అవి ఏడిపించినా, కొంచెం దూరమయ్యాక, వాటికి దూరంగా అవుతూండడం సంతోషం కలిగిస్తుంది. మధురక్షణాలు దూరం అయినకొద్దీ ఏడిపిస్తాయ్. దీపావళిలాగ అవి సంవత్సరానికో దశాబ్దానికో ఓసారయినా రావు... వాడింకా కుర్రవాడు. ఏం తెల్సునివన్నీ?

వాడు మాట్లాడకుండా కుర్చీలో కూర్చుని పాటలు వింటున్నాడు. నేను నా ఆలోచనలలో సాగుతూంటే సంగీతం ఆగిపోయింది...రేడియో గొంతునొక్కి, "ఏం ఇట్లా వచ్చావ్?" అని అడిగాను.

"చిన్న విషయంలో నీసలహా అవసరంవచ్చింది బాబాయ్"

పాపం! ఎంత గౌరవం ఇస్తాడు నాకు! ఎవరి దృక్పథాన్నిబట్టి వారు గత చరిత్రతో సంబంధం లేకుండా మనుష్యులు ఒకణ్ని గౌరవిస్తారు. వీడూ నన్నంతే.

"చెప్పు" అన్నాను.

"నేను పెళ్లి చేసుకోవాల్ట బాబాయ్!"

వాడు చెప్పడానికి భయపడలేదు — సిగ్గుపడ్డాడు. పెళ్ళంటే ఉద్యానవనాలలో నడవడం అనీ, మేఘాలలో తేలిపోవడం అనీ వీళ్ల ఉద్దేశం... ప్రతీయువకుడూ అట్లానే అనుకుంటాడు. కాని ఒక్కసారి తెర తొలగించి వాస్తవికతకి కళ్లు తెరిచాక అందులో నిజాలు తెల్సుకుని...

"అట్లాగా? మరేం!" అన్నాను.

వాడు నవ్వాడు..."అది కాదు. మీ సలహా కావాలి" అన్నాడు.

"పెళ్ళి నీఇష్టమోయ్. అయినా, నువ్వు పెళ్ళి చేసుకుని సుఖపడాలనే నా ఉద్దేశమూను"

"అది సరేలెండి. నాన్నగారేమో రెండు ఫోటోలుమాత్రం ఇచ్చి నచ్చేదో ఒకదాన్ని ఎంచుకోమన్నారు"

"ఉత్తమం. వ్యక్తిగతంగావెళ్ళి పిల్లని పరీక్షించడం అంటే మహాఘోరం అనుకో. అయిన మాటప్రకారం ఏదో ఒకటి నిర్ణయించు"

బహుశా నన్నడగని సలహా ఇచ్చాను.

"అదంతా సరే బాబాయ్. కాని, ఆ రెండు ఫోటోల్లోనూ నేను ఏ ఒకటీ ఎంచుకోలేకుండా ఉన్నాను"



నవ్వేసున్నాను. వాడి తరువాతమాటలు నాకు తెలుసుగా! అందులో ఏది బాగుందని అడుగుతాడు. సౌందర్యం ఎవరికళ్ళకి వారి కోలాగ ఉంటుంది. వీడు పాపం నాకళ్ళు నమ్ముతాడు!

వాడు జేబులోంచి రెండు ఫోటోలు తీసి అప్పుడే నా టేబిల్ మీద పడేశాడు. ఈ పని నాకేమీ ఇష్టం లేదు. కాని వాడిని బాధించడం నాకు మరీ ఇష్టం లేదు.

"రెండూ బాగున్నై" అన్నాను.

"అందుకే కష్టం అంతా" — వాడు తేలి పోయాడు.

నిజంగా ఇద్దరు అమ్మాయిలూ చక్కగానే ఉన్నారు. అయితే ఒక అమ్మాయికళ్ళల్లో తాను సౌందర్యవతి ననేభావం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. భార్య రూపవతి అయినంతమాత్రాన ప్రమాదం లేదు. కాని ఆ సంగతి ఆమెకి తెలిస్తేనే ప్రమాదమంతా.

"నీఉద్దేశం చెప్పు" అన్నాను.

"మీమీద నేను పూచీపెట్టాను" అన్నాడు శ్రీపతి.

"చాలా కష్టమైన పూచీ.. నేనూ సౌందర్యాలపై తీర్పు చెప్పే వయస్సు దాటిపోయాను.." అన్నాను.

"అందుకే బాబాయ్ మిమ్మల్నడగటం.. సముద్రంలో మునిగిపోతూన్నవాడికి దానిసౌందర్యం ఏం తెలుస్తుంది?"

వాడట్లానే మాట్లాడతాడు. అందుకే నాకెంతో అభిమానం వాడంటే...పూచీ పూర్తిగా మీదనిపడింది.

నా పరిశీలన తప్పేమోనని మళ్ళీ పరీక్షించి ఆ ఫోటోలలో ఒకదాన్ని వాడిముందుకు త్రోశాను. వాడు చిరునవ్వు నవ్వాడు.

మరికొద్దిరోజులకి వాడిపెళ్ళి అయిపోయింది. వాడిభార్యని పరిచయం చేశాడు—పార్వతి. ఆమెని చూశాక అనుకున్నాను.....తప్పక వీడు సుఖిస్తాడని.

ఇదంతా మూడేళ్ళక్రిందట.

* * *

తరవాత ఎన్నో సంఘటనలు జరిగాయి. నాకు ఊరినించి, వాడిపెళ్ళి అయిన మరో నెలకే, బదిలీ అయింది. వాడు ఉద్యోగంకోసం ఉత్తరదేశానికి వెళ్ళిపోయాడు. తరచు ఉత్తరాలుమాత్రం వ్రాసేవాడు.

ఎందుకో ఒక్కసారి జీవితంమీద నాకు విరక్తి కలిగింది. బహుశా రోజూ పదిగంటలు పనిచేయించే ఆఫీస్‌పని మెదడుని పాడుచేసి ఉంటుంది. మూడు నెలలు సెలవుపెట్టి చింతపల్లి బయలుదేరాను. ఆ ఏజన్సీ ఊరులో, ఏకాంతంగా ప్రశాంతంగా గడుపుదామని.

అక్కడ చిన్న గది దొరికింది అందులో ఉండేవాడని. ఆ ప్రక్కన ఇంకో ఇద్దరు ఉంటూండేవారు. ఒకయువకుడూ, ఒక యువతీ. నేను వెళ్ళిన కొద్దిరోజుల కామె నొకసారి చూశాను—ఎందుకో మనస్సు గుర్తుకోసం బాధపడసాగింది...ఎక్కడో ఆమెని చూశా నింతకుముందు..

పగలంతా అడవిలో తిరిగి, సాయంత్రం భోజనంచేసి గదికి వచ్చేవాడిని. కనుచూపుమేరలో మానవులు లేనిచోట్లలో గడిపేవాడిని. రాత్రి ఏదో నవల చదివిచదివి పడుకునేవాడిని. మధ్యమధ్య నిద్రిస్తోన్న నా మనస్సు లేచి కూర్చుని అడిగేది... "ఆమె నెక్కడ చూశావ్?" అని. జవాబుకోసం తహతహలాడేవాడిని *Sub-Consciousness* లోకి జారిన ఆ జవాబు వచ్చేది కాదు.

ఆ సాయంత్రం వర్షం పడసాగింది. వేసవిలో వర్షాలు చింతపల్లికి క్రొత్త ఏమీ కాదు. మూడువేల అడుగుల ఎత్తునఉన్న అక్కడి శీతోష్ణస్థితే అది.

తగ్గాక భోజనానికి వెళ్దామని అనుకున్నాను. ఎనిమిదయేదాకా అలా కురుస్తూనే ఉంది. వాటర్ కోటు తెచ్చుకోలేదు. గొడుగులో వెడితే తడుస్తాను. నిప్పు వెలిగించి పనిమనిషి ఎప్పుడో జారుకున్నాడు.

ఆలోచిస్తూండగా అతను తలుపుతట్టుతూ పిలిచాడు..."మాష్టారూ!" అంటూ.

లోనికిరాగానే, "ఈపూట హోటల్‌కి వెళ్ళకండి. మా ఇంట్లో భోజనం చేద్దురుగాని. రండి" అన్నాడు...పాత మిత్రుడల్లే మాట్లాడాడు.

కేవలం మర్యాదకోసం వద్దన్నాను. చివరికి వెళ్ళక తప్పలేదు. ఆమె వస్తోంది. వాళ్ళిద్దరూ అన్నా, చెల్లెళ్లని తెలిసింది. వారి వివరాలన్నీ అడిగాను. నాకు సంబంధంలేని ఊరు వాళ్ళది.

కాని, ఆమె ముఖం చూసినకొద్దీ ఎక్కడో చూచానే విషయం ఇంకా స్ఫుటంగా జ్ఞప్తికి వస్తోంది... కాని ఎక్కడ?

అయితే, ఆమెకళ్ళు దుఃఖంతో బరువెక్కాయనీ, ఆమె ముఖాన్ని బొట్టులేదనీ గ్రహించాక నా ఆలోచనలు సాగలేదు.

* * *

రామారావూ నేనూ స్నేహితులం అవడానికి చాలాకాలం పట్టలేదు. అతను వయస్సుకి నాకంటె చాలా చిన్నవాడు; కాని మంచిభావాలున్న మనిషి. అక్కడే ఏదో ఆఫీసులో పని చేస్తున్నాడు.

అతని సంభాషణనిబట్టి ఒక్క సంగతిమాత్రం తెల్సుకున్నాను: ఆమె భర్త ఈమధ్యనే పోయాడని.

అనుదినమూ నేనూ అతనూ షికారు పోయేవాళ్ళం. ఆరోజు ఆమెనీ రమ్మన్నాడు. మొదట రానన్నది. తరవాత బయలుదేరింది.

ముగ్గురమూ కొంతదూరం నడిచి ఓచోట కూర్చున్నాము. ఆమె దూరంగా కనిపిస్తున్న కొండలవైపు తదేకంగా చూస్తున్నది. రామారావు నెమ్మదిగా సంభాషణలోకి దిగకుండా తలవంచుకుని గీతలు గీస్తున్నాడు. ఆ మహాప్రశాంత ప్రకృతిసౌందర్యంలో, మెదడెన్నో పరుగులు వేస్తున్నది. ఆమెకంత దుఃఖం ఎందుకు వచ్చిందీ అని ఆలోచిస్తున్నాను నేను.

ఉన్నతమైనచోటునించి కనపడాల్సినట్లు కనిపిస్తున్నాయి దూరంగా కొండలు. స్వేచ్ఛగా ఎగురుతూ సంతోషంగా అరుస్తున్నయ్ పక్షులు.

"ఏమిటి శ్యామలా ఆలోచిస్తున్నావ్?" అన్నాడు రామారావు. శ్యామల మాటలాడలేదు. ఒకసారి ఆమె కళ్లెర్రబడ్డాయేమో ననుకున్నాను.

మరి కొద్దినిముషాలు నిశ్శబ్దంగా గడిచాయి. ఎందుకో, కాలంలో ప్రయాణంచేస్తున్నట్లు అనిపిస్తూంది. ఎవరిమట్టుకు వాళ్ళం ఆలోచనలో పడ్డాము.

"చాలా ప్రశాంతంగా ఉంది కదూ?"

రామారావు మొదలు పెట్టాడు. "ఔను. చాలా" అన్నాను.

"ఈ ప్రకృతినంతటినీ మనంమాత్రం అనుభవిస్తున్నాం... పెద్దపెద్ద పట్టణాలలో దుమ్ములో ధూళిలో నలిగి మనుష్యులు..."

"మనంచేసిన పుణ్యం"అన్నాను.

శ్యామల తలదించకుండా దూరాన శిఖరాలనీ, మేఘాలనీ పరికిస్తూన్నది. ఆమెని మాటలాడించాలని ప్రయత్నిస్తూ రామారావు: "ఏమమ్మా... ఏమిటాలోచిస్తున్నావు అంత తీక్షణంగా?" అన్నాడు.

"ఏం లేదన్నయ్యా... నామాటే నే నాలోచించుకుంటున్నాను. పార్వతి ఏంచేస్తూంటుందా... అని" అన్నదామె.

"నీకా ఆలోచనతిప్పిస్తే ఇంకేమీ రాదా?"

"ఎలా అన్నయ్యా..." గాద్గదికంగా శ్యామల ఆగి తలవంచుకుంది. నేను మాట్లాడలేదు. ఈ వ్యవహారం రోజురోజుకీ లోతులకి వెళ్తూన్నది.

"ఆమె ఇట్లా అవడానికి కారణం... ఒకమనిషి అని చెప్తే మీరు నమ్ముతారా?" రామారావు నాతో అన్నాడు.

"కారణమా... ఎలా?"

"అతనికీ తెలీదేమోలెండి... ఈమె క్లాస్ మేట్ పార్వతి. జరిగినకథ ఏమిటంటే, మా నాన్నగారు చనిపోతూ దీనిపెళ్లి కళ్లమూడాలని పట్టుపట్టారు. దీనికి క్లాస్ మేట్ పార్వతి అనే అమ్మాయి ఉండేది. వాళ్లో సంబంధంకోసం ప్రయత్నిస్తూండగా, మాకాసంగతి తెలియక, మేమూ ఆ సంబంధంకోసం ప్రయత్నించాం.

"పెళ్లికొడుకు చదువుకున్నవాడట. మమ్మల్ని ఫోటో పంపమన్నాడు. మూడోరోజుకి మాసంబంధం కాక, పార్వతిని అతను ఎన్నుకున్నట్లు తెలిసింది.

"నాన్నగారికి రోజురోజుకీ ముదురుతూంది. ఆయనకోసం తొందరపడి మరో సంబంధం కుదిర్చాము... పెళ్లి అయిపోయింది.

"మరోసంవత్సరం తిరిగేసరికి అతను చనిపోయాడు... ఈమె ఇలా...

నదిలో వేగంగా ప్రయాణిస్తూ ఏదో కొండకి తగిలి ఢీకొనడానికి తొందరపడే పడవలా నామనస్సు గింజుకొంటూంది.

"దీనిలో ఇతరుల ప్రమేయం ఏం ఉందండీ?" అన్నాను.

అతను పొడిగా నవ్వాడు: "అక్కడే (*Tragedy*) అంతా ఉంది...ఆ మొదటి పెళ్లికొడుకేం చేశాడో తెలుసా? ఒక స్నేహితుణ్ని ఆ రెండు ఫొటోలలోనూ తన కొకటి ఎన్నుమన్నాడు. అతను పార్వతిని ఎన్నాడు...మానవ మాత్రులం గదా! అతనే స్వయంగా ఎన్నుకుని ఉంటే శ్యామలనే ఎంచుకొనేవాడేమో...ఈ పర్యవసానం రాకపోవునేమో నని అనుకుంటూంటాము..."

నా తల తిరుగుతోంది. ఒక్కసారి శ్యామల కళ్ళలోకి చూశాను. అవి నీళ్ళతో నిండి, ఏవో శాపాలనిస్తూన్నట్లు కనిపించాయి. ఒక్కసారి ముఖం కప్పుకుని ఆమె వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

నా జ్ఞానం, నా విశ్రాంతి, నా అహంకారం, నా సౌందర్య పరిశీలన...అన్నీ ప్రచండమారుతంలో ఎగిరి రాళ్ళకి ఢీకొంటున్నాయ్. వయ్యినోళ్ళతో శ్యామల నన్ను శపిస్తున్నది.

ముఖంనిండా చెమట పోసింది. మూడేళ్ళ క్రిందట నా చేతిలోని ఫొటోలని కాగితాలుగా చూశాను; అంతే. వాటివెనుక రక్తంమాంసంతో కూడిన మనుష్యులున్నారని నే నెన్నడూ అనుకో లేదు. ఈ నిముషంలో ఈ శోకదేవత నా అజ్ఞానాన్ని బయట పెట్టింది.

"ఎందుకండీ అలా ఉన్నారు?...అని అడిగాడు రామారావు. మెత్తని మనస్సనుకుని ఉంటాడు ... "ఎవరికర్మ కెవరు బాధ్యులు చెప్పండి! ఏం చెయ్యగలం?" అన్నాడు.

"కాదులెండి...ఈ విషాదాంతానికి నాంది వేసిన మహానుభావుణ్ని నే"నని ఎట్లా చెప్పడం? మనస్సు దుర్బలంగా ఉండడంమూలాన్నే ఇంత నీచమైనపనులనికూడా చేయించగలదు మనిషిచేత... ఆ దౌర్బల్యంలో అంత బలం ఉంది.

"అతని స్నేహితుడూ ఇంత దారుణమైనఫలితాలుంటాయని ఏమాత్రం అనుకోగలిగినా, అలాటి సహాయం చేసేవాడు కాదేమో" నన్నాను.

"అది నిజమే లెండి...కాని ఊరేమనిపిస్తుంది? అతనిమూలంగానే ఇదంతా జరిగిందని కదా?... కష్టంలో ఉన్నవాళ్ళకి దానికి ఒక కారకుణ్ని ఊహించుకోవడమూ కొంత ఉపశమనమే కదూ!"

ఔను.....అంతమాత్రాన ఆగితే అదృష్టవంతుణ్ణే!

"ఇంతకీ ఆ స్నేహితు డెవరో తెల్సునా?" ఉండలేక అడిగాను.

"ఎవరైతేనేం లెండి...తెల్సుకోవలసిన అవసరంమాత్రం ఏముంది? అతనిమీద పగ తీర్చుకుంటే మాకేం ఒరుగుతుంది?"

కొంచెం చీకటి పడుతూంది. నా మనస్సులో పూర్తిగా చీకటి పడ్డది. ఇంటికిపోడానికి లేచాం.

ఆరాత్రి అన్నం సయించలేదు. ఉదయం బెడ్డింగ్ సర్దాను.

* * *

శ్రీపతిని ఒకసారి చూడాలని చాలాకాలం నించి అనుకుంటున్నాను. ఈ సంఘటన జరిగాక వాడిని చూసే ఉబలాటం ఎక్కువైంది.

వాడిప్పుడు ఖరగ్‌పూర్‌లో పనిచేస్తున్నాడు— రైల్వేలో. అక్కడికని బయలుదేరాను.

ముందు ఉత్తరం వ్రాశాను.—ఇల్లెక్కడో వ్రాయమని. జవాబుగా టెలిగ్రాం ఇచ్చాడు.

ఆ అడ్రస్ నిబట్టి వెళ్లాను.

తలుపుతీసి పార్వతి తెల్లబోయి నిలువబడింది. అప్పటి కాంతీ, సొగసూ ఆమె కళ్ళలో కనపడక, నేను ఆశ్చర్యంగా చూడసాగాను.

"రండి" అంది పార్వతి. లోపలికి వెళ్లాను. ఒకగది నాకోసం ఉంచారు. స్నానంచేసి బట్టలు మార్చుకుని అందులో కూర్చున్నాను. పార్వతి బిస్కట్లూ, టీ పట్టుకొచ్చి, "ఆయన సాయంత్రం దాకా రారు. విశ్రాంతి తీసుకోండి" అన్నది.

"నేను బిస్కట్లు తినడంలేదు. టీ ఉంచండి" అన్నాను.

"ఆయన అట్లా చెప్పారు...కొంచెం తినరూ? ...నామీద మళ్ళా ఆయన కోపగిస్తారు. నేను ఇవ్వలేదనుకుంటారు"

ఆమె ఆదరాన్ని సుళువుగా కాదనలేక పోయాను.

"మరి—నన్ను 'మీరు' అనకండి"

నేను చేసిన పొరపాటుని గ్రహించుకున్నాను. నా ధవళవస్త్రపు కేశాలు గౌరవాన్ని పొందుతున్నాయ్!

టీ త్రాగి పడుకున్నాను. సాయంత్రం లేచే సరికి శ్రీపతి గొంతుక వినిపిస్తోంది.

"నువ్వు వట్టి మృగానివి...ఆయన మనకి తండ్రివంటివాడు. ఒక్క రాత్రి పనుందంటే అలా అవుతావేం?"

పార్వతిదే అనుకుంటాను...బాధగా, గాద్గదికంగా, ఔను...అనే గొంతుక వినిపించింది.

నా కెవరో బల్లేలతో పొడుస్తున్నట్లయింది. శ్రీపతి...ఆ యువకుడు...ఇంత పశుత్వంతో ప్రవర్తిస్తున్నాడా?

ఇంతలో శ్రీపతి నాగదిలోకి వచ్చి, తెల్లబోయి, "లేచారా బాబాయ్! ఎన్నాళ్ళకి!" అన్నాడు.

ఆ ఆనందంలో గత క్షణాల చరిత్రని మరిచిపోయాను. ఇద్దరమూ షికారుకని బయలుదేరాము.

అనేక విషయాలని గురించి మాటలాడుకున్నాము. చివరికి వాడి సంగతి వచ్చింది.

"బాగానే వెళ్తోంది లెండి...దానికి బొత్తిగా నాగరికత లేదు. అన్నీ కల్పించుకుని బాధపెడుతుంది. మూడేళ్ళనించీ ఇంతే బాబాయ్...మనశ్శాంతి లేకుండా చేస్తోంది. ప్రతీ చిన్న విషయానికీ కలుగజేసుకుంటే ఎట్లా ఏడవడం చెప్పండి?"

మనస్సప్పుడే కొన్ని సమ్మెటపోట్లు తింది. ఈపోట్లింక చాలా బాధాకరాలు కాలేవు. అందుచేతనే వాడు చెప్పినదంతా నేను నిర్వికారంగా వింటూ ఉండి పోసాగాను.

"నువ్వు కొంచెం సర్దుకోవాలి..." అన్నాను.

వాడు పొడిగా నవ్వాడు. "మీ కన్నీ తెల్సు బాబాయ్ నన్ను గురించి—నేనంత సుళువుగా నిళ్ళరూనికి వస్తానా బాబాయ్?" అన్నాడు.

"నాకు తెలుసుగా..." అన్నాను.

"అన్నీ చేసి చూశాను. కాని లాభం లేకపోయింది బాబాయ్...చివరికి — తప్పని సరిగా సరిపెట్టుకున్నాను"

"నా మూలంగా నీ మనశ్శాంతి పాడైంది ఆరోజు..." కష్టంగా అంటూన్న నామాటలకి అడ్డం వచ్చి..."మీమీద నేనేమీ నింద వెయ్యడంలేదు బాబాయ్. ఇద్దరిలో మీరు మంచిపిల్లనే నాకోసం ఉద్దేశించారని నాకు తెలుసును. మానవుడు కొంత దాకా ప్రయత్నించి విధికి వదలడం తప్పదు. ఎవర్నన్నా తన దురదృష్టానికి నిందించడం మూర్ఖత్వం..."

ఇంకేమీ మాటలాడ లేదు మేము.

రాత్రి *Night Duty* ఉందని శ్రీపతి వెళ్ళిపోయాడు. భోజనం చేసి ఉత్తరాలు రాస్తూ కూర్చున్నాను.

"ఇక్కడ రేడియో ఉందండీ. మీరు పెట్టుకోండి" అంది పార్వతి. "అట్లానే" అన్నాను.

కాని పాటలు వినేంత తేలికగా లేదు మనస్సు. లైటార్పి పడుకున్నాను—ఆలోచించసాగాను.

కొద్దిసేపట్లో ఎవరో—పార్వతి ఏడుస్తోందని గ్రహించాను. నా కెక్కినట్లుగా ఊరుకోలేక పోయాను.

లైటు వేసి, ఆమెని పిల్చాను. కొద్దిసేపట్లో వచ్చింది. ముఖాన దుఃఖపు చిన్నెలు కనపడనే లేదు!

"ఎందుకమ్మా ఏడుస్తున్నావ్?"

"నేనా?...లేదే!..."

"నేను విన్నాను—నిజం దాచకమ్మా. నాచేతిలో ఉండేపని చేస్తాను..."

ఆమె ఆగి ఆగి ఒక్కసారి..."ఒకసారే నా బ్రతుకంతా పాడుచేశారు.. ఇంకా ఏం చేస్తారు!" అన్నది.

"నే నిట్లా ఔతుందని కలగన్నానమ్మా?... వాడు నిన్ను బాధపెడుతున్నాడా?" సాధ్యమైనంత వరకూ తిన్న దెబ్బ దాచుకుంటూ అన్నాను.

"బాధ...రాత్రంతా ఎవరింట్లోనో పడక... నోరెత్తితే దెబ్బలు..."

ఆమె వెక్కివెక్కి ఏడ్వసాగింది—తక్షణం వెళ్ళిపోయింది.

రాత్రంతా జాగరం చేశాను.

* * *

ఉదయం బెడ్డింగ్ సర్ది వెళ్ళటానికి బయలు దేరేను. పార్వతి గుమ్మందాకా వచ్చి నా ప్రయాణ సన్నాహంచూసి తెల్లబోయింది.

"వెళ్తున్నానమ్మా...నీ జీవితంతో ఆట ఆడినం దుకు క్షమించు" అన్నాను.

"మీరు అడుగు పెడితే చట్టు...రాత్రి తొందరలో అన్నమాటలకి క్షమాపణ చెప్పుకుంటాను... కోపగించకండి" అన్నది పార్వతి తలవంచుకుని.

"మనసారా, పశ్చాత్తాపమే కాని, నీమీద కోపం ఏమీ లేదమ్మా..." అన్నాను.

"అయినా, వెళ్ళకద్దండీ...ఆయన చంపేస్తారు..."

కాళ్ళకి బంధం పడ్తది...వాస్చ్చేదాకా ఆగక తప్పింది కాదు.

కాఫీ తాగుతూంటే, పార్వతే మళ్లా రాత్రి ప్రసక్తి తెచ్చింది...వారించాను.

ఆ సాయంత్రం ఎన్నో అబద్ధాలాడి, ఇంటికి బయలుదేరాను. రైలెక్కుతూ శ్రీపతితో అతి పతీశ్నంమీద అనగలిగాను..."విధికి ఎలానూ వదిలిపెట్టిన నీ జీవితాన్నామె సుఖానికి కొంత వినియోగపడనీ" అని.

రైలులో కొంచెంసేపటికి నిద్రపట్టింది.

నా గదిలో కూర్చున్నాను...రేడియో వింటున్నాను.

శ్రీపతివచ్చి కుర్చీలో కూర్చుంటూ నాచేతికి రెండు ఫోటోలని ఇచ్చి, "ఈ ఫోటోలు చూడండి బాబాయ్. ఒక అమ్మాయిని పెళ్లి చేసుకోవాలి. నా కళ్ళకంటె మీ కళ్ళని నే నెక్కువగా నమ్ముతాను. ఏ అమ్మాయి బాగుందంటారు?..."అని అడిగాడు.

రెండింటినీ పరిశీలించాను. ఒక ఫోటో ఎంతు చేతనో వాడికి ఇవ్వడానికి నిశ్చయించాను.. కాని, ఏదో బలీయమైన శక్తి నా చేతిని రెండో ఫోటో మీదకి పంపుతూంది. ఏదో మహాశక్తి ఆ భావాన్ని కూడా దూరంచేసి, నా చేతిని పార్వతి ఫోటోదగ్గరకి పంపింది...నవ్వుతూ దాన్నే వాడికిచ్చాను.

పెద్దగాలి వేసింది. రెండో ఫోటో కిటికీలోంచి ఎగిరింది. నేనూ శ్రీపతీ, నవ్వుకున్నాము.

నాకు తెలివివచ్చేసరికి పొలాలూ చెట్లూ కిటికీలోంచి వేగంగా ప్రయాణం చెయ్యడం చూశాను. అటువైపు తిరిగి మళ్లా కళ్లు మూసుకున్నాను.



విషాదాంత వివాహ ముహూర్తము

శ్రీ రాళ్లపల్లి గోపాలకృష్ణమూర్తి

ప్రపంచములో ఎన్నియో రకముల విషాదగాథలను వినియున్నాము. వైవాహిక జీవితమున మహాక్లేశము ననుభవించుచు నలిగియున్న స్త్రీ రత్నములు పలువురున్నారు. నానా విధములుగా, వియోగ దుఃఖములపాలై, కృశించుచున్న యువతీమణులు ఎందరో కలరు. కాని, శ్రీమతి—యొక్క వైవాహిక దుఃఖచరిత్ర అభూతపూర్వము; మహాఘోరము; హృదయ విదారకము. జ్యోతిశ్శాస్త్ర పరిశోధనపరాయణులకు చదువరులకు ఉపయోగపడగల విషయములు కొన్ని ఈ విషాదాంత వివాహ సందర్భములో కానవచ్చుటచే, ఈ కథ వ్రాయ బూనితిని.

ఈ క్రిందనున్నదే ఆమె నిరయనరాశి చక్రము. నవాంశకుండలి సయితము ప్రక్కనే చూపబడినది:—

	చ		శ
గు	రాశి కుండలి —		ల కే కు
రా			
	ర కు	బు	

ప్రశంసలో నుంచునది వైవాహిక జీవితమగుటచే, సప్తమభావమును మాత్రము ముఖ్యముగా పరిశీలింతము. ఆ భావములో రాహువున్నాడు. కర్కాటకములో నీచకుజుడు కుటుంబభావములో నుండుట. ఇది దోషము లనవచ్చును. ఐనా, కర్కాటక లగ్నమునకు కుజదోషములేదను అపవాద మొకటి యున్నది. సప్తమాధిపతి శని, పంచ్రెండవ రాశిలో నుండి, లగ్నభావములో నే నిలిచినాడు. శుభగ్రహములు బృహస్పతి సౌభాగ్య స్థానములో నున్నాడు. అతఃపూర్ణదృష్టి ఈ శనిపై నున్నది. కనుక, శని అశుభుడనలేము. ధనభావములోనున్న కుజునికి సప్తమభావముపైన దృష్టిలేదు బృహస్పతిపైన కుజుని దృష్టియున్నది కాని, వారిద్దరు పరస్పర మిత్రులే కదా? నవాంశలో, కుటుంబాధిపతి రవి బలపడినాడు. అంశలగ్నమునకు చక్కని గురుదృష్టియే కలదు. పాపగ్రహదృష్టి లేదు. మొత్తము మీద, సప్తమభావము మిశ్రఫలముకలది యనవచ్చునేమో? ఇక, చంద్రలగ్నమునుండి సప్తమ స్థానములో శుభగ్రహము బుధుడున్నాడు. ఈ బుధునిపైన కుజదృష్టి దోషమనవచ్చును. కాని, ప్రబలమైన గురుదృష్టికి వేలవచ్చునా? ఈ యోగములు సప్తమభావ ఫలమును సంపూర్ణముగా చెరచినవనుట మాత్రము కష్టము.

కు	బు గు	శ	రా
	అంశ కుండలి —		
శు			ల ర
కే		చ	

జన్మనక్షత్రము భరణి. జనన కాలమునకు ఉడుదశా పద్ధతిలో శుక్రమహాదశా శేషము 5 సం॥, 11 మాసములు, 21 దినములు.

ఇంచుమించుగా, ఇరువదిరెండు సంవత్సరముల వయస్సు వచ్చునప్పటికి చంద్రమహాదశ ముగిసినది. చంద్రుడు లగ్నాధిపతి; సప్తమాధిపతి (శని) కి

లాభస్థానములో నున్నాడు. ఇతనికి లాభస్థానములో బృహస్పతియుండుట. ఈ చంద్రునిపైన పాపగ్రహ దృష్టి కానరాదు. అంతా బాగున్నది; అదృష్టమొక్కటే కొదవ. జాతకురాలికి వివాహమే కాలేదు. అదిపోగా, ఈ దశలోనే జాతకురాలి తల్లితండ్రులకు వివాహ విచ్ఛిత్తి అయినది. ధనవంతుల ఇంటి ఏకపుత్రికయగు జాతకురాలి తల్లిని అభాగ్యుడు తండ్రి పరిత్యజించి, 'చట్టసమ్మతముగా, విడాకులు పంచుకొన్నాడు. జాతకురాలిని, తమ్ములను, తల్లిని సహా, పోషించుబాధ్యత మాతామహులపైన పడినది. కాని, దైవము ఓర్వలేదు. ఆ మాతామహుడు, మాతామహిసహా, ఈ చంద్రదశలోనే పరలోక ప్రయాణము చేసినారు. తరువాత కొన్నాళ్ళకే, గిట్టనివారి కుట్రలవలననేమి, దాయాదుల కోర్టు వ్యవహారముల వలననేమి, జాతకురాలి తల్లి తన తల్లితండ్రుల ఆస్తిని సర్వస్వమును పోగొట్టుకొన్నది. సంసారము అనాథస్థితికివచ్చి పశుబాట్ల పాలయ్యెను. ఈ సౌభాగ్యమంతా చంద్రమహాదశలోనే! లగ్న దశమాధిపతులకు గల పరివర్తన రాజయోగపు ఫలమేమో!

చక్కని తెలివితేటలు కలది జాతకురాలు. మంచివాగ్ధోరణి ఆమెది. కొంతకాలము కలాశాలలో విద్యసాగించి నెగ్గినది. కాని, ముగ్గురు తమ్ములతోడి సంసారమును, అనాథయగు తల్లిని సయితము, పోషించవలసిన భారము దుర్దైవ పరిపాకవశమున తనపైన బడుటచే, ఆ వివేకవతి విధిలేక ఏదో ఉద్యోగములో ప్రవేశించి ద్రవ్యార్జనకు పూనుకోవలసి వచ్చెను. తన వివాహము, స్వార్థము, మానుకొని సర్వశక్తుల నుపయోగించి, ధైర్యముతో, పట్టుదలతో, ఆమె సంసారమును కుజమహాదశలో నిర్వహించినది. భర్త ఇంటిలో కాపురము చేయుచున్నయెడల, తమ్ములను, తల్లిని, పోషించుట సామాన్యముగా సాధ్యముకాదు కనుక, యవ్వనపు ఆశలను అణచిపెట్టి జాతకురాలు వివాహప్రస్తావమే తలపెట్టలేదు. గొప్ప స్వార్థత్యాగ మామెది.

రాహుమహాదశ ఆరంభమైనది. సప్తమభావములోనున్న రాహువు ఊరకుండగలడా? ఇంతలో, ఎప్పుడో, వయస్సు ముప్పది సంవత్సరములు దాటినది. వైవాహిక జీవితమును సంపాదించుకోవలెనను ఆశ మనస్సులో చెలరేగకుండ ఆ తరుణి ఎంతకాలము కడపగలదు? కాని, సంసారభారమును నిర్వహించువారు లేరు. పొంగి ప్రవహించుచున్న తారుణ్యము వలని తీయని ఆశ లోకవైపు, స్వధర్మ నిర్వహణమందలి శ్రద్ధ వేరొక్కవైపు, ఆమె మనస్సులో ఘర్షణమునకు వచ్చినవి. ఇంతలో, రాహుమహాదశలో సప్తమాధిపతి శని అంతరమురాగా, ఆస్పర్థలో కడకు ఆశే గెలిచెను. ముప్పదిఅయిదు సంవత్సరముల వయస్సులో, ఎవడో, దర్శనీయ విగ్రహము కలిగి, నలువది సంవత్సరములు వయస్సుగల అనురూపుడైన పురుషుడొకడు, తగిన అంతస్తులోనున్నవాడు, వివాహము కావలెనని కోరువాడు, దైవవశాత్తుగా జాతకురాలి కంటబడి ఆమె హృదయము నాకర్షించెను. ఇన్నియేండ్లుగా, ఇనుపకచ్చడాలు కట్టుకొనియున్న ఆ యువతి ధైర్యము పలుచబారినది. ఈ సదవకాశము వ్యర్థపరచుట ఆమె దృష్టిలో యుక్తముగా నుండలేదు. తరువాత అచిరకాలమందే నిశ్చయము. తటాలున వివాహమునకు వారిరువురు సమ్మతించినారు. కంకణబలము కలిసివచ్చినదని అందరు సంతసించిరి. ఆ పురుషుని జాతకమును పరీక్షించవలెనను శ్రద్ధ ఆమెకు కలుగలేదు. పరీక్షచేయించినచో, కార్తాంతికులు ఒకటిపోయి ఒకటి చెప్పిరేని, మనస్సునకు లేనిపోని సందేహములు రాగలవు. వివాహమగుట అసాధ్యమనిపించునంత వయస్సువచ్చినది. అందులో, ఆమె పరిస్థితులు సైతము ఆకర్షకములుగా లేవు. తగినవరుడు లభించుట మహాప్రయాస. ఆ వయస్సులో అందకాడు దొరకుట మరింత అపురూపము. ఇట్టి సందర్భములలో సులభముగా, దైవానుకూల్యమువలన, వచ్చినవానిని గూర్చి జాతకాది పరీక్షచేయుట అసంగతము కదా? వరుడు సయితము జాతకపు పట్టింపులేనివాడే. సాధ్యమైనంత త్వరలో వివాహము జరుపుటే మేలని వారిరువురు నిర్ధరించినారు. అందుబాటులోనున్న ఏ నక్షత్ర సూచకుడో, ఏ పురోహితుడో, ముహూర్త మొకటి వారికి సిద్ధపరచి ఇచ్చినాడు. వివాహమహోత్సవము మహదానందముతో జరిగినది. ధన్యురాలనైతినని జాతకురాలు నెమ్మదిపడినది. త్వరలోనే నిషేకమునకు తగిన శుభదినమొకటి చూచుకొని తన సంసారమును తాను చేరుకోవచ్చునని ఆశ.

వికృతి సంవత్సర మాఘశుక్ల దశమినాడు జరిగినదీ వివాహము. నాడు శుక్రవారము; నక్షత్రము మృగశిర. దిన శుద్ధిరమ్యముగా నున్నది. గోచారములో జాతకురాలికి ఆరింటశని, పదునొకండింట గురువుగల కాలమది. గురు శని బలము బాగున్నది. ముహూర్తము క్షేమతారలో. ఇంకేమి కావలయును.

ఆనాడు సాయంకాలము 5-80 పి. ఎం. (*I.S.T.*) గంటలవేళ ముహూర్తము. ఉత్తమమని గోధూళిలగ్నమును నిర్ణయించినారు కాబోలు! నిర్ణయించిన కాలమునందే నిర్విఘ్నముగా శుభముహూర్తమును సాధించినారు పురోహితులు. నిరాడంబరముగా, ప్రశాంతముగా, మూడు ముళ్లు పడినవి. వధూవరుల అంతస్తుకు, వయస్సునకు, ఆత్రమునకు తగినరీతి వివాహము జయప్రదముగా జరిగినది. జాతకురాలి ఆశా

హము పండినది. ఏండ్లకొలదిగా, ఆశలు నెరవేరని నిండు జవ్వనములో గుటుకలు మ్రింగుచుండిన యువతి కదా ఆమె ?

ఆ ముహూర్తమునకు స్పష్టగ్రహకుండలి ఈ క్రిందనున్నది. ఉపయుక్తములైన కొన్ని సహమ బిందువులు, ఇంద్రాది నూతన గ్రహములు ఇందు చూపబడినవి.

రా 20-20 కు 19-35 శు 19.33 గు 14-45 VII 11-51		X 10-50	చ 25.36 భ. మ. స 29-38
ర 27-1 బు 10-10	(సాయనము)		వి.స. 5-0 వ 5-42 (వ)
	వివాహ ముహూర్తము.		I 12-16 యమ 20-12 భ స- 23-58
పు.స. 10-61	వి.మో.స 20-57	శ 1-17 R ఇ 19-21 R	కే 20-20

[సూచన :—

వ = వరుణుడు ; ఇ = ఇంద్రుడు ; యమ = ప్లూటో. భస = భర్తృ సహమము. పు. స. = పుణ్య సహమము. వి. మో. స. = వివాహ మోక్ష సహమము. భ. మ. స. = భర్తృమృతి సహమము.]

ఈ ముహూర్తపు చక్రమును క్షణమాత్రము గమనించినచో, పాఠకమహాశయుల గుండియ లవియ గలవు. చిత్తగింపుడు,

కేంద్రములలో శుభగ్రహములు లేవు. గ్రహములే ఉండరాని సప్తమభావములో బుధుడున్నాడు. బుధుడు శుభగ్రహమైనా, ఇది పెండ్లికి మహాదోషము. ఈ క్రింది వాక్యము చూడుడు :—

" క్రూరోవా, యదివా సౌమ్యో
లగ్నాచ్చంద్రాచ్చ, ఖేచరః,
ఏకోవాయది జామిత్రే,
మృత్యుః ప్రాణ హరోభవేత్ "

(సప్తర్షి మతము).

అందులో బుధుడు కుటుంబాధిపతి. వివాహకాలములో ఇతడు స్తమించుచుండెనని అర్థము !

వివాహమునకు రమారమి మూడు గంటల ముందు ఈ బుధునినుండి సార్థకేంద్రవేధను సంపాదించుకొన్న చంద్రుడు ఆబుధ తేజస్సును కోణ దృష్టితో లగ్నాధిపతియగు రవికి, కేంద్రదృష్టితో భర్తృస్థానాధిపతియగు శనికి, సంయోగముతో వరుణునికి, అందజేయుటకై పరుగిడుచున్నాడు. ఈ తేజోదానము రవికి 8 30 పి. ఎం. (I st) లో జరుగును. అప్పటికి వివాహపు తంతు ముగిసియుండగలదు. తెల్లవారి 4.52 ఎ. ఎం. ($I.st$) లో శని ఈ తేజస్సును సంపాదించగలడు. అప్పటికి వివాహ సంరంభము శాంతించియుండును. తరువాత ఆ మధ్యాహ్నము 1.40 పి. ఎం (I st) గంటలకు ఈ తేజస్సు వరుణగ్రహమును చేరుకోగలదు. మరి, అప్పుడేమో ? వివాహసహమ బిందువు వరుణసంయోగమునే ఆత్రముతో అభిలషించుచుండుట పాఠక మహాశయులు గమనించియుందురు. దైనిక చలనవశమున ఈ బిందువు అప్పటికి వరుణగ్రహ సంయోగమునందే ఉండగలదు. అగుటచే, మహాదోషదూషితమైన బుధుని తేజశ్శక్తి చంద్రుని దౌత్యముద్వారా లగ్నాధిపతిని (పెండ్లికుమార్తెను), సప్తమాధిపతిని (పెండ్లికుమారుని) కలుసుకొని, తరువాత అచిరకాలమందే, వివాహసహమము పైనున్న వియోగకారి వరుణునితో చేరుకోగలదనుట ! ఇది ప్రమాదకారి !

అష్టమ స్థానము నొక్కసారి కటాక్షింపుడు. అచట గొప్ప కోలాహలము జరుగుచున్నది. గురు శుక్ర, కుజ, రాహువులచట సమావేశమైనారు. అష్టమ స్థానమును సామాన్యముగా, సౌభాగ్యస్థానమనుట మనవారి సంప్రదాయము. అంగారక వారమును మంగళవారముగా వ్యవహరించినట్లు కాబోలు ! వరాహమిహిరాచార్యుడు మాత్రము దీనికి 'భర్తృ మరణ' స్థానమనియే నామకరణము చేసినాడు. అట్టి అవాచ్యపుపేరు రుచించక మనవారు దీనికి ఈ 'మడుగు' పేరు పెట్టిరి. అది యట్లుండె.

అచట శుక్రకుజాలకు యుద్ధము జరుగుచున్నది. ఆనాడు 9.30 పి. ఎం. (I st) కి ఖగ్రగలాళము శుక్ర కుజసంయోగము. గ్రహ యుద్ధము జరుగు దినమును శుభకార్యముల కుపయోగింపరాదని పెద్దలు శాసించినారు శుక్రకుజులు సూర్య కుటుంబములో కాముకీ కాముకులు కదా ? వారి యుద్ధము వివాహ విషయమున లోపముగా పరిగణించనేల ? అందురేమో. మంచిదే. కాని, ఈ యుద్ధము జరుగుచుండుట పుష్పశయ్యపైన కాదు, భయంకర కాలసర్పము యొక్క ముఖమునుండి 'భుస్సు' మని బయలుదేరుచున్న ఘోర విషాగ్నిజ్వాలలలో ! రాహువు ముఖమునకు అత్యంతిసమీపమునందే (34 కళలలో), ఇంద్రయముల సరినడుమ, వీరి సంయోగము ! దీనిఫల

మెట్లుంచునో, చదువరులు ఊహించుకో గ ల రు. అదికాక, ఈ సంయోగము జ రు గు ట 'అష్టమ (మృత్యు) స్థానమందు. అష్టమాధిపతి గురువు (దేవపురోహితుడు) మెల్లగా వె ను క వై పు న కూర్చుండి పెండ్లిమంత్రములు పాడుచున్నాడు. అపర మంత్రములు కలిపిపాడగలడేమో ఈ మహానుభావుడు? గాంధర్వవివాహములో కలుసుకొన్న తరువాత పండ్రెండు గంటలకే ఈ కాముకీ కాముకులు మహా రాహువు ముఖద్వారమును ప్రవేశించగలరు. వారిని ఈ రాహువు ఏమిచేయగలడో?

వివాహమోక్ష సహమము రాహువునకు పూర్ణ త్రికోణదృష్టిలో నున్నది. అనగా, రాహువునకు ఈ బిందు పై పరిపూర్ణాభిమానమనుట. వివాహమైన మరు దినమే శుక్రకుజులిరువురు రాహుముఖ ప్రవేశము చేయుచు ఈ బిందువునకు సహ త్రికోణదృష్టికే రాగలరు. మిథునరాశిలోనున్న 'భర్తృ మరణ' సహమమునకు బుధుడధికారి. ఇతడు సప్తమభావములో కూర్చుండి మహాదోషి అయినాడు కదా? ఇతని తేజస్సును లగ్నాధపతియగు రవికి అందచేసిన తరువాత చంద్రుడు ఈ సహమమును పరామర్శించియే సప్తమాధిపతికి (శనికి) తేజోదానము చేయవలసి యున్నది. వివాహమైనతోడనే. ఏమిదీని యర్థము?

ఏ మహానుభావుడు నిర్ణయించి ఇచ్చెనో ఈ సుముహూర్తమును?

అది యట్లుండె.

'తిథివార నక్షత్రలగ్నాదే,
ర్ముహూర్తం సదసత్ఫలం
తత్సర్వం జాతకాధీనం
న స్వతః ఫలదం మతం."

అను గర్గవాక్యము ప్రకారముగా, వ్యక్తిజాతకము ననుసరించియే కదా ముహూర్త ఫలము వ్యక్తము కాగలదు? వరుని జాతకము మనకు దొరకినది కాదు. వధువు జాతకముతో మాత్రమే ముహూర్తచక్రమును పోల్చిచూతము కాక. ఆమె జాతకసామగ్రి ఇది:—

జన్మ దినము	...	20—11—1915.	
జన్మకాలము	...	9—43 *P.m. (L.M.T.)*	
		భా. క.	
	అక్షాంశలు	17—28 ఉత్తరము	
జన్మస్థానపు		గ. 2 పే.	
	రేఖాంశా	. 5—14—12	
	కాలము		పూర్వము

గు 18-40 పి.స. 27-37	X 25-55	చ 15-43 క.బం.స. 28.28	భి.భా.స. 12-22 వి.మో.స 26-48
VIII 27-51 శ 12-5 రా 11-57	[సాయనము]		యమ 2-51 శ 16-4 I 28-49
పు.స. 17-16	పెండ్లికూతురు		ఇ 2-37 కే 11-57 ప్రే.స16-26 శు 20-58
మా.స.29-38 భ.స. 23-55 స 14-54	బు 13-17 ర27-16		వి.స. 12-44 భ.మ.స. 26-43

జాతకఫలములను బట్టించి, ఈ సుముహూర్తము జాతకురాలి కెట్లున్నదో, చూతము:—

(i) వివాహలగ్నము జన్మకాలపు కేతు గ్రహ స్థానమందే ఉన్నది. కేతువును మోక్షదాయకుడని కదా మనవారు పిలిచిరి? ఇతడు వివాహమునకు ముక్తి మార్గము చూపంచునేమో?

(ii) జన్మకాలములో రాహువుతో చేరి వరుణుడు సప్తమభావములో నున్నాడు. వివాహకాలమున వెదకుకొనిపోయి సప్తమభావమును నికరముగా ఆ జన్మ వరుణస్థానమందే నిలిపినారు ముహూర్తికులు. వియోగప్రియుడు వరుణుడు. వాని ఫలము కదా సప్తమభావమునకు వీరు ఆహ్వానించుట?

(iii) జాతకములో రవి వృశ్చికాంతమున గండసంధిలోనున్నాడు. ఇతనికి కుటుంబాధిపత్యము. వివాహమునాడు ఈ రవి కుంభరాశిలో 27 వ భాగలో నున్నాడు గదా? విశేషమేమందురా? ఇది జన్మ రవికి నిందుకేంద్ర స్థానము. జన్మకుండలిలో అష్టమ (మృత్యు) భావము కుంభరాశిలో 27 భాగలమీద 51 కలలోనున్నది. వివాహకాలపు రవి వివాహానంతరము రమారమి ఇరువది గంటలలో అచ్చటికి చేరుకోగలడనుట భయావహము. కంకణ విసర్జనమైనా కాకమునుపే, కుటుంబాధిపతికి ఇట్టి దురవస్థవచ్చుట ఈ లగ్నకాలపు ఫలము.

(iv) లగ్నములోనున్న మాయావి ఇంద్రుండు జన్మకాల బృహస్పతితో సార్థకేంద్ర దృష్టిలో నున్నాడని చదువరులు గ్రహించియుందురు. ఇది సన్యాసమునకు,——అథవా, కపట సన్యాసమునకో——తగినయోగము. ఇట్టి బృహస్పతికి

ముహూర్తకాలములో మృత్యుస్థానాధిపత్యమిచ్చి, అచటనే అతనికి స్థానము కల్పించినారు మౌహూర్తికులు. అతని అధికారమునకు తగిన ఫలమే కదా ఈ మహానుభావునినుండి రాతగినది ?

(v) జాతకచక్రములో 'భర్తృభాగ్య' సహమమను బిందువు మిథునరాశిలో బుధుని యాజమాన్యములోనున్నది కాని, ఆ బుధుని ద్వేషించుచున్న వరుణునితో పరిపూర్ణ త్రికోణమైత్రి ఈ బిందువునకు కలదు. పెండ్లికాలమునకు దీనిచలిత స్థానము కర్కాటకరాశిలో 14½ భాగ; అనగా, ముహూర్తకాలపు బృహస్పతికి ఇది స్నేహదృష్టికి వచ్చినదనుట భర్తృభాగ్యము మృత్యుస్థానాధిపతి కటాక్షమునకు లోనైనదని ముహూర్తము సూచించుచున్నది.

మేరువు ప్రాసలవంటి ఈ యోగములు చాలును. చిల్లరదోషముల ప్రశంస ఏల ?

పోనిండు. దైవగతి దుర్నివార్యము. దుష్టగ్రహవైషమ్యముగల దుర్ముహూర్తమున వివాహముచేసుకొన్న ఆ సీమంతినికి తీరరాని పరితాపము మాత్రమే ఫలమైనది. వివాహమైన మరుదినమే, ఆ ఉల్లాసములో, ఆ ఉత్సాహములో, ఏమి పొరపాటు జరిగెనో, ఎవరు బాధ్యులో, చెప్పజాలము. ఆకస్మికముగా, ఆమె భర్త మోటారుకారు ప్రమాదముపాలై, క్షణములో ఇహలోక యాత్ర చాలించుకొన్నాడు. అప్పటి ఆ యువతి అవస్థ వర్ణింపనలవి కానిది. పెండ్లిపీటలమీద పెట్టించుకొన్న పసుపు పారాణి గుర్తులు మాయకముందు, వివాహకాలమున అత్యుత్కంఠతో వరునితో మెడలో వేయించుకొన్న పుష్పదామము వాడకయుండ, భర్తకు ఔర్ధ్వదైహిక క్రియలు చేయవలసివచ్చిన ఆ పెండ్లికూతురు హృదయము ఎన్ని పరియలై ఏమయ్యెనో, ఊహింపజాలము. ఇంతకన్న మహాఘోరము, హృదయ విదారకము, అగు దుర్విధివిలసనమును వినగలమా ? ఇరువదినాల్గు "గంటల కాలమైనా నిలువలేని, స్వప్నప్రాయమైన ఈ సౌమంగల్యముకొరకేనా తనయవ్వనము నామె మీదు గట్టియుండినది? అభాగ్యుడైన ఆ భర్తను ఆమె స్పృశించినదైన ఎరుగునో, ఎరుగదో ? పాపము !

'ఆమె విధి అట్టిది.' అని తేలబలుకుట బహు సులభము. వివాహమునకు ముహూర్తము పెట్టి ఇచ్చియా పుణ్యముకట్టుకొన్న వారి విధి ఎట్టిదో ? విషము ప్రాశనిచ్చినవారి నీతి ఎట్టిదో, ఈ ముహూర్తము నిచ్చినవారి నీతిసయితమట్టిదే యనుటకు సందేహము లేదు. అది యట్లుండె.

జాతకములో ఇట్టి ఘోర పరిణామమును సూచించగల దశ ఎట్టిదో, విమర్శించుట శాస్త్ర దృష్టిలో ప్రయోజనకారి. రాహుదశలో శనియంతర మన్నచో, ఈ ఫలమునకు చాలునా ? ఇట్టి దశ ఎందరికో రాగలదు. స్పష్టలగ్న సాహాయ్యముతో సాయనకుండలిలోని దేవమాన దశ ఎంతిమాత్రము సూచింపగలదో చూతము.

జాతకురాలి యోగ్యత గొప్పది. లగ్నాధిపతి చంద్రుడు ఉచ్చగతుడై ఏకాదశ భావములో నున్నాడు. పైగా, వర్గోత్తమాంశ. ఆ చంద్రుని పైన బుధ, వరుణ, గురు, శని, కుజుల దృష్టికలదు. జాతకురాలి హృదయము పుష్పముకంటె మృదువైనది వజ్రముకంటె కఠినమైనది. మంత్ర స్థానమందలి బుధునిపై ధర్మస్థానమందలి బృహస్పతియొక్క శుభ దృష్టియుండుటచే, చక్కని వివేకము, ధార్మికచిత్తవృత్తి, మంచి ఆలోచనా శక్తికలవు. గురుచంద్రుల స్నేహదృష్టికి ఫలముగా, ధారాళబుద్ధి, దయాశీలత వచ్చినవి. బుధచంద్రులకు కల వరుణ వేధకారణముగా, ప్రతిభాయుతమగుబుద్ధి, వాదమునకు లొంగని వాక్పాటవము, స్వాతంత్ర్య ప్రియత్వము, స్వాభిమానదృష్టి, వ్యధికరణ స్వభావము, సిద్ధమైనవి. కాని ఈ బుధచంద్రులపై శనికిగల మిత్రదృష్టి పుణ్యమున జాగరూకత, కార్యదక్షత, దూరదృష్టి, సహనశక్తి చేకూరి యున్నవి. ఆర్జనపటుత్వము, ఆర్థికస్వాతంత్ర్యబుద్ధి. బాధ్యతాయుత ప్రవర్తనము, ఇవి గురుశనుల మిత్రదృష్టి ఫలము.

ఇదంతయు కడురమ్యముగా నున్నది. కాని, సప్తమభావ ఫలము మాత్రము స్పృహణీయముగా లేదు. వరుణ, రాహువులు అందుండుట లోపమే. సప్తమాధిపతి శని లగ్నముందుంట తప్పుగా భావించరాదు. వైవాహిక జీవితమందు శ్రద్ధ, అనుకూలుడగు భర్త లభించుట, ఇవి రావలసిన ఫలములు. కాని, విశేషమేమనగా, ఈశని లగ్నమున కొంతదూరములో నున్నాడో, రాహు వరుణులు సప్తమభావమునకంతే దూరములో నున్నారు. ఇది యొక విధముగా కర్తరీ దోషమువంటిది. ఆశ, విరహము, ఈ రెండింటి

నడుమ జీవితము అల్లాడుచుండుననుట దీని యర్థము. కుజశుక్రులకు చక్కని త్రికోణదృష్టి యున్నది. దాంపత్య జీవితమునకు తగిన మనఃపరిపాకము, దేహ పాటవము, భావశబలత, కాంక్షా ప్రాబల్యము, ఇవి దీని వరప్రసాదము. కాని, ఆ శుక్రుడు ఆరింట నుండి సౌఖ్యము, భోగము, 'పూజ్య' మను చున్నాడు. ధర్మస్థానమందలి బృహస్పతిగారినుండి ఈ శుక్రునికి కేంద్రవేధ. ఏదో ధర్మమునకు కట్టు బడి, సుఖదూరురాలై, మనోవైకల్యము పొలగుట ఈ గురువు ననుగ్రహము. బుధుడు విషయ సుఖస్థాన ములోనుండి వరుణుని కేంద్రవేధకు గురి అయి యున్నాడు. సుఖానుభవము శూన్యము; కారణము బుధుడు, తృతీయాధిపతి. శని గురువులకు కోణములో కుజ వరుణుల కేంద్రములో, లగ్నాధిపతికి (చంద్రు నికి) సమసప్తకములోనున్న ఈ సోదర స్థానాధిపతి, అప్రయోజకత్వమో, వ్యధికరణ చిత్తవృత్తియో, అసం ప్రేక్ష్యకారిత్వమో, ప్రధానగుణముగాకల సోదరుల రక్షణమే తనకు విధ్యుక్త ప్రధానధర్మముగా ఏర్ప రుచుకొని, దీక్షతో కష్టపడి ఆర్జించిన ద్రవ్యమం తయు వారికొరకై వ్యయపరచుట, స్వార్థమునుమరచి పోయి జాతకురాలు సుఖదూరురాలైనదని వే నోళ్ళ చాటుచున్నవి. మాతృస్థానాధిపతి శుక్రునికి, పితృ సహమము నంటుకొనియున్న పితృసహమాధిపతి గురు వునకును, కేంద్రవేధ పరస్పరము గానున్నది. వారి రువురికి గిట్టదు. శుక్రుడు లగ్నమునకు సార్ధ కేంద్ర స్థానములో షష్ఠభావమును చేరుకొని, ధర్మాధిపతి గురువునుండి కేంద్రవేధపాలై, వివాహసహమమునకు కేంద్రవేధ ఇచ్చుచున్నాడు. సుఖదూరురాలైన తల్లి స్వాశ్రయస్థానములో ఆస్తిని కోలుపోయి, అగతిక రాలై, జాతకురాలి వివాహమునకు ప్రతిబంధక సామగ్రి అయినదనుట.

మొత్తముమీద, జాతకురాలిది గొప్ప స్వార్థ త్యాగము. మీన గురువు అనుగ్రహమిది. ఇట్టి పరి స్థితులలో, సాధ్యమైనంత త్వరలో ఎవరినో ఒకరిని పెండ్లిచేసుకొని పుట్టిన ఇల్లువదలి 'హాయి'గా సొంత కాపురము చూచుకొందమనుకొనువారే తరుణులలో అనేకులు మనకు ప్రపంచములో సాధారణముగా, కానవచ్చువారు. కాని, స్వబుద్ధి పూర్వకముగా తాను ఏర్పరచుకొన్న జీవిత లక్ష్యము యుక్తమా, ఈ నిశ్చయములో వివేకమున్నదా, అను చర్చతో మనకు పనిలేదు. ఎవరెవరికి తోచినరీతి, చదువరులు తామే సిద్ధాంతీకరించవచ్చును.

జాతకచక్రములో గ్రహములున్న విశిష్టభాగల తాత్పర్యమెంత సూటిగా అతుకుచున్నదో, గమనిం పుడు. 'ఆదర్శ'ములకు ప్రాధాన్యమిచ్చు భాగలో వ్యధికరణశాలి వరుణుడున్నాడు. శనియున్న భాగ 'ధర్మపరిపాలన శ్రద్ధ'ను సూచించునట్టిది. 'అవివే చన' అను అర్థమిచ్చు భాగలో వివాహసహమము స్థానము చేర్పరచుకొనియుండుట. వివాహకారకు డగు శుక్రుడున్న భాగ 'అనిశ్చయజ్ఞానము'ను తెలుపునట్టిది. రవి (సంకల్పము) పురాతన దుష్క ర్మానుభవము'ను తెలుపు గండసంధి ప్రదేశములో నున్నాడు. ఏమి వీని సామరస్యము? అసామాన్య ములైన ఆదర్శములవలన గృహిణీధర్మమునకు భిన్న మైన మార్గములో ధర్మశ్రద్ధ యేర్పడి, వైవాహికజీవిత విషయకమైన అవివేచన, అనిశ్చయ జ్ఞానము, ఫల ముగా సంకల్పము ప్రాచీన కర్మానుభవమునకు దారి తీసినదని అర్థమిచ్చును కదా?

సప్తమాధిపతి శని ధర్మ శ్రద్ధకలవాడగుటచే, వైవాహిక జీవితములో సయితము జాతకురాలు ఎంతో దీక్షతో గృహిణీధర్మమును పాలించియుండు ననుటకు సందేహములేదు. కాని, వరుణవేధితులయిన బుధ (బుద్ధి) చంద్రులు (మనస్సు) శనియొక్క సప్త మాధిపత్యమును త్రోసి రాజుచేసి ప్రవృత్తి వేరుమార్గ మునకు ప్రేరేపించినారు. పుణ్యసహమము శనితో సమసప్తక వేధవలన దెబ్బతినినది. వైవాహిక జీవిత ములో జాతకురాలి పూర్వపుణ్యము పండలేదు. భర్తృమరణ సహమమునకు వరుణుడు సార్ధకేంద్ర వేధాస్థానమందే నికరముగా నిలిచియుండుట గమ నింపదగిన యోగము.

జన్మకాలపు వాగ్దానములవి. 1961 వ సంవ త్సరపు ఫిబ్రవరి మాసమునకు చలితస్థానము లెట్లుం డెనో, ఈ క్రింది కుండలి చూపగలదు.

[సూచన :—

పు.	అనగా	పుణ్య సహమము.
భ.	,,	భర్త్ర సహమము.
భ. మ.	,,	భర్త్ర మృతిసహమము

గు 21-21			X 1-0
పు.స 24 15 శ 13-28 రా 10-3	చలిత జాతకకుండలి		క.బం.స 2-15 యమ 2.7 శ 13-51 భ.భా. స 14-30 వి మో.స.28 51
కు 28-37 భ.స. 27-15 బు 8-26 ర 2-42	(సాయనము)		ఇ 2-2 కే 10-3 చ 21-25 శు 29-25
	భ.మ.స. 02-0	వి.స. 16-0	I 0-30 ప్రేమ స 18-40

క. బం. ,, కర్మబంధ సహమము.
భ. భా. ,, భర్తృభాగ్య సహమము.
వి. మో. ,, వివాహ మోక్ష సహమము.
ప్రే. ,, ప్రేమ సహమము.
వి. ,, వివాహ సహమము.]

చలిత రవి బృహస్పతి యాజమాన్యములోనున్న ధనుస్సువదలి రమారమి మూడు సంవత్సరముల క్రింద మకరప్రవేశము చేసినాడు. జాతకురాలి సంకల్పమునకు నూతన దృక్పథము వచ్చినది. చలిత బుధుడు జన్మకుజుని సార్థకేంద్ర దృష్టికి వచ్చుట సయితము ఆ తరుణములోనే. సోదరుల ప్రవర్తనము మనస్సునకు రుచించియుండెదు. చలిత చంద్రుడు లగ్నమునకువచ్చి అదృశ్యార్థగోళమును ప్రవేశించుట ఆ ప్రాంతమందే సంభవించుటచే, మనఃపరివర్తనము కలిగినది. వివాహసహమము చలించి చలిత శనికేంద్రమునకు రాగా, పెండ్లివైపు దృష్టిమరలి ధర్మదీక్షలో లక్ష్యభేదము వచ్చెను. తరువాత కొన్ని నెలలలో చలిత శుక్రుడు జన్మరవికి గుప్తమిత్రదృష్టికి రాగలుగుటవలన తగిన పురుషుని వెదక వలయునను దృష్టి సిద్ధమైనది.

19౬1 లో భర్తృ సహమము చలనవశమున జన్మరవితో అర్ధకోణమైత్రికి వచ్చుటయు, చలిత శుక్రుడు పీటపట్టుకొని నికరముగా సప్తమభావ మధ్యమునే ఆశ్రయించుటయు, ఏకకాలమందే సంభవించుట! అప్పుడే చలితపుణ్య సహమము భర్తృసహమ స్థానమునకు అర్ధకోణ స్థితికివచ్చినది. సామగ్రి అంతయు సిద్ధమై, అవకాశములు ఎదిగిరాగలిగెను. కాని, హతవిధి దుర్విపాకపు ఫలమో యున్నట్లు, చలిత వివాహసహమము స్పష్టముగా సప్తమాధిపతి యగు జన్మశనితోటి కేంద్రవేధ పాలుకావలసివచ్చినది! అదేసమయమునకే చలిత సప్తమభావము జన్మశనితో సార్థకేంద్ర విషమదృష్టికి వచ్చుట! భర్తృమరణ సహమము జన్మ శుక్రుని అర్థకేంద్ర వేధాస్థానమునందేవచ్చి చేరుకోవలయునా? వివాహ మోక్ష సహమము చలనవశమున జన్మలగ్నముపైకివచ్చి వివాహపు ఫలమును జాతకురాలిచేతికి అందిచ్చినది! చలితకర్మబంధ సహమము జన్మయముని చేరుకొనుట సయితము అప్పుడే. గోచారమున యముడు కుటుంబ స్థానమందలి జన్మకుజుని పైకి వచ్చుటయు, వరుణుడు జన్మకుజునికి అర్థకేంద్రమునకే వచ్చి యముని ప్రేరేపించుటయు, ఆ కాలములో సంభవించినవి!

ఇంకేమి కావలయును? ఆత్రముతో, ఆశతో, పెండ్లి ముడిపడుటయు, ఆ ముడివీడిపోవుటయు, ఇరువదినాల్గు గంటల అంతరములోనే ఆకస్మికముగా జరిగినవి. చలితభర్తృభాగ్య సహమము చలితశనిని చేరుకొని, చలితకుజునికి అర్ధకేంద్రములో నిలుచుటచే, భర్తృభాగ్య మిపుడు 'మోటారు' కారు పాలయినది. ఈ కుజునిలో యమ, వరుణుల కైవాటమున్నది కదా? చలిత కర్మబంధ సహమము చలితయముని పైకి వచ్చుటయు, చలిత రవి యమునికి సాక్షాత్తుగా సమసప్తక వేధకే వచ్చియుండుటయు, పాఠక మహాశయులు గమనించియే యుందురని నమ్మిక.

ఇవి అన్నియు దశలో దుర్దైవపరిపాకమును తెలుపవచ్చుగాని, ఇరువదినాల్గు గంటలలో ఇంత ఘోరసంఘటనము జరుగనేల? అనవచ్చును. అది ముహూర్తఫలము.

శుభకార్యములకు లగ్నములో ప్రబల శుభగ్రహము ఉండవలెననియు, పాపగ్రహము ఉండరాదనియు, శాస్త్రము చాటుచుండుట అందరు సమ్మ

తించిన సామాన్య విషయము. శుభగ్రహ స్థితివలన శుభము, పాపగ్రహ సాంగత్యమువలన హాని, చేకూర గలదని శాస్త్రనిర్ణయము కదా? కాని, లగ్నమనగా, 30 భాగలుగల రాశి అని అర్థముకాదు. ఇప్పటి వారనేకులు, ఇట్టి అపార్థమే చేసి, లగ్నకాలము 9-0 ఎ. ఎం. నుండి 11-0 ఎ. ఎం లోగా అనురీతి నిర్ణయించుచుండుట చూచుచున్నాము. లగ్న మనగా, ఉద్దిష్ట సమయమునకు పూర్వ దిశాహంశ ములో ఉదయించుచున్న భాగకలాత్మకమైన బిందు ప్రదేశము. ముఖ్యమైన కార్యకలాపము జరుగు తుణ ములో అట్టి లగ్నభాగమందు శుభగ్రహమును నిలుపవలెననుటే శాస్త్రమర్యాద. అట్టి సందర్భ ములలోనే, ఉద్దిష్ట కార్యములలో శుభగ్రహఫలము సంపూర్ణముగా, ప్రబలముగా, త్వరితముగా, రాగలదు పాపగ్రహ స్థితివలన దుష్టఫలము నయిత మిట్లే వచ్చును.

"యోగా యథోక్త ఫలదాః,
కేంద్ర భాగైక సంస్థితానాంచ;
అప్రాప్తాతీనాం.
ఇచ్ఛా సూత్రం ఫలంధత్తే."

అను 'కల్లురి' సూత్రము పైఅంశమును స్పష్టపరచు చున్నది కదా?

సప్తమ భావము వివాహసంబంధ విషయమైన ముహూర్తమిది. జన్మకాలీన వరుణగ్రహము స్పష్ట ముగా అచటనే యున్నది. తాత్కాలిక బుధుడు సప్తమపద్ధతి చేరచి వానికి తోడయినాడు. అతి ప్రబల దోషపు ఫలము అతిత్వరితముగా రావలసినదే కదా?

"సంపూర్ణ దృష్ట్యాద దిశే ఫలంస్యాత్,
యోగ స్తథైకాంశ సమాగమో క్తః,
క్షీణశ్చ శీఘ్రైవ శుభప్రదశ్చ,
గ్రహైశ్చ భావాంశగతైః ఫలోక్తిః"

అను యాదవుని సూత్రమును పరిశీలింపుడు. యోగ మనగా, ఒక భాగ అయినా వ్యత్యాసము ఉండ కూడదనియు, సంపూర్ణయోగమున్నచో, ఒక దిన మందే ఫలము రావలెననియు, గంట వాయించి చెప్పినాడితడు. అనేకులీ రహస్యమునే ఉద్ఘా టించియున్నారు. సంపూర్ణమై, ప్రబలమైన దుర్యో గము కావుననే ఒక దినముననే ఫలము మారినది.


చలిత వరుణుడు కుంభరాశి 13 వ భాగలో నున్నాడు వివాహకాలమునందలి సప్తమ భావము (కుంభరాశి 12 వ భాగ) దైనిక జాతక పద్ధతిలో మరునాడుండి ఆ చలిత వరుణస్థానము చేరుకోగలదు. కావుననే, నాడు ఫలించుట. జన్మ వరుణస్థానములో ఆరంభించిన వివాహము చలిత వరుణ స్థానములో నిర్యోగమును తెచ్చిఇచ్చినది. ఘోరము.

ఈ కథానాయకురాలివయసు నీమూలస్థమూర్తి సానుభూతిని తెలుపుచు, ఈ విషాదగాథ చాలిం తును.

స్పష్ట భావములను సాధించుట మాత్రమే కాక, వరుణాది నూతన గ్రహములను, హసు రాహువులను, జాతక ముహూర్తాదులలో ఉపయోగించవలెనుట ఎంత ప్రమాదమో, పాఠక మహాశయులు గమనింతురని నమ్మెద.

"యాత్రా వివాహోత్సవ జాతకాదౌ,
ఖేటైస్స్ఫుటై రేవ ఫలస్ఫుటత్వం."

(భాస్కరుడు)



గ్రంథవిమర్శనము

విశాల విశ్వము

[నూరు గీతికలు]

కవికొండల వెంకటరావు. ఇన్నీసుపేట, రాజమండ్రి. వెల 1-4-0.

ఇందులో ఉన్నవి నూరుగీతికలని పుస్తక శీర్షిక వల్ల తెలుస్తూందిగాని, ఇవి కేవలం గీతికలే కావు. వీటిలో కొన్ని కథాకావ్యాలుకూడా ఉన్నాయి. ఉదాహరణకు 'రక్తకుల్యగాథ' ఇలాటి కథాకావ్యమే. వీటిలో విశాలమైనవైవిధ్యం ఉండడం వల్ల 'విశాల విశ్వము' అన్న పేరు అన్నివిధాలా సార్థకంగా ఉంది. ఇందులో స్వచ్ఛమైన ప్రకృతి వర్ణనలు, చిన్నచిన్న భావగీతికలు మొదలుకొని శ్రీ వెంకటరావుగారు పూర్వం రచించిన, 'శివరాత్రిప్రథ' దాకా, వివిధమైన రచన లెన్నో కనిపిస్తాయి.

సామాన్యంగా కవికొండలవారి గీతికాసంపుటాల్లో ఒక ప్రత్యేకత కనిపిస్తుంది. వీటిల్లో చాలా ఉత్తమ గీతికలు మొదలుకొని అతిసామాన్యమైన గీతికలదాకా అన్ని తరహాల రచనలు కలగాపులగంగా కలిసి పోతూంటాయి.

ఈ సంపుటానికి కూడా అల్లాంటిప్రత్యేకతే వచ్చింది. అయితే ప్రస్తుత సంపుటిలో ఉత్తమ రచనల సంఖ్య చాలా హెచ్చు.

'శివరాత్రిప్రథ' అందరు ఎరిగినదే. దానితో తులతూగజాలే చిన్నగీతిక లెన్నో దీనిలో కనిపిస్తాయి. వీటిలోని సారళ్యము, సంక్షేపము ఒక్కొక్కప్పుడు పాఠకులను మైమరిపించివేస్తాయి. 'పరమసంతోషంబు' అన్న ఈ క్రింది చిన్నగీతిక దీనికి తార్కాణంగా తీసుకోవచ్చును.

"పాడలేకుండుటే
పరమసంతోషంబు!
నా నీడలో నేను
మానుగా కూర్చుండి;—
పాడలేకుండుటే
పరమసంతోషంబు
నా యూహలో నేను
చాయగా నిలుచుండి
పాడలేకుండుటే
పరమసంతోషంబు
నా ప్రేమలో నేను
ఊపిరాడక మిగిలి
పాడలేకుండుటే
పరమసంతోషంబు!"

గోదావరిమీద రచించిన 'ఎరుగవు నన్ను!' అనే ఈ గీతిక వీరి ఛందోవైవిధ్యానికి, నిశితమైన భావగాంభీర్యానికి తార్కాణం.

"పోయావనుకున్నాను
నీవు ఏలోకంలోను లేకుండా
ఊరికేనే పోయావనుకున్నాను;
పాయ అంతా నిండిపోయి,
పర్వతాల్లా ఇసక మెట్లడి
వాటుమూసేస్తే ఇదంతా
వట్టిచోటనిపించింది!
నీవు పోయావనుకున్నాను!
లోకంలో నీ ఊరూ పేరూ లేకుండా
పోయావనుకున్నాను!
పాములాగ మెలికలు వడ్డనీరంతా
వస్తుందా! మళ్ళీ- నిరాశ చేసుకున్నాను.
సాము చేసిన కత్తిలాగ మెరిసిపోయిన
వరదంతా-
చూస్తానా? తిరిగి? చూద్దామనుకున్నాను.
ఇసక కుర్రంగా ఎగిరిపోతే
ఎక్కడైనా దొరకవా?

అని అక్కడే కూర్చుని మేల్కొన్నట్టి
నా మక్కువెప్పటిదో—ఏమైందో అదంతా?
ఎందుకుగొల్పావు గౌతమీ ! అంతలేమి ?
నీవు తిరిగి వచ్చేసూత్రమా మాత్రం
బోధించిపోయావు కావేమి?
ఇపుడు నా యెముకలమీదనించి
ప్రవహిస్తున్నావు !
ఇప్పుడు నా కపాలరంధ్రాల్లోనించి
మట్టి కక్కుస్తున్నావు!—
నీవు తిరిగి వచ్చేసూత్రమా మాత్రం
గోధించి ఉంటేనా ?
ఏ తెన్నూ ఎరగని కొత్తనీటిమీద
నా కండకుగట్టిన నిండు ఆత్మను
ఉఱ్ఱుటూగించి ఉంచేవాణ్ణి!
ఊ! ఉత్సాహపడి ఉంచేవాణ్ణి!
ఎరుగవు! నన్ను!"

ఈ సంపుటిలో ఇంకా 'దిక్కులేని ఓ మనిషి శవం' 'నవకారు' 'దాక్కుని ఉంటాయి!' 'శోక చుక్క', మొదలైన ఉత్తమరచన లింకా ఎన్నో ఉన్నాయి.

పరిణత కవితాభిమానులందరికీ కవికొండలవారి 'విశాల విశ్వము' అవశ్య పఠనీయము.

గాథా సప్తశతిసారము

కూచిభొట్ల ప్రభాకరశాస్త్రి. కూచిభొట్ల వీర రాఘవస్వామి. సాహితీసమితి తెనాలి. వెల: రూపాయిన్నర.

గాథాసప్తశతి కింతకుపూర్వము శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారు మొదలైనవారు రచించిన ఆంధ్రీకృతులున్నాయి.

ఏదైనా కొంత విశేషం చూపించగలిగినప్పుడే మళ్ళీ తెలిగించడం బాగుంటుంది.

ఈ క్రొత్త ఆంధ్రీకృతిలో అలాంటి విశేష మేమీ కనబడదు. ఆంధ్రీకరణంలో గీతాల నడక చాలాచోట్ల కుంటుతూ అర్థసమన్వయానికికూడా అడ్డు తగులుతూంది.

ఈ క్రింది పద్యం మోస్తరుగానైనా సాఫీగా నడిచిపోయే ఆంధ్రీకరణా లిందులో చాలా స్వల్పంగా ఉన్నాయి.

'అనుభవింపుము స్వాధీనమైనదాని
పల్లెటూరిలో సెటనుండి వచ్చులవణ?
మున్న నయ్యది స్నేహము సున్నయైన,
దానితోఁ బ్రయోజన మేమి? తరుణరసిక!'

దేశీయ మూలికా వైద్యము

బొమ్మకంటి కేశవులు. ప్రతులకు పక్షవాత వైద్యులు. సెల్లూరు వెల 10 రూపాయలు.

మనదేశంలో మూలికావైద్యం చిరకాలాను గతంగా వస్తున్న చికిత్సాపద్ధతి. పాశ్చాత్య వైద్య వ్యామోహం ప్రబలినకాలంనించీ ఈ పద్ధతిమీద ప్రజాదరం సన్నగిల్లింది. శాస్త్రం తిన్నగా తెలియని సంచికట్టు వైద్యుల అజ్ఞానంకూడా దీనికి కారణమే.

శ్రీ బొమ్మకంటి కేశవులుగారీగ్రంథంలో దేశంలో సర్వత్ర సులభంగా అందరికీ లభ్యమయ్యే కలబంద, గుంటగలగర, జిల్లేడు మొదలైన ముప్ఫై అయిదు మూలికలనుగురించిన లక్షణాలు, అవి వాడవలిసిన తీరులు, ప్రక్రియలు మొదలైనవన్నీ విస్తరించి వ్రాశారు.

శ్రీ ధరణికోట వెంకటసుబ్బయ్యగారు పీఠికలో సూచించినట్లు ఈ దేశీయములైన మూలికలనుగురించి ఎంతైనా పరిశోధన జరగవలసి ఉన్నది. అటువంటి పరిశోధనకుకూడా ఇది ఎంతైనా సహాయకారి కాగలదు.

గ్రంథరచయిత వంశపారంపర్యంగా తెలుసుకున్న ప్రత్యేక విషయాలు, స్వానుభవము క్రోడీకరించి ఈ గ్రంథం రచించారు.

ఇది ఆయుర్వేద పరిశోధకులకు వైద్యులకు మాత్రమేగాక సామాన్యులకుగూడా ఉపయోగించే ఉత్తమ వైద్య గ్రంథం. గ్రంథకర్తగా రాయామూలికలకు అనేకభాషలలో పర్యాయపదాలు ఇచ్చి ఉండడంవల్లను కొంతవరకు ఆయామూలికలు గుర్తించ డానికివీలుపడుతుంది గాని మూలికల రూపచిత్రాలు

కూడా చేర్చి ఉంటే ఈ పుస్తకం ఇంకా ఉపయోగకారిగా ఉండేది.

పుస్తక శైలి, చివర చేర్చిన విషయానుక్రమణిక మొదలైనవి పాఠకులకు చాలా సహాయకారులుగా ఉన్నాయి.

ఇంచుమించు అయిదువందల పేజీలు, చక్కని ముద్రణ, గ్రంథప్రాశస్త్యము మొదలైనవి చూస్తే దీని ఖరీదు అంత ఎక్కువని చెప్పడానికి వీలులేదు.

వేదభూగోళము

[రెండవ భాగము]

శ్రీ ప్రథవేటి తిప్పాజోస్యులు. యాడికి గ్రామం. అనంతపురంజిల్లా. వెల : 12 రూపాయలు.

దీని పేరేమో వేదభూగోళం. కాని దీనిలో వేదాల్లో ఉన్న భూగోళ విషయాలు, వాటినిగురించిన చర్చ అంతగా కనబడవు.

గ్రంథకర్త పురాణాల్లో ఉన్న భూగోళ విషయాలన్నీ క్రోడీకరించి వాటినిగురించి చాలా విపులంగా వ్రాశారు.

అయితే దీనితోబాటు నేటి కాలపు భూగోళ పద్ధతినిబట్టి ఆయా ప్రదేశాల వర్ణింపుకూడా జరిగితే చాలా బాగుండేది.

ఇక ఈ పుస్తకంలో కేవలం పురాణోక్తములైన భూగోళవిషయాలేకాక నరకాలు, పితృదేవతలనుగురించిన సంగతులు, ప్రార్థనకు సంబంధించిన ఆధ్యాత్మిక భావాలు, సృష్టిక్రమము మొదలైనవెన్నో ఉన్నాయి. ఇవన్నీ చేర్చడంవల్ల ఇది ఇంచుమించు 6 వందల పేజీలు గల పెద్దగ్రంథంగా పెరిగిపోయింది. ఇలాగ కాకుండా ఒక నిర్దిష్ట రచనా పద్ధతి పెట్టుకుని వ్రాసి ఉంటే ఈ పుస్తకం ఇంకా ఉపయోగకారిగా ఉండేది. కేవలం దామాషాగా వ్రాసుకుపోవడంవల్ల ఇది పురాణాల్లో ఉన్న కొన్ని భూగోళాది విషయాలు తెలుసుకోదలచినవారికి మాత్రమే ఉపయోగకారిగా పరిణమించింది.

Sonnets to Eve

ఆర్. ఎమ్. చల్లా. నలందా పబ్లికేషన్స్. ఫస్ట్ ఫ్లోర్, గర్న్యార్, సర్. పి. ఎమ్. రోడ్. బొంబాయి. 1. వెల : ఒకరూపాయి.

ఇది 12 సోనెట్లు (*Sonnets*) గల చిన్న ఆంగ్లపద్య కావ్య సంపుటి. రచయిత తమ విదేశ సంచారంలో తారసిల్లిన ఆయా నాయికలపై ప్రకటించిన ప్రేమ, వ్యామోహము మొదలైన భావాలే ఈ ఖండకావ్యాల విషయాలు. ఇంతేగాక వీరు నానా, అన్నా కెరనీనాల మీదకూడా మరి రెండు సోనెట్లు విసిరారు.

ఈ రచనల ధోరణి అంతా ఆంగ్లసాహిత్యంలో 19 శతాబ్ది ఉత్తరార్ధంలో బయలుదేరిన రెండోరకపు ప్రేమకవిత్వానికి మూడోరకపు అనుకరణలా ఉంది.

ఈ క్రింది సోనెట్ భాగాన్నిబట్టి వీరిరచనా ధోరణి బాగా పట్టుకోవచ్చును—

O you who play upon my heartstrings those wan
melodies of mad love in sad tune,
will you caress me with your lips of poison
to an eternal sleep, to an endless swoon ?
And will you think of me wilhout mere thinking ?
and will you spcek to me without mere speaking ?
and will you sing to me without mere singing ?
and will you sleep with me without mere sleeping ?

అని ఇది ఇంచుమించుగా ఇదేధోరణిలో ముగిసిపోతుంది.

గ్రంథస్వీకృతి

రామనామప్రభావము

గాంధీజీ. అనువాదకులు. చారాల నరసింహమూర్తి. ప్రకాశకులు, శ్రీ సీతారామ సంకీర్తన సంఘము. శ్రీరామనామక్షేత్రము. గుంటూరు. వెల: ఒకరూపాయి.

రామనామాన్ని గురించి గాంధీజీ ఆంగ్లంలో వ్రాసిన వ్యాసాలకిది అనువాదం.

భక్తి, రామనామోచ్చారణ, తత్ఫలితాలు మొదలైన విషయాలలో గాంధీజీ అభిప్రాయాలు తెలుసుకోదలిచిన వారి కుపయోగించేపుస్తకం. అనువాదం సరళంగా ఉంది.

అనసూయాదేవి — కళ

[రెండు నాటకాలు]

ఉమరాలీషాకవి. ప్రకులకు. ఉమరాలీషా కవి గ్రంథమండలి. పిఠాపురము తూర్పుగోదావరిజిల్లా. వెల: రెండురూపాయలు.

ఈ రెండు సాంప్రదాయిక పద్ధతిలో రచించిన నాటకాలు. భాష గ్రాంథికము. రచయిత ఈ నాటకాల్లో అక్కడక్కడ పద్యాలు, పాటలు కూడా చేర్చారు. ఒకటి రెండుసార్లలీ నాటకాల ప్రదర్శనంకూడా జరిగిందని పీఠికాకర్తలు తెలియజేస్తున్నారు.

శ్రీ ఆచార్య శ్రీ

డాక్టర్ పురాణపండ రామమూర్తి. అధ్యాత్మ ప్రచారకసంఘము. ఆలమూరు. తూర్పుగోదావరి. వెల: నాలుగణాలు.

ఇది ఆచార్య శంకరుల జీవిత చరిత్రాదికాలు సంగ్రహంగా వ్రాసిన పుస్తకం

ఆరనిజ్యోతి

జొన్నలగడ్డ రామచంద్రరావు. ప్రకాశకులు జాతీయ సాహిత్య ప్రచురణాలయం. గుడివాడ. వెల: 8 అణాలు ఇది నాలుగు కథలున్న చిన్న సంపుటం.

Printed & published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, Madras. Editor: S. Sambhu Prasad.

నేడు మీరు మెక్లీన్‌తో పళ్లు-


తోముకున్నారా?

"ఎంతో చిన్న వయసులోనే
నాకు మెక్లీన్సు టూత్ పేస్టుతో
పరిచయమైనది. గత సంవత్సరం
నేను దంత వైద్యుని వద్దకు
వెళ్లినప్పుడు, నా దంతాలు
అత్యుత్తమ స్థితిలో
ఉన్నందుకు నన్నతడు
అభినందించాడు."



నాను ఆమె తనకు ప్రియమైన టూత్ పేస్టును ఎంచుకున్నట్లు మీరేగమనించ వచ్చు ఆమె తళతళ మెరిసి పోతున్న తన దంతాలను ఆమందహాసంలో సగర్వంగా ప్రదర్శిస్తున్నది మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టు దంతాలను మరింత తెల్లబరచడమేగాక చిగుళ్లను దృఢంగాను, ఆరోగ్యవంతంగాను శ్వాసను పరిమళ భరితంగాను ఉంచుతుంది మెక్లీన్‌తో దంత ధావన చేయటంచే అలవాటుచేసుకొండి-మెక్లీన్ పెరాక్సైడ్ టూత్‌పేస్టును నేడూ ప్రతిరోజూ రోజుకు రెండు సార్లు ఉపయోగించండి

ఇప్పుడు పెద్ద సైజులోను, పొదుపు నిమిత్తం
మరీ పెద్ద సైజులోను
లభిస్తుంది.



దంతాలను ధవళతరం మొనర్చుతుంది

వ్యాపార వివరాలకు వ్రాయండి
జె. ఎల్. మోరిసన్ సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్
పి. ఒ. బాక్సు 6527 బొంబాయి 26, పి. ఒ. బాక్సు 1376 మద్రాసు, పి. ఒ. బాక్సు 387, కలకత్తా

MTY-12 TEL.